# డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్

(D.El.Ed.)

## ద్వితీయ సంవత్సరం

## పేపరు - 1

# వర్ధమాన భారతదేశంలో విద్య

# పాఠ్యపుస్తక అభివృద్ధి మండలి

**కె. సంధ్యారాణి, ఐ.పి.ఓ.ఎస్**
కమీషనర్
పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

**శ్రీమతి ఎమ్.వి. రాజ్యలక్ష్మి**
సంచాలకులు, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా || ఎస్.కె. జిలానీభాష**
ప్రొఫసర్, టీచర్ ఎడ్యుకేషన్ విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా || కె. పాండురంగ స్వామి**
ప్రొఫెసర్, టీచర్ ఎడ్యుకేషన్ విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

## సహకారం - సమన్వయం

**డా || ఎస్.డి.వి. రమణ**
కో-ఆర్డినేటర్ కరికులం&పాఠ్యపుస్తక విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి**

చట్టాలను గౌరవించండి
హక్కులను పొందండి

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

## రచయితలు


**డా॥ జి. అంజయ్య**

ప్రిన్సిపాల్

ఎస్.ఎ.ఎమ్.వి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, రాజమహేంద్రవరం

**డా॥ ఎన్. వెంకటేశ్వరావు**

ప్రిన్సిపాల్ (ఎఫ్.ఎ.సి.)

ఎస్.జి.ఎస్. ఐ.ఎ.ఎస్.ఇ., రాజమహేంద్రవరం

**శ్రీ వై. గోవర్ధనరావు**

లెక్చరర్

జిల్లా విద్యా శిక్షణ సంస్థ, భీమునిపట్నం, విశాఖపట్నం

**శ్రీ కె. లక్ష్మీనారాయణ**

లెక్చరర్

జిల్లా విద్యా శిక్షణ సంస్థ, దూబచర్ల, పశ్చిమ గోదావరి జిల్లా

**శ్రీ ఎన్.ఆర్. సుబ్రహ్మమణ్యం**

లెక్చరర్

జిల్లా విద్యా శిక్షణ సంస్థ, బొమ్మూరు, రాజమండ్రి

# ముందుమాట

నాగరిక సమాజాన్ని సృష్టించాలంటే విద్యావంతులైన పౌరులు అవసరం. శిశువును ప్రయోజకుడైన పౌరునిగా తీర్చిదిద్దాలంటే ఒక గురుప్రదమైన మార్గనిర్దేశకుడు అవసరం. అతడు జ్ఞాన సంపన్నుడైయుండడమే కాకుండా ఆదర్శప్రాయునిగానూ, బహుముఖ ప్రజ్ఞాశీలిగానూ, సృజనశీలిగానూ, తాత్వికునిగానూ భవిష్యత్ దార్శనికునిగానూ ఉండాలి. కాలం ప్రాచీనమైనా, నవీనమైనా భారతీయ సమాజం ఎప్పుడూ ఉపాధ్యాయుడిని ఘనమైన వ్యక్తిగా గౌరవిస్తూ తమ సంతతి సంక్షేమంకోసం అతడి నుండి ఎంతో ఆశిస్తుంది. సమాజంలో అతడూ ఒక సభ్యుడే అయినప్పటికి అతడి మాటలు చేతలు అన్నీ ఆదర్శనీయంగా ఉండాలని భావిస్తుంది. ఇలాంటి మహోన్నతమైన అధ్యాపనాన్ని వృత్తిగా స్వీకరించాలని నిర్ణయించుకున్న వ్యక్తిని ఉత్తముడైన ఉపాధ్యాయునిగా రూపుదిద్దడానికి సర్వోన్నతమైన విద్యాక్షేత్రం కావాలి.

ఒక సగటు వ్యక్తిని ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దాలంటే అకుంఠిత దీక్షాతత్పరత కలిగిన మహోపాధ్యాయులు కావాలి. అందుకే పాఠశాల విద్యలో ఉపాధ్యాయవిద్య అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తింపుపొదింది. ఉపాధ్యాయుని ద్వారా సామాజికాభ్యున్నతిని ఆశిస్తున్నప్పుడు ఉపాధ్యాయుడిని రూపొందించే సందర్భంలో అత్యంత జాగరూకత ఆవశ్యకం. ఉపాధ్యాయ విద్యార్థికి కేవలం విషయజ్ఞానం అందించడం, బోధనా పరిజ్ఞానం పెంపొందించడం మాత్రమే సరిపోదు. విద్యార్థుల ద్వారా భవిష్యత్తును వీక్షించగల శక్తియుక్తులను నేర్పాలి. సజీవమూ నిత్యచైతన్యశీలమూ అయిన విద్యార్థులలో జ్ఞానకాంక్షను పెంపొందింపజేసే మెళకువలను అభ్యసింపజేసే నైపుణ్యాలను అవగతం చేయించాలి. మానవీయత గుబాళించే ఆత్మీయతా ప్రవర్తనను అనువర్తింపజేయాలి. భారతీయ విద్యాతత్వాన్ని, విద్యయొక్క పరమావధిని అర్థం చేసుకుని వ్యవహరించడాన్ని ఆకళింపు చేయించాలి.

ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయునిగా రూపొందడమంటే బహుముఖ ప్రజ్ఞాపాటవాలను పుణికిపుచ్చుకోవడం అన్నమాట. అంటే ఉపాధ్యాయుడు చక్కని కథకుడుగా, గాయకుడుగా, నటుడుగా, చిత్రకారుడుగా, క్రీడాకారుడుగా, వైద్యునిగా, ఆధునిక సాంకేతిక నిపుణుడుగా వ్యవహరించగలగాలి. ఇలా బహుళ అంశాలలో ప్రవేశము, ప్రావీణ్యము కలిగి ఉండాలి. వీటిని సాధింపజేయాలి అంటే ఉపాధ్యాయుడు విద్య ఆయా అంశాలన్నింటినీ మమేకం చేసుకున్నదై ఉండాలి. ఉపాధ్యాయలపై రూపొందిన జాతీయ విద్యాప్రణాళిక చట్రం – 2009 ఉపాధ్యాయుడు విద్యార్థుల సాంఘిక, సాంస్కృతిక నేపథ్యాలను సంపూర్ణంగా అవగాహనచేసుకొని వారి వికాసానికి కృషిచేయాలని ఇందుకోసం సమాచార సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక కళలు సంస్కృతులను బోధనా ప్రణాళికతో మమేకం

చేసుకోవాలి. ఆ సందర్భంలో ఉపాధ్యాయుడు మననశీల అభ్యాసకుడు (Reflective Practitioner) గా ఉండాలని సూచించింది. కాబట్టి ఉపాధ్యాయ విద్యలో బాలలను వారి బాల్యాన్ని అర్థంచేసుకోవడం, నేర్చుకోవడం ఎలాగో నేర్పే పద్ధతులలో ప్రావీణ్యం పొందడం అత్యంత ఆవశ్యకం. సమకాలీన అంశాలను మేళవించుకుంటూ తన బోధనను సుసంపన్నం చేసుకోవడం. ఎంతో కీలకం. కాబట్టి ఉపాధ్యాయ శిక్షణ దశలోనే ఆయా అంశాలలో ఉపాధ్యాయ / విద్యార్థులకు సంపూర్ణ శిక్షణనివ్వాలి. వ్యవస్థకు యోగ్యమైన ఉపాధ్యాయుని అందించడంలో శిక్షణ సంస్థలే పూర్తిబాధ్యత వహించాలి. ఏ చిన్నపాటి అలసత్వం జరిగినా అది పటిష్టమైన శిక్షణ ద్వారానే పరమోన్నతమైన ఉపాధ్యాయులను రూపొందించగలం. నూతనంగా రూపొందించిన ఈ పాఠ్యపుస్తకాలు జ్ఞాననిర్మాణాత్మక అభ్యసన సిద్ధాంతాలు, పరస్పరాశ్రిత విద్యాతత్వం, సమ్మిళితబోధనా విధానాలు మొదలయిన నవీన భావనలతో నిర్మితమైనాయి. వీటన్నింటిని అర్థంచేసుకొని తమ ఆదర్శవంతమైన బోధనల ద్వారా అత్యంత ప్రజ్ఞాపాటవాలు కలిగిన ఉపాధ్యాయులను తీర్చిదిద్దడంలో అధ్యాపకులందరూ విశేషంగా కృషిచేస్తారనీ, ఉపాధ్యాయ విద్యార్థులు కూడా బోధనా సిద్ధాంతాలను విద్యయొక్క పరమావధిని అర్థంచేసుకొని విద్యా లక్ష్యాలను సాధించేందుకు తమ జీవిత అనుభవాలను అన్వయించుకుంటూ ఆదర్శ ఉపాధ్యాయులుగా రూపొందుతారని ఆశిస్తూ...

**సంచాలకులు**

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ

అమరావతి, ఆంధ్రప్రదేశ్

# అధ్యాపకులకు సూచనలు....

ఉపాధ్యాయ విద్య పై రూపొందిన జాతీయ విద్య చట్రం - 2009 ఉపాధ్యాయ విద్య ప్రాధాన్యతను వివరిస్తూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులను రూపొందిస్తున్న దశలోనే అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని సూచించింది. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయులు ద్వారానే బాలల బాల్యానికి భరోసా ఇవ్వగలమని అలాంటి వారిని తయారుచేయడంలో ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు నూతన దృక్పథంతో పనిచేయాలని తెలిపింది. అందులోని మౌలిక సూత్రాలను ఆధారంగా చేసుకుని ఈ పాఠ్యపుస్తకాలు రూపొందాయి. వీటిని అర్థవంతంగా ఉపయోగించడంలో అధ్యాపకులు కొన్ని మెళకువలు అనుసరించాలి.

- ఉపాధ్యాయ విద్య - జాతీయ విద్యా చట్రం - 2009 ని క్షుణ్ణంగా చదవాలి.
- ఆయా అంశాలకు చెంది విద్యాప్రణాళికలో పేర్కొన్న కీలక భావనలను వాటి తాత్వికతను అర్థంచేసుకోవాలి. (ఇందుకోసం సిలబస్‌లో పేర్కొన్న ముందుమాటలను పరిశీలించండి).
- జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2005లోని మౌలిక అంశాలయిన - జ్ఞాన నిర్మాణ విద్యా తత్వం - నిర్మాణాత్మక అభ్యసన సన్నివేశాల కల్పన మొదలైన భావనలను అర్థంచేసుకుని వాటిని ఉపాద్యాయ విద్యకు మిళితంచేసి బోధన జరపాలి.
- ఆంధ్రప్రదేశ్ విద్యాప్రణాళికా పత్రం - 2010లో పేర్కొన్న 'పరస్పరాశ్రిత విద్యావిధానం' భావనను అధ్యాపకులు తమ తరగతిగది బోధనకు అన్వయించాలి.
- విద్యాహక్కుచట్టం - 2005 సూచించిన మార్గదర్శకాలను ఉపాధ్యాయవిద్యకు గల సంబంధాన్ని గుర్తించి బోధన జరపాలి.
- పాఠశాలలోని భావనల బోధనతోపాటుగా ఆయా సందర్భాలలో సూచించిన రచనలను తప్పనిసరిగా ఉపాధ్యాయుడు విద్యార్థులతో చదివించి చర్చించాలి.
- బోధనాంశాలకు అవసరమైన అనుబంధ అంశాలను చదివించి ఆయా విద్యావేత్తల దార్శినికతలు పేర్కొన్న విద్య తాత్వికతను పరమావధిని ఉపాధ్యాయ విద్యార్థులు గుర్తించేలా కృషిచేయాలి.
- పాఠశాల విద్య ద్వారా అమలవుతున్న విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు క్షుణ్ణంగా పరిశీలించి బోధనా శాస్త్రానికి పాఠ్యపుస్తకంకు గల సంబంధాన్ని ఆవిష్కరింపజేయాలో ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలి.

- ఉపాధ్యాయ విద్యలోని ప్రతి బోధనాంశానికి తనదైన 'ఆత్మ' వుంటుంది. అధ్యాపకులు మూలసూత్రాలను పరిశీలించి విశ్లేషించుకోగలిగినపుడే దానిని గుర్తించగలరు. కాబట్టి అయా అంశాలకు చెందిన ఇతర రచనలు తప్పనిసరిగా చదవాలి. వాటిని ఉటంకిస్తూ ఉపాధ్యాయ విద్యార్థులను 'నిత్య అభ్యాసకులుగా' మారేందుకు శిక్షణనివ్వాలి.
- ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల స్వభావం, కుటుంబ నేపథ్యం, సామాజిక సందర్భం మొదలైనవన్నీ పరిగణనలోకి తీసుకొంటూ పాఠశాలను విశ్లేషించాలి.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | విద్యపై వలసవాదం మరియు జాతీయవాద భావాలు | 1-49 |
| 2. | భారత రాజ్యాంగం - విద్యా సౌకర్యాలు | 50-89 |
| 3. | వర్ధమాన భారతదేశంలో విద్య | 90-132 |
| 4. | స్వతంత్ర భారతదేశంలో విద్యావిధానాలు - కార్యక్రమాలు | 133-198 |
| 5. | సమ్మిళిత, ప్రజాస్వామిక భారతీయ సమాజ దృష్టికోణం | 199-207 |

# 1 విద్యపై వలసవాద మరియు జాతీయవాద భావాలు

1.1.1 వలసవాద విద్య

1.1.2 దేశీయ విద్య

1.1.3 విద్యావిధానంపై చర్చ (ప్రాచ్య పండితులు, ఆంగ్ల పండితులు)

1.1.4 ఆంగ్ల విద్యాభివృద్ధి

1.1.5 పాఠ్యవిషయం, బోధనా విధానం మరియు పాఠశాల వ్యవస్థపై ప్రభావం

1.2.1 జాతీయ ఉద్యమము – జాతీయతా భావజాల చైతన్యాభివృద్ధి

1.2.2 విద్యాసంస్కరణలు మరియు వారసత్వం

1.2.3 విద్యలో జాతీయతాభావజాల రూపకల్పనలో – వాటి ప్రభావం

1.3.1 స్వాతంత్ర్య పూర్వ భారతదేశంలో సామాజిక ఉద్యమాలు

1.3.2 సమాన విద్యావకాశాలకై అట్టడుగు వర్గాల గర్జనలు – పోరాటాలు.

**లక్ష్యాలు:**

ఈ యూనిట్ అధ్యయనం చేసిన తరువాత విద్యార్థులు

- భారతీయ విద్యపై వలసవాదుల మరియూ జాతీయతా వాదుల ఆలోచనలను అవగాహన చేసుకోగలుగుతారు.
- వలసవిద్యా విధానాలు మరియూ దేశీయ విద్యావిధానాలపై జరిగిన చర్చలు, వాటి ఫలితాలను తెలుసుకోగలుగుతారు.

- భారతదేశంలో ఆంగ్ల విద్యాభివృద్ధిని గూర్చి తెలుసుకొంటారు.
- జాతీయతాభావ రూపకల్పనలో విద్యాసంస్కరణల ప్రభావాన్ని గుర్తిస్తారు.
- విద్యాసమానత్వం కోసం జరిగిన సాంఘిక ఉద్యమాలు, అట్టడుగు వర్గాల పోరాటాలను విశ్లేషించగలుగుతారు.

## ఉపోద్ఘాతం

విద్యావ్యవస్థ సామాజిక వ్యవస్థలో అంతర్భాగం. విద్యావ్యవస్థలో మార్పులు సామాజిక వ్యవస్థ ప్రయోజనాలకు అనుకూలంగా ఉంటాయి. కాబట్టి సామాజిక వ్యవస్థలో కాలానుగుణంగా వచ్చిన మార్పులను తెలుసుకోవడం ద్వారా విద్యవ్యవస్థలో వచ్చిన మార్పులు తెలుసుకోవచ్చును.

విద్యాచరిత్ర తెలుసుకోవడానికి విభిన్న దృక్పథాలు గోచరిస్తాయి. మనిషిలో మానవత్వ భావనలు పెరిగినప్పటి నుండి విద్యాచరిత్ర ప్రారంభమైనదని చెప్పవచ్చును. అనగా మనిషి మృగప్రాయుడుగా ఉన్న రోజుల్లో విద్య అనేది లేదు. విద్య ముందా? మానవత్వం ముందా? అనేది కచ్చితంగా చెప్పలేము. అనగా మృగమును మానవునిగా చేసింది విద్య. మానవుడు అయిన తరువాత సముపార్జించిన జ్ఞానమే విద్య.

ప్రాచీన భారతీయ అవ్యవస్థీకృత విద్యావిధానంలో విద్యాలక్ష్యములు ధర్మ, అర్థ, కామ, మోక్షములు. ఇవి వేద విద్య, వృత్తి విద్యారూపములో ఉండెడివి. ఇట్టి విద్యావిధానమును తెలుసుకొనుటకు వేదములు, ఉపనిషత్తులు, ఇతిహాసములు ముఖ్య ఆధారములు. వీనిలో గురుశిష్యుల సంబంధములు, వర్ణాశ్రమ ధర్మములు మొదలగునవి స్పష్టంగా చెప్పబడినవి.

క్రీ.పూ. 1500 సం॥ల ప్రాంతంలో ఇండో ఆర్యన్ జాతులవారు భారతదేశానికి వలసరావడం ప్రారంభించారు. వారప్పటికి పశుపాలకులు, సంచారజీవులు. అప్పటికే భారతదేశంలో నివాసీయులుగా ఉన్న ద్రవిడ జాతీయులు ఆహారసేకరణ, వేట మరియు వ్యవసాయం చేస్తూ ఉండేవారు. ఆర్యుల బలప్రయోగంతో ద్రవిడ జాతీయుల భూముల్ని, ఆస్తుల్ని స్వాధీనపరచుకొన్నారు. వారితో నిర్బంధంగా పనిచేయించగలిగారు. విజేతలు ఆర్యులు, పరాజితులు దాసులు (ద్రవిడులు). ఈ విధంగా భారతదేశంలో ఉన్నతులు – నీచులు అనే వర్గవిభజన జరిగింది. ఈ వర్గవ్యవస్థకు దారి తీసింది. ఆర్యులు సమాజంలోని ప్రజలను యుద్ధాలు చేసేవారిని క్షత్రియులని, ఆరాధన కర్మకాండలు నిర్వహించేవారిని బ్రాహ్మణులని, వ్యవసాయం మరియు వ్యాపారం చేసేవారిని వైశ్యులని, పై మూడు శాఖలకు అన్నిరకాల సేవలు చేసేవారిని శూద్రులని విభజించారు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు, పాలకవర్గాలు, శూద్రులు పాలితులు. వర్ణధర్మాన్ని అతిక్రమించిన వారిని శిక్షించేందుకు స్మృతులు రచించబడ్డాయి. క్రీ.పూ. 300 నుండి క్రీ.శ. 600 వరకు గల కాలం స్మృతుల యుగం. బ్రాహ్మణ,

క్షత్రియ, వైశ్య, శూద్రుల హక్కులు, బాధ్యతలు ఈ స్మృతి గ్రంథాలు నిర్ణయించాయి. జైన, బౌద్ధ మతాలు వేదాల ప్రామాణికతని, ఉపనిషత్తుల మౌక్షాన్ని తిరస్కరించాయి. ఏ కాలంలోనైనా ఏ దేశంలోనైనా విద్యావ్యవస్థలో మార్పులు పాలకవర్గాల ప్రయోజనాలకు అనుకూలంగా చేయబడుతుంటాయి.

వేదకాలపు ఆర్యుల మొదట మొగలుల వరకు భారతదేశంపై దండెత్తి వచ్చిన వారికి భిన్నంగా యూరోపియన్ వర్తకులు తమతోపాటు మన దేశానికి కొత్త సామాజిక వ్యవస్థ బీజాలను కూడ తెచ్చారు. అమ్మకం కోసం సరకులు ఉత్పత్తి చేసే వ్యవస్థకి ప్రతినిధులుగా వారు ఇక్కడికి వచ్చారు. శిథిలమైపోతున్న సామాజిక వ్యవస్థ ప్రతినిధులైన భారతీయ పాలకులు వారిని ప్రతిఘటించారు. కాని అభివృద్ధి చెందుతున్న సామాజిక వ్యవస్థ ప్రతినిధులైన యూరోపియన్ వర్తకులను నివారించలేకపోయారు. వాణిజ్యంలోను, పాలనా వ్యవహారాల్లోనూ తమకు సహాయం చేసే కమిషన్ ఏజెంట్లు, గుమాస్తాలు వగైరాలను తయారుచేసుకొనేందుకు తరతరాలకు కొనసాగుతూ వచ్చిన విద్యావ్యవస్థకు బదులుగా ఆంగ్ల భాషాసాహిత్యాలు, ఆధునిక విజ్ఞానం వగైరాలు బోధించే ఒక నూతన విద్యావిధానం కూడ అమలుచేయవలసి వచ్చింది.

విద్యావిధానంలో కాలక్రమేణ బహుళ మార్పులు వచ్చినవి. వలసవాదులు విద్యను తమకు అనుకూలంగా మార్చిరి. దీనికి భిన్నంగా జాతీయవాదులు వలస విద్యావిధానపు మార్పును కోరిరి. వలసవిద్య వారి పరిపాలనకు అనుగుణంగా మార్చబడగా, జాతీయ విద్యావిధానం భారతీయ సమాజం అవసరాలకు అనుగుణంగా మార్చబడినవి. వలసవాదులు తమ అధికారంతో, జాతీయవాదులు తమ ఉద్యమంతో ఇట్టి మార్పును తీసుకొనివచ్చిరి. జాతీయతాభావ విద్యావేత్తలు, విద్యావాదులు తమ ప్రసంగాల ద్వారా, చర్చల ద్వారా, ప్రజలను చైతన్యం చేయడం ద్వారా జాతీయోద్యమమును బలపరచిరి. వలసవాద వ్యతిరేక విద్యావిధానమునకు పునాదివేసిరి. ఈ ఉద్యమాలలో విద్యలో సమాన భాగస్వామ్యం కొరకు బడుగు, బలహీన వర్గముల గర్జనలు మరియు పోరాటములు, సంస్కరణోద్యమములు భాగములైనవి.

## 1.11 వలసవాద విద్య

1757 వ సంవత్సరము నుండి 1947 సంవత్సరం వరకు భారతదేశంలో ఉన్న విద్యావిధానాన్ని వలస విద్యావిధానం అంటారు. ఇది రెండు రకములుగా అధ్యయనం చేయవచ్చును. 1764 నుండి 1858 వరకు ఈస్టిండియా కంపెనీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టబడిన విద్యావిధానం, 1858 నుండి కంపెనీని రద్దు చేసి భారత పరిపాలనను నేరుగా బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనలోకి తెచ్చిన తర్వాత

విద్యావిధానము. 18వ శతాబ్దంలో కొందరు కంపెనీ ఉన్నతాధికారులు సంస్కృతం, పర్షియన్, తమిళము మొదలగు భాషలలో పాండిత్యం సంపాదించిరి. వీరి సంఖ్య బహు తక్కువగా ఉండుట వలన ఈస్టిండియా కంపెనీ పరిపాలనాకాలంలో బ్రిటిష్ విద్యావిధానమునకే ప్రాధాన్యత ఇవ్వబడినది. అనగా ఆంగ్ల విద్య మాధ్యమముగా ఇంగ్లండు పాఠ్యాంశములు ప్రవేశపెట్టబడినవి. 19వ శతాబ్దం ప్రారంభమునకు ఆంగ్ల భాష అధికారభాషగా నిర్ణయించబడినది. అనగా ప్రభుత్వం నుండి వచ్చే ఆజ్ఞలు ప్రభుత్వంతో జరుపబడు ఉత్తరప్రత్యుత్తరములు ఆంగ్లంలో మాత్రమే ఉండును. కంపెనీ పరిపాలన అంతం అయిన తరువాత బొంబాయి, కలకత్తా, మద్రాసు పట్టణాలలో విశ్వవిద్యాలయాలు వెలసినవి. వీటికి అనుబంధంగా ఉన్న 13 ప్రభుత్వ కళాశాలల్లో సుమారు 2000 మంది విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్యసించిరి. ప్రభుత్వ సెకండరీ మాధ్యమిక పాఠశాలలో సుమారు 30,000 మంది విద్యార్థులు విద్యను అభ్యసించేవారు.

వలస విద్యావిధానంలో విద్య ఈ క్రింది సంస్థల ద్వారా అందించబడింది.

1. విశ్వవిద్యాలయములు
2. అనుబంధ కళాశాలలు
3. ప్రభుత్వ ఆధీనంలోని మాధ్యమిక పాఠశాలలు
4. క్రైస్తవ మిషనరీలు స్థాపించిన ప్రభుత్వేతర పాఠశాలలు.
5. కేవలం పురుషుల కొరకు మిషనరీలు స్థాపించిన కళాశాలలు
6. లక్నో, లాహోర్, మద్రాసులలో క్రైస్తవ మహిళా కళాశాలలు
7. మహమ్మదీయుల కొరకు హిమాయత్-ఐ-ఇస్లాం ప్రాథమిక పాఠశాలలు వలసవిద్యా విధానపు విద్య నందించిన ప్రముఖ సంస్థలు.

ఈ సంస్థలలో

1. పాఠ్యప్రణాళిక బ్రిటిష్ దేశపు నమూనాలో తయారుచేసి విద్యను అందించెడిది.
2. వీనిలో ఆంగ్లభాష మాధ్యమముగాను బోధన కొనసాగింపబడినది.
3. ఉపాధ్యాయులుగా విదేశీయులు మాత్రమే నియమింపబడేవారు.
4. పశ్చిమ పాఠ్యప్రణాళిక, ఇందు బోధింపబడేది.
5. ఇట్టి పాఠశాలకు ఆర్థిక సహాయం క్రైస్తవ మతంలోకి మారిన భారతీయులు అందించెడివారు.

6. ఈ పాఠాశాలల్లో వ్రాయుట, గణితము, సూదిపని మొదలగు విషయములు బోధించెడివారు.

క్రైస్తవ మిషనరీ పాఠశాలలో బైబిల్ అధ్యయనము, మతమార్పిడులు అధికంగా ఉండుట వలన దేనికి ప్రతిఘటనగా వలసవిద్యాకాలంలోనే జాతీయవిద్యావిధానం ఊపందుకొన్నది.

## ఈస్టిండియా కంపెనీ పాత్ర

ఇది ఒక వ్యాపారసంస్థ కావున విద్యావ్యాప్తి లక్ష్యంగా పనిచేయలేదు. కాని వీరి వ్యాపారాభివృద్ధి కొరకు నియమించిన భారతీయుల మతమార్పిడి చేసి వారికి విద్య నందించడం ద్వారా విద్యావ్యాప్తిలో మొదటి అడుగువేసింది.

l 1698 చార్టర్ చట్టం ప్రకారం ప్రతీ 500 టన్నులు సరకులకు ఒక మిషనరీని ఓడలో భారతదేశానికి తీసుకురావాలని నిర్ణయించినది. అలాగే కంపెనీలో స్థావరాల వద్ద, ఫ్యాక్టరీల వద్ద పాఠశాలలను నెలకొల్పి, మొత్తం ప్రజలను కాకపోయినా కంపెనీ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న హిందువులలోనైనా మతమార్పిడి కోసం విద్య ప్రారంభమైంది.

l ఏది ఏమైనా 1813 చాట్టర్ చట్టం నుండే విద్యావ్యాప్తికి బీజం పడింది.

l మొదటిసారిగా చారిటీ స్కూల్స్‌ను 1715 లో మద్రాసులో, 1719 లో బొంబాయిలో, 1720–30 ల్లో కలకత్తాలో ప్రారంభించినది. ఇది ముఖ్యంగా యూరోపియన్లు, ఆంగ్లో ఇండియన్ల కోసం స్థాపించబడినది.

l ఈ స్కూల్స్ ఈస్టిండియా కంపెనీ గ్రాంట్స్ వలన మరియూ ఎక్కువ భాగం విరాళాల వలన నడిచేవి.

అలాగే గతం నుండి హిందూ, ముస్లిం పాలకులు విద్యాసంస్థలు, మదర్సాలను ప్రోత్సహించారు. పండితులకు, మౌల్వీలకు ఉదారంగా పారితోషకాలిచ్చారు. అలాంటి పాలకుల స్థానంలో కంపెనీ వచ్చాక, ఆ సంప్రదాయాలకు కొనసాగింపుగా పలుకబడి, ఉన్నతవర్గాల మన్ననల కోసం వారి బిడ్డలకీ విద్య, ప్రభుత్వ ఉద్యోగాలను పరిపుష్టి కల్పించడంలో కంపెనీ కృషి చేసింది. ఇది వారి పాలకులకు ఇవ్వడంతో మరికొన్ని హిందూ, ముస్లిం ఉన్నత విద్యాసంస్థలను నెలకొల్పింది. ఉదాహరణకు కలకత్తా మదర్సా, కాశీ సంస్కృత కాళాశాలలు మొదలైనవి. ఇవి ప్రాశ్చ విద్యావిధానానికి ప్రోత్సాహాన్నిచ్చాయి. మతమార్పిడికి తోడ్పాటును ఏమాత్రం ఇవ్వలేదు. అయినప్పటికీ ఇవి కంపెనీ పాలన విస్తరణకు స్థిరపడటానికి అనుకూలంగా ఉండటంతో కంపెనీ ప్రాచ్యవిద్యను ప్రోత్సహించినది. దానికి నిదర్శనమే 1765–1863 కాలంలో విద్యకు కేటాయించిన గ్రాంట్స్ మొత్తంలో సింహభాగం కలకత్తా మదర్సా, కాశీ సంస్కృత కళాశాలలకే అందించారు.

## మిషనరీల పాత్ర

- మిషనరీలు మతమార్పిడే తమ అభిమతం తప్ప విద్యావ్యాప్తి మా లక్ష్యం కాదని మొదట్లో చాటిచెప్పినప్పటికీ కొంతకాలం తర్వాత అనుభవాలు నేర్పిన పాఠాలు కారణంగా మతమార్పిడికి కుటుంబ వ్యక్తుల పరిచయాలకు పాఠశాలల నిర్వహణ అవసరం గుర్తించి వాటి నిర్వహణ చేపట్టింది.
- 1765 కు వచ్చేటప్పటికి కంపెనీ తన వైఖరిని మార్చుకుంది. మతమార్పిడి విషయంలో తటస్థంగా ఉండి మిషనరీలతో సంబంధాల్ని తెంచుకుంది. కారణం రాజకీయ ప్రయోజనాలకి ప్రాధాన్యత ఇవ్వడమే.
- భారతదేశంలో విద్యావ్యాప్తికి గ్రాంట్ చేసిన 1792 లో వ్రాసిన అబ్జర్వేషన్‌లో చేసిన వ్యాఖ్యలు చారిత్రక ప్రాధాన్యత కలవి. అవి: 1) ఇంగ్లీషును అధికార భాష చేయాలనీ, అది 40 సంవత్సరాల తర్వాత బెంటిక్ ఆచరణ రూపంలో చూపాడు. 2) ఇంగ్లీషు బోధన మాధ్యమంగా చేయాలని దీన్ని మెకాలే నెరవేర్చాడు.
- గ్రాంట్ కంపెనీ డైరెక్టరు, పార్లమెంట్ మెంబర్ కావడంతో 1813 చార్టర్ చట్టంలో విద్యకు సంబంధించి ఒక క్లాజ్ చేర్చడం జరిగింది.

## 1813 చార్టర్ చట్టము

భారతదేశ విద్యాచరిత్రలో ఇది ఒక కీలకమలుపు.

భారతప్రజల విద్యాభివృద్ధి బాధ్యత పెంచిన చట్టం.

దీనిలోని అంశాలు 1864 లో జాతీయ విద్యా కమిషన్ ఏర్పాటు వరకు కొనసాగుతూనే వచ్చాయి.

ఇది ఉపాధ్యాయ శిక్షణా ప్రాముఖ్యాన్ని, మాతృభాష బోధన భాష అనే విషయాలు విస్మరించినా విశ్వవిద్యాలయాల ఆవశ్యకతను గుర్తించినది.

దీని ఫలితంగానే 1857 లో ఏర్పడ్డ మద్రాస్, కలకత్తా, బొంబాయి విశ్వవిద్యాలయాలు స్థాపన జరిగింది.

విద్యావ్యాప్తికి సంవత్సరానికి లక్షరూపాయలు ఖర్చుచేయాలని ఈ చట్టం నిర్ణయించినది.

విద్యావ్యాప్తికి అనుసరించవలసిన పద్ధతులపైన రెండు రకాల అభిప్రాయాలు వ్యక్తమయినాయి.

1. వడపోత విధానం ద్వారా విద్యావ్యాప్తి జరుగుతుందని,

2. వడపోత విధానం ద్వారా విద్యావ్యాప్తి భారతదేశానికి పనిచేయదు అని.

"సమాజంలో ఉన్నత వర్గాలకు విద్య నేర్పితే వారి నుండి సాధారణ ప్రజానీకానికి చేరుతుంది". దీనినే వడపోత విధానం అంటారు.

బోధనా మాధ్యమం విషయంలో 3 అభిప్రాయాలు తలెత్తాయి.

1. సంస్కృత, అరబిక్, పారశీక భాషల్ని ప్రోత్సహించి పాశ్చాత్య విజ్ఞానం సులభంగా ఈ మాధ్యమములలో వ్యాప్తి చేయడం.
2. మాధ్యమాలుగా ఆధునిక భారతీయ భాషల్ని ప్రోత్సహిస్తే పాశ్చాత్య శాస్త్రవిజ్ఞానం సులభంగా సాధారణ ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావడం.
3. పాశ్చాత్య విజ్ఞానాన్ని ఇంగ్లీషు మాధ్యమం ద్వారా బోధించాలి. ఈ విధమైన విభేద అభిప్రాయాలు, గ్రూపుల వల్ల విద్యాభివృద్ధి వేగం లేకుండాపోయింది.

ఈ సమస్య 1854 తాఖీరులో స్పష్టమైన నిర్ణయాత్మక ప్రకటనతో పరిష్కృతం అయింది.

1833 చార్టర్ చట్టం ద్వారా విద్యకు విడుదల చేసిన 10 లక్షల గ్రాంటు కూడా ఈ చట్టానికి కొనసాగింపుగా భావించవచ్చు.

## లార్డ్ మెకాలీ మినిట్స్ - 1835

చార్టర్ (ఒప్పందం) Act వలన ప్రాచ్య, పాశ్చాత్య వివాదాలు బలపడ్డాయి. దీని పరిష్కారానికి విలియం బెంటింక్ తన సలహాసంఘంలో న్యాయశాఖకు చెందిన సభ్యుడైన మెకాలేను నియమించాడు.

మెకాలీ దీనిపై అధ్యయనం చేసి 1835 ఫిబ్రవరి 8న చేసినవి చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇతని ప్రతిపాదనలను పార్లమెంటు మార్చిలో ఆమోదించినారు.

ప్రతిపాదనలు / తీర్మానాలు

1. పాఠశాలల్లో పాశ్చాత్య శాస్త్రవిజ్ఞానం పాశ్చాత్య పద్ధతులలో బోధించాలి.
2. ఇంగ్లీషునే బోధన భాషగా వాడాలి.
3. విద్యావనరుల్ని ఉన్నత తరగతుల వారికి మాత్రమే పరిమితం చేయాలి.
4. వనరుల్ని పాశ్చాత్య విద్యనభ్యసించిన భారతీయులు తరువాత భారతీయ భాషలలో తాము నేర్చిన విజ్ఞానాన్ని బోధించాలి.

మెకాలే తీర్మానం ప్రాముఖ్యాన్ని చెబుతూ W.E.S. హాలెండ్ అన్నమాటలు:

"నవభారతం 1835 లో జన్మించినది."

కాని బెంటింక్ రూలింగ్‌తోనే ప్రాశ్చ, పాశ్చాత్య సమస్య సమసిపోలేదు. దీనికి ముగింపు 1839 లో లార్డ్ అక్లాండ్ ప్రకటనతో వచ్చింది.

## ఉడ్స్ డిస్పాచ్ 1854

దీన్ని విద్యారంగంలో మాగ్నాకార్టుగా పిలుస్తారు.

కంపెనీ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ అధ్యక్షుడు చార్లెస్ ఉడ్ భారతదేశంలో ఒక సమగ్ర విద్యావ్యవస్థను ప్రవేశపెట్టడానికి ఒక తాఖీదు (లెటర్) ను 1854 లో భారతదేశ పరిపాలనకు పంపాడు. ఇదే ఉడ్స్ డిస్పాస్.

**ఇందలి అంశాలు:**

- భారతీయ విద్యకు బ్రిటిష్ ప్రభుత్వం బాధ్యత వహించాలి.
- విద్య యొక్క లక్ష్యం కంపెనీకి భారతీయులను కేవలం సేవకులగానే పరిగణించకుండా భారతీయ ప్రజ్ఞను, నైతిక విలువలను పెంచుతూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలి.
- ఆంగ్ల భాష అభిరుచి, జిజ్ఞాస, భాషాజ్ఞానం ఉన్నవారికి మాత్రమే బోధించాలి. ఇవి లేనివారు మాతృభాషలో విజ్ఞానాన్ని నేర్చుకోవచ్చు.
- ప్రతి రాష్ట్రంలోనూ విద్యాసంబంధిత వ్యవహారాల నియంత్రణ కొరకు ఒక విద్యాశాఖ మరియు ప్రజా విద్యానిర్దేశకాధికారిని నియమించాలి.
- కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలు స్థాపించాలి.
- కలకత్తా, బొంబాయి, చెన్నై నగరాలను విశ్వవిద్యాలయ కేంద్రాలుగా ఏర్పరచి వీటికి అనుబంధ కళాశాలల పర్యవేక్షణ, నిర్వహణ మొదలైన విధులు అప్పగించడం.
- విద్యాలయాల్లో మతబోధనపై తటస్థవిధానం అమలుచేయడం.
- బాలిక, స్త్రీ విద్యను అందించే వ్యక్తులు సంస్థలకు ప్రోత్సాహం కల్పించడం.
- ఉపాధ్యాయ శిక్షణాలయాలు స్థాపన ఆవశ్యకత.
- ప్రైవేటు సంస్థలకు విద్యాలయాలు స్థాపించడానికి తగిన ప్రోత్సాహం, సహాయ గ్రాంట్లు మంజూరు చేయాలి.
- విద్యను ప్రాథమిక, మాధ్యమిక ఉన్నత కళాశాలల స్థాయిల్లో విశ్వవిద్యాలయ స్థాయి మొదలైన

వాటిల్లో నిర్దేశితమైన శ్రేణులుగా విభజించి బోధించడం, నిర్వహించడం.

**వలసవాద విద్యా ఫలితాలు:**

- ఇది ఉపాధ్యాయ శిక్షణా ప్రాముఖ్యాన్ని, మాతృభాష బోధన భాష అనే విషయాలు విస్మరించినా విశ్వవిద్యాలయాలు ఆవశ్యకతను గుర్తించినది.
- దీని ఫలితంగానే 1857 లో ఏర్పడ్డ మద్రాస్, బొంబాయి, కలకత్తాల లలో విశ్వవిద్యాలయాల స్థాపన జరిగింది.
- రాష్ట్రాల్లో విద్యాశాఖలు ఏర్పడ్డాయి.
- గ్రాంట్ ఇన్ ఎయిడ్ కారణంగా ప్రభుత్వేతర రంగాలలో విద్యావ్యాప్తికి ప్రోత్సాహం లభించినది.
- స్త్రీవిద్య సాధనలో భారతదేశం కొంత ముందడుగు వేసింది.
- తొలి భారతీయ మహిళా పట్టభద్రురాలు – చంద్రముఖీదాసు.
- ఉన్నత విద్య పూర్తి అయిన తర్వాత విశ్వవిద్యాలయాల ప్రవేశపరీక్షను విశ్వవిద్యాలయాలే చేపట్టాయి. ఈ పరీక్షనే మెట్రిక్యులేషన్ పరీక్ష అన్నారు.
- 1871 లో విద్యాశాఖ నిర్వహణ బాధ్యతను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడం వలన ప్రజలనుండి విద్యాపన్ను వసూలు చేసుకునే అవకాశం ఈ సంస్థలకు లభించినది.

**హంటర్ కమిషన్ / ప్రథమ విద్యా కమిషన్ (1882)**

- ఉడ్ డిస్పాచ్ ఆశించినంత పురోగతి సాధించనందున మరో ప్రణాళిక రూపొందించే ఉద్దేశంతో రిప్పన్ 1882 లో హంటర్ అధ్యక్షతన ఒక కమిషన్ నియమించాడు. దీనినే భారతదేశ చరిత్రలో మొట్టమొదటి విద్యాకమిషన్‌గా పేర్కొంటారు.

ప్రాథమిక పాఠశాలల స్థాపన, యాజమాన్యం బాధ్యతను ప్రభుత్వం ఈ కమిషన్ ప్రభావం వల్ల చేపట్టింది. ప్రభుత్వం విస్తృతంగా పాఠశాలలను నెలకొల్పింది. పాఠశాలలు నెలకొల్పలేని చోట భారతీయ సంస్థలు ఏర్పాటు చేసుకున్న వాటిని మార్పు చేసింది. నిత్యజీవితానికి పనికివచ్చే భౌతికశాస్త్రం, వ్యవసాయ, క్షేత్రగణితం మొదలైన వాటిని ప్రాథమిక విద్యాప్రణాళికలోనే చేర్చింది. మతపరమైన బోధనలను పాఠశాలలో చేర్చరాదని సూచించింది. వెనుకబడిన వర్గాలవారికి, గిరిజనులకు, స్త్రీలకు ఉచితంగా అంటే ఫీజు లేకుండా విద్యాలయాల్లో ప్రవేశం కల్పించడమైంది. ఈ విధంగా ప్రాథమిక విద్యలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

**హంటర్ కమిషన్ ప్రధాన సూచనలు:**

i) ఉన్నత విద్యనుండి ప్రాథమిక విద్యవైపు ప్రభుత్వ కృషిని మళ్లించాలి. ప్రాథమిక విద్యావ్యాప్తి స్థానిక సంస్థలకు అప్పగించి, స్థానిక సంస్థలకు కేటాయిస్తున్న నిధుల్ని ప్రాథమిక విద్యావ్యాప్తికై ఖర్చు చేయాలి. రాష్ట్రప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ భాగం విద్యపై ఖర్చు చేయాలి.

ii) ప్రాథమిక విద్యాస్థాయిలో పరీక్షా ప్రమాణాలను తగ్గించి సామాన్యులను అందుబాటులోకి తీసుకురావాలి.

iii) సమాజోపయోగ పాఠ్యప్రణాళికను సిద్ధం చేయాలి.

iv) స్వదేశీ పాఠశాలలను ప్రోత్సహించాలి. ఈ పాఠశాలల్లో పనిచే ఉపాధ్యాయులకు వృత్తివిద్యలో శిక్షణ ఇవ్వాలి.

v) ప్రభుత్వం మాధ్యమిక పాఠశాలల, కళాశాలల నిర్వహణ బాధ్యతనుండి క్రమేపి విరమించుకుని వాటి నిర్వహణ బాధ్యతను ప్రభుత్వేతర సంస్థలకు, వ్యక్తులకు అప్పగించాలి.

vi) ఉపాధ్యాయ వృత్తిని శాశ్వతంగా స్వీకరించేవారు తప్పనిసరిగా బోధనా సిద్ధాంతాలు, అనుభవాలకు సంబంధించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలి.

vii) ప్రభుత్వ కళాశాలల్లో క్రమంగా పట్టభద్రులైన భారతీయులకు, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో చదువుకున్న భారతీయులకు ఎక్కువ ఉద్యోగాలివ్వాలి.

viii) ఆరోగ్యం, శీలం విద్యాభ్యాసంలో అంతర్భాగాలుగా గుర్తించాలి.

ix) పాఠశాలల్లో ఉపాధి కోర్సులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

హంటర్ కమీషన్ సిఫార్సుల వలన, విద్యారంగంలో ప్రభుత్వ పెట్టుబడి పెరిగి, విద్యావ్యవస్థ క్రమంగా విస్తరించడం జరిగింది.

## గోఖలే తీర్మానం – 1911

భారతీయులలో విద్యావ్యాపత్తి కోసం గోపాలకృష్ణ గోఖలే 1911 లో ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఉచిత నిర్బంధ విద్య మీద ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు.

గోపాలకృష్ణ గోఖలే ప్రాథమిక విద్యతో సంబంధం ఉన్న భారతీయ నాయకుడు 1910 లో శ్రీ గోపాలకృష్ణ గోఖలే గారు ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా చేరారు. “నిరక్షరాస్యులు అమాయకులు ఉన్న జాతి సంపూర్ణమైన అభివృద్ధిని సాధించలేదు, పోటీ పడలేదు” అని గోఖలే వాదించారు. 6 నుంచి 10 సంవత్సరాల బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను, కేంద్రప్రభుత్వంలో ప్రాథమిక విద్యకు ఒక శాఖను ఏర్పర్చడం, ఒక ప్రత్యేక కార్యదర్శిని నియమించడం, ప్రాథమిక విద్య నిర్వహణ కోసం చేసే ఖర్చులు స్థానిక సంస్థలు, ప్రభుత్వం 1:2 నిష్పత్తిలో భరించాలని

గోఖలే సూచించడం జరిగింది.

శ్రీ గోఖలేగారు తిరిగి 1911 లో ఒక బిల్లును ప్రవేశపెట్టాడు. ఆ బిల్లులో ప్రాథమిక విద్యను కొన్ని ప్రాంతాలలోనైనా ప్రవేశపెట్టాలని, స్థానిక సంస్థలు ప్రాథమిక విద్యావ్యాప్తికి కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చుకునే విధంగా సెస్సును విధించుకోవడానికి అవకాశం కల్పించాలని, 6–10 సంవత్సరాల మధ్య ఉన్న బాలబాలికలను బడిలో చేర్చని తల్లిదండ్రులను శిక్షించాలని సూచించారు.

## శాడ్లర్ కమీషన్ – 1917

శాడ్లర్ కమీషన్ తరువాత ప్రాథమిక విద్యాస్థితిని చర్చించేందుకు నియమించిన చెప్పుకోదగిన విద్యాకమిటి హార్టాగ్ కమిటి.

శాడ్లర్ కమిషన్‌ను కలకత్తా విశ్వవిద్యాలయ కమీషన్ అని కూడా అంటారు. ఇది సర్ మైఖేల్ శ్లాడర్ అధ్యక్షతన 1917 లో నియమించారు. ఇది కలకత్తా విశ్వవిద్యాలయ సంబంధాలను అంశాలను పరిశీలించి సూచనలు చేసేందుకు నియమించబడింది. ఈ కమిటీ సూచనల మేరకు విశ్వవిద్యాలయాన్ని "ఇంటర్మీడియట్"ను వేరుచేయడం జరిగింది. మెట్రిక్యులేషన్ నుంచి ఇంటర్మీడియట్‌కు వెళ్లడానికి సూచించడమైనది. డిగ్రీ కోర్సులను మూడు సంవత్సరాల విద్యగా 10+2+3 విద్యావిధానం ప్రతిపాదించడమైంది. బోర్డు ఆఫ్ సెకండరీ, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్లు, యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ ఏర్పాటు చేయబడ్డాయి. యూనివర్సిటీల్లో సాంకేతిక, వృత్తిపరమైన విద్యాకోర్సులు ప్రారంభించడమైంది.

## శాడ్లర్ కమీషన్ సూచనలలో ప్రధానమైనవి:

- కలకత్తా విశ్వవిద్యాలయపు అనుబంధ కళాశాలల సంఖ్య విరివిగా పెరగడం వలన పర్యవేక్షణ, నియంత్రణ, పరిపాలన కష్టమవుతుంది. కాబట్టి ఢాకాలో ఒక క్రొత్త విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి.
- ఇప్పటవరకు పాలనావిశ్వవిద్యాలయంగా బోధనేతర విశ్వవిద్యాలయంగా ఉన్న కలకత్తా విశ్వవిద్యాలయం బోధనావిశ్వవిద్యాలయంగా రూపొందించాలి.
- కలకత్తా విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలను విశ్వవిద్యాలయ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. అందుకు తగిన రీతుల్లో, స్థాయిల్లో ఆయా కళాశాలల్లో బోధన వనరులను పెంచాలి.
- కలకత్తా విశ్వవిద్యాలయ పాలన శాఖలో "మహిళా విద్యాబోర్డు" ను నెలకొల్పాలి.
- మహిళా కళాశాలల బోధనావసరాలను తీర్చాలి.

- కళాశాల స్థాయిలో సాంకేతిక విద్యావిభాగాలను ఏర్పాటుచేసి పరీక్షలను నిర్వహించే బాధ్యతను విశ్వవిద్యాలయాలు నిర్వర్తించాలి.
- విద్యాలయాల అన్ని స్థాయిల్లో మాతృభాషల అధ్యయనాన్ని ప్రోత్సహించి, కృషి చేయాలి.
- ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలలను ప్రత్యేకంగా ప్రారంభించాలి.
- మాధ్యమిక విద్యాపాలన బాధ్యతలనుండి విశ్వవిద్యాలయాలను తప్పించాలి.
- మాధ్యమిక విద్యాపాలనకు, మాధ్యమిక, ఇంటర్మీడియట్ విద్యా బోర్డు (Board of secondary and Intermediate Education) ను స్థాపించాలి. ఇందులో ప్రభుత్వ, విశ్వవిద్యాలయాల, ఇంటర్మీడియట్ కళాశాలల, మాధ్యమిక పాఠశాలల ప్రతినిధులుంటారు.
- డిగ్రీ కోర్సు ఇంటర్మీడియట్ తర్వాత రెండు సం॥లు కాక మూడు సంవత్సరాలకు పెంపు చేయాలి.
- ప్రతీ విశ్వవిద్యాలయంలో వ్యాయామ విద్య నిర్వహాకుణ్ణి హా Director of physical Education ను నియమించాలి.
- పూర్తికాల ఉపకులపతి (వైస్ ఛాన్సలర్)ను నియమించాలి. ఈ విధంగా విశ్వవిద్యాలయ కమీషన్–1917 విశ్వవిద్యాలయ విద్య గూర్చి మాత్రమేకాక, మాధ్యమిక, స్త్రీ విద్య గూర్చి కూడా అనేక సూచనలు చేసింది. ఈ కమీషన్ ప్రభావంతో మైసూర్, పాట్నా, బెనారస్, అలీఘర్, లక్నో, ఢాకాల్లో విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి.

## నిర్బంధ ప్రాథమిక విద్య – 1921

ఎలిమెంటరీ విద్యా చరిత్రలో 1921లో ఎన్నో మార్పులు సంభవించాయి. 1921 లో ఎలిమెంటరీ విద్య అభివృద్ధి జరిగింది. 1921 లో ఎలిమెంటరీ విద్య అభివృద్ధి జరిగింది. 1921 లో ఎలిమెంటరీ విద్య భారతీయ సంతతి మంత్రులకు అప్పగించడం జరిగింది. ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్బంధ ప్రాథమిక విద్యగా పరిగణించింది.

## హార్టాగ్ కమిటీ – 1929

బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని భాగస్వామిగా చేస్తూ ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యం ఇస్తామని వాగ్దానం చేసింది. యుద్ధానంతరం ఆ వాగ్దానాన్ని బ్రిటిషు ప్రభుత్వం నిలబెట్టుకోలేదు. భారతీయుల పనితీరు అసంతృప్తిగా ఉండగా వారి పనితీరు మెరుగుపరచడానికి 1927 లో సైమన్ కమీషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కమీషన్‌కు విద్యను కూడా ఒక అంశంగా బ్రిటిష్

ప్రభుత్వం చేసింది. ఆ నాటి విద్యావిధానంపై భారత జాతీయ కాంగ్రెస్ ఒక ఉద్యమాన్ని చేపట్టింది. సైమన్ కమీషన్ సభ్యులలో ఒకడైన సర్ ఫిలిప్స్ హార్టాగ్‌తో విద్యా పరిస్థితులను తెలుసుకుని సూచనలు ఇవ్వడం కోసం ఒక ఉపకమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. దీన్నే "హార్టాగ్" అంటారు.

ఈ కమిటీ ప్రాథమిక విద్యావ్యాప్తికి అడ్డంకులుగా ఉన్న సమస్యలను కనుగొంది అవి

1) వృథా (wastage) 2) స్తబ్ధత (stagnation) లు

హార్టాగ్ కమిటీ ఈ జంట సమస్యలను పరిష్కరించే కృషి చేయాలని అనుకుంది. ఈ వృథా, స్తబ్ధతను అరికట్టడానికి, పాఠశాలల్లో ప్రమాణాలను పెంచాలని, అందుకు గుణాత్మక ఉపాధ్యాయుల నియామకాలు జరగాలి సూచించింది. ముఖ్యంగా విద్యకోసం ప్రత్యేక కృషి చేయాలని సూచించింది.

ప్రపంచ ఆర్థికమాంద్యం కారణంగా ఈ కమిటీ సిఫార్సులు అంతగా అమలు కాకపోయినా 1921 లో ఏర్పాటై తర్వాత రద్దైన కేంద్ర విద్యాసలహా సంఘం (Central Advisory Board of Education) ఈ కమిటీ కారణంగా 1935 లో తిరిగి పునరుద్ధరింపబడింది.

## ఎబట్. ఉడ్ నివేదిక – 1937

1929 లో ప్రపంచం, ముఖ్యంగా పాశ్చాత్య పెట్టుబడిదారీ వ్యవస్థ "ఆర్థిక సంక్షోభాన్ని" ఎదుర్కొంది. దీని ప్రభావం బ్రిటన్‌పై, వలస ప్రాంతంగా వున్న భారతదేశంపై అలాగే భారతదేశ విద్యపై పడింది.

బ్రిటిష్ ప్రభుత్వం విద్యపై చేసే ఖర్చును తగ్గించేసింది. దీనితో ప్రభుత్వపరంగా విద్యాభివృద్ధికి జరగవల్సిన కృషికి అడ్డంకులు ఏర్పడి కుంటుబడిపోయింది. ఈ కారణాల వల్ల హార్టాగ్ కమిటీ సూచనలు చాలావరకు అమలుకాలేదు. దీనితో అసంతృప్తి జ్వాలలు రగలడం జరిగింది.

1937 లో ఎబట్ ఆధ్వర్యంలో విద్యావిధానంపై సమీక్ష జరిగింది. ఈ కమిటీ తన నివేదికలో బాలికల విద్యపై నిర్లక్ష్యం ఉందనీ, వీరి విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించింది. ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాల వృత్తి శిక్షణ ఇవ్వాలని, విద్య సాంకేతికపరమైనదై ఉండి నిత్య జీవితానికి పనికివచ్చేలా ఉండాలనీ, మహిళా ఉపాధ్యాయులను నియమించాలనీ, శిశువిద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, కృత్యాల ద్వారా బోధించాలని మొ॥న సూచనలివ్వటం జరిగింది. అవి

## సాధారణ విద్య

1 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తగినన్ని శిక్షణ సౌకర్యాలు కల్పించాలి. శిక్షణా కేంద్రాలు స్థాపించాలి.

- తగిన వసతులు కల్పించి బాలికల విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి.
- ప్రాథమిక స్థాయిలోని పాఠ్యప్రణాళిక పిల్లల గ్రామపరిసరాలకు అనుగుణంగా ఉండాలి.
- మాతృభాష బోధనాభాషగా ఉండాలి.
- సెకండరీ స్థాయిలో విద్యార్థులకు ఇంగ్లీష్ ఒక తప్పనిసరి పాఠ్యాంశంగా ఉండాలి.

**వృత్తివిద్య:**

- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వృత్తుల ఎంపిక ఉండాలి.
- సెకండరీ విద్యాస్థాయిలో విద్యను వృత్తిపరం చేయాలి.
- సాంకేతిక విద్యను, ఆర్థిక, పరిశ్రమల అభివృద్ధి కొరకు అనుసంధానించాలి.
- గృహ పరిశ్రమలు, వ్యవసాయ విద్యకు అవకాశాలు కల్పించాలి.
- నిపుణుల శిక్షణ కోసం సాంకేతిక విద్యారంగంలో శిక్షణాకేంద్రాలు స్థాపించాలి.
- ప్రతి రాష్ట్రంలో ఉపాధి కల్పనా సలహా కమిటీని స్థాపించాలి.
- ముఖ్యమైన కేంద్రాల్లో పాలిటెక్నిక్ సంస్థలు స్థాపించాలి.

**బేసిక్ ఎడ్యుకేషన్ - 1937**

జాతిపిత మహాత్మాగాంధీ 1937 లో మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కాన్ఫరెన్స్‌లో ప్రాతిపదిక విద్యను స్వయం సమృద్ధి సాధించడం కొరకు ప్రకటించడం జరిగింది.

**ప్రాతిపదిక విద్య ముఖ్యాంశాలు:**

- విద్యలో శిశువు అనేవాడు కేంద్రకంగా ఉండలి.
- విద్య కార్యక్రమయుత కేంద్రంగా ఉండాలి.
- జ్ఞానంలోని ఏకత్వాన్ని అర్థం చేసుకునేలా ఉండాలి.
- విద్యార్థికి పూర్తి స్వాతంత్ర్యం కల్పించబడాలి.
- విద్య ఉత్పాదకతను కలిగి ఉండాలి.
- విద్యఉపయోగకారిగా ఉండాలి.
- చేతిపని ద్వారా అనేక సబ్జెక్టులు బోధించబడాలి.

- విద్య యొక్క ఆశయం శిశువు సంపూర్ణ మూర్తియత్వాభివృద్ధిగా ఉండాలి.
- శ్రమ యొక్క విలువను శిశువు తెలుసుకోవాలి.
- మాతృభాష బోధనా భాషగా ఉండాలి.
- విద్య నైతికతను పెంచడంతోపాటు మంచి పౌరుల్ని తయారుచేయాలి.

ఈ ప్రాతిపదిక విద్య పద్ధతి ఆశయాల్లో భావవాదానికి, స్వభావంలో పాకృతిక వాదానికి బోధనావిధానంలో ఆచరణవాదానికి చాలా దగ్గరగా ఉంటుంది.

## సార్జంట్ నివేదిక - 1944

రెండవ ప్రపంచయుద్ధం (1939-44) తర్వాత భారతదేశంలోని విద్యాభివృద్ధి కొరకు జాన్ సార్జంట్ సారథ్యంలో బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ సార్జెంట్ నివేదికను యుద్ధానంతరం విద్యాపథకం అని కూడా అంటారు. సార్జెంటు నివేదిక పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుండి ఉన్నత విద్యాస్థాయి వరకు సూచనలు చేసింది. దాని సూచనలను స్థాయిలవారిగా పరిశీలిస్తే ఈ కింది విధంగా ఉన్నాయి.

### ప్రాథమిక స్థాయి

- 3-6 సం॥ల పిల్లలందరికి పూర్వప్రాథమిక విద్యను అమలుపరచాలి. అందుకు నర్సరీ పాఠశాలలు ప్రారంభించాలి. నర్సరీ పాఠశాలల్లో స్త్రీలను మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- 6-4 సం॥ల మధ్య వయసుగల పిల్లలందరికీ నిర్బంధ ఉచిత విద్యను అందివ్వాలి. దీన్ని 40 సం॥ అంటే 1989 వరకు సాధించాలి.
- అనేకమంది బాలబాలికలు మాధ్యమిక స్థాయిలోనే విద్యను వదిలివేస్తున్నారు. కాబట్టి ఈ స్థాయి పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఉన్నత పాఠశాల స్థాయి

- ఉన్నత పాఠశాల స్థాయిలో 6 నుండి 11 తరగతులుంటాయి. ఉన్నత పాఠశాల స్థాయిలో రెండు రకాల కోర్సులను ప్రవేశపెట్టాలి. అని

  ఎ) విద్యావిషయక సంబంధమైనవి (Academic)

  బి) సాంకేతిక సంబంధమైనవి (Technical)

- ఇంటర్మీడియట్ స్థాయిని తీసివేసి, ఇంటర్ మొదటి సంవత్సరాన్ని ఉన్నత పాఠశాలకు, రెండవ

సంవత్సరాన్ని డిగ్రీ తరగతులకు మార్చాలి.

- కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయి విద్య
  - డిగ్రీ కోర్సులను మూడు సంవత్సరములుండాలి.
  - విశ్వవిద్యాలయాలను స్వయం పోషకాలుగా చేయుటకు, వివిధ విశ్వవిద్యాలయాల కార్యకలాపాలను సమన్వయం చేసేందుకై భారతీయ విశ్వ విద్యాలయాల విరాళాల సంఘంను ఏర్పరచాలి.

**సాంకేతి విద్య**

- సాంకేతిక విద్యాబోధనకు అన్ని స్థాయిల్లో ప్రత్యేక విద్యాలయాలు ప్రారంభించాలి. అవి
- జూనియర్ సాంకేతిక పాఠశాలలు
- ఉన్నత సాంకేతిక పాఠశాలలు
- విశ్వవిద్యాలయాలలో సాంకేతిక

**ఇతర సూచనలు**

- శారీరక, మానసిక వికలాంగుల కొరకు ప్రత్యేక విద్యాసంస్థలు స్థాపించాలి.
- ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల స్థాపనను పెంచాలి.
- ఎంప్లాయిమెంట్ బ్యూరోల్ని స్థాపించాలి.
- వయోజన నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి.

**సార్జెంటు సూచనల అమలు**

1945సం॥లో విద్యాశాఖ ఏర్పాటు,

- అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఏర్పాటు
- యూనివర్సిటి గ్రాంట్సు కమీషన్ ఏర్పాటు

సార్జెంటు ప్రణాళిక ఒక ఆచరణాత్మక ప్రణాళిక స్వాతంత్ర్యానంతరం భారత విద్యావిధానానికి చాలా వరకు సార్జెంటు నివేదిక మార్గదర్శకంగా ఉంది. సార్జంటు నివేదికతో, భారతదేశంలో బ్రిటీష్ విద్య ప్రత్యక్ష పాత్ర ముగిసింది. అయినప్పటికీ నేటికీ బ్రిటీస్ విద్యా ప్రభావం భారతీయ విద్యపై విపరీతంగా ఉంది.

## 1.1.2 దేశీయ విద్య

బ్రిటిష్ వలసవాద విద్యావిధానం అధిక ప్రాధాన్యత మతమునను ఇచ్చుటవలన ఇది దేశంలోని హైందవ, మహమ్మదీయ శ్రేణులకు బాధ కలిగించినది. విద్యలో భారతీయతను ఏర్పరచుట కొరకు జాతీయవాదులు జాతీయ విద్య సంస్థలను స్థాపించిరి. ఇందులో భాగంగా బ్రహ్మసమాజవాదులు కలకత్తాలో బేతుని (Bethuni) కళాశాలను స్థాపించిరి. ఇందువలన విద్యాసంస్థలలో ఉన్న లాభములను పొందుపరిచి నష్టములను తీసివేసి నూతన విద్యాప్రక్రియను ఏర్పరచుట జరిగినది. జాతీయ విద్యావిధానంలో పాఠ్యాంశములుగా భారతీయ జ్ఞానం, భారతీయ పద్ధతులు, భారతీయ నమూనా, భారతీయ వ్యవస్థీకృత మరియు అవ్యవస్థీకృత విషయములను జోడించి ఈ విద్యావిధానం రూపొందించబడింది. ఏఏ విషయములు భారతీయ విద్యార్థులకు బ్రిటిష్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినదో ఆ విషయములను పొందుపరచుట జరిగినది. ఈ విద్యావిధానంలో భారతీయ విలువలు, భారతీయ సంప్రదాయములు, సంస్కృతి మొదలగు వాటిని జోడించి ఈ విద్యావిధానం ఏర్పాటు చేయబడినది. ఇందులో భాగంగా కాశీలో మదన్‌మోహన్ మాలవ్య హిందూ పాఠశాల స్థాపించారు. తరువాత ఇది కాశీ హిందూ విశ్వవిద్యాలయంగా మారినది.

క్రైస్తవ మతం ప్రాధాన్యత ఉన్న ప్రాంతములలో హిందూ పాఠశాల వ్యవస్థలు వచ్చినవి. గుంటూరు హిందూ కళాశాల మచిలీపట్నం హిందూ కళాశాల వంటివి ఏర్పడినవి. దేశీయ విద్యావిధానం వలన జ్ఞానార్జన, అధ్యయనం, బోధన తర్ఫీదు మొదలగునన్నియూ దేశీయ సాంస్కృతిక అనుగుణంగా మార్చబడినవి. కానీ వలన విద్యావిధానపు చదువుట, రాయుట మరియు గణితం యథాతథంగా ఉంచబడినది. అనగా దేశీయ విద్య ప్రాక్, పశ్చిమ విద్యల సమ్మేళనం.

### వేదకాలం

వేదకాలంలో విద్యను మునులు, సన్యాసులు బోధించేవారు. ఈ విద్యాలయాలను గురుకులాలు అంటారు. ఈ గురుకులాలు పట్టణాలకు దూరంగా అడవులలో ఉండేవి. విద్యార్థులు గురువుకు సేవ చేస్తూ విద్యాభ్యాసం కొనసాగించేవారు. గురుకులాలకు కావలసిన ఆర్థిక సహాయాన్ని రాజులు అందించేవారు.

### వేదకాలంలో విద్య

ప్రపంచ దేశాలన్నింటికంటే భారతదేశంలోనే విద్యావ్యవస్థ ముందు ప్రారంభమైంది. ఈ విద్యావ్యవస్థ ఆర్య నాగరికతతో ప్రారంభమైంది.

1 చతుర్వర్ణ, చతురాశ్రమ సమామ్నాయ సంఘం

ఆర్యులు సమాజాన్ని నాలుగు వర్ణాలుగా, వ్యక్తి జీవితాన్ని నాలుగు ఆశ్రమ దశలుగా వర్గీకరించారు. దీనినే "చతుర్వర్ణ - చతురాశ్రమ సమామ్నాయ సంఘం" అని అన్నారు.

సమాజానికి ప్రజలు చేసే సేవలను బట్టి నాలుగు వర్ణాలు విభజించారు.

**వర్ణాలు:**

**బ్రాహ్మణులు:** గురువులుగా, పురోహితులుగా సేవచేసేవారు.

**క్షత్రియులు:** భుజబలంతోను, చతురతతోను సంఘంలో నీతి నియమాలను అమలుపరచడంతోపాటు శత్రువుల నుండి సంఘాన్ని రక్షించేవారు.

**వైశ్యులు:** వ్యవసాయంతోపాటు ఇతర జీవితావసర వస్తువులను సరఫరా చేసేవారు.

**శూద్రులు:** శారీరక శ్రమ ప్రధానంగా గల ఇతర వృత్తులను నిర్వహించేవారు.

కాలక్రమేణా ఈ వర్ణాలు కులవ్యవస్థకు పునాది అయ్యాయి. వ్యక్తి జీవితాన్ని నాలుగు దశలుగా వర్గీకరించారు.

- విద్యార్థి దశైన బ్రహ్మచర్యాశ్రమం.
- సంసార జీవన విధులను నిర్వర్తించే గృహస్థాశ్రమం.
- సంసార బంధనాల నుండి విముక్తుడై ఆచరత్వాన్ని గడిపే వాన ప్రస్థాశ్రమం.
- సమస్త జీవన బంధనాల నుండి విడివడి దైవానుగ్రహానికై కృషి సల్పే సన్యాసాశ్రమం.

## విద్యార్థి దశ

విద్యార్థి దశ బ్రాహ్మణులకు 8వ సంవత్సరంలో, క్షత్రియులకు 11వ సంవత్సరంలో, వైశ్యులకు 12వ సంవత్సరంలో ఉపనయనం జరపడం (ఉపనయనం = దగ్గరకు చేర్చుట) ద్వారా మొదలవుతుంది. శూద్రులకు విద్యను నిషేధించారు. విద్యార్థి దశయైన బ్రహ్మచర్యాశ్రమ దశ పిల్లాడికి 18 సంవత్సరాలు వచ్చేనాటికి సమవర్తనోత్సవంతో ముగుస్తుంది.

## విద్యా కేంద్రాలు:

వేదకాలంలో గురుకులాలు విద్యాకేంద్రాలుగా ఉండేవి. ఈ గురుకులాలకు కావలసిన ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించేది.

## గురుశిష్యుల మధ్య సంబంధం

గురుశిష్యుల మధ్య సత్సంబంధాలు కొనసాగుతుండేవి. శిష్యులు గురువుకి పలు రకాల సేవలు

చేసేవారు. విద్య ఉచితంగా అందించబడేది. శిష్యులు విద్యాభ్యాసం పూర్తయ్యాక గురుదక్షిణ ఇచ్చేవారు.

### పాఠ్య ప్రణాళిక

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు, ఉపనిషత్తులు, కర్మకాండ, ఉచ్చారణ, వ్యాకరణం, జ్యోతిష్యం, కాలజ్ఞానం, తర్కం, ఖగోళశాస్త్రం, రాజనీతి శాస్త్రం, కళలను బోధించేవారు.

వివిధ వర్ణాలవారు నిర్వర్తించవలసిన కార్యకలాపాలను బట్టి బ్రాహ్మణులకు వేదవేదాంగులను, క్షత్రియులకు యుద్ధ రాజనీతి ధర్మశాస్త్రాలను, వైశ్యులకు వ్యవసాయ వాణిజ్య గణిత జ్యోతిష్యాది వృత్తి విద్యలను నేర్పేవారు.

### బోధనా భాష

వేదాలు, ఇతర ముఖ్య గ్రంథాలన్నీ సంస్కృత భాషలోనే బోధించేవారు.

### బోధన – అభ్యసనం

గురువు మౌఖికంగా విద్యాబోధన చేస్తే విద్యార్థులు శ్రవణం, మననం, నిధిధ్యాసన ద్వారా జ్ఞానాన్ని నేర్చుకునేవారు. ఒక విషయంపై విద్యార్థులకు పట్టు లభించిన తర్వాతనే మరో విషయం బోధించబడేది.

### స్త్రీ విద్య

వేదకాలంలో స్త్రీలకు విద్య నేర్చుకోవడానికి సమానావకాశాలు ఉండేవి. ఆ తర్వాత అవకాశాలు తగ్గిపోయాయి.

### బౌద్ధుల కాలం

బౌద్ధులకాలంలో విద్య అనేక మార్పులకు లోనైంది. వేదాకాలంలో, బ్రాహ్మణుల కాలంలో చిన్న చిన్న ఆశ్రమాలుగా, గురుకులాలుగా ఉన్న పాఠశాలలు బౌద్ధుల కాలం నాటికి అనేక పెద్దపెద్ద విద్యాసంస్థలుగా రూపుదిద్దుకున్నాయి.

వర్ణ విభజనని వ్యతిరేకించటం, అభివృద్ధి చెందుతున్న వ్యవసాయక సమాజంలో జంతు బలుల్ని వ్యతిరేకించటం, సాధారణ ప్రజలకి అర్థమయ్యే మగధ భాషలో ధర్మాన్ని బోధించటం – ఈ మూడు కారణాల రీత్యా బౌద్ధ మతం సమాజంలోని దిగువ మార్గాల్ని బాగా ఆకర్షించగలిగింది. అన్ని కులాలవారు విద్య నేర్చుకొనవచ్చు.

## బౌద్ధుల విద్యావిధానం

## విద్యార్థి దశ

విద్యార్థి దశ "పబ్బజ్జ" ఉత్సవంతో ప్రారంభమై "ఉపసంపద" ఉత్సవంతో పూర్తయి తర్వాత సన్యాసి దశకు దారితీస్తుంది. 8 సం॥లు నిండిన తర్వాత ప్రారంభమయ్యే విద్యార్థి దశ 12 సంవత్సరాలు అనంతరం పూర్తవుతుంది.

## విద్యాకేంద్రాలు

బౌద్ధకాలంలో ఆశ్రమాలు లేక మఠాలు విద్యాకేంద్రాలుగా ఉండేవి. ఇవి రాజుల వ్యాపారస్తుల విరాళాల ద్వారా నడిచేవి.

## గురుశిష్యుల మధ్య సంబంధం

గురువు శిష్యున్ని తన కుమారుని లాగా, శిష్యుడు ఆచార్యున్ని తన తండ్రిలాగా భావించేవారు. ఉపాధ్యాయవృత్తి చేపట్టాలంటే ముందు అతను 10 సంవత్సరాలు సన్యాసిగా ఉండి బోధనలో నైపుణ్యత సాధించాల్సి ఉంటుంది. గురువు విద్యార్థికి ఆధ్యాత్మికమైన, మైధాపరమైన బోధలు చేయటమేగాక మార్గదర్శకుడిగా ఉండేవాడు.

## పాఠ్య ప్రణాళిక

పద్యం, సాహిత్యం, గణితం, జ్యోతిష్యం, ఆయుర్వేదం, సంగీతాలను మొదటి పది సంవత్సరాలలో అధ్యయనం చేస్తే తరువాతి ఉన్నతదశలో బౌద్ధమతం, తత్వాల మీద విద్యార్థి పరిశోధనలు జరిపేవాడు.

## బోధనా భాష

బోధన బౌద్ధ విద్యావిధానంలో పాళి భాషలో జరిగేది.

## బోధనా పద్ధతి

బోధన మౌఖికంగా జరగడంతోపాటు చర్చలు కూడా జరిపేవారు.

## స్త్రీ విద్య

బౌద్ధమత ప్రారంభంలో అవకాశం ఉన్నా ఆ తర్వాత అవకాశాలు తగ్గిపోయాయి. విద్యావంతురాలైన స్త్రీని "విదూషి" అనేవారు. ఆమె విద్యావంతుడైన "మనిషి"ని వివాహమాడాలి. స్త్రీ విద్యకు అంత ప్రాముఖ్యత లేదు.

# జైన విద్యావిధానం

జైన మతం క్రీ.పూ. 7వ శతాబ్దంలో ఆవిర్భవించిందని చెప్పవచ్చు. మహావీర దీనికి అత్యంత ప్రాచుర్యం తెచ్చాడు. జైనమతం నాస్తికత్వం, స్వేచ్ఛ, అహింస, తపస్సు, సదాచారం, కర్మ, మోక్షం లాంటి అంశంపై ఆధారపడి ఉంటుంది. ఇది 24 తీర్థకరులను బోధిస్తుంది. జైనమతమంతా దిగంబర సాహిత్యం మరియు స్వేతాంబర సాహిత్యంలో వివరించబడింది. జైనులు నిరీశ్వరవాదంను నమ్ముతారు.

## జైన తత్వం

జైన్‌లోని జిన్ అనగా ప్రాపంచిక సుఖాల మీద పూర్తిగా నియంత్రణ సాధించడం.

## జైన తత్వ సూత్రాలు

ప్రపంచ అంతులేనిది మరియు నిరంతరంగా ఉండేది. దేవుడనేవాడు లేడు. కనుక దేవుడు దేనిని సృష్టించనూ లేదు, నాశనం చేయలేదు. ప్రపంచం జీవ మరియు అజీవతో నిర్మించబడుతుంది. అజీవ లేక పదార్థం అనేది పుద్గత, ధర్మ, అధర్మ, ఆకాష్ మరియు కాల్ అనే అయిదు రకాలుగా ఉ ంటుంది.

## అనేకాంత వాదం

జైనమతం నమ్మే అనేకాంతవాదం అంటే ఒక విషయానికి అనేక సామర్థ్యాలు ఉంటాయి. కనుక విద్యాపరంగా గాని, మరో విధంగా గాని ఏ విషయాన్ని ఒక కోణంలోని తీసుకోకుండా దానికి సంబంధించిన అన్ని అంశాలను చూడాలి. కనుక తరగతిలో ఉపాధ్యాయుడు ఒక విషయం గురించి వారి అభిప్రాయాలను తెలుసుకుని విద్యార్థులందరూ అంగీకరించేలా చూడాలి.

## అహింస

జైన మతానికి మూలాధారం అహింస. జైనులు అహింసకు జీవితంలో అత్యంత ప్రాధాన్యతనిస్తారు. అహింసను పాటించటం వలన జీవరాశి తన మనుగడను కొనసాగించ గలుగుతుందని జైనులు నమ్ముతారు. విద్యార్థులు కూడా అహింసను పాటించి ప్రపంచంలో శాంతి నెలకొనేలా చూడాల్సి ఉంటుంది.

## ధర్మం

జైనమతం ధర్మానికి ప్రాధాన్యతనిస్తుంది. అహింస మరియు ధర్మత్వం పాటించడం ద్వారా వ్యక్తులలోని వైఖరులు మారి సమాజంలోని దుష్ట విషయాలు అంతరించిపోతాయి. న్యాయం విరాజిల్లబడి అందరూ సుఖసంతోషాలతో జీవించగలుగుతారు. ధర్మం అనేది అహింస, నిజం, ఇతరుల సంపదను దొంగలించకపోవడం, అధిక సంపదను ఇతరులకు దానం చేయటం లాంటి

లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక సమాజంలోని పేదలు, అణగారిన వర్గాల వారు సంతోషంగా ఉండగలుగుతారు. ఈ అంశాలని తరగతి గదుల్లో బోధించడం వలన విద్యార్థులు మంచి పౌరులుగా రూపుదిద్దుకుంటారు.

### కర్మ లేదా క్రియలు

మనిషి చేసే పనులను బట్టి ఫలితాలు ఉంటాయని నమ్ముతుంది జైనమతం. వ్యక్తిగత జీవన విధానానికి అత్యంత ప్రాధాన్యత నివ్వడం ద్వారా జైనమతం వ్యక్తియొక్క సంపూర్ణ వికాసానికి ప్రాధాన్యతనిచ్చింది. వ్యక్తులు ఇది తమ తలరాత అనుకోకుండా తాము ఏమిచేస్తే అదే తగిన ఫలితాన్నిస్తుందని నమ్మడం ద్వారా సక్రమంగా తమ విధులను నిర్వర్తించి ఆశించిన దాన్ని సాధించుకోగల్గుతాడు. అదే విషయాన్ని విద్యారంగంలోకి చొప్పించినప్పుడు వివిధ రకాల విద్యలను అందించడం ద్వారా వివిధ వృత్తుల్లో స్థిరపడేలా చేసి జీవితంలో సుఖసంతోషాలతో జీవించేలా చేయవచ్చు.

### మోక్షం

జీవాన్ని, నిర్జీవాన్ని విడదీయడమే మోక్షం. అహింస, అసత్యం, పలుకకపోవడం, ఇతరుల ఆస్తిని దొంగలించకపోవడం, బ్రహ్మచర్యం పాటించడం మరియు అమితంగా ఆస్తిని కూడబెట్టకపోవడం లాంటి వాటిని పాటించడం ద్వారా మోక్షాన్ని పొందవచ్చు. ప్రతి మనిషి, ప్రతి విద్యార్థి జీవితంలోనూ ఇవి అత్యంత ఆవశ్యకం కనుక వీటిని బోధనలో భాగం చేయాల్సి ఉంటుంది.

జైనమతం ప్రకారం విద్యలో ఉదారవాదం ఉండాలి, అహింసకు అత్యంత ప్రాదాన్యతనివ్వాలి. విద్య ఉద్యోగాన్ని సాధించేదిగా ఉండాలి, జీవితానికి సంబంధించినదై విద్య మోక్షాన్ని సాధించేదిగా ఉండాలి.

## ముస్లిం కాలం

ముస్లింల పరిపాలనా కాలంలో ముస్లిం రాజులు తమ ఇస్లాం మత ప్రచారానికి సిద్ధాంతాల వ్యాప్తి విద్యా వ్యవస్థను ఒకసాధనంగా వాడుకోవడంతో విద్యకు రాజకీయ మాలిన్యం, విద్యావ్యవస్థలో అవినీతి చోటుచేసుకోవడం ప్రారంభించాయి.

## ముస్లిం విద్య

ప్రాచీన కాలం నాటి హిందూ, బౌద్ధ విద్యల లాగానే ముస్లిం విద్య కూడా ప్రధానంగా మతాన్ని ఆశ్రయించుకొని ఉన్నది. భారతదేశంలో మొదటి ముస్లిం రాజైన మహమ్మద్ ఘోరి నుండి

మహమ్మద్ ఖిల్జి, సికిందర్ లోడి, అక్బర్, ఔరంగజేబ్ లాంటి ఎందరో ముస్లిం రాజులు విద్యను ప్రోత్సహించారు. అక్బర్ తప్ప మిగిలిన వారంతా లౌకిక విద్యకు స్థానం లేకుండా తమ మతాచారులను ప్రజలపై రుద్దామని ప్రయత్నించారు.

### బిస్మిల్లా

విద్యార్థి జీవితం "బిస్మిల్లా" అనే ఉత్సవంతో ప్రారంభమవుతుంది. ఈ ఉత్సవం బాలుడికి 4 సంవత్సరాల 4 నెలల 4వ రోజున జరుగుతుంది.

### విద్యాసంస్థలు

విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలైన "మక్తాబ్"లలో ఉన్నత విద్యాకేంద్రాలైన "మదరసా"లలో విద్యాభ్యాసం జరిపేవారు.

### పాఠ్యప్రణాళిక

ముస్లిం మతాన్ని, సంస్కృతిని వ్యాపింపజేయడం వీటి ఉద్దేశ్యం. కనుక వీటిలో ఖురాన్‌ను ప్రముఖంగా బోధించడంతో పాటు సూఫీ మతం, తత్వశాస్త్రం, న్యాయశాస్త్రం, భౌగోళిక శాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం, చరిత్ర, సాహిత్యం, వ్యాకరణ యునాని వైద్యలను పర్షియన్, అరబిక్ భాషలలో బోధించేవారు.

### గురుశిష్యుల మధ్య సంబంధం

ఆనాటి కాలంలో చాలా అన్యోన్యంగా ఉండేది. ముస్లింలలో స్త్రీ విద్య అంతంత మాత్రంగానే ఉండేది. 'పరదా' 'బురఖా' పద్ధతులను అవలంబించిన ఫలితంగా సామాన్య ముస్లిం స్త్రీలకు అంతగా విద్యావకాశాలు ఉండేవి కావు.

## 1.1.3 విద్యావిధానంపై చర్చ (ప్రాచ్య పండితులు, ఆంగ్ల పండితులు)

### భారతీయ విద్యావిధానంపై చర్చ:

ఆంగ్ల మరియు ప్రాచ్య పండితుల వాదములు

భారతీయ విద్యపై చర్చలో లార్డ్ మెకాలే తీర్మానములు ప్రముఖంగా చర్చించదగినవి. 1820–1830 దశకంలో ఈ తీర్మానం నాటి వలస విద్యావిధానమును ప్రభావితం చేసినది. ఈ

తీర్మానం నందు సర్వజనీన బోధన (Public Instruction) మరియు విద్యపై ప్రభుత్వ ద్రవ్యం ఏ విధంగా ఉపయోగించవలెనో వంటి విషయములు స్పష్టీకరణ చేయబడినవి. ఈ తీర్మానము బ్రిటిష్ రాజరిక ప్రభుత్వమునకు మరియు భారత్ పాలితులకు మధ్యగల సంబంధమును స్పష్టం చేసినది. ఈ తీర్మానంలో ఈస్టిండియా కంపెనీ యొక్క పాత్ర మరియు విద్యాలక్షనముల మార్పు స్పష్టము చేయబడినది.

మెకాలే మరియు జాన్ టైట్లర్ Tytler ఇరువురు పశ్చిమ మరియు ప్రాక్ విద్యావిధానంను సమర్థించిన వ్యక్తులు. అనగా భారతీయ విద్యావిధానమును భారతీయులే కాక జాన్ టైట్‌లర్ వంటి విదేశీయులు కూడా సమర్థించుట గమనార్హం. 1830 సం॥ నాటికి ఇంగ్లీషు మరియు భారతీయ విద్యావిధానముపై చర్చ గరిష్ఠ స్థాయికి చేరినది.

భారతీయులు ప్రభుత్వ ధనం సంస్కృతం, అరబిక్ వంటి భాషల అభివృద్ధికి, ఈ కళాశాలలకు పోవు విద్యార్థుల ఉపకార వేతనములకు వినియోగించవలెనని కోరిరి. ప్రముఖ ఆంగ్లేయ గ్రంథములను అరబిక్ మరియు సంస్కృత భాషలోకి అనువదించుటకు ప్రభుత్వ ధనం వాడవలెనని కోరిరి. (వాస్తవమునకు ఈ డిమాండ్ మెకాలే రాక పూర్వ 1813 బార్టర్ చట్టంతో మొదలయినది)

1820 నుండి ప్రభుత్వ ధనం ఆంగ్ల విద్యాబోధనకు మాత్రమే ఉపయోగించబడినది. ఉపకార వేతనములు కానీ, విశిష్ట గ్రంథములు తర్జుమాలకు గానీ ప్రభుత్వ ధనం ఉపయోగించేది కాదు. జేమ్స్ మిల్ అను పండితుడ్ని ఈస్టిండియా కంపెనీ నియమించినది. ఈయన ప్రభుత్వ విద్య అనగా హిందూ విద్యావిధానం కాదనియూ విద్యార్థులకు ఉపయుక్తమైన విద్యయనియు వ్యాఖ్యానించెను. జేమ్స్ మిల్ ఆంగ్లేయ విద్యావిధానపు సమర్థ నాకర్త.

బ్రిటిష్ విద్యాసంరక్షకులు భారతదేశమును మరియు భారతీయ జనాభాను ఒక అవినీతి వ్యవస్థగా చూసిరి. మరియు ఈ వ్యవస్థను సత్వరమే ఆధునికీకరణ చేయవలెనని ఆంగ్లేయ పండితులు భావించిరి. భారతీయ పండితులు విద్య అనునది సంస్కరణలు తేవలెను కనుక భారతీయతా మరియు విదేశీ సంస్కృతి సమ్మేళనం కావలెనని చెప్పిరి. ఈ చర్చ క్రమేపి బలపడి 1835 సం॥నాటికి బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన GCPI (General Committee on Public Instruction) ముందు ఉ ంచబడినది. మెకాలే విద్యాకమిటికి అధ్యక్షుడు. ఈయన కొన్ని ప్రతిపాదనలు చేసి గవర్నర్ జనరల్ విలియం. బెంటిక్ ముందు ఉంచెను. ప్రాచ్య పండితులకు నాయకత్వం జాన్ (టెట్లిర్) వహించెను. ఈయన భారతీయ విద్యాప్రాధాన్యత గూర్చి తన వాదనలను వినిపించెను. కానీ టైట్లిర్ ఉనికి గుర్తించబడలేదు. ఆయన భారతదేశం ఎప్పుడు వచ్చెనో? సహాయశాస్త్ర చికిత్సకుడు (Assistant Surgen) ఎప్పుడు బదిలీ అయ్యానో ఎవరు గుర్తించలేదు. కానీ ఈయన తన ఆదాయములను కొన్ని పుస్తకములను అరబిక్ భాషలోనికి GCPC కొరకు కొరకు తర్జుమా చేయుటద్వారా 1830లో

గుర్తింపు తెచ్చుకొనెను. టైట్లర్ అభిప్రాయంలో విద్య అనగా సత్యమును ప్రకటించునది, మరియు తప్పులను సరిదిద్దునది. ఇతడు ప్రాంతీయ భాషలలోని తర్జుమాలు జరుగునప్పుడు దాని మూల భాషలోని పదములు వాడవలెనని సూచించెను. ఇతని అభిప్రాయంలో తప్పులను దిద్దుట అనగా అసలు తప్పులు ఏమిటో తెలిసుకొనుట. కాని, మెకాలే మూర్తిమత్వం ముందు టైట్లర్ మర్తిమత్వం గణనీయంగా తగ్గుటచే 1935 GCPC ముందర మెకాలే వాదనలే అంగీకరించబడినవి. మెకాలే, టైట్లర్ సూచన నమూనాలను చాలా విలాసవంతమైనవనీ, సిద్ధాంతములు అసత్యములు. ఆయా సిద్ధాంతములను ఎందుకు అధ్యయనం చేయవలెనని? మెకాలే ప్రశ్నించెను. భారతీయ సంస్కృతిలో అత్యంత అనాగరికమగు కఫ్రేరియా (Caffraria) వంటి జాతుల సంస్కృతిని ఎందుకు అధ్యయనం చేయవలెను? అని మెకాలే అభిప్రాయం. అనగా చెడును మార్చవలెను గానీ చెడును చదువరాదు. మెకాలే ప్రకారం భారతీయ సంస్కృతులు అత్యంత వెనుకబడిన సంస్కృతులు ఈ విషయం జేమ్స్ మిల్ రచించిన "హిస్టరీ ఆఫ్ బ్రిటిష్ ఇండియా" అను గ్రంథంలోను "హెగెల్" ఫిలాసఫి ఆఫ్ హిస్టరీ అను గ్రంథంలోను స్పష్టం చేయబడినది. పనిచేయుటకు ఆర్థిక లక్ష్యములు కారణము. ఇది భారతీయ పండితుల అభిప్రాయం. అరబిక్ మరియు సంస్కృత పండితులు తమ తర్జుమాలతో ఆర్థికంగా లబ్ధి పొందిరి. కానీ మెకాలే తను భారతదేశం వచ్చుటకు డబ్బు మాత్రమే ప్రధాన కారణం కాదనీ, సంస్కరణ మాత్రమే ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించెను. అనగా ధనం వేరు ఆశయ సిద్ధి వేరు. మెకాలే ప్రకారం ఆశయ సిద్ధే ప్రధానం కానీ ధనం ప్రధానం కాదు.

భారతీయ పండితులు ఈ చర్చలో స్తబ్దత వహించిరి. దీనికి కారణం 19వ శతాబ్దపు ప్రారంభంలో భారతీయ వ్యవస్థలో మధ్యతరగతి అను కొత్త తరగతి ఏర్పడినది. దీనికి కారణం పశ్చిమ విద్యా అధ్యయనం. పశ్చిమ దేశముతో వర్తక వ్యాపారాములు, పశ్చిమ దేశముల నుండి నాయకత్వ లక్షణములు గ్రహించుట, ఆంగ్ల విద్యా ప్రభావంవం మొదలయినవి. పేదవారిలో కొందరి స్థితిగతులు మెరుగుపరచి వారిని మధ్య తరగతిగా చేసిరి. ఈ విధంగా వచ్చిన ధనం వారు ఆంగ్ల భాషా వ్యాప్తికి వినియోగించిరి. రాజారామ్ మోహన్‌రాయ్ వంటి వ్యక్తులు బెంగాలీ సంస్కరణతోద్యమనకు పితామహుడయ్యెను. 1916లో బ్రిటిష్ విద్యతో కూడిన హిందూ కళాశాల ప్రారంభించబడినది. 19వ శతాబ్దం నాటికి భారతీయ విద్యలో ఆంగ్ల భాష, పశ్చిమ సంస్కృతి, భారతీయ సమాజమును బ్రిటిష్ సమాజము వలె మార్చుటకు ప్రయత్నములు జరిగినవి.

కావున 19వ శతాబ్దపు భారతీయ పండితుల అంశములకు బ్రిటిష్ పండితుల ఆశయములకు కొన్ని తేడాలు తప్ప, పెద్ద తేడాలు కనబడవు. వాస్తవమునకు భారతీయనాయకులందరూ విదేశములలో విద్యనభ్యసించేవారే మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, బి.ఆర్. అంబేద్కర్ వంటి ప్రముఖులు పాశ్చాత్య విద్యను అభ్యసించుట వలనే వారికి నాయకత్వ లక్షణములు అలవడినవి. ఈ నాయకత్వ

లక్షణములతోనే వారు జాతీయతా భావం పెంపొందించి 1947 ఆగస్టు 15 నాటికి స్వాతంత్ర్యం తేగలిగిరి.

19వ శతాబ్దము నాటికి భారతీయ విద్యావిధానాలలో ఆంగ్లకిస్టులు, వెర్నాకులిస్టులు మరియు ఆంగ్ల సంస్కృతికి భారతీయతను కలిపి విద్యావిధానం ఉండవలెనని సమర్థించిన వారు అను మూడు వర్గములుగా పండితులు ఉండిరి.

## 1.1.4. ఆంగ్ల విద్యాభివృద్ధి (ఇంగ్లీషు విద్య అభివృద్ధి)

బ్రిటిష్ సామ్రాజ్యపు పరిపాలన భారతదేశపు అనేక విభాగములకు తీవ్ర నష్టం కలిగించినది. కానీ, ఉదార స్వభావులగు విలియం బెంటింక్, రిప్పన్ వంటి వారి పరిపాలన కాలము భారతదేశమునకు లబ్ధిని చేకూర్చినది. ఈ లబ్ధిలో ప్రధానమైనది ఆంగ్ల విద్యావ్యాప్తి. అనాది నుండియు భారతదేశము బహుభాషలు కల దేశము. ఇచ్చట ప్రాంతమునకు ఒక భాష ఉన్నది. ఉ దాహరణకు కేరళ ప్రాంతంలో మలయాళం, మద్రాసు ప్రాంతంలో తమిళం, ఆంధ్ర ప్రాంతంలో తెలుగు వంటి ప్రాంతీయ భాషలు ఉండగా, వందల సంఖ్యలో గిరిజన భాషలు ఉన్నవి. కావున ఒక ప్రాంతపు భావనలు మరియొక ప్రాంతము వారు అర్థం చేసుకొనుట కష్టము. ఇట్టి పరిస్థితులలో ఆంగ్ల భాషా ప్రవేశం దేశ సమైఖ్యతకు ఒక వరం అయినది. ఈ కారణం చేతనే గుజరాతిలో గాంధీ, మరాఠీలో బాలగంగాధర్ తిలక్, పంజాబీలో లాలాలజపతిరాయ్, తెలుగులో ప్రకాశము పంతులు తమిళంలో వి.ఓ. చిదంబరం షిల్లై వంటి వారు ఒకరి భావనలను మరొకరి ఇచ్చుటయే కాక, ఉ ద్యమాలకు భాషాతీతంగా చేతులు కలిపిరి.

1935 సంవత్సరంలో భాషా, వాఙ్మయము, వివిధ శాస్త్రములు ఆంగ్లంలో బోధించబడుటలో స్వాతంత్ర్య ఉద్యమము సులభమైనది. ఈ విధంగా చరిత్ర, తత్త్వశాస్త్రము, వృక్షశాస్త్రము, మొ॥ ఆంగ్లంలో బోధించబడి ప్రజల మనోదృక్పథములు విశాలమై ప్రాచీన మూఢ నమ్మకములు తొలగించబడినవి.

### ఉడ్స్ తాఖీదం 1854

దీనిని ఆంగ్ల విద్యా మాగ్నాకార్ట్ అని పిలిచెను. మాగ్నాకార్ట్ అనునది బ్రిటీష్ రాజ్యాంగంలోని ముఖ్యమగు అంశము. అదే విధంగా ఉడ్స్ తాఖీదు ఆంగ్ల భాషా చరిత్రలో ఒక మైలురాయి వంటిది. ఇందు ఆంగ్ల భాషా లక్ష్యము ఇవ్వబడినది, వివిధ కళలు, శాస్త్రములు, తత్త్వము, పశ్చిమ వాఙ్మయము ఆంగ్లంలో బోధించవలెనని సూచించినది.

ఆంగ్ల భాషలో బోధించగల ఉపాధ్యాయుల తయారీకి సంస్థలను నెలకొల్పవలెనని ఇది

సూచించినది. అప్పటివరకు ఉన్న పాఠశాలలు, కళాశాలలు సరిపోవని కొత్తగా వాటిని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను పేర్కొన్నది. ఇంగ్లీషు భాష ప్రాథమిక స్థాయి నుండే బోధించవలెనని అప్పుడు మాత్రమే పై స్థాయిలలో సత్ఫలితములుండునని పేర్కొన్నది. మేధావులైన విద్యార్థులకు ఉపకార వేతనములు ఏర్పాటు చేయడంతోపాటు, స్త్రీ విద్యను ప్రోత్సహించవలెనని సూచించబడినది.

## హంటర్ కమీషన్ 1882

దీనిని గవర్నర్ జనరల్ రిప్పన్ నియమించెను. ఇది ఇచ్చిన సూచనలే 1882 హంటర్ కమీషన్‌గా గుర్తించబడినది. ఈ కమీషన్ ఉడ్స్ తాఖీదు ఇచ్చిన సూచనలను ఇచ్చుటతోపాటు కొన్ని సూచనలు అధికంగా చేసినది. ఉదా: ప్రాథమిక విద్యా అభివృద్ధి, స్త్రీ విద్యావ్యాప్తి వంటి ఉడ్స్ తాఖీదుతోపాటు ఇది గ్రాంట్-ఇన్-ఎయిడ్ అనునది సమర్థవంతంగా పనిచేయుచున్న ప్రైవేటు సంస్థలకు ఇవ్వవలెనని సూచించింది. భారతీయభాషలను కూడా ఆంగ్లభాషతోపాటు అభివృద్ధి చేయవలెనని ఇది సూచించింది.

విశ్వవిద్యాలయంలో ప్రవేశం కొరకు విద్యార్థులకు ఎంట్రాన్స్ ప్రవేశ పరీక్షా విధానం ఉండవలెనని ఇది సూచించినది. మరియు వృత్తి వ్యాపారములు చేయదలచుకొన్న విద్యార్థులకు తత్సంబంధిత విద్య ఇవ్వవలెనని సూచించినది. ఈ కమీషన్ పరీక్షా విధానంలో, బోధనా విధానంలో మార్పులు సూచించినది. దీని సూచనలకు అనుగుణంగా మాత్రమే 1882 సంవత్సరంలో పంజాబు విశ్వవిద్యాలయము, 1957లో అలహాబాదు విశ్వవిద్యాలయం ప్రారంభించబడినవి.

## భారతీయ విశ్వవిద్యాలయ చట్టం 1904

కర్జన్ ప్రభువు గవర్నర్ జనరల్‌గా ఉండగా 1904 విశ్వవిద్యాలయ చట్టము తయారు చేయబడినది. దీని ప్రకారం విశ్వవిద్యాలయములు విద్యతోపాటుగా పరిశోధనకు కూడా ప్రాధాన్యత ఇవ్వవలెను. ప్రతీ విశ్వవిద్యాలయంలోను 50కి తక్కువ కాకుండా పండితులు ఉండవలెను. ఈ పండితులలో చాలామందిని ప్రభుత్వమే నియమించును.

## సాండ్లర్ కమీషన్ 1917-19

ఆచార్య సాడ్లర్ కలకత్తా విశ్వవిద్యాలయపు ఉపాధ్యాక్షుడు. ఇతని అధ్యక్షతన ఏర్పడిన కమీషన్‌ను సాడ్లర్ కమీషన్ అని అందురు. దీని ప్రకారము విద్యలో అనేక మార్పులు తేబడినవి. విద్య అనునది 20 సంII పాటు ఉండవలెనని ఇది సూచించినది. గతంలో మెట్రిక్ పాసు అయినవారు విశ్వవిద్యాలయంలో చేరుటకు అర్హులు. కాని ఇకపై ఇంటర్‌మీడియట్ పాసు అయినవారు మాత్రమే విశ్వవిద్యాలయంలో చేరుటకు అర్హులు. ఇంటర్‌మీడియట్ తరువాత డిగ్రీ కోర్సు మూడు సంవత్సరములు

ఉండవలెను. విశ్వవిద్యాలయములకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వవలెనని ఇది సూచించినది. స్త్రీ విద్యా ప్రోత్సాహమునకు కలకత్తా విశ్వవిద్యాలయం మహిళా విద్యాబోర్డు ఏర్పాటు చేయబడినది. విశ్వవిద్యాలయములు సాంకేతిక విద్యను, ప్రయోగ విద్యను, ఆంగ్ల భాషలో అభివృద్ధి చేయవలెను. దీని సూచనల ప్రభావంగా మైసూర్, పాట్నా, బెనారస్, ఆలీఘర్, ఢాకా, లక్నో మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయములు స్థాపించబడినవి.

### హార్టాగ్ (Hert zog) కమీషన్ 1929

ఈ కమీషన్‌కు చైర్మన్ సర్ ఫిలిప్స్‌హైటి, ఈ కింది సూచనలను చేసినది.

1. నిర్బంధ ప్రాథమిక విద్య అమలుచేయవలెను.
2. మాధ్యమిక విద్య తరువాత విద్యార్థులను వివిధ సాంకేతిక రంగములకు మరలించవలెనని సూచించినది.
3. విశ్వవిద్యాలయములలో సమగ్రాభివృద్ధి ఉండవలెనని సూచించినది.

### ప్రాతిపదిక విద్య 1937

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మహాత్మాగాంధీ ఈ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టెను. కృత్యముల ద్వారా అభ్యాసనము అనునది దీని ధ్యేయం. అనగా పనులుచేయడం ద్వారానే విద్యార్థులు జ్ఞానం పొందెదరు. ఇందులో భాగంగానే జాకీర్ హుస్సేన్ కమిటి ఈ విద్య తాలూకు నిర్మాణం, ఉపాధ్యాయ శిక్షణ, పర్యవేక్షణ, పరిపాలన మరియు పరీక్షల విషయములలో కొన్ని ప్రణాళికలు తయారుచేసినది.

### 1944 సార్జంట్ రిపోర్టు

ఇది 6 నుండి 11 సం॥ లోపు పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించవలెనని సూచించినది. 11 నుండి 17 సం॥ వరకు గల పిల్లలకు విద్యతోపాటు సాంకేతిక విషయములు కూడా బోధించవలెనని సూచించినది. దీని తదుపరి వచ్చిన రాధాకృష్ణ కమీషన్ (1944–49) చేసిన సూచనలు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా కొనసాగించబడినది.

## 1.1.5 పాఠ్యవిషయం, బోధనా విధానము మరియు పాఠశాల వ్యవస్థపై ప్రభావం

విద్యా వ్యవస్థీకృతం కాని ప్రాచీన భారతదేశంలో విద్య రెండు విధాలుగా ఉండేది. అవి:

1. వేద విద్య, 2. వృత్తి విద్య

వేద విద్య అనునది కేవలం గురుకులాలలో మాత్రమే, కొన్ని వర్గములకు మాత్రమే ఉండేది. ఇందులో తల్లిదండ్రులు పిల్లలను విద్య పూర్తి అయ్యే వరకు గురుకులంలోనే ఉంచేవారు. గురువునే దైవ స్వరూపంగా భావిస్తూ, విద్యార్థులు వేదములు, (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం) ఉపనిషత్తులు మొ॥గు వేద విద్యలను అభ్యసించేవారు.

ఇక రెండవ విద్య వృత్తి విద్య. భారతదేశంలో ప్రతి కూలానికీ ఒక నిర్ధిష్ట వృత్తి నిర్దేశించబడినది. ఈ వృత్తిలోనే వారి జీవనాధారం సాగించేవారు. ఈ విధంగా చాకలి, మంగలి, దేవాంగ, బలిజ, కంసాలి, వడ్డెర మొ॥గు వివిధ కులాల వారికి వివిధ వృత్తులను నిర్దేశింపబడినవి. ఈ విద్యను కుటుంబ విద్య అనియు లేదా కుల విద్య అనియు పేర్కొనబడినది. ఈ విద్య తండ్రి నుండి లేదా కుల పెద్దల నుండి పిల్లలకు సంక్రమించేది. ఇదే వ్యవస్థీకృతం కాని విద్యావిధానం.

ఆంగ్లేయులు భారతదేశంలో వ్యాపారం నిమిత్తం ప్రవేశించి నెమ్మది నెమ్మదిగా భారత భూభాగానికి ఆక్రమించినారు. అప్పటివరకూ ఉన్న హిందువుల గురుకులాలు మరియు ఇతర పాఠశాలలు ముస్లింల మదర్సాలు మరియు ముక్తాబ్‌లు విద్యని అందిస్తుండేవి. అక్కడక్కడా ఇంగ్లీషు పాఠశాలలు ఉండేవి.

ఈస్టిండియా కంపెనీ 1813 ప్రాంతంలో కంపెనీ నిర్వాహణకు అవసరమైన ఉద్యోగాలను తయారు చేసుకోవడానికి మరియు క్రిస్టియన్ మతవ్యాప్తికి మిషనరి పాఠశాలలను స్థాపించుకోవడానికి అనుమతినిచ్చింది. అప్పుడు క్రిస్టియన్ మిషనరీలు భారతదేశంలో చాలా చోట్ల పాఠశాలలు స్థాపించాయి.

క్రిస్టియన్ మిషనరీలు స్థాపించిన పాఠశాలలు/విద్యాసంస్థల ప్రధాన ఉద్దేశ్యం కేవలం మతం పేరున ఈస్టిండియా కంపెనీకి కావలసిన ఉద్యోగులను తయారుచేయడమే. అందుకోసం విద్యాసంస్థల్లో ప్రధాన లక్ష్యాలుగా క్రిస్టియన్ మతప్రచారం మరియు బైబిల్ బోధన ఉంటాయి. ఒకే నియత కాలమానం ప్రకారం కేవలం ఆదివారం సెలవుతో నడుస్తాయి. ఒకేరకమైన విద్యాప్రణాళిక అమలుచేయబడుతుంది. బోధనాభాషగా ప్రాంతీయభాష ఉంటుంది. చరిత్ర, భూగోళం, వ్యాకరణం బోధించబడతాయి. విద్యా ప్రణాళిక ప్రకారం పాఠ్యపుస్తకాలను ముద్రించడం జరుగుతుంది. ఏకోపాధ్యాయ బోధన స్థానంలో బహుళ ఉపాధ్యాయ బోధన ప్రవేశపెట్టబడుతుంది.

ఉచిత పుస్తకాలు, ఉచిత భోజన వసతి, ఉచిత దుస్తులు, ఉచిత నివాస వసతి లాంటి సౌకర్యాలను అందించి క్రిస్టియనేతరులను విద్యాసంస్థల ద్వారా ఆకర్షించి వారికి మతబోధన చేసేవారు. కేవలం క్రిస్టియన్ మతం మాత్రమే మంచి జీవితాన్ని ఇవ్వగలదని నమ్మించడంలో విజయం సాధించడం

వల్లనే భారత గడ్డమీద క్రిస్టియన్ మతం నేటి స్థాయిని చేరుకోగలిగింది.

భారత ప్రజలు వారివారి అవసరాల దృష్ట్యా పాఠశాలల వైపు ఆకర్షింపబడటం జరిగింది. అయితే మతవ్యాప్తికి దోహదపడుతున్న క్రిస్టియన్ మిషనరీల చేష్టలను ఇష్టపడని కొందరు భారతీయులు ఆధునిక విద్యను అందజేయడం కోసం పాఠశాలలను స్థాపించారు. అందులో ఒకరు బ్రహ్మసమాజ స్థాపకుడు రాజా రామ్మోహనరాయ్. వీరు సమాజంలో అనేక మార్పులను తీసుకురాగలిగారు. సతీసహగమనాన్ని అడ్డుకున్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. బాల్యవివాహాలను వ్యతిరేకించారు. స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించాలన్నారు. ఇలా సమాజంలో స్త్రీల అంతస్థులో మార్పును తీసుకురావడం ద్వారా విద్యావిధనంలో మార్పులను ఆశించారు. తూర్పు, పశ్చిమ సంస్కృతుల అంతరాన్ని పూరించడానికి ప్రయత్నించారు. ప్రాంతీయ భాషయైన బెంగాలీ భాషతోపాటు పాశ్చాత్య సంస్కృతిని, శాస్త్రీయ విజ్ఞానాన్ని కూడా బోధించేవారు. దీనికోసం 1917 లో హిందూ కాలేజీని స్థాపించారు. ఇలాగే మైసూర్ రాజా మద్రాసుతో, ఫ్రేజరు ఢిల్లీలో విద్యాసంస్థలను ప్రారంభించారు. వీటికి ప్రభుత్వ, ప్రైవేటు గ్రాంటులు అందేవి.

భారతీయులు మానవులు కాదు, వారిలో సంస్కృతి మరియు నాగరికత లేదు, వారిని మార్చవలసిన బాధ్యత కంపెనీకి ఉంది. అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ విషయాల గురించి దంకన్ బ్రిటిష్ పార్లమెంటులో సుదీర్ఘంగా చర్చించారు. పర్యవసానంగా 1813 లో కంపెనీ నిబంధనను పునఃపరిశీలన చేయవలసిందిగా ఆదేశించడమైంది. ఇందులో భాగంగానే ఒక విద్యాసూత్రం చేర్చడం జరిగింది.

భారతదేశం సంస్కృతి, సాహిత్యాల వికాసానికి కవులను, విజ్ఞాన శాస్త్రవేత్తలను, పండితోత్తములను ప్రోత్సహించడానికి భారతీయులకు అవసరమైన శాస్త్రవిజ్ఞానాన్ని బోధించడానికి కంపెనీవారు తమ ఆదాయంలో సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయించింది. దీంతో ప్రప్రథమంగా 1813 లో భారతీయ విద్యావిధానంలో ఇంగ్లీషువారు అధికారికంగా జోక్యం చేసుకొన్నారు. కానీ ఇది సంపూర్ణంగా అమలు జరపడానికి దాదాపు 10 సంవత్సరాల కాలం పట్టింది. తరువాత కూడా ఇది మందకొడిగా సాగిందనే చెప్పాలి.

ఈ చట్టం ప్రకారం విద్యాసేవని అధికారికంగా చేయాలనే భావం, ప్రోత్సాహం, ఆలోచన కల్పించింది. 1800–1830 మధ్యకాలంలో మద్రాసు గవర్నర్ మన్రో, బొంబాయి గవర్నర్ ఎల్ఫిన్‌స్టన్, కలకత్తా గవర్నరు జనరల్ మింటో వంటి అధికారులు జార్విన్ కెండి వంటి విద్యాభిలాషగలవారు కలిసి విద్యా సంఘాలు స్థాపించి విద్యావ్యాప్తికి ఉదారంగా కృషి చేశారు. వీరు తమ రాష్ట్రాలలో గ్రామ గ్రామాల్లో దేశీయ సంప్రదాయ పాఠశాలలు స్థాపించడం, ప్రోత్సహించడం తాలూకు స్థాయిల్లో ఇంగ్లీషు పాఠశాలలు, రాష్ట్రానికి ఒక కాలేజీ స్థాపించారు. గ్రామ, దేశీయ పాఠశాలల్లో విద్యాభ్యాసం

మాతృభాషలోనే జరగాలని నిర్ణయించారు. బెంగాలు గవర్నరు అయిన మింటో ప్రాంతీయ భాషలో, పర్షియన్, సంస్కృత భాషలలో విద్యాబోధన జరగాలని, వాటితోపాటుగా ఇంగ్లీషు భాషలో బోధన జరగాలని సూచించారు. హిందూ బాలికల కోసం ప్రత్యేక పాఠశాలల్ని నెలకొల్పి వారికి ప్రోత్సాహకాల్ని ఇచ్చాడు. ఈ బాలిక పాఠశాలల్లో భాషా బోధనతోపాటు కుట్టుపని, అల్లిక, కుటీర పరిశ్రమ నేర్పేవారు.

తరువాత కాలంలో బెంగాల్‌లోని ఈశ్వరచంద్ర విద్యాసాగర్ పర్యవేక్షణలో కలకత్తా పరిసరాల్లో అనేక పాఠశాలలు స్థాపించారు. కానీ సాంఘిక, ఆర్థిక ఇబ్బందుల వల్ల వీటిలో చాలా వరకు ఆరంభంలోనే మూతపడ్డాయి. బాలికా విద్యను ప్రభావితం చేసిన వారిలో ప్రముఖపాత్ర వహించిన పాశ్చాత్య విద్యావేత్త, సంఘసంస్కర్త అయిన బెత్యూష్ మరియు హిందూ అయిన రాజా రామమోహన్‌రాయ్ వంటివారు హిందూ కళాశాల స్థాపించడానికి కృషి చేసి ఉన్నత విద్యను అందించడానికి పాటుపడ్డారు.

ఇదే వరుసలో బొంబాయి రాష్ట్ర గవర్నరు అయిన ఎల్ఫిన్‌స్టన్ ప్రోత్సాహంతో అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలు సాగాయి. ఇతని సలహాతో "స్కూల్ అండ్ స్కూల్ బుక్ సొసైటీ" అనే సంస్థను స్థాపించి విద్యాభివృద్ధికి గణనీయంగా సేవ చేశారు. కెప్టెన్ కెండీ ఆధ్వర్యంలో పూనా సంస్కృత కళాశాల నిర్వహించబడింది. ఇందులో భారతీయ శాస్త్రాలైన వేదాధ్యయనం, వ్యాకరణం, తర్కం, ఆయుర్వేదం లాంటివి బోధించడానికి ఏర్పాట్లు చేశారు. కానీ ఇందులో చదివిన వారికి ఉద్యోగవకాశాలు లేవు. తరువాతి కాలంలో విద్యార్థుల కోరికపైన ఆంగ్లభాషా బోధన కూడా జరిగింది. ఈ సంస్కృత విజ్ఞానం పట్ల ప్రజాదరణ  తగ్గి పాశ్చాత్య విజ్ఞాన బోధన పట్ల ఆకర్షణ పెరిగింది. కాలక్రమేణ పూనా సంస్కృత కళాశాల తరువాతి కాలంలో పూనా కళాశాలగా మారిపోయింది. ఇదే పంథాలో బొంబాయిలో ఇంజినీరింగు, వైద్య కళాశాలలు ఎల్ఫిన్‌స్టన్ ప్రోత్సాహంతో ప్రారంభించబడ్డాయి.

ఆంగ్లేయుడైన జార్విన్ అనే కంపెనీ ఉద్యోగి ఇంజినీరింగ్ తరగతులలో భారతీయులకు అర్థమయ్యేలా ప్రాంతీయభాష అయిన కొంకణి, మరాఠీలో తర్జుమా చేసి బోధించడానికి ప్రయత్నించారు. బొంబాయి స్కూల్ బుక్ సొసైటీ కూడా ఈ తరహా వినూత్న కార్యక్రమానికి స్వీకారం చుట్టి పుస్తకాలను సైతం ముద్రించింది.

ఈస్టిండియా కంపెనీ ప్రకటించిన లక్ష రూపాయలు ఎలా, ఎందుకు వినియోగించాలనే దానిమీద వివాహం ఏర్పడి ఆ గ్రాంటులు అంతగా వినియోగించుకోబడలేకపోయాయి. దీనికి తోడు పాఠ్యాంశాల గురించి ప్రాక్పశ్చిమ వివాదం, ఆంగ్లిస్టు వివాదం లాంటివి మరికొంత అస్తవ్యస్థ పరిస్థితులను ఏర్పరచాయి.

మెకాలే ప్రతిపాదనలని అంగీకరించిన గవర్నర్ జనరల్ లార్డ్ హార్డింగ్ ఉద్యోగావకాశాలను కేవలం ఆంగ్ల భాషను అభ్యసించిన భారతీయులకు మాత్రమే ఇవ్వాలని 1844 లో ఆదేశించాడు. దీని ఫలితంగా 1854 నాటికి ఇంగ్లీషు పాఠశాలలు మూతపడే స్థాయికి చేరుకొన్నాయి. ఆంగ్లభాషను బోధించే మాధ్యమిక పాఠశాలలకు తోడుగా కళాశాలలూ స్థాపించబడ్డాయి.

ఇలాంటి పరిస్థితుల్లో విద్యావిధానాన్ని పునఃపరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడి చార్లెస్ ఉడ్‌ని మార్గదర్శక సూత్రాలను సూచించాలని కోరడమైంది. ఉడ్ నివేదిక ప్రకారం, భారతీయ విద్యావ్యాప్తికి బ్రిటిష్ ప్రభుత్వం బాధ్యత వహించాలి. భారతీయ ప్రజ్ఞను, నైతిక విలువలను పెంచాలి. ఆంగ్లభాషను అభిరుచిగల వారికి బోధిస్తూ మిగతా వారందరికీ విజ్ఞానాన్ని మాతృభాషలోనే బోధించాలి. విశ్వవిద్యాలయాలను కలకత్తా, బొంబాయి, మద్రాసులో ఏర్పాటుచేసి కళాశాలల పర్యవేక్షణ, పరీక్షల నిర్వహణ ప్రమాణాలు కాపాడటం లాంటి బాధ్యతలను వాటికి అప్పగించాలి. విద్యాలయాల్లో మతబోధనపై తటస్థ వైఖరిని అవలంబించాలి. బాలికల, స్త్రీల విద్యని అందించే సంస్థలను వ్యక్తులను ప్రోత్సహించాలి. ఉపాధ్యాయ శిక్షణాలయాలను స్థాపించాలి. ప్రైవేటు సంస్థలకు తగిన ప్రోత్సాహాన్ని ఇవ్వాలి. విద్యని వివిధ స్థాయిలుగా విభజించి నిర్వహించాలి. ఉడ్ నివేదిక ఆధారంగా ప్రైవేటు విద్యాలయాల స్థాపనకు అవసరమైన సహాయక విరాళాల నియమావళి రూపొందించబడింది. 1857 లో మద్రాసు విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయం, బొంబాయి విశ్వవిద్యాలయం స్థాపించబడ్డాయి. ఇవి లండన్ విశ్వవిద్యాలయం తరహాలో నడిచాయి.

భారత ప్రభుత్వ పరిపాలన 1857 లో ఈస్టిండియా కంపెనీ నుండి బ్రిటిష్ రాణి చేతికి మారింది. ఫలితంగా 1871 లో విద్యాశాఖ నిర్వహణ బాధ్యత పూర్తిగా రాష్ట్రప్రభుత్వాలకు అప్పజెప్పడం జరిగింది. రాష్ట్రాలలో జిల్లా బోర్డులు, మునిసిపల్ విద్యాసంస్థలకు నిర్వహణా బాధ్యత బదిలీచేయడం జరిగింది.

లార్డ్ రిప్పన్ 1882 లో గవర్నర్ జనరల్‌గా బాధ్యత స్వీకరించిన తర్వాత హంటర్ అధ్యక్షతన మొదటి విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. హంటర్ కమీషన్ ప్రభావం వలన ప్రాథమిక పాఠశాలల బాధ్యతను ప్రభుత్వమే చేపట్టి విస్తారంగా పాఠశాలలను స్థాపించింది. అంతేగాక ప్రభుత్వ పాఠశాలలు లేనిచోట భారతీయ సంస్థల పాఠశాలలకు, కళాశాలలకు గ్రాంటు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందజేసింది. పాఠ్యప్రణాళికలో మార్పులు చేసింది. నిత్యజీవితానికి పనికివచ్చే భౌతికశాస్త్రం, వ్యవసాయం, క్షేత్రగణితం, బ్యాంకింగ్ మొదలైన పాఠ్యవిషయాలను ప్రాథమిక విద్యాప్రణాళికలో చేర్చడం జరిగింది. గిరిజనులకు, స్త్రీలకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యని అందించాలి.

లార్డ్ కర్జన్ 1899 లో భారతదేశపు గవర్నర్ జనరల్‌గా నియమించబడిన తర్వాత ఆయన భారతీయ పరిస్థితులకు అనుకూలమైన విద్యనందించే మార్పులు తీసుకురావడం కోసం 1902 లో విశ్వవిద్యాలయ కమీషన్‌ను ఏర్పాటుచేశాడు. విశ్వవిద్యాలయ కమీషన్ మూలంగా 1904 లో భారతీయ విశ్వవిద్యాలయ కమీషన్‌ను ఏర్పాటుచేశాడు. విశ్వవిద్యాలయ కమీషన్ మూలంగా 1904 లో భారతీయ విశ్వవిద్యాలయ చట్టం వచ్చింది. విశ్వవిద్యాలయాలకు మాధ్యమిక విద్యపై ఆధిపత్యం లభించింది. విద్యాశాఖ ప్రత్యేక విద్యాశాఖగా ఏర్పడింది. విద్యాప్రణాళిక మరియు పరీక్షా విధానంలో మార్పులు చేయబడ్డాయి.

గోపాలకృష్ణ గోఖలే 6–10 సం॥ల బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యని అందించాలని, కేంద్రప్రభుత్వంలో ప్రాథమిక విద్యకు ఒక శాఖ ఏర్పాటు చేయాలని, ప్రాథమిక విద్య నిర్వహణ కోసం చేసే ఖర్చులను స్థానిక సంస్థలు, ప్రభుత్వం 1:2 నిష్పత్తిలో భరించాలని ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో దానిలోని సభ్యునిగా వాదించాడు. తర్వాత 1911 లో ఒక బిల్లును ప్రవేశపెట్టాడు. బిల్లు తిరస్కరించబడిన బ్రిటిష్ ప్రభుత్వం 1913 లో నూతన విద్యావిధానాన్ని ప్రకటించింది.

నూతన విద్యా విధానంలో భాగంగా ఏర్పాటు చేయబడిన సాడ్లర్ కమీషన్ సూచనల మేరకు విశ్వవిద్యాలయాల్లో సాంకేతిక, వృత్తిపరమైన కోర్సులు ప్రారంభించడమైంది. 10+2+3 (పాఠశాల విద్య + ఇంటర్మీడియట్ + డిగ్రీ విద్య) విద్యా విధానం ప్రతిపాదించబడింది.

హర్టాగ్ కమిటి (1929) సూచనల ప్రభావం వల్ల ఉపాధ్యాయ శిక్షణ, శాస్త్రీయ దృక్పథం కలిగిన విద్యా ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

అబట్ మరియు ఉడ్ (1937) ఆధ్వర్యంలో విద్యావిధానంపై సమీక్ష జరిగింది. ఉపాధ్యాయులకు 2 సంవత్సరాల వృత్తి శిక్షణ ఇవ్వాలని, విద్య సాంకేతికపరమైనది అయివుండి నిత్యజీవితానికి పనికివచ్చేలా వుండాలని, శిశువిద్యకు ప్రాధాన్యము ఉండాలని, కృత్యాల ద్వారా బోధించాలని అబట్ మరియు ఉడ్ నివేదిక సూచించింది.

సార్జెంట్ అధ్యక్షతన ఏర్పడిన కమిటి (1944) సాంకేతిక, వాణిజ్య, ఇతర విద్యాకోర్సులు ఏర్పాటుచేయడం, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం, సాంఘిక మరియు వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం లాంటి అంశాలను సూచించింది.

1947 ఆగష్టు 15 న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అందరికీ విద్య అందించాలని కృషి జరుగుతోంది.

## 1.2.1 జాతీయోద్యమము - జాతీయత భావజాల చైతన్యాభివృద్ధి

19వ శతాబ్దం నందు భారతదేశంలో జాతీయోద్యమము ఒక ఉద్యమముగా ఆవిర్భవించినది. 1885 సం॥లో (Allah Octavian Hume) హ్యూమ్ అనే ఆంగ్లేయుడు కాంగ్రెస్ పార్టీని స్థాపించెను. నాటి ధనవంతుడు ఏ విధమగు కాలక్షేపము లేక కాంగ్రెస్ పార్టీలోకి చేరిరి. కానీ, ఇందు ప్రముఖులు చేరుట వలన ఇదే కాంగ్రెస్ పార్టీ జాతీయోద్యమమునకు ఒక వేదికగా మారినది. బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, లాల్ లజపతిరాయ్, సుభాష్ చంద్రబోస్, మహాత్మాగాంధీ, సర్దార్ వల్లబాయ్ పటేల్ వంటి వారందరూ కాంగ్రెస్ పార్టీలోకి చేరి జాతీయోద్యమమునకు దానిని వేదికగా చేసిరి. ఇది జాతీయోద్యమునకు ఒక కారణం కాగా ఇతర కారణములు ఈ విధముగా చెప్పవచ్చును. డల్హౌసి గవర్నల్ జనరల్గా ఉండగా భారతదేశంలో రైల్వేలను ప్రవేశపెట్టెను. అంతవరకు ఒంటెలు, ఎడ్లబండ్లు, గుర్రపు బండ్లు మాత్రమే వాడిన భారతీయులు సుదూర ప్రాంతములకు రైళ్లలో సునాయాసంగా ప్రయాణించగలిగిరి. దాని వలన దక్షిణ భారతీయులు కాశీ, ప్రయోగ, గయ వంటి క్షేత్రములు సులభంగా చూడగా ఉత్తర భారతీయులకు కంచి, మధుర, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రములు దర్శించే అవకాశం కలిగినది. దీనివలన దేశంలోని దూరభావములు పోయి జాతీయ సమగ్రత ప్రబలినది. అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు జరిగిన నాగపూర్, కలకత్తా, లాహోర్ వంటి సుదూర ప్రాంతములకు నాయకులందరూ అనతికాలంలో చేరుకొనెడివారు.

జాతీయోద్యమమునకు పత్రిక రంగం విశేష బలమిచ్చినది. బెంగాల్ సమాచార్, దక్కన్ టైమ్స్, ది హిందూ, కృష్ణా పత్రిక, ఆంధ్రపత్రిక, దేశబంధు వంటి పత్రికలు, బ్రిటిష్ అకృత్యాలను నిశితంగా విమర్శించి ప్రజలకు ఇంగ్లండ్ పట్ల అసహ్యతాభావము ఏర్పరచినవి.

గత పాఠ్యాంశాలలో చెప్పినట్లు ఆంగ్ల భాష ప్రవేశము భారతీయులను ఏకీకృతం చేసి ఒకరి భావములు మరియొకరు వ్యక్తపరచుకొనునట్లు చేసినవి.

భారతీయుల పట్ల బ్రిటిష్ వైఖరి భారతదేశంలోని పేదలనుండి ధనికుల వరకు తీవ్ర మనస్తాపము కలిగించినవి. భారతీయులు చెట్లను పూజించుట, సర్పములను పూజించుట, గోవులను పూజించుట వంటి పూజా విధానములను బ్రిటిష్వారు భారతీయులను అనాగరికులుగా వర్ణించిరి. వారి పరిశోధనలు కూడా "Half Negro Half Chainpanze" అని సంబోధించేవారు. గవర్నర్ జనరల్ లిట్టన్ పత్రికలను అణచివేయుట, కర్జన్ భారతీయుల పట్ల ద్వేషభావం భారతీయులను ఏకం చేసి జాతీయోద్యమమునకు ఉసికొలిపిరి. 1857 లో జరిగిన సిపాయిల తిరుగుబాటు ఆవుకొవ్వు, పందికొవ్వు పూసిన తూటాలను సిపాయిలకు ఇచ్చిరి. ఈ తూటాలు పేల్చవలనంటే కొవ్వుభాగం నోటితో కొరకవలెను. దీనివల్ల ఆవుకొవ్వు హిందువులను, పందికొవ్వు మహమ్మదీయుల సైనికులను

మనస్తాపమునకు గురిచేసినవి. దీనితో భారత దేశంలోని హిందూ, మహమ్మదీయుల వర్గములు జాతీయోద్యమమును సమర్థించినది.

బ్రిటిష్‌వారు విధానము విభజించు పాలించు అన్న విధానం. దీని ప్రకారం 1909 లో బెంగాల్ విభజన జరిగినది. 1935 భారత ప్రభుత్వ చట్టం బర్మాను భారతదేశమును వేరుచేసినది. ఇట్టి చర్యల వల్ల భారతదేశమును బలహీన పరచుటకే బ్రిటిష్ కంకణం కట్టుకున్నదని భావించి భారతదేశంలో స్వాతంత్ర్యం కొరకు వివిధ ఉద్యమములు జరిగినవి. వాటిలో ప్రధానంగా–

u 1909 వందేమాతరం ఉద్యమము. దీనినే బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమము. బంకింగ్ చంద్ర ఛటర్జీ ఆధ్వర్యంలో.

u 1917 లో చంపారన్ ఉద్యమము మహాత్మాగాంధీ నాయకత్వం వహించారు.

u 1920 లో సహాయనిరాకరణ ఉద్యమము.

u 1927 సైమన్ కమీషన్ వ్యతిరేక ఉద్యమము

1930 ఉప్పు సత్యాగ్రహము 1942 లో క్విట్ ఇండియా ఉద్యమము వంటి ఉద్యమము జాతీయోద్యమములో ప్రధానమయినవి.

ఈ కాలంలో జరిగిన విద్యావ్యాప్తి మహాత్మాగాంధీ యొక్క ప్రాతిపదిక విద్యావిధానం, జాతీయ విద్యాఉద్యమములు. కానీ జాతీయోద్యమములో వచ్చిన విద్యాఉద్యమములు ధనవంతులు, ఎగువ, మధ్యతరగతి వారికే కానీ, పేద–సామాన్యులకు ఉపయోపడలేదు. కావున ఈ విద్య కేవలం బద్రలోక్ (Bhadralok) ల కొరకు మాత్రమే అని వ్యాఖ్యానించబడినది. ఇట్టి విద్య అప్రభాస్వామికమైనది. మరియు దేశంలోని ప్రజలందరికి ఇది ఉపయోగపడలేదు. ఈ కాలంలో భారతీయ విద్య ఐరోపా ఉద్యోగస్వామ్య అధికారంలో ఉండేది. విద్య కూడా కేవలం పుస్తకజ్ఞానము, పరిశోధనకు దూరంగా ఉండేది. ఇది శ్వేతకాలరు (White kolor) ఉద్యోగములు ఇచ్చునవే కానీ కష్టపడి పనిచేయు వర్గములకు ఎంతవరకు ఉపయోగపడినది కాదు. కర్జన్ కేవలం ఉన్నతవిద్యకు ప్రాధాన్యత ఇచ్చారు కానీ, ప్రాథమిక, మాధ్యమిక విద్యలను పట్టించుకోలేదు. ఉన్నతవిద్య అనగా ధనవంతుల విద్య.

## జాతీయతా భావచాల చైతన్యాభివృద్ధి
## 1906 నుండి 1910 వరకు జరిగిన విద్యావ్యాప్తి

1906 లో ఇండియన్ ముస్లింలీగ్ అను ఒక మహమ్మదీయ పార్టీ ప్రారంభించబడినది. వీరు భారతదేశంలో మహమ్మదీయ విద్యా విధానం ఉండవలెనని బ్రిటిష్ వారిని కోరిరి. ఈ కాలములో జాతీయ విద్యా ఉద్యమమునకు స్పష్టమగు లక్షణములు లేకపోవుట వలన ఇది అమలుకు నోచుకోలేదు. విదేశీవస్తు బహిష్కరణ ఉద్యమములో విదేశీ బ్రిటిష్ వస్తువులను బహిష్కరించుట ధ్యేయం. కావున వస్తువులతోపాటు, బ్రిటిష్ స్కూలు, కళాశాలలు, కోర్టులు కూడా బహిష్కరించబడినవి. ఈ ఉద్యమము కర్జన్ అణచివేయుట వలన విద్యావ్యాప్తి జరుగలేదు. ఈ కాలం సతీష్ చంద్ర ముఖర్జీ, భగాబట్ చత్సుపతి (Bhagabat Chatuspathi) సంస్థని స్థాపించిరి. 1902 సం॥లో డాన్ సమాజం అనునది స్థాపించబడినది. 1901 లో బ్రహ్మచర్యా పాఠశాల స్థాపించబడినది. 1903 లో కాంగ్రా గురుకుల్ అనునది హరిద్వార్‌లో స్థాపించబడినది. దయానంద సరస్వతి ఇదే కాలంలో ఆర్య సమాజం అనే గురుకుల విద్యా విధానమును సమర్పించెను. 1906 లో డాన్ సమాజము (Dawn Society) జాతీయం విద్యా కౌన్సిల్‌గా మార్చబడినది. తూర్పుబెంగాల్ నందు జాతీయ మెడికల్ కళాశాల స్థాపించబడినది. మొత్తంపై 1906–10 మధ్యకాలం విద్యలో గణనీయమైన మార్పు కనబడలేదు.

## 1911 – 22 విద్యావ్యాప్తి

ఈ కాలంలో మహాత్మాగాంధీ రాజకీయాలలోకి ప్రవేశించెను. ఈ కాలంలో హిందువులు, మహమ్మదీయులు కూడా విద్యా ఉద్యమములో పాల్గొనిరి. ఈ జాతీయ ఉద్యమమునకు ప్రధాన కేంద్రం అలీఘర్ కనుకనే ఈ ఉద్యమమునకు అలీఘర్ ఉద్యమము అని పిలుచుట జరిగింది. ఈ కాలంలో జామియా – మిలియా – ఇస్లామియా అను సంస్థ ప్రారంభించబడినది.

కానీ ఇదే కాలంలో సహాయ నిరాకరణోద్యమము ప్రారంభించబడినది. అందులో భాగంగా మహాత్మాగాంధీ బ్రిటిష్ పాఠశాలకు గానీ, బ్రిటిష్ ఆర్థిక సహాయం పొందే పాఠశాలలకు గానీ విద్యార్థులను పంపవద్దు అనే పిలుపు నిచ్చుటతో దేశము మొత్తంపై బ్రిటిష్ విద్యాసంస్థలలో హాజరు గణనీయంగా తగ్గిపోయినది. ఈ కాలం భారతీయ విద్యావ్యాప్తికి అనిబిసెంటు కృషి చేసిరి. ఈ కాలంలోనే లాలా లజపతిరాయ్, జాతీయ విద్యా విధానముపై ప్రాధాన్యత చెప్పుటతో పాటు, ప్రజలకు ఆర్థిఖ పుష్టి ఉండవలెనని పంజాబ్ నేషనల్ బ్యాంకును స్థాపించెను. గోపాలకృష్ణ గోఖలే భారతీయ విద్యావిధానంలో భారతీయ సంస్కృతి, భాషా, అలవాట్లు, ఆచారములు, పద్ధతులు, వస్త్రధారణ, మతములను ప్రధాన్యత ఉండవలెనని చెప్పెను. భారతీయతకు తగు అనుగుణంగా అనేక సంస్థలు వచ్చినవి. రాజమహేంద్రవరంలో కందుకూరి వీరేశలింగం గారు ఒక ఆస్తిక పాఠశాలను స్థాపించిరి. అవి బ్రహ్మసమాజ సిద్ధాంతములపై ఆధారపడి పని చేసిన మాధ్యమిక పాఠశాల.

భారతీయులకు అనుగుణంగా అలీఘర్‌లో మహమ్మదీయ విద్యాలయం, గుజరాత్ విద్యాపీఠము, బీహార్ విద్యాపీఠము, కాశీ విద్యాపీఠము, బెంగాల్ జాతీయ విశ్వవిద్యాలయము, మహారాష్ట్ర విద్యాపీఠము, ఆంధ్ర విద్యాపీఠము వచ్చినవి. ఈ రెండో దశ విద్యావ్యాప్తి చౌరా చౌరి ఉదంతము తరువాత ముగిసినది.

## 1930- 38 : విద్యావ్యాప్తి

ఈ కాలం భారత జాతీయతా వాదములకు అత్యంత ముఖ్యమైనదే కాక, గరిష్ఠస్థాయికి చేరిన కాలం. 1930 సం॥లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహమునకు పిలుపు నిచ్చెను. ఉప్పు తయారుచేయరాదు అనే నిబంధనలను ధిక్కరించి లక్షలకొలది జాతీయవాదులు సముద్రప్రాంతములకు యాత్రలుగా పోయి ఉప్పు తయారీ ప్రారంభించిరి. దానిని 'దండయాత్ర' లేదా 'దండి సత్యాగ్రహము' అని అందురు. బ్రిటిష్‌వారు వేలకొలది జాతీయవాదులను అరెస్టు చేసి జైళ్ళు ఖాళీ లేకపోవుటచే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించి వాటిలో సత్యాగ్రహీయులను బంధించిరి. మహాత్మాగాంధీతో సహితంగా పెక్కుమంది అరెస్టు అయిరి.

ఇదే కాలంలో భారతీయులను తృప్తిపరచుటకు బ్రిటిష్ ప్రభుత్వం మూడువ రౌండ్ టేబుల్ సమావేశములను ఏర్పరిచిరి. గాంధీ జైలులో ఉండుటచే మొదటి సమావేశమునకు ఆయన హాజరుకాలేదు. మహాత్మాగాంధీ, బి.ఆర్. అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక విఫలమైనది. బి.ఆర్. అంబేద్కర్ రాజకీయ, ఉద్యోగ విద్యావ్యవస్థలలో దళితులకు రిజర్వేషన్లు కావలెనని కోరగా, రిజర్వేషన్లు అనేవి స్వాతంత్ర్య భారతంలో చర్చించవలసిన అంశంగానీ బ్రిటిష్ పాలనలో కాదు అని గాంధీ తిరస్కరించుటచే ఈ ఒడంబడిక (గాంధీ అంబేద్కర్) విఫలమైనది. 1938 లో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభమగుటతో భారతీయ విద్యా ఉద్యమము ఎంతమాత్రము ముందుకు పోలేదు. 1937 లో రాష్ట్రములకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ఘనవిజయం సాధించినది. దీనితో రాష్ట్రములకు స్వతంత్రప్రతిపత్తి ఇచ్చి బ్రిటిష్ ప్రభుత్వం దీనిని రద్దు చేసినది. ఈ కాలంలో భారతీయ విద్యావ్యాప్తికి కృషి చేసిన సంస్థలు జామియా–మిలియా–ఇస్లామియా, కాంగ్రెస్ గురుకుల్, జాతీయ వైద్య కళాశాల, జాదవ్ పూర్ పాలిటెక్నిక్, విశ్వభారతి, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయము, గుజరాత్ విద్యాపీఠం ప్రముఖ పాత్రను నిర్వహించినవి. ఈ కాలంలో విద్యావ్యాప్తి విఫలమగుటకు ప్రధాన కారణము ఈ కిందివిధముగా వర్గీకరించవచ్చును.

1. ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజకీయంలో పాల్గొనటం వలన జైళ్ళకు పంపబడిరి.
2. ఈ ఉద్యమమునకు కావలసిన ధనసహాయము సమకూరలేదు. జస్టిస్ పార్టీ వంటి పార్టీలు బ్రిటిష్ విద్య విధానమును సమర్థించినవికానీ, భారతీయ విరాళములు ఇవ్వలేదు. దేశంలో

దళితులు స్వాతంత్ర్యం వచ్చిన అధికారము అగ్రవర్ణములకు పోవును అనే భయంతో ఈ విద్యా ఉద్యమమునకు దూరంగా ఉండిరి.

3. విద్య అన్నది భారత ప్రభుత్వ (బ్రిటిష్ గవర్నర్ జనరల్) ఆధీనంలో ఉండుటచే ఈ ఉద్యమమునకు ప్రభుత్వం స్ఫూర్తి నివ్వలేదు.

4. స్వతంత్ర్యం లేని భారతదేశంలో భారతీయ విద్యావిధానం కూడా స్వాతంత్ర్యం లేక విఫలమైంది.

5. పెక్కు సంస్థలకు ఇంగ్లండ్ ప్రభుత్వం ఆర్థికసహాయం (Grant in Aid) ఇవ్వలేకపోవుట లేదా నిలిపివేయుటతో ఈ ఉద్యమము విఫలమైంది.

6. ఈ ఉద్యమమునకు భారతీయ మహమ్మదీయులు దూరముగా ఉండిరి.

7. భారతీయ విద్యా ఉద్యమము కొత్తదనం లేని సంస్కరణ కావున ఇది ఎక్కువమంది దృష్టిని ఆకర్షించలేకపోయింది.

కానీ ఇచ్చట విద్యావ్యాప్తి పూర్తిగా శూన్యమని భావించరాదు. 1912–17, 1917–22, 1922–27, 1927–32 నివేదికల ఆధారంగా విద్యాప్రమాణము పెంచబడినది. విద్యాసంస్థలలో అధికమైన బాల బాలికల, ఉపాధ్యాయుల సంఖ్యయే ఇందుకు నిదర్శనము.

నిర్బంధ, ప్రాథమిక ఉచితవిద్య పేద వర్గములను విద్య వైపు ఆకర్షించినది. ఈ కాలంలో మాతృభాష విద్యాబోధనకు డిమాండ్ పెరుగుటతో మాతృభాషను బోధనలో ఒక భాగముగా చేయుటకు చర్చలు గైకొనబడినవి.

ఈ కాలంలో హిందీభాషను జాతీయభాషగా చేయు అభిప్రాయం తొలిసారిగా పుట్టినది.

మహాత్మాగాంధీ బెసిక్ విద్యావిధానం ఈ కాలంలో ఊపందుకున్నది.

ఈ కాలంలో అధికసంఖ్యలో స్త్రీలు విద్యావంతులు అగుటయే కాక, సరోజిని నాయుడు వంటివారు ఆంగ్లంలో పద్యము రచించుట కూడా జరిగినది.

వివిధ స్కూళ్లలో వందేమాతరం ప్రార్థనగీతంగా పాడే పద్ధతి ప్రవేశపెట్టబడినది. మరియు జాతీయోద్యమ నాయకుల పటములను తరగతిగదుల గోడలకు అలంకరణగా చేయు పద్ధతి మొదలైనది.

1900 సం॥ నుండి 1938 వ సం॥ వరకు జాతీయోద్యమ కాలంలో జరిగిన విద్యాభివృద్ధిని మూడు దశలుగా అధ్యయనం చేయవచ్చును. అది

1906 నుండి 1910 వ సం॥ వరకు మొదటిదశ, 1911 నుండి 1922 సం॥ వరకు

రెండవదశ. మరియు 1930 నుండి 1938 వ సం॥ వరకు మూడవ దశ. ఈ సంవత్సరములకు ఉన్న ప్రాధాన్యత చేత ఈ దశలను సంవత్సరములకు అనుగుణంగా చేయబడినవి ఉదా 1906 లో ఇండియన్ ముస్లిమ్ లీగ్ అను రాజకీయ పార్టీ ఏర్పడినది. 1910 మింటో మార్లే సంస్కరణల ద్వారా ముస్లిములకు రాజకీయములలో రిజర్వేషన్లు కల్పించబడినవి. 1911 లో మహ్మదీయులు మరియు హిందూ మధ్యక్రమంగా విరోధిభావం పెరిగినది. 1922లో చౌరి చౌరా ఉదంతంలో సహాయ నిరాకరణోద్యమం నిలిపివేయబడినది. 1930 లో ఉప్పు సత్యాగ్రహం మరియు 1938 లో రెండవ ప్రపంచయుద్ధ ప్రారంభం మొదలగు ముఖ్యఘట్టముల మధ్య జరిగిన విద్యావ్యాప్తిపై మూడు భాగములుగా అధ్యయనం చేసి, ఈ పాఠ్యాంశంలో రూపొందించుట జరిగినది.

## 1939–47 వరకు జరిగిన విద్యావ్యాప్తి

ఈ కాలం నందు రెండవ ప్రపంచయుద్ధము తీవ్రంగా జరుగుటచే బ్రిటిష్ ప్రభుత్వం యుద్ధమునకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. ముఖ్యంగా సుభాష్ చంద్రబోస్ జైహింద్ నినాదంతో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జపాన్‌తో చేతులు కలిపి Indian National Army అను సైన్యంతో తూర్పువైపు నున్న బ్రిటిష్ స్థావరములను అనగా బర్మా, అండమాన్ నికోబార్ ప్రాంతములను కబలించెను. ప్రస్తుతం బంగ్లాదేశ్ అని పిలువబడు తూర్పు పాకిస్తాన్‌లోని కొంతభాగం సుభాష్ చంద్రబోసు ఆధీనములో భారత జాతీయ సైన్యం ఆధిపత్యంలోనికి వచ్చినది. విపరీతమగు యుద్ధఖర్చులతో బ్రిటిష్ ప్రభుత్వం విద్యతో సహితంగా సంక్షేమ కార్యక్రమములను తగ్గించినది.

ఇదే కాలంలో 1942 సం॥ నందు మహాత్మాగాంధీ 'క్విట్ ఇండియా' ఉద్యమమునకు పిలుపునిచ్చెను. దీనితో విశ్వవిద్యాలయములు, కళాశాలలు, పాఠశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్లీడర్లు మొదలగునవన్ని వర్గములు ఈ ఉద్యమములో పాల్గొనుట వలన విద్యావ్యవస్థ దాదాపు స్తంభించినదని చెప్పవచ్చును. భారతీయుల దృష్టి మళ్లించుటకు బ్రిటిష్ ప్రభుత్వం విద్యను అభివృద్ధి చేయుచున్నామా? అనునట్లుగా సార్జెంట్ కమీషన్‌ను నియమించినది.

ఈ సార్జెంట్ కమీషన్ నివేదిక CABE రిపోర్టుగా కూడా పిలువబడుచున్నది. దీనినే 'ఉత్తర యుద్ధ విద్యాభివృద్ధి' కార్యక్రమముగా బ్రిటిష్‌వారు పేర్కొనిరి.

కానీ సార్జెంట్ కమీషన్ నివేదిక భారతీయ రాజకీయ నాయకులను గానీ, విద్యావేత్తలను కానీ తృప్తిపరచలేకపోయినది. ఇట్టి పరిస్థితులు ఈ క్రింది ప్రముఖ కారణములచే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశమునకు స్వాతంత్ర్యం ఇచ్చుటకు నిశ్చయించినది. అవి :

1. భారతీయులు విపరీతముగా పెరుగుతున్న స్వాతంత్ర్యకాంక్షలు మరియు ఉద్యమములు.
2. విపరీతమగు యుద్ధ వ్యయాలు.

3. అమెరికా, రష్యా వంటి దేశములు భారతదేశమునకు స్వాతంత్ర్యం ఇవ్వవలెనని ఇచ్చిన సలహాలు.

4. ఇంగ్లండ్‌లో రాజకీయ సంక్షోభము వచ్చి ఎన్నికలలో కన్సర్వేటివ్ పార్టీ పరాజయం పొందుట.

5. శ్రామిక ఉద్యములకు మద్దతు నిచ్చు లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చుట.

6. మహాత్మాగాంధీ అహింసా విధానం. సత్యాగ్రహ పద్ధతి పెక్కుదేశముల దృష్టి నిరీక్షించుట వంటి కార్యక్రమములకు విధిలేక బ్రిటిష్ ప్రభుత్వం 1947 భారతస్వాతంత్ర్యం చట్టాన్ని బ్రిటిష్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించినది. కావున 1939–47 కాలం విద్యావ్యాప్తి కంటే ఉద్యమ తీవ్రతకు మాత్రమే ప్రధానమయినది.

## 1.2.2. విద్యా సంస్కరణలు మరియు వారసత్వం

భారతీయ విద్యావిధానం చరిత్ర అత్యంత విలువైనదే కాక ఆశ్చర్యమైనది కూడా. దానిని తెలుసుకోవడం ద్వారా భారతీయ విద్యావిధానంలో జరిగిన సంస్కరణలతో పాటు అది అందించిన ఉత్తరదాయిత్వాన్ని అర్థం చేసుకోవచ్చు.

ప్రపంచంలోనే మొదటగా భారతదేశంలో విద్యావ్యాప్తి జరిగింది అనడానికి ఆధారంగా మను శ్లోకంలో చెప్పినట్లుగా భారరతదేశంలో గల బ్రాహ్మణోత్తములు సత్ప్రవర్తనను కలిగివుండి విజ్ఞానాన్ని సముపార్జించి యావత్ ప్రపంచానికే విజ్ఞాన జ్యోతిని అందిస్తూ మానవత్వాన్ని గుర్తింపజేశారు.

వేదకాలంలో (క్రీ.పూ. 1000 వరకు) విద్య అనేది ఆశ్రమాలలో జరిగేది. అప్పుడు నియత పాఠశాలలు గాని, నియత పాఠ్యప్రణాళికలు గాని లేవు. గురువులు శిశువులకు ఆచరణాత్మక విద్యను అందించేవారు. తల్లిదండ్రులు ఉపనయనం నిర్వహించిన తర్వాత పిల్లల్ని గురుకులాల్లో చేర్చేవారు. ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు తమ తోటి పిల్లలకి బోధన జరిపేవారు. విద్యా ప్రక్రియ అంతా శిష్యుడు సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించే లక్ష్యంగా జరిగేది. సంక్షిప్తంగా చెప్పాలంటే విద్యాలక్ష్యాలు సత్‌శీలం, సత్ప్రవర్తన, వేదాలు ఇక్కడ పాఠ్యపుస్తకాలు వీటితో పాటుగా భాష, వ్యాకరణం, వ్యుత్పత్తి, జ్యోతిష్యం, ఛందస్సులతో పాటుగా సమాజానికి ఉపయోగపడే వ్యాయామ విద్య, ఆరోగ్యవిద్య, నైతిక విద్య, తర్కం, వ్యవసాయం లాంటివి నేర్పించబడేవి. బోధన ఆర్య సంప్రదాయ పద్ధతిలో ఉపనిషత్తులు ప్రభావంతో సంస్కృత భాషలో జరిగేది. శీలనిర్మాణానికి దోహదపడే సన్నివేశాలను కల్పిస్తూ సాగిన విద్య నాణ్యతలో ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచింది. గురుకులాలు/ ఆశ్రమాలు ఆ తర్వాత విశ్వవిద్యాలయ స్థాయికి చేరి (వారణాసి, తక్షశిల) అంతర్జాతీయ ఖ్యాతిని గడించాయి. విద్యానంతరం స్నాతకోత్సవం (కన్వొకేషన్) లాంటి కార్యక్రమాలు ఉండేవి.

వేదకాలానంతరం ఉపనిషత్తుల ప్రభావం బాగా ఉండేది. స్త్రీ విద్యకి ప్రాధాన్యత ఇవ్వబడినది.

బాలికల విద్యకోసం స్త్రీ ఉపాధ్యాయునులను నియమించేవారు. ఇప్పుడూ వేదాలే పాఠ్యగ్రంథాలు క్రమంగా వర్ణవ్యవస్థ తగ్గిపోయి కులవ్యవస్థ ప్రారంభమైంది. కులానికి సంబంధించిన విద్యను బోధిస్తూ సామాజిక జీవనాన్ని గడపడమే విద్యాలక్ష్యమైంది. మను సిద్ధాంతం ప్రఖ్యాతమైంది. మానవుని పుట్టుకతోనే లభించే హక్కుగా విద్య మారింది. మతపరమైన అంశాలకు ప్రాధాన్యమిస్తూ మతగ్రంథాలు, సూత్రాలు అందించబడ్డాయి.

బ్రాహ్మణత్వంలోని కొన్ని లోపాల వలన బౌద్ధమతం భారతదేశంలో బాగావిస్తరించింది. అంతకుముందు గురువుకేంద్రంగా సాగిన విద్య సాంస్కృతిక సంరక్షకులుగా భావించబడిన బౌద్ధసన్యాసుల చేతుల్లోకి పోయింది. బౌద్ధ విద్య మొదట బౌద్ధ బిక్షువులకే అందించబడినా క్రమంగా అది విస్తరించబడి బౌద్ధ చరిత్రతోపాటుగా సంస్కృత సాహిత్యం, ఖగోళశాస్త్రం, వైద్యశాస్త్రం, న్యాయశాస్త్రం, రాజనీతిశాస్త్రం, పరిపాలనాపద్ధతులు బోధించబడ్డాయి. బౌద్ధ విద్యావిధానం వృత్తి విద్య, పారిశ్రామిక విద్యపై కూడా శ్రద్ధ కనబరిచింది. బౌద్ధ విద్యాలయాలు విదేశీ విద్యార్థులను ఆకర్షించి అత్యున్నత విజ్ఞాన కేంద్రాలుగా గుర్తించబడ్డాయి. (నాగార్జున, తక్షశిల, నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలు).

మహమ్మదీయులు భారతదేశాన్ని పరిపాలించే పరిస్థితుల్లో వారి విద్యను అమలుచేయడం ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలుగా ముక్తబ్‌లు, ఉన్నత పాఠశాలలుగా మదర్సాలు ఉండేవి. ఇస్లాం మతవ్యాప్తికి విద్యని ఉపయోగించినా మక్తబ్‌లలో అరబ్బీ, పర్షియన్, హిందీ భాషలలో బోధిస్తూ విద్యార్థులకి పఠనం, లేఖనం, మహమ్మదీయ న్యాయశాస్త్రం, మతం, యుద్ధ విద్యలు, పరిపాలనాంశాలు నేర్పేవారు. మక్తబ్‌లలో విద్య పూర్తిచేసుకున్న తర్వాత మదర్సాలలో చేరి లౌకిక మత విద్యలు, అరబ్బీ, వ్యాకరణం, సాహిత్యం, తర్కం, తత్త్వం, న్యాయశాస్త్రం, ఖగోళశాస్త్రం, గణితం, చరిత్ర, భూగోళం, వైద్యవిద్య మొదలయినవి 12 సంIIలు నేర్పేవారు. ఉన్నతోద్యోగులుగా నియమించబడే వారికి నీతిశాస్త్రం, గణితం, వ్యవసాయం, ఖగోళశాస్త్రం, గృహవిద్యలు, రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆబ్బురీతి ఇలాహీ బోధనాంశాలుగా ఉండేవి.

భారతదేశ పట్టణప్రాంతాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో హిందూ సంస్కృతి విద్యావ్యాప్తికి హిందువులు బాగా కృషి చేశారు. హిందూ విధానంలో మానవసేవయే మాధవసేవగా భావించి అన్ని వర్గాలవారికీ విద్య అందించబడింది. భగవంతుని దృష్టిలో అందరూ సమానమే అని భావించబడటం వలన విద్య అందరికీ అందించబడింది బోధన మాతృభాషలోనే జరిగేది.

ఆంగ్లేయులు మొదటగా క్రైస్తవ మతవ్యాప్తికోసం మిషనరీల ద్వారా పాఠశాలలను ప్రారంభింప చేశారు. మద్రాస్ గవర్నర్ మన్రో, బొంబాయి గవర్నర్ ఎల్విన్ స్టన్, కలకత్తా గవర్నర్ మింటో లాంటివారు విద్యాసంఘాలు ఏర్పాటుచేసి సంప్రదాయ పాఠశాలలు తాలూకా స్థాయిలో ఇంగ్లీష్ పాఠశాలలు, రాష్ట్రస్థాయిలో ఒక కాలేజీ స్థాపించడంలో సహాయపడ్డారు. పర్షియన్, సంస్కృత భాషలతో

పాటుగా ఇంగ్లీష్‌లోనూ బోధణ జరగాలని మింటో సూచించాడు. బాలికలకు బాలికల పాఠశాలల్లో భాషా బోధనతోపాటుగా కుట్టుపని, అల్లిక, కుటీరపరిశ్రమల నిర్వహణలాంటివి నేర్పేవారు.

ఈస్టిండియా కంపెనీ విద్యాగ్రాంటు విధానం వివాదాస్పదమై పెద్దగా ప్రయోజనాలు సాధించలేకపోయింది. దానికితోడు పాఠ్యాంశాల గురించిన ప్రాక్ పశ్చిమ వివాదం, బోధనాభాష గురించిన ఆంగ్లిస్టు క్లాసిస్టు వివాదం విద్యకి ప్రతిబంధకాలయ్యాయి. మెకాలే అథోముఖ వడపోత విధానం మూలంగా ఉన్నత కులాలు వెనుకబడిన కులాల మధ్య అంతరాలకి దారితీసింది. మెకాలే సూచన మేరకు భారతదేశంలో ఆంగ్ల విద్యావిధానం ప్రవేశపెట్టడం జరిగింది. మెకాలే ప్రతిపాదనలని గవర్నర్ లార్డ్ హార్డింగ్ అమలుజరపడం వలన ప్రభుత్వోద్యోగాలు పొందడం కోసం ఉన్నత కులాల్లో ఇంగ్లీష్ పాఠశాలలపై మోజు పెరిగి ఆంగ్లమాధ్యమ పాఠశాలలు గణనీయంగా పెరిగింది. ఉడ్ తాఖీదు సూచనల మూలంగా లండన్ విశ్వవిద్యాలయం నమూనాలో మద్రాసు, కలకత్తా, బోంబే విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. మెట్రిక్యులేషన్ పరీక్షకు అప్పుడే నాంది పడింది. హంటర్ కమీషన్ సూచనల మేరకు ప్రాథమిక పాఠశాలల స్థాపన మరియు నిర్వహణకు ప్రభుత్వమే చేపట్టింది. పాఠ్యప్రణాళికల్లో మార్పులు చేసి, నిత్య జీవితంలో ఉపయోగపడే భౌతికశాస్త్రం, వ్యవసాయం, క్షేత్రగణితం లాంటి వాటిని ప్రవేశపెట్టడం జరిగింది. గిరిజనులకు, స్త్రీలకు, వెనుకబడిన వర్గాల వారికి ఉచితవిద్య అందించబడింది.

విశ్వవిద్యాలయ కమిషన్ (1902) సూచనల మేరకు మాధ్యమిక పాఠశాల విద్య విశ్వవిద్యాలయాల నియంత్రణలోకి వచ్చింది. పాఠ్యప్రణాళికలు నిత్యజీవితానికి తోడ్పడేలా రూపొందించబడ్డాయి. పరీక్ష విధానంలో మార్పులు చేయబడ్డాయి. ప్రత్యేక విద్యాశాఖ ఏర్పడింది. భారతీయ విశ్వవిద్యాలయాల చట్టం (1904) వచ్చింది. అయితే ఈ విద్య అంతా పరిపాలనకు కావలసిన ఉద్యోగులను తయారుచేయడానికి మాత్రమే పరిమితమై ప్రజల ప్రజ్ఞ నిర్లక్ష్యం చేయబడింది.

గోఖలే 1911 లో ఇంపీరియల్ లెజిస్లేచర్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోయినా దాని ప్రభావ ఫలితంగా 1913 లో నూతన విద్యావిధానం అమలులోకి వచ్చింది. దీని మూలంగా హిందూ విశ్వవిద్యాలయం (బెనారస్, 1916), ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాదు, 1918), విద్యనుండి ఇంటర్మీడియట్ వేరు చేయబడింది. విశ్వవిద్యాలయ విరాళాల సంఘం (UGC) ఏర్పాటు చేయబడింది. విశ్వవిద్యాలయాల్లో సాంకేతిక వృత్తివిద్యాకోర్సులు ప్రారంభించబడ్డాయి. హర్టాగ్ కమిటి ఫలితంగా వృత్తివిద్యా శిక్షణ ప్రారంభమైంది. ఉపాధ్యాయ శిక్షణ ప్రారంభమైంది. శాస్త్రీయ దృక్పథం కలిగిన పాఠ్యప్రణాళికలు అందుబాటులోకి వచ్చాయి. అబట్ మరియు ఉడ్ నివేదిక (1937) మూలంగా ఉపాధ్యాయులకి వృత్తి శిక్షణ, విద్య సాంకేతికపరంగా ఉండటం, శిశు విద్య కృత్యాల ద్వారా బోధన లాంటి అంశానికి ప్రాధాన్యత లభించింది. సార్జంట్ ప్రణాళిక (1944)

సూచనల మేరకు సాంకేతిక, వాణిజ్య, వృత్తి విద్యాకోర్సులు ఏర్పాటయ్యాయి. నిరక్ష్యరాస్యత నిర్మూలన కార్యక్రమాలు అమలయ్యాయి. ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు కొత్తరకం పుచ్చుకొన్నాయి. వికలాంగులకు ప్రత్యేక విద్యాసౌకర్యాలు ఏర్పాడ్డాయి. సాంఘిక, వినోద కార్యక్రమాలు విద్యావిధానాల్లో భాగాలయ్యాయి.

ఆంగ్లేయుల విద్యావిధానాలు భారతదేశానికి ఆధారాలుగా నిలిచి తన స్వంత విద్యావిధాన రూపకల్పనకు తోడ్పడ్డాయి. స్వాతంత్ర్య పూర్వ విద్యావిధానాలు స్వాతంత్ర్యానంతర విద్య గట్టి పునాదులనే వేశాయి.

## 1.2.3 విద్యలో జాతీయతా భావజాల కల్పనలు, వాటి ప్రభావము

ఆంగ్ల ప్రభుత్వ విభజించు పాలించు విధానాన్ని మరియు బెంగాల్ విభజన వెనుకగల అర్థాన్ని గ్రహించిన భారతీయులు విదేశీ వస్తు బహిష్కరణను నిర్వహించారు. దానితో ఆర్థిక జాతీయవాదం మరియు "భారతదేశం భారతీయులదే" అనే భావం భారతీయుల్లో వికసించి భారత దేశానికి ఒక జాతీయ విద్యావిధానం ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించడం జరిగింది.

కలకత్తాలో 1906 లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో జాతీయ లక్ష్యాలను సాధించగలిగే జాతీయ విద్యకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చింది. జాతీయతస్ఫూర్తి గల నాయకులు జాతీయవిద్య కోసం తీవ్రతర ప్రయత్నాలు చేశారు. గోపాలకృష్ణ గోఖలే ఉచిత నిర్బంధ విద్య అందించాలని లెజిస్లేటివ్ కౌన్సిల్ బిగి తన వాదనను వినిపించడం జరిగింది. ఆయన ఆలోచనలకు అనుగుణంగా 1913 లో నూతన విద్యావిధానం అమలులోకి తేబడింది.

కేంద్ర ప్రభుత్వంలో 1945 సెప్టెంబర్ 1 న ప్రత్యేక విద్యాశాఖ ఏర్పాటయింది. 1937 లో కాంగ్రెస్ ఏడు రాష్ట్రాల్లో పరిపాలనా బాధ్యతలను తీసుకోవడంద్వారా విద్యా సంస్కరణలు చేపట్టే అవకాశం లభించింది. మహాత్మాగాంధీ ఈ సంస్కరణోతద్యమాన్ని మరికొంతముందుకు తీసుకువెళ్లి ప్రాతిపదిక విద్యని ప్రవేశపెట్టడం జరిగింది. భారతీయుల చర్చలు, ప్రసంగాలు మూలంగానే ఆంగ్లప్రభుత్వం అనేక విద్యా పథకాలను ప్రారంభించింది. భారతీయులకు ఆంగ్లసాహిత్యం అందుబాటులోకి తెచ్చివిజ్ఞాన సంపదను పెంచడంతో ఎంతగానో తోడ్పడ్డాయి. భారతీయుల ఆలోచనలకు తగినట్లుగా శాస్త్రీయ గ్రంథాలు పలు భారతీయ భాషల్లో అందుబాటులోకి వచ్చాయి. ఆధునిక భావమైన ప్రజాస్వామ్యం అందుబాటులోకి రావడం చాలా గొప్ప విషయం.

ప్రతి ప్రభుత్వం విద్యావిధానంపై జరిగిన ప్రతిచర్చలోని ప్రతి ప్రసంగానికి జాతీయ చైతన్యం విద్యాసంస్కరణలు ఎంతగానో ఉపకరించాయి. వాటి ప్రభావ ఫలితమే ప్రతి సందర్భంలోను

విద్యావిధానాల్లోను మార్పులు చేర్పులు.

## 1.3.1 స్వాతంత్ర్యం పూర్వ భారతదేశంలో సామాజిక ఉద్యమాలు

స్వాతంత్ర్యం పూర్వం భారతదేశంలో ముఖ్యంగా సామాజిక ఉద్యమాలు బ్రహ్మసమాజం మరియు ఆర్యసమాజం ఆధ్వర్యంలో జరిగాయి.

బ్రహ్మ సమాజము

రాజారామ్ మోహన్ రాయ్ బ్రహ్మసభను మొదట కలకత్తాలో 1828లో స్థాపించాడు. సభ అనంతరం సమాజ్‌గా రూపాంతరం చెందింది. బ్రహ్మ సమాజ్ వేదాలలో ప్రస్తావించిన కర్మకాండలు, కృతువులు మరియు యజ్ఞయాగాలతో ప్రమేయం లేని విధానానికై ప్రయత్నించింది. ఉపనిషత్తుల సారాంశమైన విశ్వజనీన భావనలు ప్రచారం చేయడానికి సిద్ధపడింది. నిర్గుణోపాసన లేదా ఏకీస్వరోపాసన బ్రహ్మసమాజ్ యొక్క మూల సూత్రమైంది. తన సామాజిక సంస్కరణ వాదంలో భాగంగా బ్రహ్మ సమాజం స్త్రీజనోద్ధరణకు ప్రాధాన్యతనిచ్చింది. రాజారామ్‌మోహన్ రాయ్ స్త్రీ విముక్తి ఉద్యమాలకు ఆద్యుడు. అన్ని రంగాలలో స్త్రీలకు పురుషులతో సమాన స్థాయి కల్పించయత్నించాడు. బహుభార్యాత్వం మీద దాడిచేశాడు. వితంతువుల్ని దయనీయ స్థితికి దిగజార్చే ఆచారాల్ని నిరసించాడు. స్త్రీకి ఆస్తి హక్కు వారసత్వ హక్కుల కొరకు పోరాడాడు. ప్రజల్ని చైతన్య పరచి సతీసహగమన నిషేధ చట్టానికి కారకుడయ్యాడు.

అభ్యుదయ వాదానికి, సంస్కరణ వాదానికి అవసరమైన ఇంగ్లీషు విద్యావిధానం లేదా పాశ్చాత్య విద్యావిధానం ప్రవేశపెట్టడానికి కూడా బ్రహ్మసమాజం తోడ్పడింది.

సంస్కరణవాదంతోపాటు ప్రజా చైతన్యానికి కూడా బ్రహ్మ సమాజం కృషి చేసింది. అందులో భాగంగానే రామ్‌మోహన్ రాయ్ తన పత్రికల ద్వారా రాజకీయాలను చర్చించాడు. జ్యూరీ న్యాయవిధానాన్ని వ్యతిరేకిస్తూ మొట్టమొదట ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాడు.

రామ్‌మోహన్ రాయ్ మరణానంతరం బ్రహ్మసమాజం సమస్యలను ఎదుర్కొంది. సమాజానికి అధ్యక్షుడైన దేవేంద్రనాథ్ ఠాగూర్ వేదమంత్రంలేని, కర్మకాండలను, కృతులను సమాజంలోకి ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ అతని శిష్యులైన కేశవ చంద్ర సేన్, ఆనందమోహన్ బోస్ మరియు చిప్లుంకర్‌లు 1866లో బ్రహ్మ సమాజం నుండి విడిపోయి అఖిల భారత బ్రహ్మ సమాజంను స్థాపించారు. 1878లో బ్రహ్మసమాజం 2వ విభజనకు గురయింది. కేశవ చంద్రసేన్ విధానాలకు వ్యతిరేకంగా ఆనందమోహన్ బోస్ మరియు చిప్లుంకర్‌లు సత్ ధర్మ బ్రహ్మసమాజ్ స్థాపించారు.

తరచుగా చోటు చేసుకుంటున్న విభజనలు బ్రహ్మ సమాజ్‌ను బలహీనపరిచాయి.

బ్రహ్మసమాజ్ సంస్కర్తలు హిందూ మత ప్రభావం నుండి బయట పడలేకపోవడం బ్రహ్మసమాజ వైఫల్యాలకు కారణమైంది. పైగా బ్రాహ్మణ మతానికి భిన్నమైన వాదం కూడా ప్రతిపాదించడంలో వీరు విఫలమైనారు.

ఉద్యమం ఆలోచనాపరంగా మేధావులకు పరిమితమైంది. మరియు పట్టణాల్లోనే కేంద్రీకరించబడ్డది. అనగా ఉద్యమానికి విస్తృతమైన సామాజిక పరిధి కొరవడింది.

ఉద్యమం కొన్ని సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ పునరుజ్జీవనంలో విశిష్టమైన స్థానాన్ని పొందింది సాంస్కృతిక పునరుజ్జీవనానికే బ్రహ్మసమాజం కేంద్ర బిందువైంది. సమాజం నుండే పలుశాఖలు ఆవిర్భవించి బ్రహ్మసమాజ భావాల వ్యాప్తికి కృషి చేశాయి. ప్రార్థనా సమాజం, రాధాస్వామి, వేద సమాజము, దేవ సమాజము వంటి సమాజాలు అన్నీ బ్రహ్మ సమాజం భావాల నుండి ఆవిర్భవించాయి.

అభ్యుదయ భావాలు కలిగిన ఇంగ్లీష్ విద్యావిధానం 1835 లో ప్రవేశపెట్టడానికి బ్రహ్మసమాజ్ తోడ్పడ్డిది. అదే విధంగా సాంఘిక దురాచారమైన "సతీసహగమనం" నిషేదించబడటానికి సమాజం కృషి చేసింది.

బ్రహ్మసమాజ్ సంస్కరణవాదం ఇతర సాంఘిక దురాచారాలను అరికట్టుటకు తోడ్పడ్డిది. వితంతు పునర్వివాహం చట్టం 1856 మరియు 1872 భారత స్థానిక వివాహ చట్టం ద్వారా బాల్యవివాహాలు అంతరించడానికి బ్రహ్మసమాజ్ తోడ్పడ్డిది.

పత్రికా రంగాన్ని ఒక సాధనంగా వినియోగించడంలోనూ బ్రహ్మ సమాజం కృషిని చేసింది. రామ్‌మోహన్‌రాయ్, దేవేంద్రనాథ్ దాసులు తమ పత్రికల ద్వారా ప్రజా చైతన్యానికి కొంతమేరకు కారకులైనారు.

ఏ వలస ప్రభుత్వం యొక్క ప్రేరణతో బ్రహ్మ సమాజం తన సంస్కృతి వాదాన్ని కొనసాగించిందో అదే వలస ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధానానికి కూడా బ్రహ్మ సమాజమే కారణమైంది. జ్యూరీ న్యాయవిధానానికి వ్యతిరేకంగా రాజారామ్‌మోహన్ రాయ్ నిర్వహించిన పోరాటం ఆధునిక భారతదేశంలో మొదటి రాజకీయ పోరాటమయింది.

సంస్కరణ వాదంతోపాటు ఆధునిక భారతదేశం యొక్క ఆలోచనా విధానానికి బ్రహ్మ సమాజం ప్రతిరూపంగా నిలిచింది. బ్రహ్మ సమాజ్ కృషికి ప్రారంభమైన చైతన్యం నేటికినీ పలు సంస్కరణవాద ఉద్యమాలను ప్రభావితం చేస్తూనే ఉంది.

బ్రహ్మ సమాజంలో ఆధ్వర్యంలో గురుకులాలు, పాఠశాలలు నిర్వహించబడ్డాయి. ఇలా నిర్వహించబడడానికి సహాయపడింది బ్రహ్మసమాజం.

## ఆర్య సమాజము

సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా ఆర్యసమాజ్ 1875వ సంవత్సరంలో స్వామి దయానంద సరస్వతిచే మొదట బాంబేలో, తర్వాత లాహోర్‌లో స్థాపించబడింది.

వేద సంస్కృతిని పునరుద్ధరించడం ఆర్యసమాజం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అయింది. తన సామాజిక సంస్కరణలో భాగంగా దయానంద వేదమతాన్ని సరళీకృతం చేయడానికి ప్రయత్నించాడు. ఇందులో భాగంగా ఆర్య సమాజ్ పురోహిత వర్గం యొక్క ఆధిపత్యాన్ని వ్యతిరేకించింది. కులపరమైన తేడాలను ఖండించింది. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించింది.

సామాజిక సంస్కరణలతో పాటు సేవా కార్యక్రమాలను చేపట్టడం సంస్థలు మరియు ఆసుపత్రులను స్థాపించింది.

వేదమతంలో పవిత్రమైన గోవును సంరక్షించడానికి గోసంరక్షణ ఉద్యమాన్ని చేపట్టింది.

దయానంద సరస్వతి మరణానంతరం బ్రహ్మసమాజ్ వలె ఆర్యసమాజ్ కూడా విభజనలో ఎదుర్కొంది. విద్యామాధ్యమం పై విభేదాలు తలెత్తాయి. స్వామి శ్రద్ధానంద మరియు అతని అనుచరులు సంస్కృత మాధ్యమాన్ని కోరుకున్నారు. గురుకుల వర్గంలో వేరు హరిద్వార్‌లో గురుకులాన్ని స్థాపించారు. లాలా లజపతిరాయ్ మరియు లాలా హంసరాజులు ఆంగ్లం మాధ్యమంగా కళాశాల వర్గంగా ఏర్పడ్డారు. వీరు లాహోర్‌లో ఆంగ్లో ప్రాచ్య కళాశాల స్థాపించారు.

సాంస్కృతిక జాతీయతా వాదం బలపడడానికి ఆర్యసమాజమే కారణమైంది. దయానంద రచనలయిన "సత్యార్థ ప్రకాష్" పత్రికలు "వేదభాస్య", "వేదభాష్య భూమిక". ఆర్యసమాజ్ యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పాయి.

ఆర్య సమాజం జాతీయోద్యమాన్ని కూడా ప్రభావితం చేసింది. తిలక్, లాలా లజపతి రాయ్ వంటి గొప్ప జాతీయతా వాదులు ఆర్యసమాజ్ నుండే ప్రేరణ పొందారు. చివరకు జాతీయోద్యమాన్ని కడవరకు ప్రభావితం చేసిన "స్వరాజ్" నినాదం కూడా ఆర్య సమాజం నుంచే ఆవిర్భవించింది.

సాంస్కృతిక ఉద్యమాలు జరిగాయి, మత ఉద్యమాలు జరిగాయి. అయితే ఈ ఉద్యమాలు ఆయా అంశాలకు మాత్రమే పరిమితమయ్యాయిగాని పెద్దగా విద్యగురించిన ఆలోచన చేయలేదనే చెప్పవచ్చు.

## 1.3.2 సమాన భాగస్వామ్యం కొరకు బలహీన వర్గముల గర్జనలు మరియు పోరాటములు

ఏ వర్గములు సమాజంలో సమానత్వం లేక బలమైన వర్గాల చేత అణగద్రొక్క బడునో వాటిని బలహీన వర్గములు అని పిలిచెదరు. వీరు సాధారణ, సామాజిక కార్యక్రమముల నుండి వెలివేయబడి, సంఘమునకు దూరంగా ఉంచబడిన వర్గములు. ఇవి పేదరికం వలన, సామాజిక కట్టుబాట్ల రూపమున, కులం రూపమున, తెగల రూపమున, మైనారిటీ వర్గముల రూపమున, భారతదేశములో అతి ప్రాచీన కాలం నుండి వారసత్వ రూపంలో వచ్చినవి. ఈ బలహీన వర్గములకు ముఖ్య ఉదాహరణలు అంటరాని కులములు, వివిధ ఆటవిక తెగలు, స్త్రీలు, పిల్లలు, వ్యవసాయ కార్మికులు, నిరక్షరాస్యులు మొదలగు వర్గములుగా ఉన్నారు. ఈ గర్జన భారత దేశములో చంపారన్ సత్యాగ్రహ రూపంలోను, అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో అటవీ జాతులను దోపిడి చేయడాన్ని నియంత్రించటంలో, ఆడపిల్లలను చంపి వేయుటలో, స్త్రీ వితంతువులకు పునర్వివాహము నిషేధించుటలో, బాల్యవివాహములు ప్రోత్సహించుట వలన ఈ ఉద్యమములు తలెత్తినవి.

1. చంపారన్ సత్యాగ్రహం: మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా నుండి వచ్చిన తరువాత ఇండుపు గింజలను పండించు రైతుల దోపిడిని అరికట్టుటకు ఈ ఉద్యమము ప్రారంభించెను. అత్యంత విలువైన ఇండుపు కాయలను బ్రిటీష్ వర్తకులు, తీసుకుని దానికి ప్రతిఫలమునా విలువ లేని బీడి, పొగాకు, నల్లమందు మొ॥ అవి పండించి వ్యవసాయ దారులకు పారితోషకమును ఇచ్చెడివారు. నిరక్షరాస్యత వలన తమకు జరుగుతున్న అన్యాయం గుర్తించలేరు. గాంధీ సరియైన విలువ కొరకు ఈ చంపారన్ ఉద్యమమును ప్రారంభించెను. గాంధీ నాయకత్వమును సమర్ధించి వ్యవసాయదారులు తమకు సక్రమగు ప్రతిఫల ఇవ్వవలెనని చేసిన గర్జనే చంపారన్ సత్యాగ్రహం.

2. అడవీజాతుల గర్జనలు: అత్యంత విలువైన జీడిపప్పు, తేనె, వివిధ గింజలు, జంతు చర్మములు, జంతువుల కొమ్ములు మొ॥వి సేకరించిన గింజలను అతి తక్కువ పారితోషకం ఇచ్చిరి. ఈ వస్తువులను బ్రిటిష్ వర్తకులు కొనుగోలు చేసెడివారు. ఈ వస్తువులు కొని బ్రిటీష్ వర్తకులు కోటీశ్వరులైరి, కానీ వస్తువులను సేకరించిన ఆటవికులు కేవలం గంజి, విప్పసారా, పొగాకు, బీడీలతో తృప్తి చెందవలసి వచ్చెడిది. దీనిని ప్రతిఘటించిన నాయకుడు అల్లూరి సీతారామరాజు ని బ్రిటీష్ ప్రభుత్వం అతనిని కాల్చి చంపినది. వారు ఆ రోజు చేసిన గర్జనీ స్వతంత్ర భారత రాజ్యాంగంలో షెడ్యూల్డ్ ట్రైబ్ అను ఒక నిబంధన (Article) చేయుటకు కారణమైనది.

## అంటరాని కులముల గర్జనలు

భారతదేశములో వివిధ ప్రాంతములలో వీరు వివిధ పేర్లుతో పిలవబడెడివారు. తెలుగు ప్రాంతంలో మాల, మాదిగ, చచ్చర, రెల్లి మొదలైన పేర్లతోను, మహారాష్ట్ర ప్రాంతంలో మహర్, బెహార్ అను పేరుతోనూ వీరు పిలవబడి గుడికి అవతల, బడి అవతల, వీధి బావులకు అవతల ఒక్క ముక్కలో చెప్పవలెనని సమాజమునకు అవతలే ఉంచబడెడివారు. వీరిని సమాజంలో సమభాగాలుగా

చేయుటకు అనేక ప్రయత్నము ఉద్యమములు జరిపినవి. గాంధీ వీరిని హరిజనులు అని పిలుచుటయే కాక "హరిజన్" అనే పత్రికను కూడ నడిపెడివారు. జ్యోతిరావు పూలే తమ సుదీర్ఘ ఉపన్యాసములతో ఎవరికోసిన రక్త, మాంసమే కావున విచక్షణ వద్దు అను నినాదము నిచ్చెను. సినిమాలు కొత్తగా వచ్చిన రోజుల్లో 1935లో మాలపిల్ల అను చలనచిత్రం ద్వారా వీరిని సమాన భాగస్వాములుగా చేయవలెనని సినిమారంగం గర్జించినది. ఈ పోరాటంలో అగ్రణ్యుడు డా. బి.ఆర్. అంబేద్కర్. ఆయన ఈ వర్గములకు సమానత్వం ఇవ్వలేనిచో రాజకీయ, విద్య, ఉద్యోగ రంగములలో దేశంలోని దళితులు నిష్పత్తుల ప్రకారం వీరికి రిజర్వేషన్‌లు ఇచ్చుట ఒక్కటే మార్గమని సూచించెను. ఇతడు భారత రాజ్యాంగ రచనా సంఘమునకు చైర్మన్‌గా వ్యవహరించెను. ఈయన కృషి ఫలితంగా రాజ్యాంగంలో ఎస్.సి. మరియు ఎస్.టి. అను ప్రత్యేక అధ్యాయం ఏర్పర్చెను.

స్త్రీల గర్జన: సమాజంలో స్త్రీల సమస్యలు అనేక బాల్య వివాహములు, వరకట్నములు, నిరక్షరాస్యత, శిశు దశలోనే చంపివేయుట, పరదా పద్ధతి వంటి వన్నియు స్త్రీలు ఎదుర్కొనెనిన సమస్యలు. ఈ సమస్యలకు పరిష్కారం కొరకు కంకణం కట్టుకున్నవారు రాజారామ్ మోహన్‌రాయ్, మెకాలీ, విలియం బెంటింక్, వీరేశలింగం, గురజాడ అప్పారావు, దేశద్దోరక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, సావిత్ర భాయిపూలే వంటివారు.

1929 సంవత్సరంలో సతీసహగమనమును శిక్షార్హమగు నేరుగా బెంటింక్ ప్రకటించెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎవ్వరికి అయినా అతడు మరణశిక్ష అని శాసనం చేయుటచే భయంతో ఈ దురాచారం తగ్గినది. విపరీతమగు వరకట్నం నిషేధించుచు శారదా చట్టం వచ్చింది.

1856 లో వితంతు పునర్వివాహము అంతరించుతూ ఒక చట్టం చేయబడినది. 1930లో వచ్చిన శారదా చట్టం బాల్య వివాహములను నిషేధించుచూ స్త్రీలకూ 14 సం॥ పురుషులకు 15 సం॥ వయస్సుగా నిర్ణయించినది. ఈ వయస్సులోపల వివాహం చేసిన శిక్షార్హము (ఇప్పుడు స్త్రీలకు 18 సంవత్సరములు పురుషులకు 21 సంవత్సరాలుగా నిర్ణయించాలి)

స్త్రీ పునర్వివాహ విషయంలో వీరేశలింగం వారు హితకారిణి అనే సమాజమును స్థాపించి, తద్వారా వితంతువులైన స్త్రీలకు పునర్వివాహములు జరిపెడివారు. వీరికి నాటి బ్రహ్మ సమాజ కార్యకర్తలు అండగా నిలిచిరి.

**పరదా పద్ధతి:** మహ్మదీయ స్త్రీలలోను, ఉత్తర భారతదేశంలో హిందూ స్త్రీలలోను, ఎక్కువగా ఉండెడిది. దీనిని గూర్చి పెరియార్ రామస్వామి నాయకర్ అను ఆయన తమిళ ప్రాంతంలోను నెహ్రూ, బిపిన్ చంద్రపాల్ వంటివారు ఉత్తర భారతదేశంలోను ఉద్యమములు చేసిరి. దీనిపై బ్రిటీష్ ప్రభుత్వం ఏ చట్టం చేయలేదు. కారణం ఇది మతపరమగు విషయం కానీ పరదా వేసుకొనలేదని స్త్రీని హింసించుట ఒక సాధారణ హింసానేరముగా మాత్రమే కేసు రిజిస్టర్ చేయబడును.

ఇన్నివేల సంవత్సరములనుండి భారతదేశము రెండు విభిన్న ఉద్యమములను చూసినది. అవి:

1. బలహీన వర్గముల అణచివేత ఉద్యమము.

2. బలహీన వర్గముల గర్జకులు, స్వతంత్ర్యం వచ్చిన తర్వాత కూడ మన రాజ్యాంగం అణచివేత కాకూడదని స్పష్టంగా చెప్పిననూ దళితులపై, మహిళలపై, అటవీ జాతులపై దౌర్జన్యములు జరుగుట దురదృష్టకరము. విద్యార్థులందరూ కలసికట్టుగా ఎదుర్కొని సర్వజన సమానత్వం సాధించినప్పుడు మాత్రమే నిజమైన స్వాతంత్ర్యం.

## సంప్రదింపు గ్రంథాలు


- కేశవరెడ్డి, కె., భారతదేశ విద్యాచరిత్ర, ప్రజాశక్తి బుక్‌హౌస్, విజయవాడ, 2014.
- రొమిలా థాపర్., తరతరాల భారత చరిత్ర, హైదరాబాదు బుక్‌ట్రస్ట్, హైదరాబాద్, 2015
- రత్నయ్య. ఇ.వి., విద్యా సమాజ శాస్త్రం, తెలుగు అకాడమి, 1994.
- డి. శామ్యూల్, విద్య–తాత్విక సామాజిక ఆధారాలు, తెలుగు అకాడమీ, హైదరాబాదు.
- రమేష్. గంటా., విద్య–ఆధారాలు, తెలుగు అకాడమీ, హైదరాబాదు, 2006.
- భాస్కరరావు, దిగుమర్తి., సమకాలీన భారతదేశంలో విద్య శ్రీ నాగార్జున పబ్లిషర్స్, గుంటూరు, 2016.

# 2. భారత రాజ్యాంగం - విద్యా సౌకర్యాలు

## 2.1 భారత రాజ్యాంగం - విద్య

......................................

## 2.2. పంచాయితీరాజ్ సంస్థలు - విద్య

## 73వ రాజ్యాంగ సవరణ చట్టం - అచరణ

భారత రాజ్యాంగ నిర్మాతలు స్థానిక స్వపరిపాలన సంస్థలను గూర్చి 4వ భాగంలో అనగా ఆదేశిక సూత్రాలలోని 40వ అధికరణలో పొందుపరచడం జరిగింది. రాష్ట్ర జాబితా4లో గల పంచాయితీరాజ్ సంస్థలను అమలు పరచవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై కలదు. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అమలుపరుచుటకు అవసరమైన చట్టాలను రూపొందించవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక స్వపరిపాలన సంస్థలకు సకాలంలో ఎన్నికలు నియమబద్ధంగా జరపకపోవడం వాటికి అవసరమైన అధికారాలను మరియు నిధులను బదిలీ చేయకపోవడం వలన గడిచిన 4 దశాబ్దాల కాలంలో అవి సమర్ధవంతంగా పనిచేయలేదు. అందులన ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ యొక్క సూచనలను అనుసరించి పి.వి.నరసింహారావు ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992లో పంచాయితీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడం జరిగింది. పంచాయితీ రాజ్ సంస్థలకు ప్రతిపత్తిని కల్పించడం వలన వీటికి న్యాయ సంరక్షణ లభించింది. అందువలన వీటి అమలు కోసం వ్యక్తులు ఉన్నత న్యాయస్థానాలను సంప్రదించే అవకాశం కూడా లభించింది. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా మన రాజ్యాంగంలోని 9వ భాగంలో పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించిన 16 అధికరణలను చేర్చినారు.

**243 అధికరణ : నిర్వచనాలు :**

- పంచాయితీరాజ్ సంస్థలు రాష్ట్ర జాబితాలో ఉన్నందున వీటిపై రాష్ట్ర శాసనసభ చట్టం చేసి నిర్వచిస్తుంది.
- గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా నిర్వచనాలు తెలియజేస్తారు.
- నిర్వచనాలపై శాసనసభ చట్టాలను రూపొందిస్తుంది మరియు చట్టాలను సవరిస్తుంది.
  (a) జిల్లా నిర్వచనం (b) గ్రామ సభ నిర్వచనం (c) మాధ్యమిక వ్యవస్థ నిర్వచనం (d) గ్రామ పంచాయితీ నిర్వచనం (e) గ్రామ పంచాయితీ ఏరియా నిర్వచనం (f) జనాభా నిర్వచనం (g) గ్రామం నిర్వచనం
- పైన పేర్కొన్న అంశాలపై శాసనసభ చట్టాలని చేసి నిర్ణయించడమే కాకుండా వాటిలో మార్పులు, చేర్పులను కూడా చేసే అధికారాన్ని కలిగి ఉంటుంది.

**243(ఎ) అధికరణ - గ్రామసభ :**

గ్రామసభను పంచాయితీరాజ్ వ్యవస్థకు పునాదిరాయిగా ఈ చట్టం పరిగణించింది. గ్రామసభ అనేది సంబంధిత గ్రామప్రజలతో కూడుకొన్న సభ మాత్రమే గ్రామ భౌగోళిక పరిధిలో ఎన్నికల జాబితాలో పేరు నమోదు చేసుకొని మొత్తం జనాభాతో కూడుకొని ఉంటుంది. రాష్ట్ర శాసనసభ నిర్ధారించిన విధంగా గ్రామసభ గ్రామస్థాయిలో విధులను నిర్వహిస్తుంది. గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందిస్తుంది. స్విట్జర్లాండ్‌లోని

ల్యాండ్ గెమెండ్స్'తో దీన్ని పోల్చవచ్చు.

**243(బి) అధికరణ – వ్యవస్థాపనం :**

l పంచాయితీరాజ్ వ్యవస్థను 3 స్థాయిల్లో నెలకొల్పాలని 73వ రాజ్యాంగ సవరణ చట్టం తెలియజేస్తుంది.

1. జిల్లా పరిషత్
2. తాలుకా / పంచాయితీ సమితి / బ్లాక్ పంచాయితీ / మండల పరిషత్ / జన పరిషత్ / క్షేత్ర పంచాయితీ
3. గ్రామ పంచాయితీ

l 20 లక్షల కంటే జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రాలలో మాధ్యమిక సంస్థల ఏర్పాటు నుండి మినహాయింపు కలదు.

**243(సి) అధికరణ – నిర్మాణం :**

l పంచాయితీరాజ్ సంస్థల ప్రతినిధులను ఎన్నుకునే విధానాన్ని తెలియజేస్తుంది.

l 3 స్థాయిల్లోని ప్రతినిధులను ప్రజలు ప్రత్యక్ష పద్ధతిపై ఎన్నుకుంటారు.

l గ్రామ సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిపై ఎన్నుకుంటారు.

l జిల్లా పరిషత్ మరియు మాధ్యమిక స్థాయి (మండలం) అధ్యక్షులు /ఛైర్మన్లు పరోక్ష పద్ధతిపై ఎన్నుకోబడతారు.

l స్థానిక సంస్థల ప్రతినిధుల ఎన్నిక విషయంలో ప్రత్యక్ష (లేదా) పరోక్ష ఎన్నిక అనే దానిపై రాష్ట్ర శాసనసభ చట్టం చేసి నిర్ణయిస్తుంది.

l గ్రామ పంచాయితీ సర్పంచులు మాధ్యమిక వ్యవస్థలో సభ్యులుగా కొనసాగవచ్చును.

l మాధ్యమిక వ్యవస్థకు చెందిన అధిపతులు జిల్లా పరిషత్ నందు సభ్యులుగా కొనసాగవచ్చును.

l జిల్లాకు చెందిన లోక్‌సభ సభ్యులు మరియు విధానసభ సభ్యులు తాము ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల పరిధిలోని మాధ్యమిక వ్యవస్థలలోనూ మరియు జిల్లా పరిషత్ నందు ఎక్స్–అఫిషియో సభ్యులుగా కొనసాగవచ్చును.

l జిల్లాలో ఓటరుగా నమోదైన రాజ్యసభ సభ్యులు మరియు ఎమ్మెల్సీలు కూడా తాము ఓటరుగా నమోదైన జిల్లాలోనూ మరియు మాధ్యమిక వ్యవస్థలోనూ ఎక్స్–అఫిషియోలుగా కొనసాగవచ్చును.

l రెండంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ గల రాష్ట్రాలలో గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు జిల్లా పరిషత్ నందు సభ్యులుగా హాజరుకావచ్చును.

+ పైన పేర్కొన్న సభ్యులకు ఎవరికి కూడా ఆయా సంస్థల యందు ఓటు వేసే హక్కు ఉండదు.

**243(డి) అధికరణ – రిజర్వేషన్లు :**

l పంచాయితీరాజ్ సంస్థల్లో కొన్ని వర్గాలకు కల్పించబడ్డ రిజర్వేషన్లను తెలియజేస్తున్నది.

(a) SC జనాభా ప్రాతిపదికపై ఆ వర్గానికి అంతే శాతంలో స్థానిక సంస్థల యందు కొన్ని స్థానాల్ని కేటాయించాలి. వారికి కేటాయించిన స్థానాల్లో 1/3 వంతు మహిళలకు కేటాయించాలి.

(b) ST జనాభా ప్రాతిపదికపై ఆ వర్గాలకు అంతేశాతంలో స్థానిక సంస్థల యందు సీట్లను రిజర్వు చేయాలి. వాటిలో 1/3 వంతు మహిళలకు కేటాయించాలి.

(c) స్థానిక సంస్థల్లోని మొత్తం స్థానాల్లో 1/3 వంతు స్థానాలను మహిళలకు రిజర్వు చేయాలి.

l ఇతర వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించటాన్ని 73వ రాజ్యాంగ సవరణ చట్టం వ్యతిరేకించదు అని పేర్కొనడటం ద్వారా బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఐచ్ఛికానికి వదిలివేయడం

జరిగింది.

**243(ఇ) అధికరణ – పదవీకాలం :**

పంచాయితీరాజ్ సంస్థల పదవికాలం 5 సంవత్సరాలుగా నిర్ణయించినారు. 5 సంవత్సరాల పదవీకాలం ముగియక ముందే రాష్ట్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయవచ్చును. ఏ కారణం చేతనైనను పదవీకాలం ముగియక ముందే ఒకవేళ వాటిని మధ్యలోనే రద్దు చేసినట్లయితే 6 నెలల్లోగా తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలి.

**243(ఎఫ్) అధికరణ (అర్హతలు – అనర్హతలు) :**

- పార్లమెంటుకూ మరియు శాసనసభకు పోటీ చేయు అభ్యర్థులకు వర్తించే అర్హతలు, అనర్హతలన్నీ పంచాయితీరాజ్ సంస్థలలో పోటీ చేసే అభ్యర్థులకు కూడా వర్తిస్తాయి.
- రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయింపబడిన డిపాజిట్ చెల్లించాలి.
- స్థానిక సంస్థల్లో పోటీ చేయుటకు కనీసం 21 సంవత్సరాలు వయస్సు ఉండాలి.
- ఆ సంస్థ పరిధిలో ఓటరుగా నమోదై ఉండాల. 1995 నుండి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు స్థానిక సంస్థలలో పోటీ చేయుటకు అనర్హులు.

**243(జి) అధికరణ (అధికారాలు – విధులు) :**

- భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలపై అధికారాలను పంచాయితీరాజ్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలు బదిలీ చేయవలసి ఉంటుంది.

1) వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ 2) భూ అభివృద్ధి, భూసంస్కరణ అమలు, భూస్థిరీకరణ, భూసారపు పరిరక్షణ 3) చిన్న నీటి పారుదల, నీటి నిర్వహణ మరియు వాటర్‌షెడ్‌ల అభివృద్ధి 4) పశు సంవర్ధకం, డెయిరీ మరియు ఫౌల్ట్రీ 5) మత్స్య పరిశ్రమ 6) సామాజిక అడవులు మరియు వ్యవసాయక్షేత్ర అడవుల అభివృద్ధి 7) చిన్నతరహా అటవీ ఉత్పత్తులు 8) చిన్నతరహా పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలతో సహా 9) ఖాదీ, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలు 10) గ్రామీణ గృహవసతి 11) త్రాగునీరు 12) ఇంధనం మరియు పశు గ్రాసం 13) రహదారులు చిన్న వంతెనలు, ఫెర్రీలు, జలమార్గాలు మరియు ఇతరత్రా రాకపోకల విధానాలు 14) గ్రామీణ విద్యుదీకరణ, విద్యుత్ పంపిణీతో సహా 15) సాంప్రదాయేతర ఇంధన వనరులు 16) పేదరిక నిర్మూలనా కార్యక్రమం 17) ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలలతో కూడిన విద్య 18) సాంకేతిక శిక్షణ మరియు వృత్తి విద్య 19) వయోజన మరియు అనియత విద్య 20) గ్రంథాలయాలు 21) సాంస్కృతిక కార్యకలాపాలు 22) మార్కెట్‌లు మరియు సంతలు 23) ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు డిస్పెన్సరీలతో సహా ఆరోగ్యం మరియు పారిశుధ్యం 24) కుటుంబ సంక్షేమం 25) మహిళా మరియు శిశు అభివృద్ధి 26) వికలాంగులు మరియు మానసిక వికలాంగుల సంక్షేమంతో సహా సామాజిక సంక్షేమం 27) బలహీనవర్గాల సంక్షేమం మరియు ముఖ్యమంగా షెడ్యూల్డ్ కులాల మరియు తెగల సంక్షేమం 28) ప్రజాపంపిణీ వ్యవస్థ 29) సామాజిక ఆస్తుల నిర్వహణ, పరిరక్షణ

**243(హెచ్) అధికరణ (ఆదాయాలు) :**

- పంచాయితీరాజ్ సంస్థల ప్రభుత్వాలు ఈక్రింది పద్ధతుల ద్వారా ఆదాయాలను సమకూరుస్తాయి.

1. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చే నిధులు – ప్రధాన వనరుగా స్థానిక సంస్థలు పొందుతాయి.

2. కేంద్ర ప్రభుత్వ నిధులు 3. అద్దెలు, అమ్మకాల ద్వారా లభించే నిధులు 4. విరాళాలు 5. పన్నులు – ఇంటిపన్ను, నీటి పన్ను, అడ్వర్టైజ్ పన్ను, సంతలు, మార్కెట్లు

**243(ఐ) అధికరణ – రాష్ట్ర ఆర్థిక సంఘం :**

పంచాయితీరాజ్ సంస్థలు సమర్థంగా పనిచేయుటకు గానూ, ఆర్థిక వనరులను సమకూర్చుకోవటంలో

తగిన సూచనలు, సలహాలను అందించుటకు రాష్ట్రస్థాయిలో ఫైనాన్స్ కమీషన్‌లు ఏర్పాటు చేయాలి. ఫైనాన్స్ కమీషన్ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలకు మంజూరు చేయాల్సిన నిధులను గురించి మార్గదర్శకాలను రూపొందిస్తుంది. కేంద్రం నుండి నిధుల మంజూరు కోసం కేంద్ర ఫైనాన్స్ కమీషన్‌కు గవర్నర్ ద్వారా రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులను చేస్తుంది.

**243(జె) అధికరణ (ఆడిటింగ్) :**

పంజాయితీరాజ్ సంస్థలు వివిధ అంశాలపై చేసిన ఖర్చులను మరియు ఖాతాలను ఆడిటింగ్ చేయుటను తెలియజేస్తున్నది. ప్రస్తుతం మన రాష్ట్రంలో లోకల్ ఫండ్ ఆడిట్ ద్వారా, శాఖపరమైన ఆడిట్ ద్వారా మరియు జనరల్ ఆడిట్ ద్వారా తనిఖీ చేస్తున్నారు. రాష్ట్రాలలో పంచాయితీరాజ్ సంస్థల ఖర్చులను, ఖాతాలను తనిఖీ చేసేటపుడు రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కీలకపాత్ర పోషిస్తారు.

**243(కె) అధికరణ (రాష్ట్ర ఎన్నికల సంఘం) :**

పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర స్థాయిలో అవసరమయిన ఎన్నికల సంఘాల ఏర్పాటును సూచిస్తుంది. రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను గవర్నర్ నియమిస్తారు. తొలగించేది మాత్రం రాష్ట్రపతి. రాష్ట్ర ఎన్నికల కమీషన్‌ను హైకోర్టు న్యాయమూర్తిని తొలగించే పద్ధతిలోనే రాష్ట్రపతి తొలగిస్తారు.

**243(ఎల్) అధికరణ (కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపజేయుట) :**

కేంద్ర ప్రభుత్వమే కేంద్రం పాలిత ప్రాంతాలలో ఈ చట్టాన్ని వర్తింపజేస్తుంది. ఢిల్లీ, పాండిచ్చేరిల యందు వాటి శాసనసభలు అక్కడి పంచాయితీరాజ్ సంస్థలకు సంబంధించిన చట్టాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు లోబడే వ్యవహరించాలి.

**243(ఎం) అధికరణ (మినహాయింపులు) :**

ఎస్టీల అభివృద్ధి మండళ్ళు (ట్రైబల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్) ఏర్పాటుకు అవకాశమున్న ప్రాంతాల్లో పంచాయితీరాజ్ సంస్థల ఏర్పాటులకు మినహాయింపు కలదు. నాగాలాండ్, మేఘాలయ, మిజోరాంల యందు ట్రైబల్ డెవలప్‌మెంట్ కౌన్సిళ్ళను అమలు చేయలేదు. మణిపూర్‌లోని కొన్ని ప్రాంతాల్లోను, పశ్చిమబెంగాల్‌లోని గూర్ఖాలాండ్‌లోనూ (గుర్ఖాహిల్) ట్రైబల్ డెవలప్‌మెంట్ కౌన్సిళ్ల ఏర్పాటుకు మినహాయింపు కలదు.

**243(ఎన్) అధికరణ (పాతశాసనాల వర్తింపు) :**

ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఒక సంవత్సరం వరకు ఆ రాష్ట్రానికి చెందిన పాతశాసనాలు అమల్లో ఉండవచ్చును. ప్రభుత్వం వాటిని రద్దు కూడా చేసుకోవచ్చును. 73వ సవరణ మౌలిక స్వరూపానికి విరుద్ధం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత శాసనాలు చేసుకోవచ్చును.

**243(ఓ) అధికరణ (ట్రిబ్యునళ్లు ఏర్పాటు) :**

- పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుటకు ఎన్నికల ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలి.
- ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ న్యాయస్థానాలైన మున్సిఫ్, మెజిస్ట్రేట్ కోర్టులు స్థానిక సంస్థల ఎన్నికల వివాదాలను విచారిస్తున్నాయి.
- కోర్టులు న్యాయస్థానాలుగా కాకుండా ట్రిబ్యునళ్లుగా విచారిస్తున్నాయి.
- రిజర్వేషన్లు, ఎన్నికల షెడ్యూల్, నియోజకవర్గాల ఏర్పాటు మొదలైన వాటిపై ఈ ట్రిబ్యునల్స్ విచారించలేవు.

# 74వ రాజ్యాంగ సవరణ చట్టం

మౌర్యుల పాలనా కాలంలో క్రీ.పూ. 4వ శతాబ్ధం నందు గ్రీస్ దేశస్థుడైన ప్రసిద్ధ పర్యాటకుడు మెగస్తనీస్ భారతదేశంలో పర్యటించి తన గ్రంధమైన 'ఇండికా'లో భారతదేశంలోని పట్టణ స్థానిక ప్రభుత్వాల గురించి వివరించాడు. అక్బర్‌కాలంలో వజీరుగా పనిచేసిన అబుల్ ఫజల్ మొగలాయిల కాలంలో ఇండియాలోని ఆనాటి పట్టణ స్థానిక ప్రభుత్వాల గురించి పేర్కొన్నాడు. మున్సిపల్ అనే పదం 'మున్సిపియమ్ / మున్సిపమ్' అనే రోమన్ పదం నుండి వచ్చింది. మున్సిపమ్ అనగా అర్ధం సంఘటితత్వం. పట్టణాల్లో కొందరు మున్సిఫ్‌లుండేవారని పేర్కొంటూ మున్సిపల్ అధికారులను "కొత్వాల్"గా పేర్కొన్నారు. అది బ్రిటీష్ కాలంలో మరియు తరువాత రోజులలో కూడా రూపాంతరం చెందుతూ ప్రస్తుతం ఉన్న విధంగా మారింది.

- దేశంలో మొట్టమొదటి పట్టణాభివృద్ధి సంస్థ – ఢిల్లీ (1964)
- 1985లో మొదటిసారిగా కేంద్రప్రభుత్వంతో పట్టణాభివృద్ధి శాఖను ఏర్పాటు చేశారు.
- 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ద్వారా మున్సిపాలిటీల చట్టంను రాజ్యాంగంలోని 9(ఎ) భాగంలో 243(పి) నుండి 243 (జెడ్‌జి) వరకు గల మొత్తం 18 ప్రకరణలలో పొందుపరిచారు. యధాతధంగా పట్టణ, నగరపాలక వ్యవస్థలకు సంబంధించిన 18 అధికార, విధుల గురించి 12వ షెడ్యూల్డ్‌లో పేర్కొన్నారు.
- 74వ రాజ్యాంగ సవరణ (1992) ద్వారా 11(ఎ) భాగాన్ని మరియు 12వ షెడ్యూల్‌ను కొత్తగా చేర్చారు.

**భారతదేశం నందు గల పట్టణ మరియు నగరపాలక సంస్థల రకాలు :**

**1. నగరపంచాయితీలు :**

గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చెందే కాలంలో వీటిని ఏర్పాటు చేశారు. కనీస జనాభా 5000లకు మించి 25000లలోపు ఉండాలి. చ.కి.మీ.నకు 400 కంటే ఎక్కువ జనాభా ఉండాలి. 75% జనాభాలో వ్యవసాయేతర వృత్తులపై ఆధారపడాలి.

**2. పురపాలక సంఘాలు / మున్సిపాలిటీలు :**

25000లకు మించి జనాభా గల పట్టణాల పరిపాలన కోసం వీటిని ఏర్పరిచారు. భారతదేశంలో ప్రస్తుతం 5450కి పైగా పురపాలక సంఘాలు ఉన్నాయి.

**3. నగర కార్పొరేషన్లు :**

3 లక్షలకు మించి జనాభా గల నగరాల పరిపాలన కోసం వీటిని ఏర్పాటు చేశారు. వీటికి అధిపతిగా మేయర్ ఉంటారు. ప్రస్తుతం దేశంలో 164 నగర కార్పొరేషన్లు కలవు.

**4. మెట్రోపాలిటన్ నగరాలు :**

10 లక్షలకు మించి జనాభా గల ప్రాంతాల పరిపాలనకు వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. మేయర్ అధిపతిగా కలిగిన ఇవి ప్రస్తుతం భారతదేశంలో 35 నగరాలు మాత్రమే ఉన్నాయి.

**ఇతర సంస్థలు :**

**1. టౌన్‌షిప్స్ :**

భారీ పరిశ్రమలను నిర్మించే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలచే రూపొందించబడే చట్టాల ద్వారా వీటి నిర్మాణం ఉంటుంది.

**2. పోర్టు ట్రస్టులు :**

నౌకా నిర్మాణ కేంద్రాలు, నావికాదళ నివాస ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం భారతదేశంలో 11 పోర్టు ట్రస్టులు కలవు. పోర్టు ట్రస్టులు కూడా కేంద్ర రక్షణశాఖ నియంత్రణలో ఉంటాయి.

**3. కంటోన్మెంట్ బోర్డు :**

సైనిక నివాస ప్రాంతాల్లో స్థానిక సంస్థల విధులను నెరవేర్చుటకు వీటిని ఏర్పాటు చేశారు. 1924లోని కంటోన్మెంట్ బోర్డు చట్టం ద్వారా ఏర్పడ్డాయి. ప్రస్తుతం దేశంలో 63 కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి.

**4. నోటిఫైడ్ ఏరియా :**

భవిష్యత్తు ఉపయోగాలు, ప్రత్యేకమైన ప్రయోజనాలు, ప్రత్యేక ప్రాంతాల పరిపాలన కోసం వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ సంస్థల పరిపాలనా బాధ్యతలను నిర్వహించే వారిని రాష్ట్ర ప్రభుత్వమే నియామకం చేస్తుంది.

**243 పి నిర్వచనాలు :**

స్థానిక సంస్థలోని మున్సిపల్ సంస్థల నిర్వచనాలను గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేస్తారు. పురపాలక సంఘం, నగర కార్పొరేషన్, వార్డులు, డివిజన్లు, జనాభా మొ။న అంశాలను నోటిఫికేషన్‌లో పేర్కొంటారు.

రాష్ట్ర ప్రభుత్వం (శాసనసభ) గవర్నర్ నోటిఫికేషన్‌ను అనుసరించి ఈక్రింది అంశాలపై చట్టాల ద్వారా నిర్వచనాలను రూపొందిస్తుంది మరియు మార్పులు చేర్పులు చేయవచ్చును.

ఎ) జిల్లా
బి) కమిటీ
సి) మెట్రోపాలిటన్ నగరాలు
డి) మునిసిపల్ ఏరియా అనగా మునిసిపల్ ప్రాంతము
ఇ) మునిసిపాలిటీలు
ఎఫ్) పంచాయితీలు
జి) జనాభా

**243 (క్యూ) వ్యవస్థాపనం :**

పట్టణ, నగర పాలక సంస్థలను 5 రకాలుగా వర్గీకరించారు.

**1. మెట్రో పాలిటన్ నగరాలు :** 10 లక్షలకు మించి జనాభా కలిగిన నగరాలను మెట్రోపాలిటన్ నగరాలుగా ఏర్పాటు చేస్తారు.

**2. నగర పాలక సంస్థలు :** 3 లక్షలకు మించి జనాభా కలిగిన నగరాలను నగర కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తారు.

**3. మున్సిపల్ కౌన్సిల్ :** 25,000 మించి జనాభా గల పట్టణాలను మున్సిపల్ కౌన్సిల్‌గా ఏర్పాటు చేస్తారు.

**4. నగర పంచాయితీలు :** గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతంగా వేగవంతంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను 'నగర పంచాయితీలుగా" ఏర్పాటు చేస్తారు.

**5. టౌన్‌షిప్‌లు :** ఏదైనా భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసినపుడు దాని పరిసర ప్రాంతాలలో నివాసం ఏర్పాటు చేసుకున్న ప్రజల యొక్క పరిపాలన నిమిత్తం ఏర్పాటు చేయబడే సంస్థలు.

**243 (ఆర్) మున్సిపాలిటీల నిర్మాణం :**

మున్సిపల్ స్థానాలకు ప్రతినిధుల ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరుగుతుంది. ఇందుకోసం మున్సిపాలిటీలను చిన్న చిన్న వార్డులుగా విభజిస్తారు. ఆ వార్డుల్లోని ప్రజలు తమ ప్రతినిధులను ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు. మున్సిపాలిటీల అధ్యక్షుల ఎన్నిక దకిడే విధానము గుర్తించి రాష్ట్ర శాసనసభలు శాసనము చేయవచ్చు.

**243 (ఎస్) వార్డుల ఏర్పాటు :**

వార్డు కమిటీ ఏర్పాటు మరియు నిర్మాణం మూడు లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జనాభా గల మున్సిపాలిటీలు వాటి ప్రాదేశిక భూభాగంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వార్డులను కలిపి ఒక వార్డు కమిటీని ఏర్పాటు చేయాలి. రాష్ట్ర శాసనసభ వీటి నిర్మాణం మరియు వార్డు కమిటీ ప్రాదేశిక ప్రాంత పరిధిని మరియు వార్డు కమిటీ ప్రాదేశిక ప్రాంత పరిధిని మరియు వీటి సభ్యుల నియామకం ఏ విధానం ద్వారా నింపాలో నిబంధనల ద్వారా నిర్ధారించవచ్చును. వార్డు కమిటీలకు అదనంగా ఇతర కమిటీలను ఏర్పాటు చేయుటకు నిబంధనలు చేయవచ్చును.

**243 (టి) – రిజర్వేషన్లు :**

మున్సిపాలిటీలలో సీట్ల రిజర్వేషన్‌ను తెలియజేస్తుంది. ఈ చట్టం పట్టణ జనాభాలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి శాతాన్ని బట్టి అంతశాతం స్థానాలను వారికి రిజర్వు చేయాలని సూచిస్తుంది. అంతేగాక రిజర్వేషన్ సభ్యులతో పాటు మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని ఈ చట్టం నిర్ధేశిస్తుంది. రాష్ట్ర శాసనసభ మున్సిపాలిటీల అధ్యక్ష స్థానాలలో షెడ్యూల్డు కులాలు, తెగలు మరియు మహిళలకు రిజర్వు చేసే తీరును నిర్ణయిస్తుంది. అంతేగాక రాష్ట్ర శాసనసభ వెనకబడిన వర్గాల వారికి కూడా మున్సిపాలిటీల సభ్యులు మరియు అధ్యక్ష స్థానాలలో రిజర్వేషన్లను కల్పించవచ్చు.

**243 (యు) – పదవీకాలం :**

**మున్సిపాలిటీల పదవీకలం :** ఈ చట్టం ప్రతి మున్సిపాలిటీకి 5 సం॥ల పదవీకాలం నిర్ధారించింది. కాని మున్సిపాలిటీలో కొన్ని పదవీకాలం ముగియక ముందు కూడా రద్దు చేయవచ్చు. ఒకవేళ పదవీకాలం ముగియక ముందే ఒక మున్సిపాలిటీ రద్దు చేయబడినట్లయితే 5 సంవత్సరాల పదవీకాలం ముగియకముందే లేదా రద్దు అయిన ఆ తేదీ నుండి ఆరు మాసాలలోపు తిరిగి నూతనంగా ఎన్నికలు జరిపించాల్సి ఉంటుంది.

**243 (వి) – అర్హతలు, అనర్హతలు :**

పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులకు అదే విధంగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు వర్తించే అర్హతలు, అనర్హతలు అన్ని స్థానిక సంస్థలలో పోటీ చేసే వారికి కూడా వర్తిస్తాయి. స్థానిక సంస్థలకు పోటీ చేయు అభ్యర్థుల కనీస వయస్సు 21 సం॥లు మరియు వారు ఆ సంస్థ పరిధిలోని ఓటరుగా నమోదై ఉండాలి. 1995 నుండి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అర్హులు కారు.

**243 (డబ్ల్యూ) – అధికారాలు :**

స్థానిక ప్రభుత్వాలుగా మున్సిపాలిటీలు నిర్వహించాల్సిన విధులకు అనుగుణంగా రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా వాటికి అధికారాలను దత్తం చేస్తుంది. ఈ విధానంలో అధికారాలు మరియు బాధ్యతలు పై స్థాయి నుండి మున్సిపాలిటీలకు తగిన రీతిలో బదిలీ అవుతాయి. ఇవి ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయానికి

ప్రణాళిక రూపొందించడం.

ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయంతో పాటు 12వ షెడ్యూలులో పొందుపరచిన 18 అంశాలకు సంబంధించిన విషయాలు :

1) మురికివాడల అభివృద్ధి 2) పట్టణ పేదరిక నిర్మూలన 3) పార్కులు, తోటలు, స్థలాల ఏర్పాటు, పర్యవేక్షణ 4) సాంస్కృతిక విద్యాభివృద్ధి కార్యక్రమాలు 5) స్మశానాల ఏర్పాటు నిర్వహణ 6) జంతు రక్షణ నిలయాల ఏర్పాటు, జీవహింస నివారణ 7) జనన, మరణాల నమోదుతో సహా ముఖ్యమైన గణాంకాలు 8) పట్టణ మౌళిక సదుపాయాల ఏర్పాటు 9) జంతు కళేబరాల నిర్వాహణ 10) నగర, పట్టణ ప్రణాళికల రూపకల్పన 11) భూముల క్రమబద్ధీకరణ, భవనాల నిర్మాణం 12) ఆర్థిక, సామాజికాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించడం 13) రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణం 14) పారిశ్రామిక, మానవ అవసరాల కోసం నీటి సరఫరా 15) అగ్నిమాపక సేవలు 16) పట్టణ పర్యావరణ రక్షణ ఏర్పాట్లు 17) బలహీనవర్గాల, వికలాంగుల, మానసిక వికలాంగుల ప్రయోజనాలకై రక్షణ చర్యలు 18) మురికివాడల అభివృద్ధి.

పైన పేర్కొన్న 18 విధులలో 11 తప్పనిసరిగా నెరవేర్చవలసినవి కాగా, 7 ఐచ్ఛిక విధులు.

**243 (ఎక్స్) – ఆదాయాలు :**

రాష్ట్ర శాసనసభ మున్సిపాలిటీలకు పన్నులు, డ్యూటీలు, టోల్స్ మరియు ఫీజులను విధించి వసూలు చేయడం మరియు వినియోగించుకునే అధికారం కల్పించవచ్చును. రాష్ట్ర ప్రభుత్వం విధించి వసూలు చేసే పన్నులు, డ్యూటీలు, టోల్స్ మరియు ఫీజులను అప్పజెప్పవచ్చును. రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధి నుండి కొంతభాగాన్ని గ్రాంట్–ఇన్–ఎయిడ్ రూపంలో సమకూర్చవచ్చును. నిధులు జమచేయడానికి, ఆ నిధి నుండి సొమ్మును ఖర్చు చేయడానికి ఒక ప్రత్యేక నిధి ఏర్పాటు చేయవచ్చు.

**243 (వై) – రాష్ట్ర ఆర్థిక సంఘం :**

ఆర్థిక సంఘంను ప్రతి 5 సంవత్సరాల కొకసారి ఏర్పాటు చేస్తారు. ఈ సంఘం మున్సిపాలిటీల ఆర్థిక పరిస్థితిని సమీక్షించి గవర్నర్‌కు తగిన సలహాలిస్తుంది. అవి :

ఎ) మున్సిపాలిటీల ఆర్థిక వనరులను పెంపొందించుకోవడానికి అవసరమైన చర్యలు

బి) మున్సిపాలిటీల ఆర్థిక పుష్టి కోసం గవర్నర్‌చే రిఫర్ చేయబడిన విషయాలను పరిశీలించడం.

ఆర్థిక సంఘం సమర్పించిన నివేదికలోని సిఫార్సులు మరియు వాటిపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు రాష్ట్ర గవర్నర్ శాసనసభకు సమర్పిస్తాడు. కేంద్ర ఆర్థిక సంఘం కూడ మున్సిపాలిటీ ఆదాయాలకు తోడు అదనంగా రాష్ట్ర సంచిత నిధి నుండి వనరులను అధికంగా కేటాయించాల్సిందిగా కోరవచ్చు.

**243 (జెడ్) – ఆడిటింగ్ :**

రాష్ట్ర శాసనసభ మున్సిపాలిటీల ఖాతాల నిర్వహణ మరియు ఖాతాల ఆడిట్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందించవచ్చు.

**243 (జెడ్.ఎ) – రాష్ట్ర ఎన్నికల సంఘం :**

స్థానిక సంస్థల ఓటర్ల జాబితాను తయారుచేయడం, ఎన్నికల నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ, మార్గదర్శకత్వం వహించుట మొదలైన బాధ్యతలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలను రాష్ట్ర శాసనసభ రూపొందిస్తుంది.

**243 (జెడ్.బి) – కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపు :**

భారత రాష్ట్రపతి ఈ చట్టం నిబంధనలను కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపజేస్తూ ఆజ్ఞలను జారీ చేయవచ్చు. కాని అతను నిర్దేశించిన కొన్ని మార్పులు చేర్పులలో అమలు చేయాలి.

**243 (జెడ్.సి) – మినహాయింపులు :**

మినహాయించబడిన ప్రాంతాలు రాష్ట్రాలలోని షెడ్యూలు ప్రాంతాలకు మరియు ఆదివాసీ ప్రాంతాలకు ఈ చట్టం వర్తించదు. పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలోని గుర్ఖాహిల్ కౌన్సిల్ అధికారులకు మరియు విధులకు ఈ చట్టం వర్తించదు.

**243 (జెడ్.డి) – జిల్లా ప్రణాళికా బోర్డు :**

ప్రతి రాష్ట్రం జిల్లాస్థాయిలో ప్రాంతాలకు మరియు తెగలకు జిల్లాలోని పంచాయతీ, మున్సిపాలిటీలు రూపొందించిన ప్రణాళికలను సమగ్రపరచి మొత్తం జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించడానికి ఒక జిల్లా ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేయాలి.

**243 (జెడ్.ఈ) – మెట్రోపాలిటన్ ప్లానింగ్ బోర్డు :**

ప్రతి నగర ప్రాంతానికి ఒక నగర ప్రణాళికా కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి. రాష్ట్ర శాసనసభ దిగువ సూచించిన విషయాలకు సంబంధించిన నిబంధనలను రూపొందించవచ్చు.

1. కమిటీల నిర్మాణం 2. కమిటీల సభ్యుల ఎన్నిక విధానం 3. కమిటీ సభ్యులలో కేంద్ర, రాష్ట్ర మరియు ఇతర వ్యవస్థలకు చెందిన ప్రతినిధుల ప్రాతినిధ్యం. 4. మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి మరియు సమన్వయంతో అనుబంధంగా ఉన్న ఈ కమిటీ విధులు 5. ఆ కమిటీల అధ్యక్షులు ఎన్నిక విధానం.

మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఎన్నికైన ప్రతినిధులందరూ కలిసి మెట్రోపాలిటన్ ప్రణాళికా కమిటీకి 2/3వ వంతు సభ్యులను ఎన్నుకోవాలి. ఈ సభ్యుల ప్రాతినిధ్యం ఆ నగరాల మరియు పంచాయతీల యొక్క జనాభా నిష్పత్తి ప్రకారం ఉండాలి.

**243 (జెడ్.ఎఫ్) – పాతశాసనాలకు వర్తింపు :**

పాత శాసనాలకు వర్తింపజేసే అంశాలను గూర్చి తెలియజేస్తుంది. 1992లో రూపొందించబడిన 74వ

సవరణ చట్టం 1993 నుండి అమలులోకి వచ్చినది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత 1 సం॥ కాలం పాటు పాత శాసనాలను అమలు చేయవచ్చును. అదే విధంగా నాటికి పనిలో ఉన్న సంస్థలు కొనసాగవచ్చును. 74వ సవరణ చట్టానికి విరుద్ధం కాని రీతిలో రాష్ట్ర ప్రభుత్వాలు స్వంత చట్టాలు రూపొందించి అమలు పరచుకోవచ్చును.

**243 (జెడ్.జి) – ట్రిబ్యునల్స్ :**

పట్టణ మరియు నగర పాలక సంస్థలకు ఎన్నికలు జరిపే సందర్భంలో తలెత్తే వివాదాలను పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధంగా సాధికారిక సంస్థలను ఏర్పాటు చేయవచ్చును. అనగా ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయవచ్చును.

ట్రిబ్యునల్‌లు రిజర్వేషన్‌లకు సంబంధించిన అంశాలపై మరియు వార్డుల విభజనకు సంబంధించిన అంశాలపై విచారణ చేసే అధికారాలను కలిగి ఉండవు.

## పంచాయితీరాజ్ సంస్థలు

**గ్రామ పంచాయితీ :**

సమాజంలో “వ్యక్తి”నే యూనిట్‌గా తీసుకొని స్థానిక స్వపరిపాలన విభాగాలుగా, సమాఖ్య స్ఫూర్తితో భాగంగా “గ్రామ పంచాయితీ”లను ఏర్పాటు చేయాలని రాజ్యాంగ నిర్ణయసభ తీర్మానించింది. భారత్‌లోని మొత్తం గ్రామ పంచాయితీలు 2,34,676. గ్రామ పంచాయితీలను ప్రధానంగా ఈ క్రింది విధంగా వర్గీకరణ చేయవచ్చును.

**ఎ) గ్రేడ్–1 గ్రామపంచాయితీలు :** 4 లక్షల కంటే ఎక్కువ ఆదాయం కల్గిన గ్రామ పంచాయితీలు

**బి) గ్రేడ్–2 గ్రామపంచాయితీలు :** 3–4 లక్షల మధ్య ఆదాయం కల్గిన గ్రామ పంచాయితీలు

**సి) గ్రేడ్–3 గ్రామపంచాయితీలు :** 2–3 లక్షల మధ్య ఆదాయం కల్గిన గ్రామ పంచాయితీలు

**డి) గ్రేడ్–4 గ్రామపంచాయితీలు :** 2 లక్షల కంటే తక్కువ ఆదాయం కల్గిన గ్రామ పంచాయితీలు

గ్రామ సభ గ్రామ పంచాయితీకి ప్రాతిపదికగా పనిచేస్తుంది. గ్రామంలోని ఓటర్లందరూ దీనిలోని సభ్యులు. గ్రామ సభ సమావేశాలకు అధ్యక్షులు గ్రామ సర్పంచ్. గ్రామ పంచాయితీ గ్రామసభకు బాధ్యత వహిస్తుంది. / జవాబుదారీగా ఉంటుంది.

**మండల పరిషత్ :**

పంచాయితీరాజ్ వ్యవస్థలో మాధ్యమిక వ్యవస్థ – మండల పరిషత్. ఒక మండలాన్ని MPTCలుగా విభజిస్తారు. 3000–4000 జనాభా నివసించే గ్రామీణ ప్రాంతాలను “ఒక MPTC”గా ఏర్పాటు చేస్తారు. మండల పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఎంపిటిసి సభ్యులు ఎన్నుకుంటారు. వీరిని ఎన్నుకొనేటప్పుడు ఎక్స్–అఫిషియో సభ్యులకు ఓటు హక్కు ఉండదు. పరిషత్ సమావేశాలకు ఛైర్మన్ అధ్యక్షుడు. వారు లేని ఎడల వైస్ ఛైర్మన్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ప్రతి 30 రోజులకు ఒకసారి తప్పనిసరిగా సమావేశం అవ్వాలి. ఛైర్మన్ మరియు వైస్‌ఛైర్మన్‌లు ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు నిరాకరించనిచో జిల్లా పంచాయితీరాజ్ శాఖాధికారి ఆదేశానుసారం సమావేశం కావాలి. మండల పరిషత్‌కు ఒక మైనారిటీ సభ్యుడిని కో–ఆప్షన్ చేసుకొనే అధికారం ఉంటుంది. మండల పరిషత్ సమావేశాలకు మండలంలోని సర్పంచ్‌లు, కలెక్టర్ శాశ్వత ఆహ్వానితులుగా హాజరుకావచ్చును. మండల విద్యాకమిటీకి “ఎంపిపి” అధ్యక్షత వహిస్తారు. మండల పరిషత్‌లో “విప్” వర్తిస్తుంది. మండల పరిషత్‌కు పన్నులు విధించే అధికారం లేదు.

**జిల్లా పరిషత్ :**

పంచాయితీరాజ్ వ్యవస్థలో ఉన్నతస్థాయి సంస్థ – జిల్లా పరిషత్. భారత్‌లో మొత్తం 537 జిల్లా పరిషత్‌లు కలవు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్ సంఖ్య – 13. తెలంగాణాలో జిల్లా పరిషత్‌ల సంఖ్య – 9. తెలంగాణాలో జిల్లా పరిషత్ లేని జిల్లా – హైద్రాబాద్. జిల్లా పరిషత్ జిల్లాలోని ప్రాదేశిక నియోజకవర్గాల నుండి ఎన్నుకోబడే

# సమాన విద్యావకాశాలు

**పరిచయం :–** మనకు స్వాతంత్ర్య సిద్ధించిన సందర్భంలో ప్రజాస్వామ్య పరిపాలనను ఎంపిక చేసుకున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రజలే పరిపాలకులు. ప్రజల కోసం, ప్రజలతో నడిపే ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛతోపాటు సమాన అవకాశాలు కల్పించారు. ఆ స్వేచ్ఛాయుత వాతావరణంలో హక్కుల కోసం పోరాటంలో సమాజంలో తమ బాధ్యతల మరవకూడదు. తమ తమ హక్కులు తెలుసుకొని, బాధ్యతాయుతంగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతయినా అవసరం. విద్యావంతులయిన పౌరులు లేని ప్రజాస్వామ్యం ఎన్నాళ్లో నిలువదు. రాజ్యాంగంలో పొందుపరుచుకోవడం జరిగింది. సెకండరీ ఎడ్యుకేషన్ కమీషన్ (1964–66) ప్రకారం సమాజపరంగా విద్య ముఖ్యధ్యేయం పౌరులందరికీ అవకాశాలు సమానంగా చేసి, వెనుకబడిన బలహీనవర్గాలకు చెందిన పిల్లలు విద్యను ఒక ఆయుధంగా చేసుకొని వారి స్థితిగతులు మెరుగుపరచుకొని అభివృద్ధి చెందేలా చూడటం.

**అర్థం :–** సమాన అవకాశాలనే భావన అచ్ఛమైన అవకాశాలనే భావన ఒకటి కాదు. అచ్ఛంగా అంటే అవకాశం, కులం, మతం, వర్గం, లింగ, ప్రాంతం అనే బేధం లేకుండా అందరికీ అందించడం.

సమానత్వం అంటే విద్యావకాశాలు సమానమైన అభిరుచులు, నైపుణ్యాలు కలిగిన పౌరులకు కుల, మత, వర్గ, లింగ భేదం లేకుండా అందించడం.

విద్యను పొందడం అనే హక్కును, భారత రాజ్యాంగంతో పాటు ఐక్యరాజ్యసమితి కూడ మానవహక్కులలో చేర్చింది.

మన రాజ్యాంగంలో నిర్దేశిత సూత్రాలైన ఆర్టికల్ 45లో ప్రభుత్వం, ఉచిత నిర్భంధ విద్య 14 సం॥లోపు వయస్సు కలిగిన పిల్లలందరికీ 10 సం॥ కాలంలో అందించాల్సిందిగా పేర్కొంది.

భారతదేశం విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు, ప్రాంతాలు కలిగిన విశిష్ఠమైన సంపద కలిగిన ప్రాంతం. ఎన్ని వనరులున్నా అవి పౌరులందరికీ అందని ద్రాక్షపండ్లు లాంటివి. సమానత్వం గురించి మాట్లాడే ముందు అసమానతులు గురించి తెలుసుకోవడం అవసరం.

**అసమానతలు**

**ప్రాంతీయత :** ఒక వ్యక్తి గ్రామీణ ప్రాంతంలో పుట్టడం, పట్టణ ప్రాంతంలో పుట్టడం, వెనుకబడిన ప్రాంతంలో పుట్టడం అనేది అతని చేతులలో లేనిది. ప్రాంతీయ అసమానతులు అతని అభివృద్ధికి అవరోధం కాకూడదు. తను పుట్టిన ప్రదేశంలో ప్రాథమిక, సెకండరీ స్థాయి పాఠశాలలు కాని కళాశాలలు కాని లేకపోవడం వల్ల అతని విద్యావకాశాలు కుంటుపడకూడదు.

**లింగబేధం :** స్త్రీ గా గాని, పురుషుడిగా గాని పుట్టడం, ఆ ప్రాంతపు సామాజిక ఆచారాలు వారి విద్యావకాశాలకు అవరోధం కాకూడదు. మనిషి అభిరుచుల విషయంలో స్త్రీ, పురుష భేదం లేదు. విద్యావకాశాల విషయంలో లింగబేధం అసమంజసం.

**ఆర్థికపరమైనవి :** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని పిల్లలకు ఆర్థిక స్థోమత కలిగిన పిల్లలకు లభించే విద్యావకాశాలలో చాలా వ్యత్యాసం ఉంది. ఉత్తమ విద్యను కొంతమంది మాత్రమే డబ్బుతో కొనగలుగుతారు. పేద కుటుంబంలో పుట్టుక తన దురదృష్టం కాకూడదు. సమాజం ఏర్పరచిన భేదాలు సమాజమే తొలగించాలి.

**విద్యాప్రమాణాలు :** విద్యాప్రమాణాలలో పాఠశాలకు, పాఠశాలకు వ్యత్యాసాలు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సమర్థత, దీక్షలపై ఆధారపడి ఉంది. శక్తి సామర్థ్యాలు కొరవడిన ఉపాధ్యాయుల పని చేసే పాఠశాలలో విద్యనభ్యసించడం విద్యార్థుల తప్పు కాదు. ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు వారి వారి శక్తిసామర్థ్యాలు

పెంచే బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని పాఠశాలల్లో సమాన ప్రమాణాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి.

విద్యార్థులకు వచ్చిన మార్కులు పరిగణలోకి తీసుకోవటానికి సమాన కొలమానం లోపించడం. ప్రధానోపాధ్యాయుడు గానీ విద్యార్థుల మార్కులు, గ్రేడులు కేటాయించడంలో గానీ వారి మానసిక స్థితి దృక్పదంలో ప్రభావముంటుంది. వేరు వేరు దృక్పధం గల ఉపాధ్యాయులు పని చేసే పాఠశాలలో విద్యార్థులకు తక్కువ మార్కులు వస్తే, భవిష్యత్తులో వారికి పురోభివృద్ధికి అవరోధం అవుతుంది. కాబట్టి విద్యాప్రమాణాల విషయంలో రాష్ట్రాలకు, పాఠశాలలకు పాఠశాలలకు భేదాలున్నాయి.

**సామాజిక అసమానతలు :** కులం ఆధారంగా కొన్ని జాతులలో వెనుకబాటుతనం అసమానతలకు దోహదపడుతుంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, బలహీనవర్గాల వారి పిల్లలకు అగ్రకులాల్లో పుట్టిన పిల్లలకు విద్యావకాశాలు సమానం చేసిన రోజున, బలహీనవర్గాల వారిలోని వెనకబాటుతనం తగ్గుతుంది.

**అంగవైకల్యాలు – అసమానతలు :** సమాజంలో కొందరు అంగవైకల్యం బుద్ధిమాంద్యం మొదలైన వాటికి గురయిన వారు కూడా ఉంటారు. సమాజ నిర్లక్ష్యానికి వివక్షణకు, గురికావడం జరుగుతుంది. ఈ విధంగా అంగవైకల్యాలు బుద్ధిమాంద్యం సమాజంలో అసమానతలకు కారణమవుతుంది.

**సమాజపరంగా విద్యావకాశాలలో అసమానతలకు కారణాలు**

- అన్ని ప్రాంతాలలో ముఖ్యంగా వెనకబడిన వర్గాలు నివసించే ప్రాంతాలలో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు లేకపోవడం.
- గ్రామీణ ప్రాంతాలలో మురికివాడలలో గల పాఠశాలలో ఉపాధ్యాయులు పని చేయడానికి ఇష్టపడకపోవడం.
- అనేక పాఠశాలల్లో కనీస విద్యావసతులు, ప్రమాణాలు లేకపోవడం తన ఇంటి వాతావరణం పాఠశాలలో లేకపోవడం, తన ఇంటి కంటే పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటే విద్యార్థులు ఆకర్షితులవుతారు.
- కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేక తమ పిల్లలను ధనార్జన కోసం వివిధ వృత్తులకు పంపడం.
- రాష్ట్రాలు, జిల్లాలు ప్రాంతాల మధ్య అక్షరాస్యత శాతంగా తేడాలుండటం, నిర్లక్షరాస్యులైన తల్లిదండ్రులు విద్య విలువ తెలియక తమ పిల్లలను బడికి పంపకపోవడం.
- రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి బాగుండక, ఎక్కువ నిధులు కేటాయించలేకపోవడం.
- ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఎక్కువగా ఉండటం.
- సమాజంలో బలమైన వర్గానికి చెందిన నాయకులు, ఉపాధ్యాయులు, సామాన్యులు విద్యనొందడానికి ఇష్టపడకపోవడం.
- విద్య పట్ల ఛాందస భావాలు కొనసాగడం.

**విద్యావకాశాల సమానత్వం :–**

విద్యావకాశాల సమానత్వం అనేది సామాజిక న్యాయం విద్యా సామర్థ్యం మొదలైన భావనలతో ముడిపడి ఉంది. దీనిలో నాలుగు ప్రధానాంశాలు ఇమిడి ఉన్నాయి.

1) విద్యా సదుపాయాల విషయంలో సమానత్వం.

2) విద్యా సదుపాయాలు సమాన వినియోగం.

3) సమాన విద్యా సముపార్జన.

4) సమాన విద్యా ఫలితాలు.

**1. విద్యాసదుపాయాలు :–** సమాజంలోని ప్రజలందరికీ సమంగా అందుబాటులో ఉండాలి. పాఠశాల భవనాలు,

అభ్యసన పరికరాలు, ఉపాధ్యాయులు మన దేశంలో విద్యాసదుపాయాలు విషయంలో తారతమ్యాలు స్పష్టంగా కనిపిస్తూ ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలలోను, నగరంలోని మురికివాడలలోని పాఠశాలల్లో విద్యాసదుపాయాలు మృగ్యం కాగా, నగర ప్రాంతాలలో ప్రైవేటు యాజమాన్యంలోని కాన్వెంటు, పబ్లిక్ స్కూళ్ళలో ఈ సదుపాయాలు చాలా ఎక్కువ సదుపాయాలను బట్టి పాఠశాలలకు స్థిరీకరించవచ్చు. అందువల్ల విద్యావకాశాలలో సమానత్వం సాధించాలంటే ప్రప్రథమంగా విద్యాలయాలల్లో ప్రస్తుతం ఉన్న తారతమ్యాలను తొలగించి ప్రజలందరికి సమాన విద్యాసదుపాయాలను కల్పించాలి.

**2. విద్యా సదుపాయాల సమాన వినియోగం :-**

కల్పించిన విద్యా సదుపాయాలు ప్రజలందరూ సమానంగా వినియోగించుకోకపోవచ్చు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారు తమ పిల్లలకు పాఠశాలలకు పంపించడం లేదు. అరకొర సదుపాయాలున్న పాఠశాలలో చేర్పించినా ఉపాధ్యాయులు పనితీరు, పాఠ్యాంశాలు నచ్చక మధ్యలో చదువు విరమించుకోవడం జరుగుతుంది. ఈ విధంగా విద్యా సదుపాయాలలో అసమానతలు ఉన్నాయి.

**3. సమాన విద్యా సముపార్జన :-**

పాఠశాలలు, విద్యా సదుపాయాలు ఉన్నప్పటికీ విద్యా సముపార్జన స్థాయిలలో తారతమ్యాలుండవచ్చు. కొందరి విద్య సముపార్జన స్థాయి ఉన్నతంగా ఉండగా మరికొందరిలో తక్కువ స్థాయిలో ఉండవచ్చు. ఈ తారతమ్యాలకు గల కారణాలలో ముఖ్యమైనవి.

1. పాఠశాలల్లోని తారతమ్యాలు
2. సదుపాయాలలో తారతమ్యాలు
3. విద్యార్థి కుటుంబ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులలో తారతమ్యాలు
4. విద్యార్థుల ప్రేరణ, ఆసక్తి మొదలైన మానసిక లక్షణాలు
5. తల్లిదండ్రుల అక్షరాస్యత
6. తమ పిల్లల విద్య పట్ల వారి శ్రద్ధ. ఆసక్తి, అనువంశక, పరిసరాల ప్రభావం మొదలైనవి.

**4. సమాన విద్యా ఫలితాలు :-**

విద్య వల్ల పొందే ప్రయోజనాలు, ఫలితాలు సమాజంలోని ప్రజలందరికీ సమంగా లభించడం లేదు. ఉన్నత విద్య, వివిధ వృత్తి విద్యా కోర్సులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి ఆ మార్కుల ఆధారంగా మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుంది. ఉద్యోగుల భర్తీ విషయంలో కూడా అసమానతలకు గురవుతున్నాయి. ప్రత్యేక శిక్షణ పొందిన వారు మాత్రమే పరీక్షలలో నెగ్గగలుగుతున్నారు. ఇలా ఉద్యోగ మార్కెట్‌లోనూ విద్యా ఫలితాల ప్రయోజనాల విషయంలోనూ అసమానతలు ఏర్పడుతున్నాయి.

ప్రాంతీయ అసమానతలు, స్త్రీ, పురుషులలో అసమానతలు, ఆర్థిక అసమానతులు కులం, మతం, వర్గం రీత్యా సామాజిక అసమానతలు అంగవైకల్యం, మానసిక రుగ్మతల వల్ల కలిగే అసమానతలు బాలబాలికలకు విద్యనొసగుటలో అవరోధాలు కాకూడదని వివిధ విద్యా కమీషన్లు అనేక సిఫారసులు చేశాయి. డా॥కొఠారీ విద్యా కమీషన్ నూతన జాతీయ విద్యావిధానం 1986 సిఫారసులననుసరించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అనేక కార్యక్రమాల ద్వారా కూడా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం "అందరికీ విద్య" అనే నానుడి ఆచరణకు.

**సమాన విద్యావకాశాలు కల్పనకు కొఠారి కమీషన్ చేసిన సూచనలు :**

1. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పౌరులందరికీ అందుబాటులో ఉండే విధంగా సామాన్య పాఠశాలలు స్థాపించాలి. ఆ విధంగా ఒక కిలోమీటరు వ్యాసార్ధంలో పాఠశాలల ఏర్పాటుకు కృషి జరిగింది. ఏ

ప్రాంతంలో విద్యార్థులకు ఆ ప్రాంతంలో ఉన్నత పాఠశాల్లో ప్రవేశం నిరాకరించకూడదని నిర్బంధన విధించడం జరిగింది.

ఆ విధంగా సమాన విద్యాసదుపాయాల కల్పన అనే షరతు తీరినట్లయింది.

2. ట్యూషన్ ఫీజు లేకుండా ప్రాథమిక విద్య ఉచితంగా ఇవ్వాలి. ఆ విధంగా ప్రాథమిక, మాధ్యమిక విద్య ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.
3. పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలి. ఇప్పుడు పాఠ్యపుస్తకాల పంపిణీ ఉచితంగా జరుగుతుంది.
4. పుస్తక బ్యాంకులు ఏర్పాటు చేయాలి. షెడ్యూల్డ్ కులాలు, తరగతులు విద్యార్థుల సదుపాయార్థం పుస్తక బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగింది.
5. ప్రతిభావంతులైన విద్యార్థులకు పుస్తకాలు కొనుగోలు చేసుకొనేందుకు ఆర్థిక సహాయం అందజేయాలి. కొంతవరకు జరుగుతుంది.
6. పేద విద్యార్థులందరికీ అన్ని విద్యాస్థాయిలలో స్కాలర్‌షిప్పులు మంజూరు చేయాలి. మంజూరు జరుగుతూ ఉంది.
7. విశ్వవిద్యాలయాల్లో ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి జాతీయ స్కాలర్‌షిప్పులను ఇవ్వాలి. పేదరికం విద్యార్జనకు అడ్డంకి కానే కూడదని పైన పేర్కొన్న చర్యలు చేపట్టడం జరిగింది.
8. పుట్టిన ప్రాంతం అనే అసమానత సరిదిద్దడానికి విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించాలి. ఈ విషయంలో రవాణా చార్జీల్లో కొంతవరకు ప్రభుత్వం రాయితీ ఇస్తున్నది.
9. కుటుంబంలో చదువుకునేందుకు సౌకర్యాలు లేని విద్యార్థులకు స్టడీ సెంటర్‌లు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేయడం జరిగింది.
10. వికలాంగులైన పిల్లలకు ప్రత్యేక విద్యా సౌకర్యాలు కల్పించాలి. వారి కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది.
11. స్త్రీ, పురుషలింగ భేదం తొలగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. స్త్రీలకు ప్రత్యేకంగా బాలిక పాఠశాలలు 33% సీట్లు కేటాయించడం జరిగింది.
12. కొండ ప్రాంతాలలో నివసించే తెగ ప్రజలను విద్యావంతులను చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఆశ్రమ పాఠశాలలను స్థాపించి వాటిలో తెగల భాష తెలిసిన వారినే ఉపాధ్యాయులుగా నియమించాలి.
13. ఆశ్రమ పాఠశాలలను స్థాపించడం జరిగింది. "మాబడి" వంటి పాఠశాలలను ప్రవేశపెట్టడం జరిగింది.
14. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది.
15. వృధా, స్తబ్ధతల నివారణకు నాన్ డిటెన్షన్ పద్ధతిని అమలు పరుస్తున్నారు.

**POA 1992 ముఖ్య ప్రతిపాదనలు :-**

1. పాఠశాలలకు బాలికలను ఆకర్షించడానికి ఉపాధ్యాయులలో స్త్రీలకు ప్రాధాన్యం ఇవ్వడం.
2. ఎస్.టి.లు నివసించే ప్రదేశాలలో పాఠశాలలు ప్రారంభించడానికి ప్రాధాన్యం ఇవ్వడం.
3. మైనార్టీల విద్యకు ప్రత్యేక శ్రద్ధ వహించడం.
4. సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమాల్లో వెనుకబడిన రాష్ట్రాలకు SC, ST ఆవాసాలకు ప్రాధాన్యం ఇవ్వడం.
5. ఆపరేషన్ బ్లాకు బోర్డు పథకం ద్వారా సార్వజనీయ ప్రాథమిక విద్యను అందించడం.
6. ప్రాథమిక దశలో విద్యార్థులందరికీ కనీస అభ్యసన స్థాయి MLL ను నిర్ణయించడం.
7. నవోదయ పాఠశాలలు, కేంద్రస్థాయిలోను రెసిడెన్సియల్ పాఠశాలలు రాష్ట్రాల స్థాయిలోను ఏర్పాటు చేయడం.

8. +2 స్థాయిలో వృత్తి విద్యను అభ్యసించిన వారికి స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం.

**షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగంలో కల్పించిన ప్రత్యేక ఏర్పాట్లు :**

SC, ST తెగలకు విద్యాపరంగా కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 15(4) మరియు ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆర్టికల్ 16(4) ప్రకారం SC, ST విద్యార్థులకు ఉద్యోగాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆర్టికల్ 320(4) ద్వారా SC, ST ఉద్యోగ నియామకాల్లో రక్షణ కల్పించబడింది.

షెడ్యూల్డ్ తెగల వారు లేదా గిరిజనులు భారతీయ సమాజంలో అంతర్భాగమైనప్పటికీ వీరు చాలా కాలంగా నాగరిక సమాజానికి దూరంగా కొండ ప్రాంతాలలోను, అడవులోను నివసిస్తూ ఉన్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వీరి సంస్కృతి పట్ల వ్యామోహంతో, వారి జీవన విధానాన్ని వదిలి రావటానికి ఇష్టపడటం లేదు. ప్రభుత్వం వారి కోసం పెట్టే ఖర్చుకు ఫలితాలనివ్వడం లేదు. షెడ్యూల్డ్ కులాల వారి సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలను రూపొందించి అమలు పరుస్తున్నాయి. గిరిజనులలో విద్యావ్యాప్తి ద్వారా సర్వతోముఖాభివృద్ధిని సాధించి, జాతీయ జీవన స్రవంతిలో వారిని విలీనం చేయడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి గిరిజన ప్రాంతాలలో పాఠశాలలను స్థాపించడం, నియత, అనియత విద్యాకార్యక్రమాలను అమలుపరచడం, షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల కోసం ఉచిత భోజన వసతి సౌకర్యాలు గల ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలను, గురుకుల విద్యాలయాలను నెలకొల్పడం, ఉపకార వేతనాల నివ్వడం, ఉచితంగా పాఠ్యసామాగ్రిని అందజేయడం మొదలైన విద్యాసదుపాయాలను కల్పించడం జరిగింది.

**వర్తమాన విద్యాస్థితి :-**

అక్షరాస్యత విషయంలోను, పాఠశాలలో నమోదయిన బాలబాలికల విషయంలోను మధ్యలో చదువు మానివేసిన వారి విషయంలోను, షెడ్యూల్డ్ తెగల వారు ఇతరులతో పోల్చినప్పుడు ఎంతో వెనుకబడి ఉండటం గమనించవచ్చు.

మొత్తం భారతదేశ జనాభాలో షెడ్యూల్డ్ తెగల అక్షరాస్యత శాతం 17.16 మాత్రమే. పురుషులలో అక్షరాస్యతాశాతం 25.15, స్త్రీలలో 8.68 మాత్రమే.

**షెడ్యూల్డ్ తెగల విద్యాభివృద్ధిలో అవరోధాలు :-**

1960లో ప్రభుత్వంచే నియమింపబడిన వెరియర్ ఎల్విన్ కమిటీ, డెబల్ కమీషన్, 1961లో రేణుకారామ్ కమిటీ పరిశోధన, అధ్యయనాలు జరిపి షెడ్యూల్డ్ తెగల విద్యాభివృద్ధికి మూడు సామాజిక నిర్మితి అంశాల నుంచి అవరోధాలేర్పడుతున్నాయని పేర్కొన్నారు.

**షెడ్యూల్డ్ తెగల వారు నివసిస్తూండే స్థానిక పరిసరాలు :-**

వీరు నివసిస్తూండే ప్రాంతాలు నాగరిక సమాజపు సదుపాయాలకు చాలా దూరంగా ఉండటం వల్ల పాఠశాల తదితర విద్యాసౌకర్యాలు తక్కువగా ఉంటాయి. వారి జీవన విధానంలో నియత విద్య ఉపయోగపడదు అనే భావన వారిలో వ్యాపించి ఉండటం వల్ల విద్యపట్ల ఆసక్తి కనబరచడం లేదు.

**ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు :-**

షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు సాంప్రదాయక ఆర్థిక జీవనం గడుపుతుంటారు. పశుపోషణ, తేనె సేకరించడం, చేపలు పట్టడం, పోడు వ్యవసాయం, ప్రాచీన వ్యవసాయ విధానం ద్వారా, తమ ఆర్థిక అవసరాలు తీర్చుకొంటారు. సాంప్రదాయకమైన ఈ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక కార్యకలాపాలను కొనసాగించడానికి వారికి నియత విద్య అవసరమనిపించదు. పిల్లలు కూడా తమ తల్లిదండ్రులకు సహాయం చేస్తూంటారు. కాబట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలలకు పంపించడం పట్ల విముఖత చూపిస్తారు.

**పాఠశాల వ్యవస్థ :–**

సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కారకాలతో బాటు పాఠశాల వ్యవస్థ నుంచి కూడా కొన్ని అవరోధాలు ఏర్పడుతున్నాయి.

**ఎ) అరకొర సదుపాయాలు :–** వీరు నివసించే ప్రాంతాలలో ఏర్పాటు చేసే పాఠశాలలో చాలా వరకు ఏకోపాధ్యాయ పాఠశాలలు, సంపద వసతులు లేకపోవడం వల్ల ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు అక్కడి చదువు పూర్తి కాగానే మానివేయడం జరుగుతుంది. వీటిలో కేవలం ఒకటి, రెండు గ్రేడ్‌లు లేదా మూడో గ్రేడ్ మాత్రమే విద్య నేర్పించడం జరుగుతుంది.

**బి) అపవ్యయం, నిలుపుదల ఎక్కువ :–** ఈ పాఠశాలలో అప వ్యయం, నిలుపుదల శాతం చాలా ఎక్కువగా ఉండి, విద్యాభివృద్ధికి అవరోధమేర్పడుతుంది.

**సి) బోధనా మాధ్యం :–** గిరిజనులు మాట్లాడే భాషలు వేరుగా ఉంటాయి. కానీ పాఠశాలలో ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరగడం వల్ల విద్యార్థులు విషయాలు సరైన విధంగా అవగాహన చేసుకోలేకపోతున్నారు.

**డి) బోధనాభ్యసన కార్యక్రమాలు :–** గిరిజనులలో విద్య సాధారణంగా నియత పద్ధతుల ద్వారా బోధించడం జరుగుతుంది. వారు స్వేచ్ఛా జీవితానికి అలవాటుపడి ఉంటారు. కాబట్టి కఠిన క్రమశిక్షణతో కూడిన బోధనాభ్యసన పద్ధతులతో కూడిన నియత విద్య వారిలో విరక్తిని కలిగించి, వారి విద్యాభివృద్ధికి ఆటంకంగా పరిణమిస్తుంది.

**ఇ) గిరిజన ఉపాధ్యాయుల కొరత :–** గిరజన పాఠశాలలో పనిచేయడానికి ఆయా తెగలకు చెందిన ఉపాధ్యాయులు చాలినంత మంది లభ్యం కావటం లేదు. గిరిజనేతరులను గిరిజన ప్రాంతాల ఉపాధ్యాయులుగా నియమించినప్పుడు వారికి గిరిజన భాష, సంస్కృతి, సామాజిక జీవనం గురించి అవగాహన లేకపోవడం వల్ల తమ పాత్రను, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడం వల్ల అవరోధాలేర్పడుతున్నాయి.

**ఎఫ్) పాఠ్య ప్రణాళికలు :–** గిరిజన పాఠశాలలో కూడా సాధారణ పాఠ్య ప్రణాళికలనే అమలు పరచడం జరుగుతుంది. అది వారి స్థానిక అవసరాలకు, సంస్కృతికి అనుగుణంగా లేకపోవడం వల్ల గిరిజన విద్యార్థులలో ఆసక్తి కొరవడుతుంది.

**సి) పర్యవేక్షణ లోపాలు :–** గిరిజన ప్రాంతాలలో పాఠశాలలు మారుమూల ప్రాంతాలలో గిరిజన నివాసాలకు దూరంలో ఉంటాయి. ఈ పాఠశాలలు పని చేస్తూండే తీరును సక్రమంగా పర్యవేక్షణ జరపటానికి తగిన ఏర్పాట్లు లేకపోవడం వల్ల, అధికార నిర్లక్ష్య వైఖరి వల్ల పాఠశాలలు సరిగ్గా పనిచేయడం లేదు.

**హెచ్) విద్యార్థులలోనూ, తల్లిదండ్రులలోనూ ప్రేరణ, ఆకాంక్షలు తక్కువగా ఉండటం :–** సాధారణంగా గిరిజనులలో ప్రేరణ, ఆకాంక్షలు ఇతరుల కంటే తక్కువ స్థాయిలో ఉంటాయి. అందువల్ల వారిలో విద్య పట్ల ఆసక్తి తక్కువ. చదువు అవసరం గానీ, ఉపయోగం గానీ వారు కొంత గుర్తించలేదు. ఇలా గిరిజనులు, సారిస్థితిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులు, ఆ ప్రాంతాలలోని పాఠశాల విద్యావ్యవస్థలోని లోపాలు మొత్తం కలిసి గిరిజనులలో విద్యాభివృద్ధికి అవరోధాలు కల్పిస్తున్నాయి.

**తీసుకోవాల్సిన సత్వర చర్యలు :–**

1. గిరిజన ప్రాంతాలలోని అన్ని గ్రామాలలో పాఠశాల సదుపాయాలు ఏర్పాటు చేయాలి.
2. ఎక్కువ సంఖ్యలో ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పి సమర్థవంతంగా నిర్వహించడం.
3. గిరజన తెగలకు చెందిన వ్యక్తులనీ, గిరిజన ప్రాంత పాఠశాలలకు ఉపాధ్యాయులుగా నియమించాలి. అందుకు అవసరమైన ప్రేరణ కల్పించి శిక్షణ ఇవ్వాలి.
4. గిరిజన విద్యార్థులకు బోధించే పాఠ్యంశాలు స్థానిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలతో ముడిపడి

ఉండాలి.

5. గిరిజన విద్యార్థులకు కనీసం ఒకటి, రెండు గ్రేడుల వరకు వారి భాషలోనే బోధన జరగాలి.
6. పాఠశాలలోని బోధనాభ్యసన కార్యక్రమాలను విద్యార్థుల అభిరుచులకు, ఆసక్తుల ప్రాతిపదికగా నిర్వహించాలి.
7. విద్యార్థుల భావి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తి శిక్షణ ఇవ్వడం, నైపుణ్యాలను పెంపొందించడం చేయాలి.
8. వారి కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
9. చదువుపై ఆసక్తి, ప్రేరణ కలగడానికి, బహుమతులు ప్రోత్సాహకాలు ఏర్పాటు చేయాలి.
10. ఉన్నత విద్యనభ్యసించడానికి ఉచిత భోజన, ఉపకార వేతనాలను అందించాలి. గిరిజన ప్రాంతాలలో విద్యాభివృద్ధి జరగాలంటే సమాజ శాస్త్రజ్ఞులు, మానసిక శాస్త్రజ్ఞులు విద్యావేత్తల సలహాలను తీసుకోవాలి.

**షెడ్యూల్డ్ కులాలలో విద్యావ్యాప్తి :-**

షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు భారతదేశమంతటా ఉన్నారు. భారతీయ సమాజంలో వీరు అనాదిగా వివక్షకు అనాదరణకు గురయ్యారు. వీరిని సాంఘిక దురాచారాల నుంచి, దోపిడి నుంచి విముక్తి కలిగించి వారి సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగంలో నిర్దేశించడం జరిగింది.

భారత రాజ్యాంగంలోని 17వ అధికరణను అనుసరించి అస్పృస్యతను నిర్మూలించడం జరిగింది. ఆర్టికల్ 46 అనుసరించి షెడ్యూల్డ్ కులాల వారికి అన్ని పాఠశాలల్లోను ప్రవేశం కల్పించడమైంది. విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయాలను కల్పించే ప్రత్యేక హాస్టళ్ళను స్థాపించడం జరిగింది. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు ఉపకార వేతనాలు అందజేయడమైంది. షెడ్యూల్డ్ కులాలకు చెందిన బాలబాలికలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను, జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నత విద్య కోర్సులలో వీరికి ప్రత్యేకంగా సీట్లు కేటాయించడం జరిగింది. ఉన్నత విద్య, వృత్తి విద్య కోర్సులలో ప్రవేశానికి, ఉద్యోగాల భర్తీ మొదలైన వాటికి సంబంధించిన ప్రవేశ పోటీ పరీక్షలకు శిక్షణనిచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి. ఈ విధంగా స్వాతంత్ర్యానంతరం షెడ్యూల్డ్ కులాల వారిలో విద్యావ్యాప్తి వారి ఆర్థికసామాజికాభివృద్ధికి ప్రత్యేక పథకాలను రూపొందించి అమలు పరచడం జరిగింది.

షెడ్యూల్డ్ కులాల్లో విద్యావ్యాప్తికి పైన పేర్కొన్న పద్ధతులు జరిగినప్పటికీ, వారిలో ఆశించినంత విద్యావ్యాప్తి జరగలేదు. భారతదేశంలో మొత్తం చదువుకున్న జనాభాలో షెడ్యూల్డ్ కులాల వారు పురుషులు 49.91 శాతం, స్త్రీలు 23.76 శాతం మాత్రమే అక్షరాస్యులు. ఆంధ్రప్రదేశ్‌లో 41.88 శాతం పురుషులు, 16.19 శాతం స్త్రీలు మాత్రమే అక్షరాస్యులు.

**షెడ్యూల్ కులాల వారి విద్యాభివృద్ధిలో సమస్యలు :**

1. పిల్లలను పాఠశాలలో నమోదు చేయకపోవటం శారీరక అవసరాలు, భౌతికమైన అవసరాలు నేర్చుకోవడంలో నిమగ్నమై చదువులో ఆసక్తి చూపకపోవడం.
2. షెడ్యూల్ కులాల విద్యార్థులలో పాఠశాల స్థాయిలో అపవ్యయం చాలా ఎక్కువ. చాలామంది పిల్లలు ప్రాథమిక స్థాయి పూర్తి కాకుండానే పాఠశాల వదిలివేయడం జరుగుతుంది.
3. విద్యాసముపార్జన స్థాయి తక్కువగా ఉండటం వల్ల ఇతర కులాల వారితో కూర్చోని విద్యనార్జించాలంటే న్యూనతాభావంకు లోనవ్వడం వల్ల బడిలో చేరిన వారు కూడ బడి మానివేయడం జరుగుతుంది. చదువు పట్ల ఆసక్తిని కనబరచకపోవడం హాస్టళ్ళకు, పాఠశాలలకు మధ్య సరైన సంబంధాలు, సమన్వయం, విద్యాప్రమాణాలు తక్కువస్థాయిలో ఉంటున్నాయి.

**తీసుకోవాల్సిన చర్యలు :-**

1986 జాతీయ విద్యావిధానంలో షెడ్యూల్డ్ కులాల్లో విద్య అన్ని స్థాయిలో అన్ని ప్రాంతాల్లో ఇతరులతో సమంగా విద్యాభివృద్ధి జరగాలని ఉద్ఘాటించడమైంది. ఈ దశలో కింద పేర్కొన్న చర్యలు తీసుకోవాలని సూచించడమైనది.

1. 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పిల్లందరినీ పాఠశాలలకు పంపడానికి కుటుంబాలకు ప్రోత్సహకాలు అందజేయడం.
2. షెడ్యూల్ కులాల అధ్యాపకుల భర్తీ
3. పథకం ప్రకారం షెడ్యూల్డ్ కులాల వారికి హాస్టల్ సౌకర్యాలు పెంచడం.
4. షెడ్యూల్ కులాల వారికి పూర్తి భాగస్వామ్యం ప్రోత్సహించడానికి పాఠశాల భవనాలు, వయోజన కేంద్రాలు ఏర్పాటు చేయడం.
5. షెడ్యూల్ కులాల వారికి విద్యాసదుపాయం అందజేయడంలో NREP, RLEG వనరులను వినియోగించడం.
6. విద్యా ప్రక్రియలో షెడ్యూల్డ్ కులాల వారు పాల్గొనడానికి అనువైన నవీన పద్ధతులను అన్వేషించడం.

**స్త్రీ విద్య :-**

ప్రాచీన భారతదేశంలో స్త్రీలకు, పురుషులతో సమానంగా విద్యావకాశాలు ఉండేవి. వేదాలు పురుషులతో సమానంగా వల్లించడం చర్చించడం జరిగేది. కాలక్రమేణ పురుషాధిక్యం పెరిగి స్త్రీలు ఇంటి పనులకు పరిమితమయ్యారు. హిందువులలో వున్న బాల్యవివాహ ఆచారాలు, సతీసహగమనం, ముస్లింల్లో ఉన్న పరదా, బురఖా పద్ధతులు స్త్రీలు విద్యలో వెనుకబడేలా చేసాయి. ఉడ్సు డిస్పాచ్ 1854 హంటర్ కమీషన్ సూచనల మేరకు ఏవో కొన్ని పాఠశాలలు, స్త్రీల కోసం మహిళా ఉపాధ్యాయ విద్యా శిక్షణ సంస్థలను స్థాపించడం జరిగింది. స్వతంత్ర భారతదేశంలో స్త్రీ విద్యపైన ప్రభుత్వం తన దృష్టిని ప్రత్యేకంగా సారించిందనే చెప్పాలి. స్త్రీ విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్ని స్థాపించడం జరిగింది. అడ్మిషన్లలో కేటాయింపులు, నివాస వసతులు, ఉచిత పుస్తకాలు, వృత్తి శిక్షణలాంటి ఎన్నో సదుపాయాలను స్త్రీ విద్య అభివృద్ధి చేయడం కోసం కల్పించారు.

**విద్యావ్యాప్తిలో స్త్రీ పురుషులలో తారతమ్యాలు :-**

స్వాతంత్ర్యం తరువాత స్త్రీల విద్యా విషయంలో ఎంతో కృషి జరిగినప్పటికీ స్త్రీ పురుషులలో ఇప్పటికి తారతమ్యాలున్నాయి. 2001 జనాభా లెక్కలను బట్టి మొత్తం భారతదేశంలో అక్షరాస్యత పురుషులలో 75.85 శాతం ఉండగా, స్త్రీలలో 54.16శాతం మాత్రమే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషులలో అక్షరాస్యత శాతం 70.85 ఉండగా, స్త్రీలలో 51.17శాతం మాత్రమే ఉంది. ప్రాంతాల వారిగా పరిశీలించినట్లయితే కేరళ, తమిళనాడు, పంజాబ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో స్త్రీ విద్యావ్యాప్తి ఎక్కువగాను, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలలో తక్కువగాను ఉంది. అదే విధంగా నగరాలలో స్త్రీ విద్యావ్యాప్తి ఎక్కువగాను, గ్రామీణ ప్రాంతాలలో తక్కువగాను కన్పిస్తుంది. గత కొద్ది సంవత్సరాలుగా బాలికలను ప్రాథమిక స్థాయిలో చేర్పించడానికి ప్రయత్నాలు జరిగినప్పటికీ పాఠశాలలో వారి నమోదు శాతం బాలుర కంటే తక్కువగానే ఉంది. 1997-98లో ఆంధ్రప్రదేశ్‌లో 1 నుంచి 5వ తరగతి వరకు 85.69 శాతం బాలురు నమోదు కాగా, బాలికలు 79.97శాతం మాత్రమే నమోదయింది. అలాగే 6 నుంచి 7వ తరగతి వరకు బాలుర నమోదు శాతం 51.34 శాతంగా ఉండగా బాలికల నమోదు శాతం 39.98 మాత్రమే. విద్యాస్థాయి పెరిగిన కొద్ది నమోదయిన పురుషులు, స్త్రీల మధ్య తారతమ్యాలు క్రమంగా పెరుగుతుండటం గమనించవచ్చు.

**స్త్రీ విద్యావ్యాప్తిలో అవరోధాలు :**

స్త్రీ విద్యావ్యాప్తికి ప్రభుత్వపరంగా ఎన్ని అవకాశాలు కల్పించినా ఏవో సమస్యల కారణంగా ఆశించిన రీతిలో ప్రగతిని సాధించలేకపోవడానికి అడ్డంకిగా ఉన్న కొన్ని కారణాలని చూద్దాం.

**1) సాంప్రదాయాలు :-** గ్రామీణ ప్రాంతాలలో నివసించే స్త్రీలలో మత సంప్రదాయాలు, కులాచారాలు, మూఢ నమ్మకాలు పట్టణ ప్రాంత స్త్రీలలో కంటే ఎక్కువ. సుమారు 75% జనాభా పల్లె ప్రాంతాల్లో నివసిస్తుండగా, పట్టణాల్లోని జనాభా 20-30% మురికివాడల్లో నివసిస్తున్నారు. నిరక్షరాస్యత వీరిలో 80-90% ఉంటుంది.

**2) సామాజిక రుగ్మతలు :-** బహు మత, జాతి, భాషా దేశమైన భారతదేశంలో బాల్యవివాహాలు, వరకట్నాలు, వ్యభిచారం, పర్దా పద్ధతి, బురఖా పద్ధతి, మూఢనమ్మకాలు, కుల, మత, ఆచారాలు లాంటి సామాజిక రుగ్మతలతో సతమతమవుతున్న ప్రజలు స్త్రీ విద్య అనర్ధదాయకమని, కలిసిరాదని ఆడపిల్లలను బడికి పంపడం జరగడం లేదు.

**3) తల్లిదండ్రుల పేదరికం :-** ఆడపిల్లలను బడికి పంపే స్థోమత లేక, చదువుకు వెచ్చించే సొమ్ము కట్నకానుకల రూపంలో వెచ్చించి, బాలికలకు చదువుకు ఒక అడ్డంకిగా ఉంది.

**4) కులాచారాలు :-** కులాచారాలు స్త్రీలను విద్య వైపుకు పోకుండా పూర్తిగా నిరోధించాయి. ఛాందస భావాలు కారణంగా, యుక్తి వయస్సు రాగానే ఆడపిల్లకి పెళ్ళి చేయాలని, ఆడపిల్ల పిల్లల్ని కనటానికే గానీ, ఉద్యోగం చేసి సంపాదించనక్కర్లేదని ఆడపిల్లలను బడి మాన్పించడం జరుగుతుంది.

**5) పురుషాధిక్యత :-** పురుషాధిక్యత సమాజమైన మన దేశంలో పురుషుని విద్యకు ఇచ్చిన ప్రాధాన్యం స్త్రీ విద్యకు ఇవ్వకపోవడం. స్త్రీలకు విద్య కల్పిస్తే వారికి స్వేచ్ఛ లభిస్తుందని పురుషాధిక్యం తగ్గుతుందని.

**6) పాఠశాలల కొరత :-** అన్ని గ్రామాలలో సెకండరీ స్థాయి పాఠశాలలు లేకపోవడంతో ఆడపిల్లలను ఇతర గ్రామాలకు పంపి చదివించడం ఇష్టం లేకపోవడం ఒకటయితే, ఆడపిల్లలు ఊరు దాటితే చెడిపోతారని భయం రెండోది.

**7) అబలలు :-** ఆడపిల్లలు శారీరకంగా పురుషుల కంటే బలహీనంగా ఉండటం వల్ల అబలలు విద్య నేర్వడానికి శ్రమించలేరు అనే భావన కూడా స్త్రీ విద్యకు అవరోధంగా ఉంటోంది.

**8) ఉపాధ్యాయుల కొరత :-** స్త్రీ ఉపాధ్యాయులు చాలా తక్కువగా ఉండటం వల్ల ఆడపిల్లల అవసరాలు అర్ధం చేసుకోవడానికి, స్త్రీ ఉపాధ్యాయులు లేకపోవడంతో, బాలికల తల్లిదండ్రులు పాఠశాలకు పంపడానికి వెనకాడతారు.

**9) నిరూపయోగమైన పాఠ్యప్రణాళిక :-** పాఠశాలలు, విద్యార్థినులకు సమర్ధవంతమైన ఉపయోగకరమైన బోధనాభ్యసన కార్యక్రమాలను నిర్వహించలేకపోవడం.

**10) బాలుర కంటే బాలికలు త్వరగా పరిపక్వం కావటం :-** పరిపక్వత బాలుర కంటే బాలికలకు ముందుగా రావటం కారణంగా తల్లిదండ్రులు వారికి పెళ్ళిళ్ళు చేసే ప్రయత్నాలలో వారి చదువుకుంటుపడుతుంది.

**స్త్రీ విద్యకు చేపట్టవలసిన కార్యక్రమాలు :-**

బాలికలలో విద్యాభివృద్ధికి అవరోధం కలిగించే కారణాలను తొలగించి వారి విద్యావికాసానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 1986 జాతీయ విద్యావిధానంలో ఉద్ఘాటించడమైనది.

**తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలు :-**

- ప్రాథమిక పాఠశాలలో స్త్రీ అధ్యాపకుల సంఖ్య పెంచడం.
- ప్రాథమిక స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ప్రస్తుతం ఉన్న సదుపాయాలను ఇనుమడింపచేయడం.
- బాలికలకు ప్రత్యేక గురుకుల పాఠశాలల సంఖ్య పెంచడం.
- బాలికలకు ఉచిత విద్యాసౌకర్యాలు, ప్రోత్సాహకాలు కల్పించడం.
- మౌలిక విషయాలతో పాటు బాలికలకు తమ భావి సామాజిక, ఆర్థిక, వృత్తిపరమైన జీవితానికి అవసరమైన

పాఠ్యాంశాలను బోధించడం ద్వారా ప్రస్తుతం వ్యాపించి ఉన్న అపోహలను తొలగించి బాలికల విద్యావ్యాప్తికి సుముఖ వాతావరణాన్ని కల్పించడం.

**వికలాంగులలో విద్యావ్యాప్తి :-**

ప్రతి సమాజంలోను శారీరక వైకల్యాలలోను, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉంటారు. భారతదేశంలో వీరి జనాభా సంఖ్య ఎక్కువగానే ఉంది. కానీ జనాభాను గురించి ఖచ్చితంగా చెప్పడం కష్టసాధ్యం. ఈ వైకల్యాలు గల వారిని ప్రధానంగా నాలుగు వర్గాలుగా విభజించడం జరుగుతుంది.

(1) గుడ్డివారు (2) చెవిటి, మూగవారు (3) కాళ్ళు, చేతులు సరిగా లేనివారు (4) బుద్ధిమాంధ్యం గలవారు.

**వికలాంగుల విద్య :-**

అంగవైకల్యం గల పిల్లలకు తప్ప మిగిలిన వారికి విద్య నేర్పడం విషయం విశేషమైన కృషి ఫలితంగా గుడ్డి, చెవిటి, మూగవారికి, బుద్ధి మాంధ్యం గల వారికి కూడా విద్య నేర్పడం సాధ్యమైంది. వికలాంగుల పట్ల సామాజిక ధృక్పధంలో చాలా మార్పు కలిగింది. వికలాంగులకు ఇతరులతో సమానంగా జీవించడానికి హక్కు ఉందని ప్రపంచంలో సమాజాలన్నీ గుర్తించాయి. వికలాంగులైన పిల్లలకు కూడా సాధారణ పిల్లలలాగా విద్యాహక్కు ఉందని విశ్వజనీన మానవహక్కులతో ఉద్ఘాటించడమైంది. పర్యవసారంగా భారతదేశంలో కూడా వికలాంగులలో విద్యావ్యాప్తికి ప్రయత్నాలు జరిగాయి.

**ప్రత్యేక విద్యా సదుపాయాలు :-**

భారతదేశంలో వికలాంగులలో విద్యాభివృద్ధికి ప్రత్యేక సదుపాయాలు కల్పించడమైంది.

**అంధుల కోసం :-** అంధుల కోసం ప్రత్యేకంగా కొన్ని పాఠశాలలు ఏర్పాటు చేయడమైంది. ఈ పాఠశాలల్లో ప్రాథమిక, సెకండరీ స్థాయిలో బ్రెయిలీ పద్ధతిలో విద్యాబోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. వీటిలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమిస్తారు. ఈ పాఠశాలలు చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో నడిచే స్వచ్ఛంద సంస్థల యాజమాన్యంలో పని చేస్తున్నాయి. వీటిలో సాధారణ విద్యతో బాటు సంగీతం, చేతిపనులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సెకండరీ స్థాయి విద్య పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య కూడా పూర్తి చేయడానికి సదుపాయాలు కల్పించడమైంది. కేంద్ర ప్రభుత్వం అంధుల కోసం డెహ్రాడూన్ జాతీయ కేంద్రాన్ని నెలకొల్పింది. ఈ కేంద్రంలో బ్రెయిలీ లిపితో పాఠ్యపుస్తకాలను తదితర పాఠ్యసామాగ్రిని, పరికరాలను ఇతర బోధనాభ్యసన సామాగ్రిని ఉత్పత్తి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అంధుల ఉపాధ్యాయ శిక్షణ సంస్థలను కూడా నెలకొల్పింది.

**బదిరుల కోసం :-** అంధులకు మాదిరిగా బదిరులకు కూడా కొన్ని ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పడమైంది. ఈ పాఠశాలల్లో సాధారణ విద్యతోపాటు వృత్తి శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ పాఠశాలల్లో బోధించడానికి సంజ్ఞల భాషను వాడటం జరుగుతుంది. బదిరుల పాఠశాలలో పనిచేసే అధ్యాపకులకు శిక్షణ కేంద్రాలు కూడా ఉన్నాయి. వీటిలో ఇంజనీరింగ్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పాక్షికంగా బదిరులైన వారికి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. వారికి ఆటలలో శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక కేంద్రాలను నెలకొల్పారు.

**అంగ వికలాంగుల కోసం :-** అంగ వికలాంగులను చాలా వరకు సాధారణ పాఠశాలల్లో చేర్చడం జరుగుతుంది. వారి వైకల్యాలకు తగినట్లుగా పరికరాలను, వాహనాలను, ప్రత్యేక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**బుద్ధిమాంధ్యం గల వారి కోసం :-** బుద్ధి మాంధ్యం గల వారి కోసం కొన్ని ప్రత్యేక పాఠశాలలను, కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వీటి సంఖ్య చాలా తక్కువ. ఇవి పెద్ద పట్టణాలలో మాత్రమే ఉన్నాయి. ఈ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవలసి ఉంది.

**వికలాంగుల విద్యావిషయంలో తీసుకోవాల్సిన చర్యలు :-**

అంగవైకల్యం గల వారిని సాధారణ, సామాజిక జీవన స్రవంతిలో అంతర్భాగం చేయడమే విద్య లక్ష్యం. కాబట్టి వారు సామాజిక జీవనంలో కలిసిపోయి, భాగస్వాములు కావడానికి సమైక్య విద్య ప్రోత్సహించడం జరుగుతుంది. జాతీయ విద్యా విధానం 1986లో వికలాంగుల విద్యకు గురించి కింది చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్ఘాటించడమైంది.

- అంగవైకల్య తదితర వైకల్యాలు గల పిల్లలను సాధ్యమైనంత వరకు ఇతరులతో కలిసి విద్య నేర్పడాన్ని ప్రోత్సహించడం జరగాలి.
- వివిధ వైకల్యాలు గల వారికి సాధ్యమైనంత వరకు జిల్లా కేంద్రాలలో ప్రత్యేక పాటశాలలను నివాస గృహాలతో సహా ఏర్పాటు చేయడం జరగాలి.
- వికలాంగులైన పిల్లలు ప్రత్యేక ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించడానికి ప్రాథమికోపాధ్యాయుల శిక్షణలో తగిన వివరనలు చేర్చడం జరగాలి.
- వికలాంగుల వృత్తి శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయడం జరగాలి.
- వికలాంగుల విద్యా విషయంలో కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు సాధ్యమైనంత ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

**అల్ప సంఖ్యాకులు – విద్యావకాశాలు :-**

విభిన్న మతాలకు, భాషలకు, సంస్కృతులకు చెందిన ప్రజలను విశాలమైన ఈ భారతదేశంలో నివసిస్తున్నారు. అయితే ఒక ప్రాంతంలో ఒక భాష, సంస్కృతికి చెందిన వారు అధిక సంఖ్యలో ఉండగా, మిగిలిన సమూహాలకు చెందిన వారు తక్కువ సంఖ్యలో ఉండవచ్చు. ఆ రాష్ట్రంలో అలాంటి సమూహాలను అల్పసంఖ్యాకులుగా గుర్తించం జరుగుతుంది. ఉదా :– ఆంధ్రప్రదేశ్‌లో హిందువులు, తెలుగు మాట్లాడే వారి సంఖ్య ఎక్కువ. కానీ ముస్లిమ్‌లు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు మొదలయిన వారు కూడా తక్కువ సంఖ్యలో ఉండి కూడా వీరితో సహజీవనం చేస్తున్నారు. అలాంటి వారు అల్పసంఖ్యాకులు భాషాపరంగా చూస్తే తెలుగు భాష మాట్లాడే వారి కంటే కన్నడ, తమిళ, మరాఠీ భాషలు మాట్లాడే వారి సంఖ్య తక్కువ. అందువల్ల వారు అల్పసంఖ్యలో భాషాపరులు.

భారత రాజ్యాంగంలో నిబంధన 29(1) అనుసరించి అల్పసంఖ్యాకులు భారత భూభాగంలో ఏ ప్రాంతంలో నివసించినప్పటికీ వారు తమదైన భాష, లిపి, సంస్కృతులను సంరక్షించుకొనే హక్కు కల్పించడం జరిగింది. అలాగే నిబంధన 29(2)లో ప్రభుత్వం వల్ల లేదా ప్రభుత్వ ద్రవ్య సాయం వల్ల నిర్వహింపబడుతున్న ఏ విద్యాలయంలోనైనా మతం, జాతి, కులం, భాష మొదలైన వాటిని బట్టి ఏ పౌరునికి ప్రవేశం నిరాకరించరాదని ఉద్ఘాటించడమైంది.

నిబంధన 30(1) ప్రకారం అల్పసంఖ్యాకుల మతం లేదా భాష ప్రాతిపదికగా, వారి ఎంపికను బట్టి విద్యాసంస్థలను స్థాపించుకొని నిర్వహించే హక్కు కల్పించడమైంది.

నిబంధన 30(2) అనుసరించి అల్పసంఖ్యాకుల నిర్వహణలో ఉన్న విద్యాసంస్థలకు గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇచ్చే విషయంలో విచక్షణ చూపరాదని పేర్కొనడమైంది.

నిబంధన 350 (ఎ)లో ప్రతి రాష్ట్రం, ప్రతి స్థానిక పరిపాలనా సంస్థ ఆయా ప్రాంతాలలోని అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన పిల్లలకు ప్రాథమిక స్థాయిలో వారి మాతృభాషలో విద్యనభ్యసించడానికి వీలుగా తగిన సదుపాయాలు కల్పించాలని నిర్దేశించడం జరిగింది.

నిబంధన 350 (బి)లో భాషాపరమైన అల్ప సంఖ్యాకులకు సంబంధించి రాజ్యాంగ పరిధిలో అన్ని విషయాలను పరిశోధన చేయడానికి గాను ప్రత్యేక అధికారిని నియమించే వీలు కల్పించింది. రాజ్యాంగంలో ఆదేశించినట్లుగా ప్రతి రాష్ట్రంలోను అల్పసంఖ్యాక వర్గాలకు ప్రాథమిక స్థాయిలో వారి మాతృభాషలో విద్యాబోధన జరపడానికి ప్రయత్నాలు జరిగాయి.

## అసమానత్వ రూపాలు మతం, ప్రాంతీయ, కుల, లింగ, ఇతర అణచివేయబడ్డ సమూహాలు

**మతం :–** మతం, భాష ప్రాతిపదికగా సంఘంలో అసమానతలు నెలకొన్నాయి. రాజ్యాంగం మైనారిటీల విద్యా, సాంస్కృతిక అభిరుచుల కొరకు తగినన్ని రక్షణ కవచాలను అందించింది. రాజ్యాంగ 29వ ఆర్టికల్ మైనారిటీల హక్కులకు హామీ ఇచ్చింది. ఈ ఆర్టికల్ ప్రకారం మత, జాతి, కుల, భాష అందుకోవడంలోను రాష్ట్రం పౌరుని తిరస్కరించరాదు. మైనారిటీలు వారి ఇష్టప్రకారం విద్యాసంస్థలను నిర్వహించు, ఏర్పాటు చేసుకొను హక్కును కల్గియున్నారు. మతం లేక భాష ప్రాతిపదికన ఏ విద్యాసంస్థకు వ్యతిరేకంగా రాష్ట్రం ఎటువంటి వివక్ష చూపకూడదు. ప్రజలలో లౌకిక దృష్టిని అభివృద్ధి చేయుటకు ఆర్టికల్ 28 సాధారణంగా మత స్వేచ్ఛకు ప్రత్యేకంగా ఆరాధనకు హామినిచ్చింది. ఎటువంటి గుర్తింపు పొందిన విద్యాసంస్థకు హాజరైన రాష్ట్ర నిధుల నుండి గ్రాంటులను అందుకునే ఏ వ్యక్తి అయినా మతపరమైన బోధనలో పాల్గొనవలసిన అవసరం ఉంటుంది. ఆ పాఠశాలలో మతపరమైన బోధనలో అందివ్వబడును. ప్రాధమిక స్థాయి వద్ద మాతృభాషలో బోధన కొరకు ఆర్టికల్ 350ఎ అవకాశాన్ని అందిస్తుంది. మిగతా సమాజంతో సమాజంగా విద్యాపరంగా వెనుకబడిన మైనార్టీలను పైకి తీసుకురావడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయాలి. జాతీయ అభివృద్ధి కార్యకలాపాలలో వారు పాల్గొనేలా చేయాలి.

**మత అసమానతలు :–**

విద్యావకాశాల అసమానతలకు అనేక కారణాలున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ప్రాధమిక లేక మాధ్యమిక పాఠశాలలో అందుబాటు లేకపోవుట వలన పిల్లలకు అక్కడ విద్య అవకాశాలు ఉండకపోవచ్చు. ఈ సమస్యను అధిగమనించుటకు గ్రామీణ ప్రాంతంలో పాఠశాల సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది. విద్య అవకాశంలో అసమానతకు ఒక కారణం పాఠశాల విద్యా ప్రమాణంలో ఉన్న తారతమ్యాలు. సాధారణంగా మార్కుల శాతపరంగా లేక విద్యా ప్రమాణ పరంగా పట్టణ విద్యార్థులతో గ్రామీణ విద్యార్థులు పోటీ పడలేకపోవచ్చు. గ్రామీణ పాఠశాలలో తగిన గత్యంత వసతులు లేక మంచి వసతులు కూడిన పట్టణ పాఠశాల వలె నాణ్యత గల విద్యను అందించలేకపోవచ్చు. ఈ సమస్యను అధిగమించాలంటే ఉన్నత విద్యాసంస్థలలో ప్రవేశ స్కాలర్‌షిప్ విద్యార్థికి అందించటం విద్యార్థులకు వచ్చిన మార్కుల ప్రాతిపదిక కాకుండా ఉండాలి. కనుక భిన్న ప్రమాణ ఎంపిక ఉద్భవించాలి.

ఇంటి వాతావరణం నుండి కూడా అసమానతలు తలెత్తుతాయి. గ్రామీణ కుటుంబాల నుండి నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు పట్టణాలలో మురికివాడల పిల్లలు ఉన్నత పిల్లలు లేక ఉన్నత విద్యావంతులు తల్లిదండ్రులున్న పిల్లలకు విద్యావకాశాలు ఉండవు. ఈ సమస్యను అధిగమించుట చాలా కష్టం. ఇక్కడ చేసిన సాధారణ మెరుగుదల పై తరగతి ఆధారపడి ఉంటుంది. అనగా నిరుపేదల సమూహాల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంది. ప్రగతి అధ్యాయన కేంద్రాలు లేక బోర్డింగ్ గృహాలు ఏర్పాటు చేయాలి.

**కుల ప్రాతిపదికగా విద్యావకాశాలలో అసమానతలు :–**

ఈ సంఘంలో మహిళల విద్యాప్రగతి చాలా తక్కువ ఈ సంఘంలో ఉన్నత విద్య కూడా చాలా తక్కువ. వివిధ విభాగాల జనాభాల మధ్య విద్య అభివృద్ధిలోని అసమానతలు అనేక సామాజిక ఆర్థిక దుష్ఫలితాలు దారి తీస్తున్నాయి. ఇది సాధారణంగా దేశంలో మానవవనరుల అభివృద్ధి నష్టానికి వ్యక్తిగత అభ్యాసానికి మార్తిమత్వం. అభివృద్ధి అనుకూలానికి దారి తీస్తుంది. కనుక విద్యాపరంగా వెనుకబడిన సంఘాలు భారత సమాజ ఇతర విభాగాల మధ్య విద్య అభివృద్ధిలోని అసమానతలు ప్రత్యేక ప్రయత్నాలు ద్వారా తగ్గించాలి. షెడ్యూల్డ్ కులాలు తెగలు పిల్లలు పట్ల చూపే చదువుల పట్ల అభిరుచి లేకపోవటం పాఠశాల నుండి నిష్క్రమించటం తక్కువ స్వీయభావన అభివృద్ధికి దారి తీస్తుంది. ఈ సంఘంలోని పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక పాత్ర పోషించవలసి

ఉంటుంది. ఉపాధ్యాయులు, షెడ్యూల్డ్ తెగలు విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ స్కీములు, ప్రోత్సాహాలు గురించి అవగాహన కల్పించి వారి పిల్లలను విద్యావంతులు చేసేలా ప్రేరణ కల్పించాలి. పిల్లలను పేరు పెట్టి పిలిచేటప్పుడు వారి కులం పేరుతో లేక అగౌరవ పదాలతో సంభోదించటం చేయకూడదు, పేరు పెట్టి పిలవకూడదు. ఉపాధ్యాయులు ఈ వర్గంలోని పిల్లలను పాఠశాలలోని సహ పాఠ్యకార్యక్రమాలలోను పాల్గొనేటట్లు ప్రోత్సహించాలి. షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు తల్లిదండ్రులను ఉపాధ్యాయ సిబ్బంది మధ్య తరచుగా సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఈ సమావేశాలలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల విద్యను ప్రచారం చేసేందుకు ప్రభుత్వ స్కీముల గురించి వివరించాలి. బాలికల విద్య కొరకు వారిలో ప్రేరణ కలిగించేందుకు ప్రత్యేక శ్రద్ధను వహించాలి.

**లింగ అసమానతలు :-**

బాలబాలికల మధ్య విద్యలో వివక్ష చూపటం విద్యా అసమానతలకు మరొక కారణం. ఈ వివక్ష ఉన్నత వర్గాలకు బడుగు వర్గాల మధ్య విస్తృతంగా ఉంది. బడుగు వర్గాలలో ఆడపిల్లలు కూడా పనికి వెళ్ళవలసి ఉంటుంది. లేక ఇంటి వద్దనే ఉండి చిన్న పిల్లలను చూసుకోవలసి ఉంటుంది. ఇంటి పనులు చేయవలసి ఉంటుంది. కనుక ఈ వివక్షతను తొలగించాలంటే ఈ సమూహాల మధ్య విద్య ప్రమాణాలను సమానం చేసేందుకు ప్రయత్నాలు చేయాలి. పూర్వకాలం నుండి అన్ని మత సమాజ మహిళలు పురుషులతో సమానం అయిన భాగస్వాములను కలిగి ఉన్నారు. హిందూ సమాజంలో మహిళలు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. మహిళలు ఆరాధించని చోట జీవితం శూన్యం అవుతుంది. ఎక్కడ మహిళ రోదిస్తుందో నాశనం అవుతుంది. కుటుంబంలోనూ, సమాజంలోనూ మహిళ అంతటి ఉన్నతమైన స్థానాన్ని ఆక్రమించినపుడు మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి. అందుబాటులో లేవు. మహిళలు విద్యా సమానత్వానికి సంబంధించి జాతీయ విద్యా విధానం 1986 మహిళా వాదులు ప్రాథమిక విద్యా మార్పుకు ప్రతినిధిగా ఉపయోగించాలి. మహిళ సాధికారకతకు జాతీయ విద్యా విధానం ఒక అనుకూల మధ్యవర్తిత్వ పాత్రను పోషించాలి. మహిళా విద్యా సమానత్వానికి సంబంధించి జాతీయ విద్యా విధానం మహిళా విద్య విస్తరణలో భాగంగా వివిధ కోర్సులను అందించాలి. మరింత మహిళ అభివృద్ధి కొరకు విద్యాసంస్థలను క్రియాశీల కార్యక్రమాలను చేపట్టేలాగా ప్రోత్సాహించాలి. వృత్తి, సాంకేతిక, వృత్తిపర విద్యలో అన్ని స్థాయిలలోనూ మహిళలు పాల్గొనేలా ప్రధానమైన ఉద్ఘాటన చేయాలి.

**విద్యావకాశాలకు సంబంధించి అట్టడుగు వర్గాలలో అసమానతలు :-**

భారత సమాజంలో విద్యాపరంగా వెనుకబడిన వర్గాల విద్యా అభివృద్ధికి ఆర్థిక పేదరికం ఒక అవరోధం. ఇంకా అనేక సామాజిక, మానసిక పరిమితుల వంటి కారణాలు కూడా ఉన్నాయి. అవి విద్యను పొందటం పట్ల పిల్లలు లేకపోవటం వలన తల్లిదండ్రులు నిరక్షరాస్యత గృహాలలో తగిన వసతులు లేకపోవటం వెనుకబడిన విద్యా ప్రగతి పట్ల ఉపాధ్యాయుల నిష్క్రియాత్మక వైఖరి మొదలగునవి. కనుక బడుగు వర్గాల ప్రగతి, విద్య పట్ల ఉపాధ్యాయులు సరైన రక్షణ తీసుకుని, ఆ వర్గాల విద్యార్థుల పట్ల శ్రద్ధను వహించాలి.

**ప్రభుత్వంచే నిర్వహించబడే పాఠశాలలు :-**

ప్రజలందరికి సమానంగా విద్యను అందించే కర్తవ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత. కేవలం పాఠశాలలను స్థాపించడమే కాకుండా అని సమర్థవంతంగా పని చేసే విధంగా పాఠశాలకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పించాలి. ప్రభుత్వంచే నిర్వహించబడు పాఠశాలల్లో ప్రయోజనాలతో పాటు కొన్ని లోపాలు కూడా కొనవచ్చును.

**ప్రభుత్వ పాఠశాలల వలన ప్రయోజనాలు :-**

1. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వమే అందిస్తుంది. కనుక ప్రభుత్వ పాఠశాలలకు నిధుల కొరత ఉండదు.

2. బోధన, బోధనేతర సిబ్బందికి ప్రభుత్వమే వనరులు, సౌకర్యాలు కల్గిస్తుంది. కనుక ప్రభుత్వమే పాఠశాలలో పనిచేస్తున్న వీరికి ఉద్యోగ భద్రత ఉంటుంది.
3. ఈ పాఠశాలలో పనిచేయు సిబ్బందికి ప్రభుత్వం నెలల వారిగా సహకాలంలో జీతభత్యాలు అందుతాయి.
4. ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి వారి అర్హతలను అనుసరించి వృత్తిపరమైన ప్రమోషన్లతో పాటు ఉపాధ్యాయులకు వృత్యాంతర విద్యా శిక్షణకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.
5. ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న సిబ్బందికి రిటైర్‌మెంట్ తర్వాత కూడా ప్రభుత్వం పెన్షన్, గ్రాబ్యుటీ లాంటి సౌకర్యాలను కల్పిస్తుంది.

**లోపాలు :–**

నానాటికీ ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేట్ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ అవుతోంది. ప్రభుత్వ పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవటం, ఒక వేళ ఉన్న ఉపాధ్యాయులు అదనపు బాధ్యతల కారణంగా తరగతులు సరిగా నిర్వహించలేకపోవటం. ఉపాధ్యాయులలో బోధన పట్ల అంకితభావం లోపించటం, నిర్లక్ష్యం కూడా ప్రభుత్వ పాఠశాలలో కంటే ప్రయివేట్ యాజమాన్యలచే నిర్వహింపబడటం పాఠశాలలో క్రమశిక్షణ, బోధనా ప్రమాణాలు ఎక్కువగా ఉంటాయన్న అభిప్రాయం ప్రజల్లో ప్రబలంగా వినిపిస్తోంది. కావలసిన అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలోను ప్రయివేట్ పాఠశాలల కంటే ఉత్తీర్ణతను, విద్యాప్రమాణాలను సాధించుటలో ముందంజలో ఉండలేకపోతున్నాయి. ఇలాంటి నష్టాలను సరి చేసుకోవాలంటే ప్రభుత్వం తన ఆధీనంలో నిర్వహించబడే పాఠశాలల్లో విద్యా ప్రగతిని పొందడానికి అకుంఠిత దీక్షతో, చిత్తశుద్ధితో, పక్షపాత వైఖరి లేకుండా నిజాయితీగా వ్యవహరించాలి.

1. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది తాము ఎవ్వరికీ జవాబుదారితనంగా ఉండనక్కర్లేదు అన్న వైఖరితో తమ బాధ్యతల యందు నిర్లక్ష్యంగా ఉంటారు.
2. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే సిబ్బంది బదిలీల కారణంగా ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయరు. తద్వారా సిలబస్ సహకాలంలో పూర్తి కాకపోవటం వంటి అనేక కారణాల వలన సరైన ఉత్తీర్ణతా శాతాన్ని గానీ, సక్రమైన విద్యాప్రమాణాలను కానీ పొందలేం.
3. విద్యార్థులలో కూడా నిర్లక్ష్య వైఖరి, క్రమశిక్షణా రాహిత్యం పెరిగిపోతాయి.
4. పాఠశాలకు సరిగ్గా రాని విద్యార్థుల విషయంలో కూడా ఉపాధ్యాయులు సరైన శ్రద్ధ తీసుకోరు.
5. పాఠశాలకు తనిఖీ చేయు అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించకపోవచ్చు.
6. ఉపాధ్యాయులు అదనపు బాధ్యత కారణంగా వారి తరగతులును సరిగా నిర్వహించకపోవటం వలన విద్యార్థులలో చదువుపై శ్రద్ధ తగ్గవచ్చును.
7. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉండుట వలన అతడు అందరూ విద్యార్థులపై తగినంత శ్రద్ధ చూపించలేకపోవచ్చు.
8. ప్రభుత్వంచే పాఠశాలలో కల్పించు సదుపాయాలు, వనరులు, బోధనోపకరణాలు సరైన రీతిలో శ్రద్ధ వినియోగం కాపాడకపోవచ్చు.
9. కొన్ని పాఠశాలల్లో కావలసిన కనీస వసతులు కూడా ప్రభుత్వం కల్పించలేకపోవుటచే ప్రభుత్వ పాఠశాలలు సర్వత్రా విమర్శకు గురి అవుతున్నాయి.
10. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, ప్రాథమిక నిర్బంధ విద్య పేరిట మధ్యాహ్న భోజన పథకం, బడుగు వర్గాల వారి పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తక పంపిణీ వంటి అనేక పథకాలను ప్రభుత్వం

రూపొందిస్తున్నా వాస్తవానికి వాటిని సక్రమంగా అమలు పరచటంలో అనేక అవకతవకల కారణంగా ఆశించిన లక్ష్యాలను పొందలేకపోతున్నాం.

**ప్రయివేట్ యాజమన్యాలచే నిర్వహించబడు పాఠశాలలు :-**

ప్రజలందరికి సమాన విద్యావకాశాలు అందించే లక్ష్యంతో ప్రమాణాలతో సంతృప్తికరమైన నిర్వహణ కల్గిన ప్రయివేట్ యాజమాన్యంచే నడపబడు పాఠశాలకు ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరు చేసి వాటిని ప్రోత్సాహిస్తుంది. ప్రయివేట్ లేదా స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో సంతృప్తికరంగా నడుపబడు పాఠశాలలను ప్రభుత్వం గుర్తించి, వాటిని పూర్తిగా ఎయిడ్ మంజూరు చేస్తుంది. ఈ విధంగా పాఠశాలలు పొందే గ్రాంట్‌లు, గుర్తింపుల ఆధారంగా ప్రయివేట్ పాఠశాలలను ముఖ్యంగా మూడు రకాలుగా గుర్తించవచ్చు.

1. ప్రభుత్వం గ్రాంట్ పొందిన ప్రయివేట్ సంస్థలు.
2. ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏ రకమైన గ్రాంటు లేని ప్రయివేట్ సంస్థలు.
3. రిజిష్టరు చేసిన విద్యాసంస్థలు.

**ప్రయోజనాలు :-**

1. ప్రయివేట్ యాజమాన్యంచే నడపబడు పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులు తెలివితేటలు, కష్టించి పనిచేసే తీరుపై ఆధారపడి తమ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తారు.
2. విద్యార్థుల విద్యాభివృద్ధికి వారి ప్రవర్తనకు ఉపాధ్యాయులే బాధ్యత వహించవలసి వస్తుంది.
3. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు తగిన ప్రోత్సాహకాలు ఇచ్చుట ద్వారా ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం వారిచే చక్కటి విద్యాప్రగతిని సాధించగల్గుతున్నారు.
4. అదనపు బాధ్యతలు అనవసరమైన కాలయాపనలు ప్రయివేట్ పాఠశాలలో ఉండవు కనుక ఉపాధ్యాయులు విద్యాబోధనపై మాత్రమే తమ దృష్టిని సారించి మంచి ఫలితాలను పొందగల్గుతున్నారు.
5. ప్రభుత్వ పాఠశాలల కన్నా ప్రయివేట్ పాఠశాలల్లో ఆధునిక బోధనోపకరణాలను ఉపయోగించుట ద్వారా విద్యార్థులు చక్కటి ఆలోచనా ధృక్పధముతో సత్ఫలితాలను పొందగల్గుతున్నారు.

**నష్టాలు :-**

1. కొన్ని గుర్తింపు పొందిన ప్రయివేట్ విద్యాసంస్థలలో తప్పించి అన్ని ప్రయివేట్ విద్యాసంస్థలలో సరైన అర్హతలు కల సిబ్బంది వుండరు.
2. ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటారు.
3. సిబ్బంది ఎంపికలో కూడా సంకుచిత ధృక్పదం ప్రదర్శించు అవకాశం కలదు.
4. విద్యార్థులు కూడా క్రమశిక్షణ పేరిట ఇచ్చు శిక్షల ద్వారా ఇబ్బందులకు గురికావలసి ఉంది.
5. సామాన్య ప్రజలకు ప్రయివేట్ విద్యాసంస్థలు అందుబాటులో ఉండకపోవచ్చు.
6. ప్రభుత్వ ఆదేశాలతో సంబంధం లేకుండా, విద్యార్థులు తల్లిదండ్రులు నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తారు.

**నగర ప్రాంత విద్య, గ్రామీణ విద్య :-**

భారతదేశంలో గ్రామీణ, నగర ప్రాంతాలలో ఉన్న ప్రాధమిక, ఉన్నత పాఠశాలలో మేలైన అవకాశాలు, సదుపాయాల కల్పనలో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. భారతదేశంలో ఉన్న వేర్వేరు రాష్ట్రాలలో ఉన్న గ్రామీణ, నగర ప్రాంతాల పాఠశాలలపై అధ్యయనం చేసి ఒక పట్టిక తయారుచేసింది.

భారతదేశంలో గ్రామీణ విద్య ఇంకా అభివృద్ధి కొనసాగుతూనే ఉంది. పూర్తి కాలేదు. కారణం గ్రామీణ పాఠశాలలు ఇప్పటి కూడా పేదరికంతోనే ఉన్నవి. గ్రామీణ పాఠశాలలు చేరుకోవ పిల్లలు చాలా దూరం ప్రయాణం

చేయవలసి వస్తుంది. వీటికి ఏవిధమైన సదుపాయాలు లేని కొన్ని పాఠశాలలు నేటికి ఉన్నవి.

ప్రభుత్వం చాలా పర్యాయాలు అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రస్తుత పరిస్థితి యథాస్థితిలోనే ఉంది.

**నగర పాఠశాలలు, గ్రామీణ పాఠశాలల మధ్య పోలిక :-**

1. పట్టణాలు, నగరాలలో చాలా పాఠశాలలో ఉన్నవి. కానీ గ్రామాలు గ్రామాలు ప్రాంతాలలో చాలా తక్కువ పాఠశాలలు ఉన్నవి.
2. బస్సు, ఇతర వాహన సదుపాయాలున్నవి. గ్రామీణ ప్రాంతాల పిల్లలు తమ పాఠశాలలకు చేరుకోవడానికి మైళ్ళ కొద్ది దూరం నడవవలసి వస్తుంది.
3. త్రాగునీటి సదుపాయం వంటి ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని పాఠశాలలోనే ఉన్నది.
4. గ్రామీణ ప్రాంతాల పాఠశాలల విద్యాబోధన స్థాయి కంటే పోలిస్తే నగర ప్రాంత పాఠశాలలో విద్యాస్థాయి చాలా ముందంజలో ఉంది.
5. పట్టణ ప్రాంత పాఠశాలలు కంప్యూటర్ విద్యకు ముఖ్య ప్రాముఖ్యత ఇవ్వగా, గ్రామీణ ప్రాంత పాఠశాలలకు మాత్రమే కంప్యూటర్ శిక్షణ ఉంది.

**ఏకోపాధ్యాయ పాఠశాలలు :-**

విద్యాలో ఏకోపాధ్యాయ పాఠశాలలు భారతదేశపు పురాతన సంస్కృతిలోని భాగాలు. ఉదాహరణకు వేదకాలంలో విద్య అనేది దాదాపుగా కుటుంబ సంబంధమైంది. సాధారణంగా ప్రతి తండ్రి తన కుమారునికి వేద విజ్ఞాన అభ్యసనంలోనూ, తన కులవృత్తిలోనూ ప్రవేశం కల్పించేవాడు. కుటుంబంలో ఈ విధమైన విద్యావ్యవస్థ లేక విద్యాసాహిత్య శైలి వల్ల దేశీయ బోధన, 19వ శతాబ్ద మధ్య కాలం వరకు నిరంతరంగా కొనసాగింది. మరొక వైపు ఇది మూడు విద్యావిలువలను అభివృద్ధి చేసింది. అవి ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య దగ్గరి సాన్నిహిత్యం, ఎక్కువ వ్యక్తిగత శ్రద్ధ. ఇది ప్రధానంగా తక్కువ విద్యార్థులు ఉండుట వల్ల, పర్యవేక్షణ బోధనా పద్ధతి. స్వదేశీ విద్యావ్యవస్థలో కూడా ఇదే సాంప్రదాయాన్ని చూడవచ్చు. దీనిని బ్రిటీష్ వారి అధికారం రాకముందు నుండే భారతదేశంలో అనేక ప్రాంతాలలో కొనసాగింది. ప్రాథమిక పాఠశాలల్లో తీవ్రమైన శిక్షలు ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ సామాన్యంగానూ, సన్నిహితంగానూ ఉంటాయి.

ఏకోపాధ్యాయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఒకే సమయంలో అనేక వ్యక్తులు కల్గిన నాలుగు లేక ఐదు తరగతులను నిర్వహించవలసి ఉంటుంది. ఇది చాలా కష్టమైన లేక దాదాపు అసాధ్యమైన పని అని అనిపిస్తుంది. ప్రాచీన కాలంలో మన ఉపాధ్యాయులు మరింత జటిలమైన పనులను ప్రదర్శించేవారని మనం గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరూ 15 విద్యార్థులను నిర్వహించవలసి వచ్చినప్పటికీ, ప్రతి విద్యార్థి ఒక ప్రత్యేక తరగతిలో ఉండి, వివిధ పురోగతి స్థాయిల్లో ఉండేవారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలని, వారు చాలా ఆసక్తికరమైన ఒక పద్ధతిని కనుగొన్నారు. దానినే పర్యవేక్షణ వ్యవస్థ అన్నారు.

ఏకోపాధ్యాయ పాఠశాల భావనము ఈక్రింది ఇవ్వబడిన సులభమైన సోపానాలలో చూద్దాం.

1. గ్రామంలో ఉత్తమంగా చదువుకున్న యువతగా గుర్తించడం.
2. ఆమెను లేదా అతనిని ఉపాధ్యాయులుగా మారడానికి ప్రేరణ ఇవ్వడం, వారికి బోధనలో ప్రాథమిక శిక్షణ నివ్వడం, వారికి ప్రముఖ విద్యావేత్తలు తయారు చేసిన సిలబస్‌ను తెలియచేయడం.
3. గ్రామంలో ఒక సౌకర్యవంతమైన ప్రదేశాలైన దేవాలయం, కమ్యూనిటీ హాల్, పెద్ద చెట్టు కింద స్థలం లేక ఒక దీపం కింద ఉపయోగించబడే ప్రదేశాన్ని కనుగొనడం, అచ్చట ఒక నల్లబల్లను ఏర్పాటు చేయడం.
4. 30మందికి తగ్గకుండా అందుబాటులో ఉన్న పిల్లలను ఉపాధ్యాయులు నమోదు చేయటం.

5. వారానికి ఆరు రోజుల పాటు 1 నుండి 5వ తరగతి వరకు నిర్వహించడం.

6. ఉపాధ్యాయులు హెల్త్ వర్కర్లుగా కూడా సేవ చేయాలి.

అందువల్ల జాతీయ విద్యావిధానం, 1986, ప్రాధమిక పాఠశాలల్లో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులుండాలని కోరింది. 1 నుండి 5వ తరగతి వరకు 60మంది విద్యార్థులుంటారు. కనుక, ఇద్దరు ఉపాధ్యాయులుండాలో అనే నియమాన్ని సూచించింది. ఏకోపాధ్యాయ పాఠశాలలను, బహుళ పాఠశాలలకు మధ్య విద్య అసమానతలు నెలకొన్నాయి. అందువల్ల అన్ని ప్రాధమిక పాఠశాలల్లో అవశ్యకమైన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించాలి. సమాన విద్యావకాశాలు పొందడం బహుళ దుర్లభమనేది నిజమే కానీ, అసమానతలను సృష్టించే కారణాలను తొలగించేందుకు చేపట్టే చర్యల ప్రయత్నాలు నిరంతరం జరగాలి.

**భారతదేశంలో అనుకూల వివక్ష :-**

కలోనియల్ కాలం నుండి భారతదేశంలో అనుకూల వివక్షకు (రాయతీలు) చాలా ఎక్కువ చరిత్రే ఉంది. వాస్తవంగా భారతదేశ వర్ణాలకు ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని అందించింది. (వీరిలో అంటరానివారు, అనేకమైన ఇతర, మధ్య లేక నిమ్న కులాల వారున్నారు). మద్రాసు, బొంబాయి ప్రాంతాలలో విద్యలోనూ, ప్రజా ఉద్యోగాలలో కోటాల అమలుకు ఇవి దారి తీసింది. అయితే ఇది స్వాతంత్ర్యానికి ముందరే కాదు 1950 రాజ్యాంగం తరువాత క్రమబద్ధమైన అనుకూల వివక్ష ప్రణాళిక భారతదేశమంతటా అమలు చేశారు. రాయితీలకు సంబంధించి మూడు ప్రధాన విషయాలున్నాయి. అవి శాసనసభ సీట్లు, విద్య, ఉపాధి.

కనుక అనుకూల, వివక్ష వివిధ మార్గాల ద్వారా శిక్షణను ప్రభావితం చేస్తుంది. మొదటగా మాధ్యమిక, విద్య ఖర్చును తగ్గించడం ద్వారా, మధ్యతరగతి కుటుంబీకులు లాభసాటిగా చదువుకోవడానికి అనుకూలంగా ఉ ంటుంది. ఈ స్థాయి వరకు చదువుకున్న వ్యక్తులకు ఉన్నత విద్యలో కోటా కల్పించినట్లయితే వారి ఎంపిక ప్రకారం చదువును కొనసాగిస్తారు.

**అర్థం :-**

మొదటగా అనుకూల వివక్ష గురించి చర్చిస్తున్నప్పుడు పారిభాషిక పదాలు గురించి స్పష్టంగా తెలుసుకోవాలి. కొన్ని సమయాల్లో ఈ పదాలను సమానార్థకాలలో మరికొన్ని సమయాల్లో వివిధ అర్థాల్లోనూ ఉపయోగించడం జరుగుతుంది. అవి అనుకూల వివక్ష, అనుకూల చర్య, నిశ్చయాత్మక చర్య.

అనుకూల వివక్ష సాధారణంగా ఒక ప్రత్యేక సమూహం లేక అనేక వర్గాల పట్ల ఎక్కువకాలం లాభం చేకూర్చే వివక్షగా చెప్పుకోవచ్చు. సాధారణంగా సమూహాలు, చట్ట సామాజిక స్థాయిలు రెండింటిలోనూ చూపడబడతాయి.

ప్రజలలో ఒక సమూహానికి మరొక సమూహానికి కంటే తరచుగా అనుకూలంగా వ్యవహరిస్తాయి. ఎందుకంటే గతంలో వారితో అన్యాయంగా వ్యవహరించడమే అందుకు కారణం.

**భారతదేశ ప్రస్తుత అనుకూల వివక్ష (P.D) కార్యక్రమాలు ప్రణాళికలు :-**

మిశ్రమ ఫలితాలున్నప్పటికీ భారతదేశ అనుకూల వివక్ష కార్యక్రమం వెనుకబడిన సమూహాలకు కనీస స్థాయి నిశ్చయించడం జరిగింది. విజయాలు సాధించినప్పటికీ అనుకూల వివక్ష కార్యక్రమం తగినంతగా లేదు.

భారతదేశంలో అనుకూల వివక్ష 20వ శతాబ్దపు మధ్యకాలంలో స్థాపించబడింది. చారిత్రకంగా వెనుకబడిన, అణగారిన సమూహాలు సమానమైన స్థాయిలో పోటీ పడలేక పోతున్నాయి. సమానత్వ నేపధ్య పరిస్థితులను కల్పించుకొనుటకు హామీలు ఆవశ్యకమని అనుకూల వివక్ష కార్యక్రమం సూత్రపాయకంగా సమర్ధిస్తుంది. పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్, కేంద్ర రాష్ట్ర శాసనసభలు, ఉన్నత విద్యలో ఈ సమూహాలకు PD కార్యక్రమాలు నిశ్చయాత్మక చర్యలను అందిస్తాయి.

PD ప్రణాళికలు దేశ సంక్లిష్ట సాంస్కృతిక భిన్నత్వంలో పాతుకుపోతాయి. వీటిల్లో భాష, ప్రాంతం, కులం, మతం వంటివి ఆవరించి ఉన్నాయి. దీనిని మధ్యంతర పరిహార వివక్ష పరిమాణంగా వీక్షించడం జరుగుతుంది. అయితే PD రిజర్వేషన్ వ్యవస్థ పబ్లిక్ సెక్టార్ ఉద్యోగాలలో పనిచేస్తున్నా, వెనుకబడిన వారి సంఖ్యను పెంచింది. ఈ ఉద్యోగాలు చాలా వరకు ఉద్యోగి తక్కువ స్థాయిలో కేంద్రీకృతమైనాయి.

**ఇతర పరిశీలనలు :-**

1. ఎక్కువ మంది షెడ్యూల్డ్ కులాలు వారు. ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ, పైస్థాయి స్థానాలలో వారి ప్రాతినిధ్యం అంతగా పెరగలేదు.
2. శాసనసభ సీట్లలో షెడ్యూల్డ్ కులాల వారి సంఖ్య కోటా సీట్లు ఎక్కడా భర్తీ అవ్వలేదు. రిజర్వేషన్లు లేని సీట్లలో ఎన్నుకోబడిన షెడ్యూల్డ్ కులాల వారి సంఖ్య చాలా తక్కువ.
3. కుల సమూహాల రాజకీయ సమీకరణ ఎక్కువ మంది కుల సమూహాలకు ప్రాతినిధ్యం వహించే రాజకీయ పార్టీలు సంఖ్యాపరంగా బలోపేతమవుతున్నాయి.
4. కుల గుర్తింపులు ఇటీవల కాలంలో తునకలైపోయినాయి. రిజర్వేషన్ పాలసీ పట్ల అగ్రకుల అగ్రహం వలన OBCలలో అంతర్గత సమూహ విభేధాలు రాజుకున్నాయి.
5. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు విస్తృత మెజారిటీ ఆర్థిక నష్టాలను పూడ్చటంలో PD విఫలమయ్యింది. 1983, 2004-05 మధ్య దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న షెడ్యూల్డు కులాలు సంఖ్య గణనీయంగా పెరిగింది.

ఆధునికయుగంలో ప్రభుత్వం ప్రజలను విద్యావంతులను చేయడం చాలా అవసరం. మన దేశంలో ప్రాథమిక విద్య అనే లక్ష్యాన్ని సాధించాలి అని మనం స్వాతంత్ర్యం వచ్చిన నాడే నిర్ణయించుకున్నాం.

(1) ప్రాథమిక పాఠశాలలో బాలబాలికలందరూ ప్రవేశించబడానికి అవకాశం కల్పించాలి. (2) అవకాశాలు అందరూ వినియోగించుకుని బడిలో నమోదు అయ్యేటట్లు కృషి చేయాలి. (3) ప్రాథమిక విద్య పూర్తయ్యే వరకు బడిమానేయకుండా విద్యార్థులను నిలువు చేయాలి. మంచి ప్రణాళికలతో ప్రాథమిక విద్యకు సంబంధించి పై మూడు అంశాలు పూర్తిగా సాధించబడటం లేదు.

**ప్రవేశ అవకాశం :-**

సార్వత్రిక ప్రాథమిక విద్య లక్ష్యసాధనకు ముందుగా చేయవలసినది అందరికి బడిలో చేరడానికి అవకాశం కల్పించడం. మన దేశంలో, రాష్ట్రంలో ఉచిత ప్రాథమిక విద్య అమలులో ఉండి ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తూ, ఫీజు కూడా లేకుండా విద్యను అందిస్తున్నాయి. దీని వల్ల ఆర్థికంగా తల్లిదండ్రులకు తమ పిల్లల చదువుకు సంబంధించిన భారం లేదు. దీని వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపే అవకాశం ఉన్నప్పటికీ సాంఘిక భౌగోళిక కారణాల వల్ల 6 సం॥ పిల్లలో నూటికి 35 నుంచి 40 వరకు పిల్లలకు ప్రాథమిక విద్యావకాశం లేదు. దానికి కారణాలు :

1. ప్రాథమిక పాఠశాలలు ఆరు, ఏడు సం॥ బాలబాలికలు నడచి వెళ్ళగలిగిన వారి నివాసం దూరంలో లేకపోవటం వలన వీరు బడిలో చేరటం లేదు. ఈ సమస్య తీరాలంటే వారి నివాస ప్రాంతం నుంచి మైలు దూరంలోనే వారికి బడిని ఏర్పాటు చేయాలి. వివిధ రాష్ట్రాలు 4వ పంచవర్ష ప్రణాళికలో లేదని జాతీయ విద్యా సర్వే నివేదిక తెలిపింది.
2. సమాజంలోని వర్ణ, వర్గ వివక్షతలు కూడా ప్రాథమిక విద్య అందరూ వినియోగించుకునే అవకాశం కల్పించటం లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ సమస్య మనకు ఎక్కువగా కనబడుతుంది. నిమ్నకులాలు పిల్లలను బడిలో ప్రవేశించనీయటం లేదు. ఉన్నత వర్గాల వారు నిమ్నకులాల వారిని వారి

పిల్లలతో సమానంగా కూర్చుని ఒకే బడిలో విద్య నేర్చుకోవటానికి అనుమతించటం లేదు. చట్టాలు ఎన్ని వచ్చినప్పటికీ, సమాజంలో మార్పు తీసుకువచ్చి అందరూ సమానులే అన్న భావన ఈ సమస్యకు పరిష్కారం చూపగలదు.

3. కొన్ని జాతుల వారు బడుగు వర్గాల వారు తమ జీవనోపాధికి పనుల కోసం సంచార జీవనం సాగిస్తున్నారు. అటువంటి వారు స్థిరంగా ఒకేచోట నివాసం ఏర్పరుచుకోని కారణంగా వారి పిల్లలకు బడిలో చదువుకోవడం సాధ్యపడదు. ఇటువంటి వారికి ఆస్ట్రేలియాలో సంచారబడులు నడుపుతున్నారు. కాని మనదేశంలో సంచారబడులు లేవు.

4. బాలబాలికలు నడిచి వెళ్ళగలిగిన దూరంలో ఉన్నప్పటికీ అన్ని పాఠశాలల్లో సరియైన సౌకర్యాలు లేక ప్రామాణికమైన విద్యని అందించే విధంగా లేక పాఠశాలలు నామమాత్రంగానే ఉన్నాయి. మంచి ప్రమాణాలు కల పాఠశాలలో ఫీజు ఇతర ఖర్చులు ఎక్కువ. దీని వల్ల సరియైన ప్రమాణాలు లేని పాఠశాలలో చేర్పించడం కన్నా వారి పిల్లలను ఏదైనా పనిలో చేర్చడం లాభమని పేద తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. దీని వల్ల బాలబాలికలు బడి దగ్గరగా ఉన్న ప్రాథమిక విద్యాలో ప్రవేశించలేకపోతున్నారు. ఈ సమస్యను బాలకార్మికుల చట్టాన్ని అమలు పరచటం, నియత విద్య అవకాశాలు కల్పించి నియంత్రించవచ్చు.

5. ఇవి కాక నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల అనాథలైన బాలబాలికల పట్ల శ్రద్ధ చూపేవారు లేకపోవటం, అనారోగ్యం వంటి సమస్యల వల్ల ప్రభుత్వం అందిస్తున్న ప్రాథమిక విద్యావకాశాలు అందరూ ఉపయోగిస్తున్నాను.

**ప్రవేశ అవకాశం – సమస్యలు :–**

సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యసాధనకు ముందుగా చేయవలసినది అందరికి బడిలో చేరడానికి అవకాశం కల్పించటం. మన దేశంలో ఉచిత ప్రాథమిక విద్య అమలులో ఉంది. పిల్లలు ప్రాథమిక విద్య పొందడానికి అనేక అవకాశాలు, సౌకర్యాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నా తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపే అవకాశం ఉన్నా, నూటికి 35 నుండి 40 వరకు పిల్లలకు ప్రాథమిక విద్య అవకాశం వినియోగించటం లేదు.

**దానికి కారణాలు :–**

**4. సామాన్యం** (Proximity) **:–**

ఎ) ప్రాథమిక పాఠశాలలు కొన్ని ప్రాంతాలలో బాలబాలికలు నడచి వెళ్ళే దూరంలో లేవు.

బి) కొన్ని జాతుల వారు, బడుగు వర్గాల వారు తమ జీవనోపాధికై ఒక చోట స్థిరంగా నివసించకపోవటం వల్ల వారి పిల్లలకు బడిలో ప్రవేశించే అవకాశం లభించటం లేదు.

పై రెండు సమస్యలు ఈక్రింది విధంగా పరిష్కరించవచ్చు.

ఎ) పిల్లలకు వారు నివసించే ప్రాంతం నుండి మైలు దూరంలోనే బడి ఏర్పాటు చేయాలి.

బి) సంచార జీవనం సాగించే కుటుంబ పిల్లలకు ఆస్ట్రేలియా దేశంలో లాగా సంచార బడులు నడపాలి.

**సాంఘికంగా వెనుకబడిన వర్గాల వారి పిల్లలు :–**

ఎ) సమాజంలో వర్ణ, వర్గ వివక్షతలు ఇంకా పోలేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఈ సమస్య కనబడుతోంది. ఉన్నత వర్గం వారు నిమ్న కులాలు వారిని, పిల్లలతో సమానంగా కూర్చుని ఒకే బడిలో విద్య నేర్చుకోవడానికి ఇష్టం లేదు.

బి) సాంఘికంగా వెనుకబడ్డ వర్గం వారు తమ పిల్లల చదువు పట్ల సరియైన శ్రద్ధ చూపించటం లేదు. విద్య పట్ల సరియైన అవగాహన లేకపోవటమే దీనికి కారణం.

సి) ఈ వర్గాల వారికి సరియైన జీవితపు విలువలు తెలియకపోవటం, వారి కుల సంఘాలలోని ఆచారాలు,

నమ్మకాలు వేరుగా ఉండటం వలన కూడా వీరు తమ పిల్లలను బడిలో ప్రవేశించటానికి సరియైన పూర్తి ప్రయత్నం చేయటం లేదు.

డి) కొన్ని అనుసూచిత జాతుల భాష పిల్లలకు రాదు. ఈ భాషా సమస్యల వల్ల విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో ప్రవేశించటం లేదు.

ఈ సమస్యలను క్రింది విధంగా పరిష్కరించవచ్చు.

ఎ) సమాజంలో వివిధ మార్గాల ద్వారా అందరూ సమానులే అన్న భావన అభివృద్ధి చేయాలి.

బి) వెనుకబడిన వర్గాల తల్లిదండ్రులకు వారి పిల్లల భవిష్యత్తుకు, విద్యకు గల సంబంధాన్ని తెలియజేయుట.

సి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్న జాతులు వారికి కల్పిస్తున్న విద్య సౌకర్యాలూ తెలియజేస్తూ వాటిని వినియోగించేలా గ్రామాలలోని పెద్దలు, చదువుకున్న వారు ప్రయత్నించాలి.

డి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో వెనుకబడిన పిల్లలకు అందించే విద్య సౌకర్యాలు సకాలంలో అందేలా చూడాలి. అనుసూచిత జాతుల పిల్లలు ఎక్కువగా ఉన్న పాఠశాలలో ఆ జాతి భాష తెలిసిన జాతి వారిని ఉపాధ్యాయులుగా నియమించాలి.

**లింగ బేధాలు :-**

బాలబాలికలలో బాలికల విద్య పట్ల విముఖత చూపించటం సమాజంలో కొన్ని ప్రాంతాలలో జరుగుతుంది.

ఎ) బాలికలు చదువు వల్ల అనవసరపు ఖర్చు తల్లిదండ్రుల భావన.

బి) ఆడపిల్ల కుటుంబలో తల్లికి సహాయకారి అనే భావన.

సి) ఛాందస భావాలు కలిగిన తల్లిదండ్రులు ప్రాథమిక విద్యా దశలో కూడా బాలబాలికలను బాలురు చదివే పాఠశాలలో చదివించుటకు ఇష్టపడకపోవటం.

**పరిష్కార మార్గాలు :-**

ఎ) తల్లిదండ్రులలో బాలబాలికలను బాలురతో సమానంగా చూడవలెననే భావన కలిగించుట.

బి) తల్లిదండ్రులకు బాలబాలికల విద్య పట్ల సరియైన అవగాహన

సి) బాలికల విద్య పట్ల తల్లిదండ్రులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం కల్పించాలి.

డి) బాలకార్మికులు చట్టాన్ని అమలు పరుచుట.

# భారత రాజ్యాంగ పీఠికననుసరించి విద్యా ఏర్పాట్లు

రాజ్యం పరిధిలో నివసించే ప్రజల యోగక్షేమాలను ఆ రాజ్యాన్ని పాలించే ప్రభుత్వంపై తప్పక ఉంటుంది. ప్రజలు క్షేమంగా ఉండాలంటే వారు మానసిక, శారీరకాభివృద్ధి పొందాలి. వారి సంపూర్ణాభివృద్ధి, వారికి అందించే విద్యపైనే ఆధారపడి ఉంటుంది. భారతదేశంలో రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చింది. మన రాజ్యాంగం దేశాన్ని ఒక సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా పేర్కొంది.

**రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు :**

1) ప్రజాస్వామ్యం, సామ్యవాదం

2) సమానత్వం, న్యాయం

3) లౌకికవాదం, ఐక్యత

పైన పేర్కొన్న విలువలు ప్రపంచ దేశాల రాజ్యాంగంలోని విలువలను క్రోడీకరించి రూపొందించబడింది. సమానత్వం, సమాన న్యాయం, ప్రతి మనిషి తాను పురోభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలు కల్పించడం, సామ్యవాద సిద్ధాంతం ప్రధాన లక్షణం. ప్రజాస్వామ్య సిద్ధాంతంలో స్వేచ్ఛ, సమానత్వం ముఖ్యమైన లక్షణాలు. సామ్యవాదం, ప్రజాస్వామ్య సిద్ధాంతంలో మనగడకు పౌరులకు కొన్ని ప్రత్యేక హక్కులు రాజ్యాంగంలో కల్పించారు. ఆ హక్కులను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వానిదని ఆదేశిస్తూ కొన్ని ఆదేశిక సూత్రాలను కూడా పేర్కొనడం జరిగింది.

రాజ్యాంగంలో విద్యావ్యవస్థను పటిష్ఠపరచడానికి అందరికి అందుబాటులో ఉండటానికి రాజ్యాంగంలోని వివిధ అధికరణాలు ఈ విధంగా ఉన్నాయి. విద్యను 7వ షెడ్యూల్డ్‌లో చేర్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి బాధ్యతగా గుర్తించారు. 15(1) ప్రభుత్వం లింగం ఆధారంగా విద్యనొసగుటలో వివక్ష చూపరాదు. 15(3) స్త్రీల విద్యకు సంబంధించి రాజ్యాంగం ఆర్టికల్ 15(3) ప్రభుత్వానికి స్త్రీల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించింది. 16(1) ప్రకారం ప్రభుత్వ సర్వీసులలో స్త్రీ, పురుష భేదం లేకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. 28(1) సంపూర్ణంగా ప్రభుత్వం నిధులలో నడిచే ఏ విద్యాసంస్థలోను మత శిక్షణ జరపరాదు. కానీ 28(1)వ క్లాజులో పేర్కొనబడినదేది ఎండోమెంటు లేదా ట్రస్టు కింద ఉండి మత శిక్షణ అవసరమైన ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు వర్తించదు. 28(3) అందులో ప్రకారం ప్రభుత్వంచే గుర్తించబడిన లేదా ప్రభుత్వ నిధులతో నడుపబడే విద్యాసంస్థలకు హాజరయ్యే వ్యక్తి గాని లేదా ఆ విద్యాసంస్థతో అనుబంధం కలిగిన ఏ ప్రాంతంలో గాని నిర్వహించబడే మత ఆదరణలో లాంటి వ్యక్తి మైనర్ గానీ అయితే అతని సంరక్షకుడు అంగీకరిస్తే తప్ప పాల్గొనరాదు. 29వ ఆర్టికల్ ప్రకారం భారతదేశంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్నవారైన వారి ప్రత్యేక భాష, లిపి, సంస్కృతులను వారు ఏ ప్రాంతం వారైన వారి భాష, మతం, జాతి, కుల ఆధారంగా ప్రభుత్వ అజమాయిషీలో నడుస్తున్న ఏ విద్యాసంస్థలో ప్రవేశం నిరాకరించరాదు.

30(1) ఆర్టికల్ ప్రకారం మతం, భాష పరమైన అన్ని మైనారిటీ వర్గాలకు తమకు ఇష్టమైన విద్యాసంస్థలకు స్థాపించుకొనే హక్కు వారికి ఉంది.

30(2) ప్రకారం ప్రభుత్వం, విద్యాసంస్థలకు ధన సహాయం చేసే విషయంలో, మత లేదా భాషాపరమైన మైనార్టీల ఆధ్వర్యాన నడిచే విద్యాసంస్థల విషయంలో వివక్ష చూపరాదు.

ఆర్టికల్ 41 ప్రకారం రాజ్యం అంటే కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు పది సంవత్సరాల కాల వ్యవధిలో 6 నుండి 14 సం॥ వయస్సున్న బాలబాలికలందరికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి.

46వ ఆర్టికల్ ప్రకారం షెడ్యూల్ కులాలు, తెగలు వెనుకబడిన, బలహీనవర్గాల వారికి సాంఘిక న్యాయం

చేకూర్చి దోపిడికి గురి కాకుండా, కాపాడవలసిన బాధ్యత రాష్ట్రానిదే. వారి ఉన్నతి కోసం ఆర్థిక సహకారం అందించడం, గిరిజన భాషల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి.

**జాతీయ భాష :–** జాతీయ భాష అయిన హిందీని అభివృద్ధి చేయవలసిన ప్రత్యేక బాధ్యత కేంద్రానికి ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 351లో ఈ విధంగా ఉంది.

- హిందీని సుసంపన్నమైన భాషగా అభివృద్ధి చేసి దేశ అధికార భాషగా ఉపయోగించడం.
- హిందీయేతర ప్రాంతాలలో హిందీని వ్యాప్తి చేయడం.

**మాతృభాషకు బోధనలో స్థానం :–** దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వారి సొంత భాషలను కలిగి ఉన్నారు. వారి సొంత భాషలో పట్టు లేకుండా వారు విద్యాపరంగా ఎదగలేరు. అందువల్ల మాతృభాష ప్రాధాన్యతను గుర్తిస్తూ కొఠారి కమీషను సిఫార్సుల మేరకు త్రిభాషా సిద్ధాంతాన్ని అమలు పరుస్తున్నారు. 350 (ఎ) ప్రకారం మైనార్టీ వర్గాల పిల్లలకు ప్రాథమిక విద్యాదశలో మాతృభాషలో బోధనకు తగిన సౌకర్యాలు కల్పించడానికి ప్రతి రాజ్యం ప్రయత్నించాలి. అలాంటి సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రపతి అవసరమైతే ఏ రాష్ట్రానికైనా ఆదేశాలు జారీ చేయవచ్చు.

రాజ్యాంగంలో విద్యా బాధ్యతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికి పరచడం జరిగింది. కేంద్ర జాబితాలో 97 అంశాలు, రాష్ట్ర జాబితాలో 66 అంశాలు ఉమ్మడి జాబితాలో 47 అంశాలు చేర్చడం జరిగింది. అయితే ఉమ్మడి జాబితాలోని విధులు 7 షెడ్యూల్‌లో పేర్కొనడం జరిగింది.

ఏడవ షెడ్యూల్‌లో లిస్ట్ 1లో 62 నుంచి 66వ ఎంట్రీల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి జాతీయ గ్రంథాలయాలు, మ్యూజియమ్‌లు మొదలయిన జాతీయస్థాయి సంస్థల నిర్వహణను అప్పగించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం, విశ్వభారతి జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం మొదలయినవి నడుపబడుతున్నాయి. జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక విద్యాసంస్థల వృత్తిపరమై, సాంకేతికపరమైన శిక్షణ అందించే సంస్థలు ఉదాహరణకు పోటీ శిక్షణకు ప్రత్యేక అధ్యయనాలు, పరిశోధనలను ప్రోత్సహించే సంస్థలు. ఉదాహరణకు NCERT, NCTE మొదలయినవి.

ఉన్నత విద్య, పరిశోధన, శాస్త్ర సాంకేతిక సంస్థలలో ప్రమాణాలను సమన్వయం చేయడం, నిర్ణయించడం గురించి వివరిస్తుంది.

**రాష్ట్ర విధులు :–** గ్రంథాలయాలు, మ్యూజియమ్‌లు రాష్ట్ర ప్రభుత్వంచే నియంత్రించే లేదా ఆర్థిక సహాయం చేసే ఇతర సంస్థల నిర్వహణ బాధ్యత.

జాతీయ ప్రాధాన్యం గల ప్రాంతాన్ని, వస్తువును నాశనం కాకుండా, తొలగించబడకుండా కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. విద్యాపరంగా రాష్ట్రాల బాధ్యతలు ఏడవ షెడ్యూల్ జాబితాలో సూచించడం జరిగింది.

**ఉమ్మడి జాబితా :–** ఉమ్మడి జాబితాలో 47 అంశాలున్నాయి. ప్రవేశం 20, ఆర్థిక, సాంఘిక ప్రణాళిక 25 శ్రామికుల వృత్తిపరమైన విద్యపై శాసనాలు చేసే అధికారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రెండింటికి ఉంటుంది. విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల విషయం చర్చనీయాంశమయింది.

# బాలల హక్కులు

మన దేశంలో బాలల హక్కులపై పలు చట్టాలు ఉన్నప్పటికీ వాటి పరిధి, భిన్నంగా ఉన్నాయి. బాల శ్రామికుల చట్టం 1986లో 14 సంవత్సరాలు పూర్తి కాని వారిని బాలలుగా గుర్తిస్తే, బాలల న్యాయచట్టం 1986 ప్రకారం 18 సంవత్సరాలు దాటని బాలురు, 16 సంవత్సరాలు నిండని బాలికలను బాలలుగా నిర్వచించింది. అదే విధంగా హిందూ మైనార్టీ సంరక్షకుల చట్టం 1986 ప్రకారం 18 సంవత్సరాలు నిండని వారు మైనర్లు కాగా మాతృత్వ సంక్షేమ చట్టం 1986 ప్రకారం మాతృగర్భంలో ఉన్న వారిని, జన్మించిన పిల్లలుగా నిర్వచించింది. చట్టాలలో బాలల నిర్వచనం ఈ విధంగా ఉండగా 18 సంవత్సరాలు నిండిన వారిని పౌరులుగా గుర్తిస్తూ వారికి ఓటు హక్కును కల్పించారు. ఐక్యరాజ్యసమితి రూపొందించిన బాలల హక్కులు ఒడంబడిలో ప్రకరణ (1) ప్రకారం 18 సం॥లోపు ఉన్న ప్రతి ఒక్కరూ బాలలే.

- 1924లో నానాజాతి సమితి పిల్లల హక్కులను తొలిసారిగా ప్రకటించింది. పిల్లల హక్కులకు సంబంధించిన చట్టపరమైన చర్య ఇదేనని చెప్పాలి. పిల్లలు బానిసత్వానికి బాల కార్మిక వ్యవస్థకు, పిల్లలు వ్యభిచారానికి, విక్రయానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటన పిలుపునిచ్చింది.
- తర్వాత బాలల హక్కులకు సంబంధించిన ప్రస్తావన ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 1948లో మానవ హక్కుల ప్రకటనలో కనిపిస్తుంది. ఆ ప్రకటన ఇలా ఉన్నది “మానవులందరూ పుట్టుకతో స్వేచ్ఛా జీవులు హోదా, హక్కుల పరంగా అందరూ సమానమే” అని, “మాతృత్వం బాల్యం ప్రత్యేక రక్షణ, సంరక్షణ హక్కులు కలిగివున్నారు” అని వక్కాణించింది.

**1959 నాటి బాలల హక్కుల ప్రకటన :-**

ఐక్యరాజ్యసమితి తనలో భాగం అయిన అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి చొరవతతో మానవ హక్కులు ప్రకటించిన దశాబ్దం తరువాత 1959 నవంబరు 20వ తేదీన ఐక్యరాజ్యసమితి సాధారణ సభ బాలల హక్కుల ప్రకటన ఏకగ్రీవంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో ప్రపంచంలోని అన్ని దేశాల పిల్లలకు అసలైన స్వాతంత్ర్యం లభించింది. బాల్యదశలోని ప్రతి బిడ్డ శారీరకంగా, మానసికంగా నైతికమైన రక్షణ పొందుతూ తన హక్కులను సామాజికంగా ఆమోదయోగ్యమైన రీతిలో అనుభవించేలా తల్లిదండ్రులు, గురువులు, స్థానిక, జాతీయ, రాష్ట్రీయ పరిపాలకులు తమ తోడ్పాటును అందించే విధిని నిర్వర్తించాలని కోరుతూ పది ముఖ్యమైన అంశాలను ప్రకటించింది.

1. బాలలందరూ తమకు, తమ కుటుంబానికి సంబంధించిన రంగు, భాష, కులం, మతం, జాతి, జాతీయత, సాంఘిక, రాజకీయ అంశాలతో సంబంధం లేకుండా ఈ హక్కులు అనుభవించడంలో ఎటువంటి వివక్షకు గురి కాకూడదు.
2. ప్రతి బిడ్డ శారీరకంగా, మానసికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రత్యేక రక్షణ అవసరాలు, అవకాశాలు ఇతర సాధనాలను అందించాలి.
3. పుట్టుకతో స్పష్టమైన జాతీయత ప్రతి పిల్లవాడి హక్కుగా ఉండాలి.
4. శిశువులు పుట్టకముందు, పుట్టిన తరువాత కూడా సరైన పోషక ఆహారం, రక్షణ, వసతి పొందేందుకు చట్టపరంగా అర్హులు.
5. శారీరకంగా, మానసికంగా, సామాజికంగా బలహీనులైన పిల్లలందరికీ వారి పరిస్థితి తగిన విధంగా చికిత్స, విద్య, రక్షణ కల్పించాలి.
6. తల్లిదండ్రులు ఉన్న, తల్లిదండ్రులు లేని పిల్లలందరూ తమ సంపూర్ణ అభివృద్ధికి ప్రేమ పూర్వకమైన

ఆదరణ పొందాలి.

7. ప్రతి పిల్లవాడికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించడం ద్వారా తమ సంస్కృతిని, సామర్థ్యాలను అభివృద్ధి పరచి నైతిక, సాంఘిక బాధ్యతలు గల పౌరుడిగా తీర్చిదిద్దాలి. క్రీడలు, వినోదం లాంటి ఆనందకరమైన విషయాలను ప్రతి పిల్లవాడికి అందిస్తూ వారి అభిరుచికి అనుగుణంగా విద్యను అందించవలసిన బాధ్యత తల్లిదండ్రులది.
8. దోపిడి, దురాక్రమణ, ప్రమాదం లాంటివే కాకుండా ప్రతి సందర్భంలో రక్షించడం, సహాయ సహకారాలు అందించడం లాంటి వాటిలో బాలలకు ప్రథమస్థానం ఇవ్వాలి.
9. కనీస వయస్సు వచ్చేంతవరకు విద్యాభివృద్ధికి ఆటంకం కలిగించే ఏ పనులను వారితో చేయించకూడదు.
10. జాతి, మత, భాష లాంటి వివక్షతలకు కారణమయ్యే పరిస్థితులకు, ఆచార వ్యవహారాలకు దూరంగా స్వేచ్ఛ, శాంతి, సహనం, సహకారం, సౌభ్రాతృత్వం, సోదరభావం లాంటివి అందించే ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలను పెంచాలి.

**బాలల హక్కుల ఒడంబడిక – 1989** (Child Rights Convention - CRC) **:**

బాలల హక్కులపై పూర్తిస్థాయి, చట్టబద్ధమైన అధికారిక ప్రకటన ఏదీ 1924 జెనీవా సదస్సులో గాని, 1959 ఐక్యరాజ్యసమితిలో గాని లేదు. 1989వ సంవత్సరం నవంబరు 20న ఐక్యరాజ్యసమితి బాలల హక్కులను ఆమోదించడం జరిగింది. ఆ రోజుని బాలల హక్కుల దినంగా జరుపుతున్నారు.

ఈ ఒడంబడికలోని మొత్తం మూడు భాగాలలో 54 ప్రకరణలు ఉంటే మొదటి 41 ప్రకరణలు బాలల హక్కులను ప్రస్తావిస్తున్నాయి. మొదటి భాగం బాలల హక్కులను, రెండవ భాగం మొదటి దానిలో ప్రస్తావించిన అంశాలను అమలు పరచడానికి ప్రభుత్వాలు రూపొందించవలసిన కార్యాచరణ విధానాలను సూచిస్తాయి. మూడవ భాగంలో ప్రపంచ దేశాలు సీఆర్‌సీ(CRC)లో చేరడానికి అవసరమైన నియమాలు పొందుపరచడమైంది.

**బాలల హక్కుల నిర్వచనం :**

ఇవి 18 సంవత్సరాల లోపు బాలబాలికలందరు నిర్దిష్టమైన జీవన ప్రమాణాలతో ఎదగడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తించబడిన, హామీ ఇవ్వబడిన న్యాయసూత్రాలలో వారి కోసం నిర్దేశించబడిన హక్కులు. ఈ హక్కులు 54. వీటిలో మొదటి 41 ప్రకరణలు పిల్లల పరిధిలోనే పొందడానికి వీలయిన హక్కులు.

ప్రకరణ 42 నుంచి 54 వరకు వారి హక్కులను న్యాయస్థానాల ద్వారా రక్షణ వ్యవస్థ ద్వారా, రాజ్యాంగం ద్వారా, చట్టాల ద్వారా సవరించబడి అమలు చేసే విధానాల ద్వారా పరిరక్షించవచ్చు.

**బాలల హక్కులు :–**

ఐక్యరాజ్యసమితి ప్రపంచ బాలల కోసం కొన్ని హక్కులు రూపొందించింది. 1992 డిసెంబరు నెలలో భారతదేశం వీటిని పరిగణనలోకి తీసుకుంది. అంతర్జాతీయ స్థాయిలో పిల్లల సంక్షేమం గుర్తించడం, పరిరక్షించడం, న్యాయబద్ధమైన రక్షణ, సమాజంలో పొందే అవకాశం పిల్లలకు కల్పించింది. పౌర సంబంధమైన రాజకీయపరంగా, సామాజిక, ఆర్థికపరమైన, సాంస్కృతిక హక్కులు పిల్లలందరికి కల్పించడం జరిగింది.

బ్రతకడం, జీవితంలో అత్యున్నతస్థాయి, ఆరోగ్యం, పోషణ, జీవన ప్రమాణాలు మెరుగుపరచుకొనే హక్కు పేరు, జాతీయ నిలుపుకునే హక్కు.

**సంరక్షణ హక్కు :–**

పీడన, అమానుషమైన వేధింపు, కించపర్చబడే, నిర్లక్ష్యం చేయబడి అంశాల నుండి సంరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో యుద్ధ సంక్లిష్ట సమయాల్లో సంరక్షించబడే ప్రత్యేక హక్కు.

జీవితోన్నతి కోసం, చదువుకునే హక్కు జాగ్రత్త కోసం సహకారం, సామాజిక భద్రత, విశ్రాంతి,

మానసికోల్లాసం పొందటం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు.

పిల్లలు పాల్గొనే హక్కులో వారి అభిప్రాయాలను ఆలోచనలను వ్యక్తీకరించగల్గడం సమాచారం తెలుసుకోగలిగే హక్కు భావ స్వాతంత్ర్యం మత పరమైన స్వేచ్ఛ చేర్చబడ్డాయి.

**1) మనుగడ పొందే హక్కు** (Right to Survive) :-

బిడ్డ జీవించడానికి కావల్సిన ఆరోగ్యం పౌష్టికాహారం జీవిత మనుగడకు సంబంధించినదీ హక్కు. ఇది ఐక్యరాజ్యసమితి ఒడంబడికలోని **ప్రకరణ (6)**లో బాలలందరికీ జీవించే హక్కు ఉంది. అందుకని పిల్లల సంక్షేమానికి అభివృద్ధికి రాజ్యం కృషి చేస్తుంది. **ప్రకరణ (24)** రాష్ట్రంలోని ఏ ఆరోగ్య సంస్థ నుండైనా సేవను పొందే హక్కు వారికి ఉంది. వారి రోగనివారణకు, పౌష్టిక ఆహారాన్ని తగిన రీతిలో తల్లుల కోసం అందించి ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకొంటుంది. ఆరోగ్య జాగ్రత్తలను బాలలకు తల్లిదండ్రులకు తెలుపుతుంది.

**2) రక్షణ పొందే హక్కు** (Right to Protection) :-

బిడ్డ పుట్టుకకు ముందు, తరువాత పొందవలసిన రక్షణను తెలియజేస్తాయి. దీని ప్రకారం 2, 19, 32, 33, 34, 36, 37, 38, 39, 40లలో చూపడమైంది. **ప్రకరణ 2 :** జాతి, వర్గం, వంశం, సాంఘిక పునాది లాంటి అనేక వివక్షలు లేకుండా పిల్లలందరూ సమానమైన హక్కులు పొందాలి. **ప్రకరణ 19 :** వారి భౌతిక, మానసిక, హింస, ప్రమాదం, భూతు సంస్కృతి నుంచి రాజ్యం రక్షణ కల్పిస్తుంది. వారి సంరక్షణకు, తల్లిదండ్రులకు, పిల్లలకు సహకరిస్తూ సాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. **ప్రకరణ (32) :** రాజ్యంలో పిల్లలను ఆర్థిక అసమానతల నుండి, సామర్థ్యపు విరోధమైన అంటే విద్యకు భంగం కలిగించే ప్రమాదాల నుంచి రక్షిస్తుంది.

**ప్రకరణ 33 :** చట్ట విరుద్ధమైన విద్యను కలిగించే మత్తు పదార్థాలు, మానసిక వ్యాధులను కలిగించే పదార్థాల నుంచి బాలలను రక్షిస్తుంది.

**ప్రకరణ 34 :** వ్యభిచారం, అసభ్యకర చిత్రాలు, చట్టవిర్ధుమైన లైంగిక అలవాట్ల నుండి రక్షణ కల్పిస్తుంది.

**ప్రకరణ 35 :** బాలలను అమ్ముకోకుండా, అపహరించకుండా రక్షణ కల్పిస్తుంది.

**ప్రకరణ 36 :** రాజ్యం బాలల ఇతర ప్రమాదకరమైన విషయాల నుంచి రక్షణ కల్పిస్తుంది.

**ప్రకరణ 37 :** పిల్లలను హింసాకరమైన, క్రూరమైన, నిర్ణయాత్మకమైన శిక్షల నుంచి కాపాడుతుంది. 18 సం॥లోపు బాలలను పెద్దశిక్షలకు గురిచేయడం, నిర్భంధించడం, చట్టానికి విరుద్ధంగా వారి స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగించడం, వారి కుటుంబం నుంచి స్వతంత్రతను కోల్పోవడం, వీటన్నింటిని రాజ్యం నిరోధిస్తుంది.,

**ప్రకరణ 38 :** యుద్ధ సమయాలలో పిల్లలను రక్షించే బాధ్యత రాజ్యందే. 15 సం॥లోపు వారిని మిలటరీకి బలవంతం పెట్టడానికి రాజ్యం అడ్డుకుంది.

**ప్రకరణ 39 :** రాజ్యం బాలలకు ఆరోగ్యాన్ని, ఆత్మాభిమానాన్ని, హోదాను కల్పిస్తూ ప్రోత్సహిస్తుంది. వారికి జాతీయ, మానసిక, సాంఘికపరమైన విషయాలలో దృష్టిని సాధించడానికి అవకాశం కల్పిస్తుంది.

**ప్రకరణ 40 :** బాలలు ఇతరుల స్వాతంత్ర్యానికి, హక్కులకు భంగం కలిగించే పని చేసినా, లేదా చట్టవిరుద్ధమైన పని చేసినా, వారు మానసికపరంగా తెలుసుకునేలా శిక్షిస్తుంది. వారి వారి పరిస్థితులకనుగుణంగా వారికి జాగ్రత్తగా మార్గాన్ని, విద్యను, వృత్తిపరమైన ట్రైనింగ్ కార్యకలాపాలను ఉపయోగకరంగా ఉండే సంస్థలను వారి కోసం ఏర్పాటు చేస్తుంది.

**3) అభివృద్ధి చెందే హక్కు** (Right to Development) :-

బిడ్డ సర్వతోముఖాభివృద్ధి చెందడానికి కావల్సిన మూర్తిమత్వాన్ని పొందడానికి కావల్సిన హక్కు, ఇవి ఐక్యరాజ్యమితి ఒడంబడికలోని ప్రకరణలు 28, 29, 31లలో చూపడమైంది.

**ప్రకరణ 28 :** పిల్లలకు చదువుకునే హక్కు ఉంది. రాజ్యం వారికి ప్రాథమిక విద్యను అందివ్వడం చాలా అవసరమై ఉంది.

**ప్రకరణ 29 :** బాలల విద్య వారి వ్యక్తిత్వానికి, స్వభావానికి సూచికంగా, స్నేహభావంతో ఈ సంఘంలో ఒక బాధ్యతాయుత జీవితానికి ఈ బాలలు సిద్ధమవుతారు.

**ప్రకరణ 31 :** బాలలు తమ వయస్సుకు తగినట్లుగా అన్ని విషయాలలో చురుకుగా పాల్గొనే హక్కు ఉంది. రాష్ట్రం వారి సాంస్కృతిక, కళాత్మక, సావకాశాలను వీటన్నింటికి తగిన సమానతను కల్పిస్తూ ప్రోత్సహిస్తుంది.

**4) పాల్గొనే హక్కు** (Right to Participation) :-

స్వేచ్ఛగా భావ ప్రకటన చేసుకునే విధంగా, న్యాయ పరిపాలనా అంశాల్లో బిడ్డ భావాలను గౌరవించే విధానానికి సంబంధించింది. ఇవి ఐక్యరాజ్యసమితి ఒడంబడికలోని ప్రకరణలు 13, 14, 15, 16, 17లలో చూపడమైంది.

**ప్రకరణ 13 :** జాతీయ రక్షణ శాఖ జోక్యం కల్పించుకొన్నప్పుడు తప్ప ఎప్పుడైనా పిల్లలు తమ భావాలను స్వతంత్ర్యంగా వెల్లిబుచ్చే హక్కు ఉంది.

**ప్రకరణ 14 :** తల్లిదండ్రులతో లేదా సంరక్షకులతో ఉన్నప్పుడు వారికి సొంత ఆలోచన న్యాయబద్ధత కలిగి ఉండే హక్కు ఉంది.

**ప్రకరణ 15 :** పిల్లలు ఇతరులతో సహవాసం చేసే స్వతంత్ర్యపు హక్కు, శాంతి సమూహంగా ఏర్పడే స్వతంత్ర్యపు హక్కు ఉంది. ఇది ప్రజారక్షణ, జాతీయ సంరక్షణ యొక్క శ్రద్ధతో ఒక హద్దుగా ఉంటుంది.

**ప్రకరణ 16 :** బాలల వ్యక్తిగత, కుటుంబం, ఇంటి విషయాలలో జోక్యం లేకుండా, వారి గౌరవానికి, అభిప్రాయానికి హాని కలుగకుండా రక్షణ పొందే హక్కు ఉంది. చట్టం ఈ హక్కును కాపాడుతుంది.

**ప్రకరణ 17 :** బాల కార్మికులకు జాతీయ, అంతర్జాతీయ పరంగా ప్రవేశం ఉంది. పిల్లలు మనస్సుకు హాని చేసే సమాచారం కాక తన భాషలలో పుస్తకాలను ప్రచురించడానికి, వారి ప్రయోజనం కోసం సమాచారాన్ని వ్యాపింపజేయడానికి రాజ్యం ప్రోత్సహిస్తుంది.

భారతదేశంలో బాలల హక్కులు - అంతర్జాతీయ పత్రం అనుసరించి పిల్లల సంరక్షణ కోసం మన దేశం ఒక జాతీయ సిద్ధాంతాన్ని రూపొందించి, 1974 ఆగస్టులో ప్రకటించారు. జాతీయ సిద్ధాంతం ప్రకారం పిల్లలు జాతికి ముఖ్యమైన సంపద. వారి సంరక్షణ, ఉత్సుకత మన బాధ్యత. సిద్ధాంత విధానాల్లో భాగంగా భారత ప్రభుత్వం ఈ విధంగా నిర్దేశించింది. "ఒక నిర్ణీత కాల వ్యవధి కార్యక్రమంలో 14 సం॥లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యనందించాలి. వనరుల సదుపాయాలను బట్టి పాఠశాలల్లో వృధా, స్థిరత్వం తగ్గించేందుకు ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాల బాలికలకు, పిల్లలకు ప్రత్యేక ప్రయత్నాలు చేయాలి. పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్య కూడా ఆ వర్గాల పిల్లలకు అందించాలి".

# మానవ హక్కులు

ప్రజాస్వామిక వ్యవస్థలో పరిపూర్ణమైన పౌర జీవనానికి సమాజ సమగ్ర ప్రగతికి పౌరహక్కులు, విధులు అత్యంత ప్రధానాలు. హక్కులనేవి కేవలం వ్యక్తి ప్రయోజనాలకే ఉద్దేశించబడలేదు. సామాజిక ప్రయోజనాలకు కూడా నిర్దేశించబడ్డాయి. ప్రజలు అనుభవించే హక్కులను బట్టి ఆ రాజ్య స్వభావాన్ని తెలుసుకోవచ్చు. హక్కులు వ్యక్తి జీవనానికే గాక సంఘ శ్రేయస్సుకు కూడా అవసరం. అందుకే ప్రతిరాజ్యం ఈ హక్కులను గుర్తించి తన పౌరులకు అనుభవించే వీలును కల్పిస్తుంది.

రాజ్యం నుండి వ్యక్తి స్వేచ్ఛే హక్కు. అంతర్గత శక్తుల వికాసానికి, ఎదుగుదలకు వ్యక్తికి కల్గించే స్వేచ్ఛను, అవకాశాలను, హక్కులు అని అనవచ్చు. హక్కుల్ని పౌరహక్కులని, ప్రజాస్వామ్య హక్కులని, మానవ హక్కులని రకరకాలుగా పిలవడం జరుగుతుంది. సాధారణ పరిభాషలో వీటిని సమానార్థాలుగా వాడినా, వాటి మధ్య తేడా కలదు. పౌరహక్కులనేవి వ్యక్తులకు చట్టం హామీ యిచ్చిన హక్కులు. అందుకే బెంథామ్, 'హక్కు చట్టం యొక్క శిశువు' అన్నారు. ప్రజాస్వామ్య హక్కులు ప్రజాఉద్యమాల ఆకాంక్షలను ప్రతిఫలించేవి. హక్కులను నోబెల్ బహుమి గ్రహీత అమర్త్యసేన్ పౌర హక్కులు, మానవహక్కులు అని పేర్కొన్నాడు.

ప్రకృతి నుండి మనిషికి ఉండే అనుకూల స్వేచ్ఛ మానవహక్కు ఐతే, మానవ ఆధిపత్యం నుండి ఉండే వ్యతిరేక స్వేచ్ఛ పౌర, రాజకీయ హక్కు అన్నాడు.

"సుఖవంతమైన జీవిత సాధనలో సమాజం గుర్తించే పౌరుల కోరికలే హక్కులు."

**లాస్కి :-** "వ్యక్తి అత్యుత్తమ స్థాయిలో జీవించటానికి అవసరమైన సామాజిక అవకావాలనే హక్కులు" అని నిర్వచించాడు.

**టి. హెచ్.గ్రీన్ :-** 'సమాజశ్రేయస్సుకు వ్యక్తుల చేత కోరబడిన, ప్రభుత్వం చేత గుర్తింపబడిన అధికారమే హక్కు.'

మానవ హక్కుల తొలి ప్రకటనగా 'మాగ్నా కార్టా'ను పేర్కొంటారు. 1215వ సంవత్సరంలో బ్రిటన్‌రాజుకు, భూస్వామ్య వర్గాలకు మధ్య జరిగిన ఒప్పందం ఫలితంగా ఆవిర్భావంలోకి వచ్చింది.

1948 డిసెంబరు 10 నాడు ఐక్యరాజ్యసమితి సాధారణ సభ మానవహక్కుల ప్రకటనను వెలువరించింది. ఈ ప్రకటన 30 ప్రకరణలను కల్గి ఉంది. 1వ ప్రకరణము నుండి 20వ ప్రకరణము వరకు ఉదారవాతతత్త్వం ప్రతిపాదించిన హక్కులను ప్రతిఫలిస్తే 21 నుండి 30వ ప్రకరణము వరకు ఉన్న హక్కులు, సామ్యవాదతత్త్వం ప్రతిపాదించిన హక్కులను ప్రతిఫలిస్తాయి.

మానవ హక్కులు వ్యక్తుల ప్రాణ, ఆస్తి సంరక్షణకు అవసరమైన సాంఘిక పరిస్థితులను ఏర్పరుస్తాయి. వాటి వల్లనే నాగరిక జీవనం సాధ్యమవుతుంది. అందుకే వాటిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. వాటిని కింది విధంగా పేర్కొని వివరించవచ్చు.

**1) ప్రాణ రక్షణ హక్కు** (Right to Life) **:-**

మానవాళి మనుగడకే మూలమైనది ప్రాణరక్షణ హక్కు. ఈ హక్కు మానవహక్కులలో ప్రధానమైనది. వ్యక్తి మానవహక్కులను అనుభవించటానికి ముందు తన ప్రాణ రక్షణ అవసరము. అట్టి రక్షణను రాజ్యం కల్పిస్తుంది. వ్యక్తి సంఘానికి రాజ్యానికి అవసరం. అందుకే ఏ వ్యక్తికి ఆత్మహత్య చేసుకునే హక్కు లేదు. ఆత్మహత్య శిక్షార్హమైనది. ప్రతి పౌరునికి తనకు ఇతరులు హత్య చేయటానికి ప్రయత్నించినప్పుడు ఆత్మరక్షణను కోరే హక్కు ఉంది. ఆత్మరక్షణ కోసం బాధితుడు దుండగునికి అపాయం లేదా మరణం కలిగించినా నేరం కాజాలదు.

ప్రాణరక్షణ హక్కులో ప్రతి మనిషి విధిగా జీవించాలని ఆత్మహత్యా ప్రయత్నం చేయరాదనే అర్థం ఉంది. ఆత్మహత్య ఒక అవినీతికార్యం. అందుకే ఆత్మహత్యను వ్యక్తి తనపై, చివరకు భగవంతునిపై జరిపే దురాక్రమణగా

'సెంట్ థామస్ ఆక్వినాస్' వివరించాడు.

**2) వ్యక్తి స్వాతంత్ర్యపు హక్కు** (Right to Personal Liberty) **:-**

వ్యక్తి స్వాతంత్ర్యపు హక్కు మానవహక్కులలో అత్యంత ప్రధానమైనది. ఎందుకంటే హక్కు మానవుని ఆస్తిత్వానికి, మనుగడకు మూలస్థంభం వంటింది. స్వేచ్ఛ,. స్వాతంత్ర్యం అనేది మానవుని శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొనటానికి, సమాజం పట్ల తన ధర్మాలను నిర్వర్తించటానికి అవసరం. అవి లేకపోతే మానవుడు బానిసగా, పశువుగా పరిగణింపబడతాడు. అందుకే మౌలికమైన ఈ హక్కును రాజ్యం కాని, ఇతర వ్యక్తులు కాని నిరోధించలేరు. ప్రతి వ్యక్తి రాజ్యంలో ఏ ప్రాంతంలోనైనా స్వేచ్ఛగా పర్యటించటానికి, స్థిరనివాసం ఏర్పరచుకొనటానికి హక్కు ఉంది.

స్వేచ్ఛలో వ్యక్తిగత స్వాతంత్ర్యం ప్రధానమైంది. అందుకే నేరం న్యాయస్థానంలో రుజువైతే తప్ప ఏ వ్యక్తిని నిర్భంధించటానికి ఏ రాజ్య శాసనానికి అధికారం లేదు. పౌరుని వ్యక్తిగల స్వేచ్ఛ ఎవరైనా నిరంకుశంగా అరికడితే న్యాయస్థానం ద్వారా రక్షణ పొందవచ్చు. ఐతే సాధారణ పరిస్థితులు రాజ్యంలో నెలకొన్నప్పుడు శాంతిభద్రతల దృష్ట్యా వ్యక్తి స్వేచ్ఛపై ప్రభుత్వం సహేతుకమైన ఆంక్షలు విధించవచ్చు.

**3) భావ ప్రకటన స్వాతంత్ర్యపు హక్కు** (Right to Freedom of Expression and Thought) **:-**

మానవుని ప్రాథమికావసరాలలో భావ ప్రకటనా స్వాతంత్ర్యం ఒకటి. వ్యక్తి స్వేచ్ఛగా, నిర్భయంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసి ఇతరుల అభిప్రాయాలను తెలుసుకొనే అవకాశం లేకపోతే సంతృప్తికరమైన సాంఘిక జీవనం సాధ్యం కాదు. మానసిక, నైతిక పురోభివృద్ధి కుంటుపడుతుంది. అందుకే భావ ప్రకటనా స్వాతంత్ర్యపు హక్కును ప్రజాస్వామిక ప్రభుత్వాలు విలువైన హక్కుగా గుర్తిస్తాయి. ఈ హక్కులో వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం ఇమిడి ఉన్నాయి. ఇవి ప్రజాస్వామ్య విజయానికి తోడ్పడతాయి. వీటి వల్లనా ప్రభుత్వ విధానాలను నిర్మాణాత్మకంగా విమర్శించే వీలు కలుగుతుంది. విచక్షణాపూర్వకమైన ప్రజాభిప్రాయాన్ని రూపొందించి ప్రజాసమస్యలను పరిష్కరించ వీలు కలుగుతుంది.

అయితే భావ ప్రకటనా స్వాతంత్ర్యపు హక్కు ఎంత విలువైనదైనా మితిమీరిన వాక్ స్వాతంత్ర్యాన్ని అరికట్టవలసిన అవసరం ప్రతి ప్రభుత్వానికి ఉంటుంది. అందుకు సహేతుకమైన ఆంక్షలను విధిస్తుంది.

**4) ఆస్తి హక్కు** (Right to Property) **:-**

సంపదను, ఆస్తిని సమకూర్చుకోవాలనే కాంక్ష మానవునికి స్వభావికంగా ఉంటుంది. అందుకే న్యాయమార్గంలో ఆస్తిని సంపాదించటానికి, అనుభవించటానికి, దానధర్మాలు చేయటానికి ప్రతి వ్యక్తికి హక్కు ఉంది. ప్రతి వ్యక్తి స్వంతంగా, ఉమ్మడి ఆస్తిని కలిగి ఉండే హక్కు ఉంది.

**5) పని హక్కు** (Right to Work) **:-**

మానవుడు తన శ్రమకు లభించే ప్రతిఫలం మీదనే ఆధారపడి జీవిస్తున్నాడు. అందుకవసరమైన పనిని వ్యక్తికి సమాజం చేకూర్చవలసి ఉంటుందని లూయీబ్లాంక్ 19వ శతాబ్ధంలోనే వాదించాడు. కనీస వేతనాలు, కార్మికుల సంక్షేమం, శ్రమకు తగిన వేతనం, విశ్రాంతిని పొందే హక్కు మొదలైనవన్నీ పనిహక్కుతో ముడిపడి ఉన్నాయి.

పనిహక్కు, ఇందులో నిరుద్యోగానికి వ్యతిరేకంగా రక్షణ పొందే హక్కు, ఆహ్లాదకరమైన పని వసతులు కలిగి ఉండే హక్కు, సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు, మనిషి అతని కుటుంబం సగౌరవంగా బ్రతకడానికి కావల్సిన వేతనం పొందే హక్కు, లేనిచో సాంఘిక భద్రత కింద గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే హక్కు.

**6) విద్యార్జన హక్కు** (Right to Education) **:-**

విద్యార్జన హక్కు అంటే రాజ్యమే పౌరులను విద్యావంతులుగా తీర్చిదిద్దటానికి కావలసిన సౌకర్యాలను సమకూరుస్తుందని అర్థం. ప్రజాస్వామ్యంలో పౌరులే పాలకులు, పాలితులు. ప్రభుత్వ కార్యకలాపాలు రాజ్యాంగం, రాజ్యం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేకపోతే ప్రజాస్వామ్యం విజయవంతం కాజాలదు. స్వేచ్ఛా పూరితమైన వ్యక్తి వికాసానికి, పౌర బాధ్యతలను తెలియజేయటానికి విద్య ఆయుధం వంటిది. పౌరునికి కనీసం ప్రాథమిక విద్యనైనా నిర్భంధంగా బోధిస్తే వయోజన ఓటింగు హక్కును సద్వినియోగం చేసుకోగలుగుతాడు.

విద్యాహక్కు, విద్యను ఉచితంగా ప్రాథమికస్థాయి వరకు పొందే హక్కు, ఉన్నత విద్య అందరికీ సమానంగా అందుబాటులో ఉండే హక్కు.

**7) సమానత్వపు హక్కు** (Right to Equality) **:-**

ప్రజాస్వామ్యం సమానత్వ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. మానవులలో సహజ అసమానతలు ఉన్నా చట్టం ముందు అందరూ సమానులే. ఎలాంటి 'వివక్ష' లేకుండా చట్టం అందరికీ సమాన భద్రతను కల్పించాలి. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, లింగ భేదాల పట్ల చట్టబద్ధమైన విచక్షణ లేకపోవటమే సమానత్వపు హక్కు అని చెప్పవచ్చు. ఒకప్పుడు కొన్ని వర్గాల వారికి ప్రత్యేక స్వాధికారాలుండేవి. కాని రాజ్యంలోని పౌరులందరికీ ఒకే న్యాయాన్ని సమానత్వం ప్రాతిపదికగా వర్తింపచేయటం ఆధునిక ప్రజాస్వామ్య విధానం. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని భారత రాజ్యాంగం స్పష్టం చేసి సమానత్వపు హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తిస్తుంది. అస్పృశ్యత, కట్టు బానిసత్వం వంటి సాంఘిక దురాచారాలను శిక్షార్హమైనదిగా ప్రకటించింది.

**8) మత స్వాతంత్ర్యపు హక్కు** (Right to Religion) **:-**

మానవ హక్కులలో మత స్వాతంత్ర్యపు హక్కు ఒకటి. ఆధునిక రాజ్యాలు చాలా వరకు మత ప్రమేయం లేని లౌకిక రాజ్యాలు. అంటే రాజ్యాలు మత సంబంధ విషయాలలో తటస్థంగా ఉంటాయి. రాజ్యమతం (State Religion) అనేది ఏదీ ఉండదు. కాని పౌరులు మాత్రం తమ అంతరాత్మ ప్రబోధం అనుసరించి ఎవరి ఇష్టం వచ్చిన మతాన్ని వాళ్ళు అవలంభించి ప్రచారం చేసుకోవచ్చు.

మత హక్కులో మతాన్ని నమ్మడం, ఆచరించడం, ప్రవచించడంతో పాటు మతాన్ని మార్చుకునే హక్కును వ్యక్తులు కలిగి ఉంటారు. అంటే పౌరులకు సంపూర్ణమైన మత స్వాతంత్ర్యం, స్వేచ్ఛ ఉంటుదన్న మాట. మతం అనేది కేవలం వ్యక్తిగతమైనది. అయితే లౌకిక రాజ్యంలో పౌరులు ఇతర మతాల పట్ల సహనం, ఓర్పును ప్రదర్శించే విశాల హృదయాన్ని, అవగాహనను కలిగి ఉండాలి. భారత రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం అయినా పౌరులకు మత స్వాతంత్ర్యపు హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తిస్తుంది. ఇతర స్వాతంత్ర్యాల మీద అంక్షలు విధించినట్లే మత స్వాతంత్ర్యంపై కూడా దేశ భద్రత దృష్ట్యా కొన్ని హద్దులను విధించింది.

**9) సంఘాలు, సంస్థలు ఏర్పర్చుకొనే హక్కు** (Right to Form Associations and Unions) **:-**

ప్రధాన మానవహక్కులలో సంస్థలను స్థాపించుకొనే హక్కు ఒకటి. సమాజం వివిధ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, మత సంస్థలతో కూడుకొని ఉంది. సంఘ నిర్మాణంలో సంస్థలు ప్రధాన పాత్రను నిర్వహిస్తాయి. మానవుడు వ్యక్తిగతంగా, కేవలం రాజ్యంలో సభ్యుడిగా ఏమి సాధించలేడు. వివిధ సంఘాలలో సభ్యత్వం పొందటం వల్ల వికాసాన్ని, వ్యక్తిత్వ సమగ్రాభివృద్ధిని సాధిస్తాడు. అందుకే పౌరులకు సంస్థలను, సంఘాలను ఏర్పాటు చేసి నిర్వహించటానికి హక్కు ఉంది. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకొనటానికి, అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చటానికి స్వాతంత్ర్యం ఉంది. అయితే దేశ శాంతి భద్రతల దృష్ట్యా ఈ సంస్థలు, సంఘాలు అన్ని రాజనియంత్రణకు లోబడి పనిచేస్తాయి. నిజానికి ఆధునిక రాజ్యం సార్వభౌమాధికారి కలిగి ఉండి ఈ సంస్థల ప్రాబల్యం నుంచి వ్యక్తి స్వేచ్ఛను పరిరక్షించే బాధ్యతను తీసుకుంది. ఈ సంస్థలను, సంఘాలను సమన్వయపరచి వాటిని సక్రమ మార్గంలో నడిపిస్తుంది. ఆ సంఘాలు, సంస్థలు వాటి ఇష్టానుగుణంగా ఏ బాధ్యత లేకుండా

ప్రవర్తిస్తే మాత్రం వాటిని నిషేదిస్తుంది.

**10) కుటుంబ హక్కు** (Right to Family) :-

మానవుని సాంఘిక హక్కులలో ప్రధానమైనది కుటుంబహక్కు. మానవ సమాజ పరిణామంలో కుటుంబం తొలిదశగా గుర్తించబడింది. కుటుంబం మౌళిక సాంఘికవ్యవస్థ. అది సంస్కృతి, నాగరికతా వికాసంలో ప్రముఖ పాత్రను నిర్వహించింది. అందుకే దీనిని ప్రధానమైన హక్కుగా భావించారు. ఈ కుటుంబ హక్కుతో వివాహపు హక్కు, వైవాహిక సంబంధ పవితత్ర పరిరక్షణ హక్కు, వారసత్వపు హక్కు ముడిపడి ఉన్నాయి. కుటుంబ సంస్థల పవిత్రతను, స్వేచ్ఛను రాజ్యం గుర్తిస్తుంది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా కుటుంబ సభ్యుల మధ్య గల సంబంధాలను చట్టాల ద్వారా క్రమబద్ధం చేస్తుంది. అట్టి చట్టాలతో వివాహం, విడాకులు, వారసత్వం, బహుభార్యల నిషేధ చట్టం ముఖ్యమైనవి.

**11) ఒప్పందపు హక్కు** (Right to Contract) :-

ఒక వ్యక్తి స్వేచ్ఛగా సమాన ప్రాతిపదికపై మరో వ్యక్తితో లేదా సంస్థతో ఒప్పందం చేసుకొనే వీలును కల్పిస్తుంది ఈ ఒప్పంద హక్కు. ఒప్పందం సామాజిక జీవనానికి ప్రాతిపదిక. అందుకే దాన్ని ఒక ప్రముఖ పౌరహక్కుగా గుర్తిస్తారు. ఈ హక్కు వర్తక వాణిజ్య వ్యవస్థలను పటిష్ఠం చేస్తుంది. ఒప్పందహక్కును రాజ్యం గుర్తించి క్రమబద్ధం చేస్తుంది. ఈ ఒప్పందహక్కును హాని కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఏ శాసనాన్ని చేయకూడదని భారత్, అమెరికన్ రాజ్యాంగాలు నిర్ధేశిస్తాయి. మానవతావాద దృక్పధంతో రాజ్యాలు కొన్ని ఒప్పందాలను గుర్తించవు. వాటిని అదర్మ చర్యలుగా భావించి శిక్షార్హం చేశాయి. ఉదాహరణకు బానిస వ్యాపారాన్ని, అవినీతికర వ్యాపార ఒడంబడికలను ఏరాజ్యం గుర్తించదు. అదేవిధంగా సమాజ శ్రేయస్సు దృష్ట్యా భారత రాజ్యాంగం అస్పృశ్యతను, కట్టుబానిసత్వాన్ని, వ్యభిచారం కోసం స్త్రీల విక్రయాన్ని నిషేధించింది.

**12) రాజ్యాంగ పరిరక్షణ హక్కు** (Right to Constitutional Remedies) :-

రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను పరిరక్షించుకొనే హక్కు పౌరులకు అవసరం. అట్టి హక్కు లేకపోతే పౌరహక్కులు రాజకీయ హక్కులు నిష్ప్రయోజనం అవుతాయి. ఈ రక్షణ హక్కును భారత రాజ్యాంగం ప్రాధమిక హక్కుగా గుర్తిస్తుంది. పౌరుల ప్రాధమిక హక్కులకు భంగం కల్గినప్పుడు వారు ప్రత్యక్షంగా హైకోర్టు నుంచి గాని, సుప్రీంకోర్టు నుంచి గాని రక్షణకు కోరవచ్చు.

భారతదేశంలో ఈ పరిరక్షణ హక్కు అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు రద్దవుతుంది.

**13) సాంస్కృతిక హక్కు** (Right to Culture) :-

సాంఘిక హక్కులలో సాంస్కృతిక హక్కు ముఖ్యమయింది. ఎందుకంటే మానవుడు ప్రాణప్రదంగా చూసుకొనే భాష, లిపి, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను పరిరక్షిస్తుంది. ఈ హక్కు రాజ్య సమైక్యతకూ, సుస్థిరతకూ, సాంస్కృతిక రంగంలో భిన్నత్వంలో ఏకత్వంను సాధించటానికి ఈ హక్కు అత్యంత ప్రధానమయింది. దీని వల్ల ఎవరి సంస్కృతిని వారు పరిరక్షించుకుంటారు. సంస్కృతి సమ్మేళనం ద్వారా జాతీయ సమైక్యత సులభతరమవుతుంది. ఈ విషయమై భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగ చరిత్రలో మరెక్కడా లేని విధంగా అల్పసంఖ్యాక వర్గాల వారికి రక్షణలను కల్పించింది.

# 3 వర్ధమాన భారతదేశంలో విద్య

3.0.1 పరిచయం

3.1.1 అసమానత

3.1.2 కారణాలు

3.1.3 గుణాత్మక విద్యలో ప్రజాస్వామ్యం సమానత

3.1.4 గుణాత్మక విద్య

3.1.5 గుణాత్మక విద్య – ప్రజాస్వామికీకరణం

3.1.6 జాతీయ విద్యా విధానం 1986

3.2.1 మారుతున్న సామాజిక నిర్మాణాలు విద్య

3.2.2 సామాజిక మార్పుల్లో విద్య పాత్ర

3.2.3 సామాజిక మార్పు లక్షణాలు

3.2.4 భారతీయ సమాజంలో మార్పుకు కారణాలు

3.2.5 మారుతున్న సామాజిక నిర్మాణాలు

3.2.6 సామాజిక బహిష్కారం / వెలి

3.3.0 విద్యలో అధికారం, భావజాలం మరియు ప్రతిభ

3.3.1 విభిన్న పాఠశాల వ్యవస్థ

3.3.2 ఆవాస ప్రాంత పాఠశాల

3.3.3 ఆంగ్లమాధ్యమం చుట్టూ పెరుగుతున్న చర్చలు / వాదాలు

3.3.4 ఈ సమావేశం నందు వ్యక్తుల అభిప్రాయాలు

3.3.5 అదనపు సూచనలు

3.3.6 తల్లిదండ్రుల అభిప్రాయాలు

3.3.7 బోధనా భాషగా మాతృభాష

3.4.0 నూతన ఆర్థిక సంస్కరణలు

3.4.1 ఆర్థిక సంస్కరణలు అంటే

3.4.2 1991 భారతదేశం ఆర్థిక స్థితిగతులు

3.4.3 నూతన ఆర్థిక సంస్కరణలు

3.4.4 నూతన ఆర్థిక సంస్కణలు – సరళీకరణ విద్య

3.4.5 నూతన ఆర్థిక సంస్కరణలు – విద్యపై ప్రభావం

3.4.6 2016–17 ఆర్థిక సంస్కరణలు

3.5.0 ప్రభుత్వ విద్య మరియు ప్రైవేటు విద్య

3.5.1 ప్రభుత్వ విద్య

3.5.2 ప్రభుత్వ విద్యా సంస్థల వర్గీకరణ

3.5.3 ప్రైవేటు విద్య

3.5.4 ప్రభుత్వ విద్య – ప్రైవేటీకరణ

3.5.5 ప్రైవేటీకరణ – ఆవశ్యకత

3.5.6 ప్రైవేటీకరణ – లాభాలు

3.5.7 విద్య – ప్రవేటీకరణ – నష్టాలు

3.6.0 ప్రపంచీకరణ విద్యపై దాని ప్రభావం

3.6.1 ప్రపంచీకరణ అంటే ఏమిటి?

3.6.2 ప్రపంచీకరణ లక్షణాలు

3.6.3 ప్రపంచీకరణం – విద్య లాభాలు

3.6.4 ప్రపంచీకరణం – విద్య నష్టాలు

3.6.5 ప్రపంచీకరణం – సాంకేతికత

3.6.6 పర్యావరయ విద్య

3.6.7 పర్యావరణం – అర్థం

3.6.8 పర్యావరణ విద్య – పరిధి

3.6.9 పర్యావరణం – తీసుకోవలసిన చర్యలు

3.6.10 పర్యావరణం – విద్యా లక్ష్యాలు

3.6.11 రాష్ట్రస్థాయిలో ఎన్.జి.సి. నిర్వర్తించే విధులు

3.6.12 సుస్థిరాభివృద్ధి

3.6.13 ఆర్థికపరమైన అంశాలు

3.6.14 మహిళలు – సుస్థిరాభివృద్ధి

3.6.15 దేశీయ జ్ఞాన వ్యవస్థలు

3.6.16 దేశీయ భషలు నశించుట

3.7.0 విద్య వనరుల అభివృద్ధి

3.7.1 మానవ వనరులు అంటే ఏమిటి?

3.7.2 మానవ వనరులు అభివృద్ధి సూచికలు

3.7.3 మానవ వనరులు అభివృద్ధికి కీలకాంశాలు

3.7.4 మానవ వనరుల అభివృద్ధిలో విద్యి పాత్ర

**పరిచయం:**

వర్ధమాన సమాజంలో అనేక రకాలుగా అసమానతలు కన్పిస్తున్నాయి. ఈ అసమానతలు పూర్వకాలం నుండి వస్తున్నాయి. మానవ సమాజం గతిశీలమైనది. అనేక రకాలైన మార్పులకు లోనై ఒడిదుడుకులు తట్టుకొని ప్రస్తుతం ఈ స్థాయిలో ఉంది. సమాజంలో అందరికి సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుంది. అనేక పథకాల ద్వారా అందరికి విద్య అనే నినాదంతో అందరికీ సార్వత్రిక విద్యను అందిస్తుంది. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపధ్యంలో తమ పిల్లల ఉపాధి ఉద్యోగావకాశాలు, భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆంగ్లమాధ్యమంపై మోజు పెంచుకుంటున్నారు. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల పారిశ్రామికీకరణం వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం మార్పులు, అనేక రకాలైన వ్యాధులకు లోనవుతున్న ప్రజలకోసం, విద్యార్థి దశ నుండి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతినబూనాలి. దీనికోసం పాఠశాల స్థాయి నుండి పర్యావరణ విద్యపై అవగాహన పెంచుకోవాలి. భారతదేశంలో ప్రపంచంలో అగ్రగామిగా తయారవ్వాలంటే సుస్థిరాభివృద్ధి జరగాలి. మన దేశీయ భాషలను పరిరక్షించుకుంటూ ఉండాలి. మాతృభాషలోనే ప్రాథమిక స్థాయిలో బోధన జరిగితే విద్యార్థులకు అవగాహన కలుగుతుంది. మానవ వనరలు అభివృద్ధికి విద్య ఒక ప్రాధానాంశం కావున నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలి.

**లక్ష్యాలు:**

ఈ యూనిట్ చదివిన తరువాత ఛాత్రోపాధ్యాయులు

1. గుణాత్మక విద్య గూర్చి తెలుసుకుంటారు.
2. సామాజిక మార్పులో విద్య పాత్ర గురించి అవగాహన కలిగి ఉంటారు.
3. ఆంగ్లమాధ్యమం చుట్టూ పెరుగుతున్న ఆదరణను చర్చిస్తారు.
4. నూతన ఆర్థిక సంస్కరణలు మన దేశంలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయి అని తెలుసుకుంటారు.
5. ప్రభుత్వ విద్య – ప్రైవేటు విద్య మధ్య గల తేడాలను గుర్తిస్తారు.
6. ప్రపంచీకరణం, విద్య, పర్యావరణం, సుస్థిరాభివృద్ధి గూర్చి ప్రాధాన్యతను తెలుసుకుంటారు.
7. మానవ వనరుల అభివృద్ధికి విద్య ఏ విధంగా కీలకంగా ఉందో చర్చిస్తారు.

## వర్ధమాన భారతదేశంలో అసమానతలు

### 3.1.1 అసమానత :

అసమానత అంటే సమాజంలో అన్ని వర్గాల వారు ఒకేజీవన ప్రమాణాలు కలిగి ఉండకపోవుట.

**స్వభావం:**

ప్రాచీన కాలం నుండి వారసత్వంగా భారతదేశంలో అసమానతలు వ్యవస్థలో ప్రజలకు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు వర్ణ వ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులుగా వర్గీకరించడంలో అసమానతలు అలాగే కుల వ్యవస్థలో దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాలు మరియు స్త్రీ, పురుషులలో అసమానతలు ఉన్నాయి.

### 3.1.2 కారణాలు:

1. వర్ణవ్యవస్థలో క్షత్రియులు ఉన్నత వర్గానికి చెంది పాలితులుగా బ్రాహ్మణులు వారికి పరిపాలనలో సహాయకులుగా ఉంటూ శూద్రులను కాపలా సేవల కోసం వినియోగిస్తూ ఉండేవారు.
2. ఈ రోజుల్లో అసంఘటిత రంగాలలో స్త్రీ, పురుషులలో మహిళలను చిన్న చూపు చూస్తూ వారికి పనికి తగ్గ వేతనం చెల్లించటం లేదు.

3. కుల వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికి దళితవాడలు ఊరికి దూరంగా నిర్మించబడుతున్నాయి చెరువులలో బావుల వద్ద నీరు పొందడానికి అసమానత ఉంది.
4. ఆర్థిక అసమానతలు దేశంలో ఉన్నాయి దేశ సంపదలో 10 శాతం వ్యక్తుల వద్ద 90 శాతం సంపద ( ధన, బంగారం, ఆస్తులు) ఉంది. మిగిలిన 90 శాతం వ్యక్తుల వద్ద 10 శాతం సంపద ఉంది.
5. 90% మంది ప్రజలు ఉత్పాదకత, సంపదను సృష్టిస్తే కేవలం 10 శాతం మంది సంపదను అనుభవిస్తున్నారు.
6. ఉద్యోగ, ఉపాది అవకాశాలు కొన్ని వర్గాల వారికి అందకుండా అసమానతలకు గురి అవుతున్నారు.
7. ఆర్థిక, ఉద్యోగ, విద్యలో అవకాశాలు అసమానతలు కన్పిస్తున్నాయి
8. పాఠశాలలో విద్యార్థులు మధ్య కూర్చునే చోటు కోసం అసమానతలు.

### 3.1.3 గుణాత్మక విద్యలో ప్రజాస్వామ్యం సమానత

గుణాత్మక విద్య లేదా నాణ్యమైన విద్య : ఒక విద్యార్థి విద్యను అభ్యసించినపుడు ఒక తరగతి పూర్తి చేసినప్పటికి ఆ తరగతికి సంబంధించిన పఠన సామర్థ్యాలను సంపూర్ణంగా సాధించగలిగినపుడు నాణ్యమైన విద్యను పొందినట్లు భావిస్తాం.

ఒక తరగతి లోని విద్యార్థులందరూ సంవత్సరం చివరిలో పై తరగతి ప్రవేశానికి కావలిసిన విద్యా ప్రమాణాలను పొందినపుడు గుణాత్మకత కనబడుతుంది.

ఒకే రకమైన నాణ్యమైన విద్య ( గుణాత్మకవిద్య) అందించడానికి ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులు,పథకాల ద్వారా అమలు చేస్తున్నది. సమాజంలో అందరికీ ఒకే రకమైన విద్యా సౌకర్యాలు కల్పించబడినపుడు అనగా పాలకులు మరియు పాలితులు పిల్లలు ఒకే పాఠశాలలో చేరి ఒక దగ్గర విద్య నేర్చుకున్నప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యయుతంగా సమానత్వం సాధించబడుతుంది.

గతంలో పాఠశాల విద్యా బోధనలో నాణ్యత ఉండడానికి ఆ గ్రామం లేదా ప్రాంతంలోని సర్పంచ్, కరణం, మున్సబ్, ఉపాధ్యాయుడు, వడ్రంగి, కుమ్మరి, చాకలి, గ్రామ సేవకుడు,పాలేరు మొదలగు వారి పిల్లలందరూ బీద, గొప్ప తారతమ్యం లేకుండా అదే పాఠశాలలో కలిసి చదువుతుండేవారు. ఉపాధ్యాయుడు అందరికి ఒకే రకమైన విద్యాప్రమాణాలు అందించేవాడు. దీని వల్ల సమాజంలో అన్ని వర్గాల వారికి విద్య అందించడంలో న్యాయం జరుగుతుండేది. నేడు ఈ విధంగా పిల్లలను పాఠశాలలో చేర్పించడం లేకపోవడం వలన విద్యలో నాణ్యత కొరవడుతుంది.

ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాధమిక పాఠశాలలు పర్యవేక్షణా లోపంతో కొట్టు మిట్టాడుతున్నాయి. ఇదే అదునుగా ఉపాధ్యాయులలో జవాబు దారీతనం లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో బోధన నానాటికి తీసికట్టుగా తయారవుతుందని వివిధ సర్వేల వలన తెలుస్తున్నది. ప్రస్తుతం ఉన్న మండల విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ తగినంతగా ఉండడం లేదు. మండల విధ్యాదికారికి జీతాలు బట్వాడా, ఉన్నతాధికారుల రివ్యూ మీటింగులుకు నోట్సు తయారు చేయడం, హాజరవ్వడం వచ్చే ఈ మెయిల్స్‌కు స్పందించడంతోనే సరిపోతుంది. దీని వలన మండల విద్యాధికారి పర్యవేక్షణకు తీరిక లేని పరిస్థితి. రెండవది 2005 సంవత్సరం నుండి మండల విద్యాధికారులు నియామకం ప్రక్రియ నిలిచిపోవుట వలన, ప్రక్కనున్న ఉన్నతస్థాయి పాఠశాలల ప్రధానోపాధ్యాయునికి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు.రాష్ట్రంలో 90శాతం పైగా పర్యవేక్షణాధికారుల పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ జరగలేదు. జిల్లాలో విద్యకు సంబంధించి ఒకే అదికారి ఒకటి కంటే ఎక్కువ పోస్టులలో పనిచేయుట అదననపు బాధ్యతలు నిర్వర్తించడం వలన పర్యవేక్షణ అనేది కొరవడుతుంది. దీని వలన ఉపాధ్యాయులకు బోధనలో శ్రద్ధ తగ్గుతుంది. దీని వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు.

### 3.1.4 గుణాత్మక విద్య :

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 45 ప్రకారం 6సం॥ నుండి 14 సం॥ బాల బాలికలందరికీ ఉచిత నిర్భంద విద్యను అందిస్తుంది . దీని కోసం భారత రాజ్యాంగంలో విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చడం జరిగింది. విద్యావిధానంలో మార్పులు చేయాలంటే రాష్ట్రానికి కూడా అధికారాలు కల్పించబడ్డాయి. విద్యాహక్కు చట్టం 2009 కూడా చేయబడినది.

ప్రభుత్వం బాల బాలికలకు విద్యను అందించడానికి నల్లబల్ల పథకం, APPEP, DPEP, SSA, RMSA వంటి వివిధ రకమైన పథకాల ద్వారా గుణాత్మకవిద్యను అందిస్తుంది.

### సార్వత్రిక విద్యా లక్ష్యాలు.

1. పాఠశాలల అందుబాటు (Access)
2. పాఠశాలలో విద్యార్థులు నమోదు (Enrollment)
3. పాఠశాలలో చేరిన విద్యార్థులు హాజరు అయ్యేటట్లు చూడడం (Retention)
4. నాణ్యమైన విద్యను అందించడం (Achievement)

**పాఠశాలల అందుబాటు:**

OBB, DPEP, APPEP, SSA, RMSA ద్వారా పాఠశాల భవనాలను నిర్మిస్తున్నారు. విద్యార్థులందరికీ ప్రాథమిక పాఠశాలలు 1 కి.మి పరిధిలోను, ప్రాథమికోన్నత పాఠశాలలు 3 కి.మి. పరిధిలోను, ఉన్నత పాఠశాలలు 5 కి.మి పరిధిలోనూ నడపబడుతూ అందరికి అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో 5 సం॥లు నిండిన విద్యార్థులను 1 వతరగతి నందు చేర్చుకోవడం జరుగుతుంది.

**విద్యార్థుల నమోదు:**

బడి ఈడు గల విద్యార్థులందరూ బడిలో నమోదు కావాలి. అందుకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం సర్వశిక్షాభియాన్ (ఎస్.ఎస్.ఎ) రాజీవ్ విద్యామిషన్ , విద్యాశాఖ ద్వారా బడిబాట, బడి పిలుస్తోంది మొదలగు కార్యక్రమాల ద్వారా పిల్లల శత శాతం నమోదుకు కృసిచేస్తున్నారు.

**హాజరు:**

బడిలో చేరిన విద్యార్థులు బడిమానకుండా డ్రాప్అవుట్ కాకుండా ప్రతిరోజూ బడికి హాజరు అయ్యేటట్లు చూడాలి. డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల కోసం ఆర్.ఎస్.టి.సి.లు / యన్.ఆర్.ఎస్.టి.సి.లు నడుపబడుతున్నాయి. దీనిలో చేరిన విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.

**నాణ్యమైన విద్య:**

బడిలో చేరిన విద్యార్థులందరు వారు చదివే తరగతికి అనుగుణంగా నిర్దేశించిన బోధనా సామర్థ్యాలను విద్యార్థి నేర్చుకుని ఉండాలి. ఆయా సామర్థ్యాల ప్రకారం ప్రభుత్వం పరీక్షపత్రాలను రూపొందించి ఫార్మేటివ్ పరీక్షలు మరియు సమ్మేటివ్ పరీక్షలు పాఠశాల క్యాలెండరు ప్రకారం నిర్వహిస్తున్నాయి. ఈ పరీక్షా విధానము నిరంతర సమగ్ర మూల్యాంకనం ( సి.సి.ఇ) ద్వారా జజరుగుతున్నది. విద్యార్థులకు గ్రేడ్‌ను ఇస్తున్నది. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

## 3.1.5 గుణ్మాతక విద్య ప్రజాస్వామీకీకరణం

విద్యాబోధనలో గుణాత్మకతను సాధించడానికి ఉపాధ్యాయులకు ప్రతి సం॥ శిక్షణా కార్యక్రమాలు, వెనుకబడిన విద్యార్థులకు సంసిద్ధతా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. సర్వశిక్షా అభియాన్ / రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ నిరంతరం విద్యార్థుల స్థాయిని మదింపు చేసి నూతన విదానాలతో విద్యార్థులకు బోధనను అందజేస్తున్నాయి. దీని కోసం కృత్యాధార బోధన, ఆనందలహరి ,పిల్లల భాషాభివృద్ధి కార్యక్రమం (సి.ఎల్.ఐ.పి, పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమం ( క్లాప్స్), అభ్యసనాభివృద్ధి కార్యక్రమం ( ఎల్.యి.పి), సమగ్ర మూల్యాంకనం

(సి.సి.ఇ), బాలసాహిత్యం, తరగతి గ్రంధాలయం వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్య నందించడానికి కృషిచేస్తున్నది.

రాజ్యాంగం ప్రకారం 6 – 14 సం॥ పిల్లలందరకు ఉచిత నిర్బంధ ప్రాధమిక విద్యను అందించడం ద్వారా సమాజంలో బీద, ధనిక వర్గాలు తేడా లేకుండా అందరికి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తూ విద్యాహక్కు చట్టం 2009 ను పాఠశాలలో అమలుచేస్తున్నది.

**భావిజీవితానికి ఆయారు చేయడం**

విద్య జీవనోపాధికి తోడ్పడాలి. విద్యలేని వాడు ప్రస్తుతం పరిస్థితులలో సుఖంగా జీవించడం కష్టం. పూర్వం కులవృత్తులపై ఆధారపడి జీవించడం వలన ప్రత్యేక శిక్షణ అవసరం ఉండేది కాదు. ప్రస్తుతం ఏ రంగంలోనైనా , ఏవృత్తిలోనైనా ప్రత్యేక శిక్షణ లేకుండా ప్రజాస్వామ్యయితంగా జీవించడానికి లేదు. వ్యక్తి వైవాహిక జీవితం గడపడానికి ఇతర వ్యక్తులతో సక్రమంగా ప్రవర్తింబడడానికి తగిన విధంగా తన శక్తి సామర్ధ్యాల మేరకు సమాజ అభివృద్ధికి తోడ్పడడానికి పౌరుడిగా బాధ్యతలు నిర్వహించడానికి విద్య అవసరం ఉంది.

**జాతీయ సమైక్యత సాధించడం:**

ప్రాంతీయ భావన కులం, వర్గం, బాష మొదలైన అంశములు సమైక్యతను దెబ్బతీస్తున్నాయి. ఈ విధమైన విభిన్న రకాల శక్తుల నుంచి రక్షణ పొందాలంటే వ్యక్తులలో భావోద్రేక సమతుల్యత లోపించకుండా చూడవలసిన బాధ్యత వీరులందరిలో ఉండాలి. అందుచే పౌరులందరికి జాతీయ సమైక్యత పొంపొందించడానికి కావలిసిన శక్తిని విద్య అందిస్తుంది.

## 3.1.6 జాతీయ విద్యావిధానం 1986

విద్య ప్రజలందరిని ఏకం చేసే సాదనంగా ఉండాలి. మత మౌఢ్యాన్ని , మూఢ నమ్మకాలను, హింసను నిర్మూలించడంలో తోడ్పడాలి.

1986 జాతీయ విద్యావిధానం “సమాన విద్యా ప్రణాళిక”లో పేర్కొన్న విద్యలో అనుసంధానం చేయవలసిన 10 అంశాలు

1. భారతతీయ సాంస్కృతిక విలువలు
2. సమానత్వం ప్రజాస్వామ్యం లౌకికవాదం
3. దేశీయ సమైక్యత, అంతర్జాతీయ అవగాహన
4. రాజ్యంగ బాధ్యతలు
5. శాస్త్రీయ దృక్పదం పెంచే విలువలు
6. సామాజిక అవరోధాలను తొలగించే విలువలు

7. పర్యావరణం పరిరక్షణ
8. చిన్నకుటుంబం భావన
9. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర తెలుసుకోవడం
10. వ్యక్తి వికాసాన్ని పెంపొందించడం.

### 3.2.1 మారుతున్న సామాజిక నిర్మాణాలు:

**విద్య కులం, వర్గం మరియు సామాజిక బహిష్కారం / వెలి, సామాజిక మార్పు:**

మార్పు ప్రకృతి సహజమైన ప్రక్రియ. మనిషిలో మార్పు చెందగల స్వభావం ఉందనేది పరిణామ సిద్ధాంతం స్పష్టం చేస్తోంది. ఆ విధంగానే మనిషి సృష్టించుకున్న సమాజము ఆయా కాల పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చెందుతూ కొత్త సామాజిక నిర్మాణాలుగా వృద్ధి చెందుతున్నాయి. గత శతాబ్ధి కాలంలో వేగం పుంజుకుంటున్నాయి. శాస్త్ర , సాంకేతిక సమాచార రవాణా, ఆర్థిక,పారిశ్రామిక, రాజకీయ, సామాజిక, విద్యా రంగంలో వస్తున్న మార్పులు నూతన సామాజిక నిర్మాణానికి పునాదులు వేస్తున్నాయి.

1991 నూతన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ వలన సామాజిక నిర్మాణాలు సమాజంలో నిర్మితం అవుతున్నాయి. ప్రపంచీకరణం వలన ప్రజల మధ్య దూరం తగ్గి ప్రపంచమే ఒక కుగ్రామంగా తయారైనట్లు ఉన్నది. ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా ఉపాది అవకాశాలు పెరగడం వలన కొనుగోలు శక్తి పెరిగినది.

ఉదా: సామాన్యులు మద్య తరగతి వారు కూడా యాపిల్ వంటి ఐఫోన్‌లు, స్మార్ట్ ఫోన్‌లు వినియోగిస్తున్నారు. అందరికి అందుబాటులో ఉన్నాయి స్మార్ట్ టీవీలు, ఖరీదైనవి వాడుతున్నారు. విలాసవంతమైన భవనాలను నిర్మించుకుంటున్నారు. పట్టణాలకు ఉద్యోగకావకాశాల కోసం వలసలు పెరిగినాయి. తలసరి ఆదాయం పెరుగుతున్నది. ప్రసార మాధ్యమాలు ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఏం జరుగుతున్నదో క్షణాల్లో మనకు సమాచారం వస్తుంది. క్రీడా రంగంలో ప్రభుత్వంతో పాటు ప్రవేట్ రంగం ప్రవేశం చేసి క్రీడలను మీడియా ద్వారా ప్రసారచేస్తూ వాటి ప్రసార హక్కులను కొనుగోలు చేస్తున్నాయి. కబడ్డీ , ఫుట్‌బాల్ వంటి క్రీడలను, క్రికెట్ ఐ.పి.ఎల్ మ్యాచ్‌లను ఫ్రాంచైజ్‌లు ద్వారా ఆటలు ఆడిస్తున్నారు.

ఇవన్నీ మనం అభివృద్ధిగా పేర్కొన్నప్పటికి విద్య , కులం మరియు వర్ణం యొక్క పాత్ర ఎక్కువగా కన్పిస్తుంది.

### 3.2.2 సామాజిక మార్పుల్లో విద్య పాత్ర

సామాజిక మార్పులో విద్య కీలక పాత్ర వహిస్తుంది. దీన్ని గురించి తెలుసుకునే ముందు సామాజిక మార్పు అంటే ఏమిటి? సామాజిక మార్పునకు దోహదం చేసే కారకాలు ఏవి. భారతదేశంలో సామాజిక మార్పు ఎలా జరిగిందో తెలుసుకుందాం.

### సామాజిక మార్పు – అర్థం

సమాజం అంటే వ్యక్తుల సమూహాలూ కొన్ని సామాన్య ఉద్దేశాలూ విలువలూ నిర్దిష్టమైన సంబంధాలతో ఒక చోట పాలనా యంత్రాంగం,న్యాయ వ్యవస్థ,ఆర్థిక వ్యవస్థ, జనమాధ్యమాలు, పాఠశాల, దేవాలయం సంస్కృతి ఇవన్నీ సమాజంలో భాగాలే.

సామాజిక మార్పు అంటే సాంఘిక ప్రక్రియల్లో సమాజ రీతుల్లో సమాజ ఆకృతుల్లో జరిగే మార్పు అని అర్థం. సామాజిక మార్పు సామాజిక శాస్త్రవేత్తలు ఇచ్చిన కొన్ని నిర్వచనాలు తెలుసుకుందాం అవి.

1. "సామాజిక సంస్థలూ వాటి నిర్మాణం , కార్యకలాపాల్లో చోటుచేసుకునే మార్పునూ సామాజిక మార్పు" అంటారు. **– డేవిస్**
2. సమాజిక ప్రకియల్లో ,సమాజ రీతుల్లో సమాజ సంస్థలూ వాటి మధ్య చర్య ప్రతిచర్యల్లో చోటు చేసుకున్న మార్పులను సామాజిక మార్పు అంటారు. **– జోన్స్**
3. భౌగోళిక పరిస్థితుల వల్ల గానీ, ప్రజాసముదాయంలో కనుక్కోబడి లేదా వేరే ప్రాంతం నుంచి వ్యాపించిన భావజాలాల వల్ల గానీ జీవన పద్ధతుల్లో మార్పులు చోటు చేసుకోవడమే సామాజిక మార్పు అంటారు". **– గిల్లెన్ & గిల్లెన్**
4. "సామాజిక సంబంధాల్లో వచ్చే తేడాలే సామాజిక పరివర్తన" **–మాక్ ఐవర్ & పేజ్**

పై నిర్వచనాల ప్రకారం సమాజ నిర్మితుల్లో విధానాల్లో , జానపద రీతుల్లో, ప్రవర్తనల్లో, ఆచార వ్యవహారాల్లో జీవన విధానాల్లో, మార్పులు గానీ లేదా కొత్తవి జతగూడడం గానీ జరిగితే దాన్ని సామాజిక మార్పు అంటారు. అని తెలుస్తోంది.

### 3.2.3 సామాజిక మార్పు లక్షణాలు

**సామాజిక మార్పులో కింద తెలిపిన లక్షణాలు ఉంటాయి. అవి.**

1. సామాజిక మార్పు అనివార్యమైనది.
2. సామాజిక మార్పు వేగంగా జరగవచ్చును. లేదా నెమ్మదిగా జరుగవచ్చు కొన్ని మార్పులు మనకు తెలియకుండానే జరుగుతుండవచ్చు.

3. సామాజిక మార్పు సంక్లిష్టమైనది. ఒక అంశం మార్పు ఇంకొక అంశంలో మార్పునకు దారితీయవచ్చు.

4. సామాజిక ప్రక్రియలను సరిగ్గా అర్థం చేసుకుంటే భవిష్యత్తులో జరిగే సామాజిక మార్పును అంచనా వేయవచ్చు.

5. సామాజిక మార్పు ఆచార వ్యవహారాలూ, జీవన విధానాలూ, తిరిగి అనుకరణలోనికి రావడం తరువాతి కాలంలో మళ్ళీ కొత్త వాటిని అనుసరించడం

## 3.2.4 భారతీయ సమాజంలో మార్పుకు కారణాలు

1. పాశ్చాత్యీకరణ (Westernization)
2. పట్టణీకరణం (Urbanisation)
3. ఆధునీకరణం (Modernisation)
4. పారిశ్రామీకీకరణం (Industrialization)

## విద్య వల్ల సమాజంలో జరుగుమార్పులు

## 3.2.5 మారుతున్న సామాజిక నిర్మాణాలు

**కుల వ్యవస్థ:**

సామాజిక నిర్మాణాలలో కులం పాత్ర చాలా ఎక్కువ. పూర్వ కాంలో కులవ్యవస్థ అనేది గ్రామీణ జీవనానికి దర్పణం లాగా ఉండేది. గ్రామీణ వ్యవస్థకు వెన్నుముక అని చెప్పుకోవచ్చు. కుల వృత్తులతో ప్రజలు జీవనం ఒకరితో ఒకరు అన్యోన్యంగా ఉంటూ వస్తుమార్పిడి పద్ధతి ద్వారా వారికి కావలిసిన కుండలు, బుట్టలు, వ్యవసాయ పనిముట్లు, బట్టలు, తిండి గింజలు సమకూర్చుకునేవారు. రాజులు / గ్రామ పెద్దలు, ప్రజలు సమిష్టిగాపండుగలు, ఉత్సవాలు జరుపుకునేవారు. పురోహిత్యం, వర్తకం, వ్యవసాయం, నేత, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి దళితులు మొదలగు కులాలు ఒకరిపై ఒకరు ఆధారపడి జీవనం సాగిస్తూ ఉండేవారు. వేదకాలం నాటి వర్ణవ్యవస్థ నేడు కుల వ్యవస్థగా మారిపోయింది.

మన దేశంలో 16 వ శతాబ్దం నుండి యురోపియన్లు వర్తకంనకు వచ్చి వలస రాజ్యాంగాలను స్థాపించిన తరువాత ఆంగ్లేయుల పాలనలోకి మన దేశం వచ్చిన తరువాత ఎంతో ఉన్నతంగా ఉండే గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నం కాబడినది. మనదేశం నుండి ముడి సరుకులను తమ దేశంకు ఓడలలో తీసుకువెళ్ళి వాటిని వస్తువులుగా / వస్త్రాలుగా మిల్లులో తయారు చేసి తిరిగి మన దేశంకు తెచ్చి చౌకగా అమ్ముట వలన గ్రామీణ కుల వృత్తులు, కుటీర పరిశ్రమలు అంతరించిపోయాయి.

గ్రామంలో ఉండే ప్రజలు కులవృత్తుల మాని ఉద్యోగాలు వెతుక్కుంటూ వలసలు వెళ్ళిపోవడం జరిగింది. స్వాతంత్రానాంతరం మన ప్రభుత్వం రాజ్యాంగంలో కుల వ్యవస్థను బట్టి రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగావకాశాలు కల్పించింది. దీనిలో దళిత, నిమ్నజాతుల, గిరిజనులు వెనుకబడిన తరగతులుగా గుర్తించి కుల వ్యవస్థలకే అవకాశం ఏర్పడింది.

భారతదేశంలో దాదాపు 3000 ఉపకులాలున్నాయి. ప్రస్తుతం కులసమీకరణాలు రాజకీయ లబ్ధి కోసం రాజకీయ పార్టీల విచ్చలవిడిగా వాడుకుంటూ ఓటు బ్యాంకులుగా రూపొందిస్తున్నాయి. దీని వల్ల కులాల మధ్య చిచ్చు రేగి కుల వ్యతిరేక దాడులు కొన్ని ప్రాంతాలలో జరుగుతున్నాయి.

ప్రభుత్వపరంగా అన్ని విద్యాసంస్థలలో అందరికి విద్యావకాశాలు కల్పించబడుతున్నాయి. దళిత గిరిజనులు కోసం ప్రత్యేక పాఠశాలలు, రెసిడెన్సియల్ విద్యాసంస్థలు నడుపబడుచున్నాయి.

**జాతి/ వర్ణం:**

భారతదేశం ఆర్యులు, మంగోళులు దండయాత్ర ఫలితంగా అనాదిగా ఉన్న భారతీయ సంతతిని ద్రావిడులని వారి దేహఛాయ చామనఛాయ లేదా నలుపుగా ఉంటుంది. వారి యొక్క నివాస ప్రాంతం దక్షిణాధి రాష్ట్రాలుగా పేర్కొంటారు. ఆర్యులు లేదా పూజ్యులుగా పిలువబడే వారు ఉత్తరాదిన ఉంటున్నారు. వీరి దేహ ఛాయ ద్రావిడులకు భిన్నంగా గోధుమ రంగు లేదా తెల్లగా ఉంటుంది. శాస్త్ర విజ్ఞానం ప్రకారం దక్షిణాధి రాష్ట్రాల్లో నివశించేవారు. భూమధ్య రేఖకు దగ్గరగా ఉండడం మెలనిన్ వలన సూర్యరశ్మి, వేడిమికి వారి శరీరం నల్లగా ఏర్పడుతుంది.

### 3.2.6 సామాజిక బహిష్కారం / వెలి:

భారతదేశంలో భాష,కుల మత, లింగ వర్ణములు అంతస్థులు సమాజీకరణలో ఎంతో ప్రభావాన్ని చూపుతున్నాయి. సామాజిక వ్యవస్థలు పైకి అన్ని సవ్యంగా అందరూ ఏకమై ఉన్నట్లు కన్పిస్తున్నప్పటికీ అంతర్గతంగా అంతర్లీనంగా వ్యవస్థలు సామాజిక బహిష్కృతకు గురికాబడుతున్నాయి. వారికి విద్యను అందించడంలో కూడా వెలికి గురికాబడుతున్నారు.

ఉదా : గ్రామాలలో ఊరికి దూరంగా హరిజన / దళిత వాడలు కన్పిస్తుంటాయి. వీరికి గ్రామములో అడుగుపెట్టడానికి నిషేదం కొన్నిప్రాంతాలలో ఉంటుంది. వీరికి దేవాలయ ప్రవేశాలపై కూడా కొన్ని ప్రాంతాలలో ఆంక్షలు ఉన్నాయి. కొన్ని కులాల వారు కొన్ని పనులను మాత్రమే చేయవలసినదిగా సామాజిక కట్టుబాట్లు విధిస్తున్నారు.

సామాజిక బహిష్కారం ఎక్కువ ఆర్థిక అసమానతలు ద్వారా కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా పేదరికం వలన ఇంకనూ అనేకమంది విద్యాబుద్ధులను నేర్చుకోలేకపోతున్నారు. వీరికి ఆర్థిక స్థోమత లేకపోవుట వలన కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్నేషనల్ స్కూల్స్ నందు ప్రవేశం

పొందలేకపోతున్నారు. సమాజంలో అందరికి ఒకే విధమైన విద్యా సౌకర్యాలు ( కామన్ స్కూల్ సిస్టమ్) కల్పించకపోవుట కొంత వెలికి గురికావలివస్తుంది. పాలితులు, పాలకుల మధ్య కూడా సామాజిక బహిష్కారం జరుగుతున్నది. నేడు ఉన్నత వర్గాల వారు వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. విద్య కోసం ఖరిదైన పాఠశాలలో ఫీజులుచెల్లించి తమ పిల్లలను చదివిస్తున్నారు. క్రిందిస్థాయి వారికి తగిన స్థోమతలేక నాణ్యమైన విద్య లభ్యమగుట లేదు.

## 3.3.0 విద్యలో అధికారం, భావజాలం మరియు ప్రతిభ

### 3.3.1 విభిన్న పాఠశాల వ్యవస్థ.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మరియు ప్రైవేటు రంగంలో వివిధ రకాలైన పాఠశాలలు నడుపబడుతున్నాయి. వాటి పనితీరు తెన్నులు.

**1. ప్రభుత్వ పాఠశాలలు:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యంలో మండల పరిషత్,జిల్లాపరిషత్,మున్సిపాలిటీ పాఠశాలలు నడుపబడుతున్నాయి. వాటిని నిర్వహించడానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. జిల్లా విద్యాశాఖాధికారి, ఉపవిద్యాశాఖాధికార్లు, మండల విద్యాశాఖాధుకారులు పర్యవేక్షణ చేస్తుంటారు.

ఈ పాఠశాల ఉపాధ్యాయలకు కనీసం 10 రోజులు తక్కువ కాకుండా ప్రతి సం॥ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనిలో విద్యార్థులు విద్యాశాఖచే నిర్వహించబడిన పరీక్షలకు హాజరవుతారు.ప్రతి సంవత్సరాంతమున విద్యార్థులను పై తరగతికి ప్రమోట్ చేస్తారు.

**2. గిరిజనాభివృద్ధి సంస్థ పాఠశాలలు:**

రాష్ట్రములో వివిధ ఐ.టి.డి.ఎల ఆధ్వర్యంలో, ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత ఆశ్రమపాఠశాలలు నడుపబడుతున్నాయి. ఇవి గిరిజన, సబ్‌ప్లాన్ ఏరియాలో ఉన్నాయి. ఈ పాఠశాలలలకు అయ్యే వ్యయం గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వీటిని ఐ.టి.డి.ఎల ప్రాజెక్ట్ అధికారి, గిరిజన సంక్షేమాధికారి, జిల్లావిద్యాధికారి, ఉపవిద్యాధికారుల, మండల విద్యాధికారి పర్యవేక్షణ చేస్తుంటారు.

**3. గురుకుల ( రెసిడెన్షియల్) పాఠశాలలు:**

గురుకుల పాఠశాలలు మూడు యాజమాన్యములు క్రింద పనిచేస్తున్నాయి.

1. ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు
2. ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలలు
3. ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు

వీటి నిర్వహణ వ్యయం ప్రభుత్వం భరిస్తుంది. ఈ పాఠశాలలో ప్రవేశపరీక్ష ద్వారా 5వ తరగతిలో ప్రవేశాలు జరిపి 10 వ తరగతి వరకు ఉచిత విద్య నందిస్తాయి. వీటిని ఆయా సొసైటీలు నిర్వహిస్తున్నాయి.

**4. మోడల్ స్కూల్సు:**

వీటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆంగ్లమాధ్యములో ప్రారంభించి 6 నుంచి 10+2 విద్య అనగా 6నుంచి 12 తరగతుల వరకు అందిస్తూంది. దీనిలో ప్రవేశ పరీక్షను నిర్వహించి 6వతరగతిలో విద్యార్థులను చేర్చుకుంటారు. వీటి నిర్వహణ బాధ్యత ప్రభుత్వం చూస్తుంది.

**5. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కె.జి.బి.వి.లు):**

ఈ పాఠశాలలు బడి మానివేసిన విద్యార్థినులు కోసం ప్రారంభించారు. వీటిని బాలికల అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న మండలములో నిర్వహించబడుతున్నవి. వీటిలో కొన్ని సర్వశిక్షాఅభియాన్, కొన్ని గిరిజన గురుకుల సొసైటిలు మరికొన్ని గురుకుల సొసైటిల ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఈ పాఠశాలలు రెసిడెన్సియల్ విధానంలో 6 నుంచి 10 వతరగతి వరకు నడుపబడుతున్నాయి.

**6. కేంద్రీయ విద్యాలయాలు ( కె.వి.):**

ఇవి కేంద్రప్రభుత్వ పర్యవేక్షణలో ఆంగ్ల మాధ్యంలో నడుపబడుతున్నాయి. వీటిని నిర్వహణ వ్యయం కేంద్రప్రభుత్వం భరిస్తుంది.

**7. నవోదయా విద్యాలయములు:**

ఇవి జిల్లాకొకటి చొప్పున కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 6 నుంచి 12 వరకు (6+10, +2) తరగతులకు రెసిడెన్సియల్ పద్ధతిలో నడుపబడుతున్నాయి. 6వ తరగతిలో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. అందరికి ఉచిత విద్యనందిస్తారు.

**8. సైనిక పాఠశాలలు:**

ఇవి కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ ఆధ్వర్యంలో నడుపబడుతున్నాయి. ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు జరుపుతారు. దీనిలో 6 నుండి 12 (6 నుండి 10, మరియు +2) తరగతులున్నాయి.

**9. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు**

ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగా ప్రాథమిక / ప్రాధమికోన్నత / ఉన్నత పాఠశాలలు నడుపబడుతున్నాయి.

వీటిలో ఉపాధ్యాయులకు జీతాలు ప్రభుత్వము చెల్లిస్తుంది. భవనాలు వసతి ఆయా మేనేజ్‌మెంట్‌లు సమకూరుస్తాయి. ప్రభుత్వ పాఠశాలల నియమాలు వీటికి వర్తిస్తాయి. వీటికి ప్రభుత్వం

సహాయం (టీచింగ్, నాన్‌టీచింగ్ జీతాలు) చేయడం వలన వీటిని ద్రవ్య సహాయ పాఠశాలలు అంటారు. కొన్ని మిషనరీ సంస్థలు ఈ విధమైన పాఠశాలలు నడుపుతున్నాయి.

**10. వేద పాఠశాలలు:**

వేద పాఠశాలల దేవాలయాలు, దార్మిక సంస్థలు నడుపబడుతున్నాయి. దీనికి కావలసిన నిధులను ఆయా సంస్థలు భరిస్తున్నాయి. వీటికి పరీక్షల నిర్వహణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసారు వీటి ద్వారా ప్రమాణ పత్రములు విద్యార్ధులకు అందజేస్తారు.

**11. ప్రైవేటు పాఠశాలలు**

ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు సొసైటీలు తమ సొంత, లీజు అద్దె భవనములలలో ప్రభుత్వ అనుమతితో పాఠశాలలు నడుపుతున్నాయి. ప్రాధమిక పాఠశాలలలకు జిల్లా విద్యాశాదికారి, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ప్రాంతీయ విద్యా సంచాలకులు గుర్తింపు మంజూరు చేస్తారు. వీటికయ్యే వ్యయాన్ని విద్యార్దుల నుండి డొనేషన్లు, ఫీజులు రూపంలో వసూలు చేస్తారు. ఉపాధ్యాయుల నియామకం ఆయా సంస్థలు జరుపుతాయి.

డిజిటల్ పాఠశాలలు, ఇ – స్కూల్స్, కాన్సెప్ట్ స్కూల్స్, టెక్నోస్కూల్స్,ఇంటర్‌నేషనల్ స్కూల్స్‌గా నడుపుతున్నారు.

ప్రస్తుతం ప్రైవేటీకరణ నేపద్యంలో తల్లిదండ్రులు యొక్క భావ జాలం మారుతున్నది. తమ పిల్లలను నాణ్యమైన విద్యకోసం, ఆంగ్ల మాధ్యములో జాయిన్ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిషత్తు ను దృష్టిలో ఉంచుకొని అధిక ఫీజులు చెల్లించి కూడా ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు.

ఈ రోజు సామాన్య వ్యక్తి కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్య ప్రమాణాలు తగినంత లేవని నాణ్యత గల పాఠశాలలో చేర్పించడానికి ఉత్సాహం చూపుతున్నారు.

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచి, తల్లిదండ్రులకు భరోసా కల్పించాలి. అపుడు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పిస్తారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు రాజకీయ నాయకులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేటట్లుగా చేయాలి.

6 – 14 సం॥ వయస్సు గల బాల బాలికలందరికి ఉచిత నిర్భంద విద్యను అందరికి

అందించాలి. దీనికోసం ప్రభుత్వం అనేక కమీషన్‌లు , సిపార్సులు మేరకు అందరికీ విద్య అనే నినాదంతో విద్యా వ్యాప్తికి కృషి జరుపుతుంది.

### 1986 జాతీయ విద్యావిధానంలో ముఖ్యాంశములు మేరకు విద్య.

- విద్య వర్తమానానికి, భవిషత్తుకు ఒక పెట్టుబడి వంటిది.
- ప్రతి విద్యార్థిస్థాయికి కనీస అభ్యసన స్థాయిలు నిర్ణయించాలి.
- కుల , మత, వర్గ, రాష్ట్ర, జాతి వివక్షతలు లేకుండా అందరికి సమానంగా విద్య అందించాలి.
- విద్యా వ్యాప్తిలో రాజకీయ నాయకులు , విద్యావంతులు , సమాజము తల్లిదండ్రులుకు అవకాశం కల్పించాలి.
- ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే బోధించాలి.
- ప్రాథమిక విద్యను నిర్బందం చేస్తూ నాణ్యతను పెంచాలి.
- విద్యలో నాణ్యత ప్రమాణాలతో కూడిన పాఠ్యపుస్తకాలు తయారు చేయాలి.

### 3.3.2 ఆవాస ప్రాంత పాఠశాల

బాలల నిర్బంద విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఒక ఆవాస ప్రాంతం లేదా నివాసప్రాంతంనకు 1 కి.మీ. దూరంలో ప్రాధమిక పాఠశాలలు 3 కి,మి పరిధిలో ప్రాధమికోన్నత పాఠశాలలు 5.కి.మి పరిధిలో ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

- ఈ ఆవాస ప్రాంత పాఠశాలలో బడి ఈడు గల పిల్లలందరికి ప్రవేశము కల్పించాలి.
- ఆవాస ప్రాంత పాఠశాల నందు జాతి,కుల మత, వర్ణ , భాషాపరమైన భేదాలు లేకుండా సమానతతో చేర్చుకోవాలి.
- ఈ పాఠశాల నందు విద్యా హామీ పథకం అమలు పరచడం
- పిల్లలందరికి గుణాత్మక విద్యను అందించాలి.
- పిల్లలందరూ ప్రతిరోజు పాఠశాలకు విధిగా హాజరు అయ్యేటట్లు చూడాలి.
- బలహీన వర్గాల పిల్లల వివక్షకు గురికాకూడదు.
- పాఠశాల యాజమాన్య సంఘము ఏర్పాటు చేయాలి. నెలకొకసారి సమావేశమవ్వాలి.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, వార్షిక ప్రణాళికను తయారు చేయాలి.

ఆవాస ప్రాంత పాఠశాల ద్వారా ధనిక , పేద,వివక్ష లేకుండా పిల్లలందరికి ఒకే రకైన విద్యను అందిస్తున్నారు. దీని వలన ఆయా సమీప సమాజములో విద్యార్థి వాళ్ళ కష్ట సుఖాలతో పాలు పంచుకోవడానికి అవకాశం కలుగుతుంది.

గతంలో ప్రభుత్వపాఠశాలలో 90శాతం విద్యార్థులు చదివేవారు.దీని వల్ల విద్యా ప్రమాణాలు తగిన స్థాయిలో ఉండేవి. ఈ వ్యవస్థ క్షీణించడం వల్ల సామాన్య మానవునికి విద్య భారంగా మారింది. మొదటి తరం విద్యార్థులకు గుణాత్మక విద్య అందని ద్రాక్ష అయింది.

## 3.3.3 ఆంగ్ల మాధ్యమము చుట్టూ పెరుగుతున్న చర్చలు / వాదాలు

ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో 1వ తరగతిలో పాఠశాల ప్రారంభములో జాయిన్ అయ్యే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరము తగ్గుతున్నట్లుగా గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ విధంగా ప్రతి సంవత్సరం నమోదు ప్రక్రియ తగ్గిపోతున్నందున చాలా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 30 లోపు తగ్గిపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 నుండి 5 తరగతుల వరకు రోలు 10 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలు సుమారు 2000 వరకు ఉన్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి లేనందున మూసివేత లేదా రేషనైజేషన్ చేయవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఇటువంటి పరిస్థితులు ప్రభుత్వ పాఠశాలలో ఎందుకు  ఎదురు అవుతున్నాయి. దీనికి సమాధానంగా చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు చెప్పే జవాబు ఏమిటి అంటే? తలిలదండ్రులు తమ పిల్లలను ఆంగ్ల విద్యపై పెరుగుతున్న  మోజు దృష్ట్యా తెలుగు మీడియంలో గల ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడం ఇష్టంలేదని తెలుస్తుంది. ఆర్థిక స్థోమత గల తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాల నందు కాకుండా ఆంగ్ల విద్య గల ప్రవేటు పాఠశాల నందు నమోదు చేస్తున్నారు.

అందువలన ప్రభుత్వ పాఠశాలలు కొత్తగా చేరువారు లేక మూత పడేస్థితి దాదాపు దాపురిస్తుంది. దీని కోసం ప్రభుత్వం నివారణచర్యలు ప్రారంభించింది.

ఆంగ్ల మాద్యమం పాఠశాలలో ప్రవేశపెట్టడానికి గల అవకాశాలపై చర్చించడానికి చర్చలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాద్యమము బోధనపై జిల్లా స్థాయి సమావేశములు. అన్ని జిల్లాల్లో నిర్వహించబడ్డాయి. దీనికి  అధికార్లు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలనేతలు ప్రజాప్రతినిధులు, రాజకీయ వేత్తలు,విద్యావేత్తలు,సామాజికవేత్తలు యన్.జి.వో లు మరియు తల్లిదండ్రులు హాజరైనారు. వీరి అభిప్రాయములుసేకరించడం జరిగింది.

రాష్ట్ర స్థాయిలో 03-10-2015 దిన జిల్లా పరిషత్ సమావేశ మందిరము గుంటూరు నందు ఆంగ్లమాధ్యమము ప్రభుత్వ పాఠశాలల యందు అమలు పై చర్చలు జరిగాయి. ఈ సమావేశం రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు అధ్యక్షతన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశమునకు స్పీకరుగారు, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికార్లు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యావేత్తలు, సామాజికవేత్తలు, ఎన్.జి.ఓ లు, తల్లిదండ్రులు మొదలగు వారు హాజరై వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు.

### 3.3.4 ఈ సమావేశము నందు వక్తల అభిప్రాయములు

- 87 శాతం మంది వక్తలు ఆంగ్ల మాద్యమం 6 వతరగతి నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టాలని అభిప్రాయబడ్డారు.
- 3 శాతం మంది వ్యక్తులు ఆంగ్ల మాద్యమము 1 వతరగతి నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ పెట్టాలని అభిప్రాయపడినారు.

### 3.3.5 అదనపు సూచనలు

1. ప్రాధమిక స్ధాయిలో మాతృభాషలో భోధనామాధ్యమంగా ఉండాలి.
2. ఆంగ్ల బాషను 1వ తరగతి నుండి ఒక సబ్జెక్ట్‌గా బోధించాలి.
3. ఆంగ్ల భాషను బోధించడానికి ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుడు ఉండాలి.
4. ఆంగ్లం బోధించు ఉపాధ్యాయులకు తరచూ శిక్షణ ఇవ్వాలి.
5. ఆంగ్ల మాధ్యమము 6వ తరగతి నుండి ప్రవేశపెట్టాలి.
6. ఆంగ్ల మాధ్యమము తెలుగు మాధ్యమము రెండూ కూడా 6వ తరగతి నుండి ప్రవేశపెట్టాలి.
7. ఆంగ్ల భాష నేర్చుకోవడం వలన మంచి ఉద్యోగం లేదా వ్యాపార అవకాశాలు ఉంటాయి.
8. ఆంగ్ల భాష ప్రావీణ్యం పొందిన భారతీయులు ప్రపంచంలో అనేక దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

9. ఆంగ్ల మాధ్యమములు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండాలి.

10. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్లభాష నేర్చుకోవడం ఎంతో ఆవశ్యకం.

### 3.3.6 తల్లిదండ్రుల అభిప్రాయం

1. ఆంగ్ల మాధ్యమంలో చదివిన వారికి ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.
2. సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు ఆంగ్ల మాధ్యమము అవసరం.
3. మాతృభాషలో తగినంత రిఫరెన్స్ పుస్తకాలు అందుబాటులో ఉండలేదు.

### బోధన బాషగా మాతృభాష

తల్లి ఒడి నుండి నేర్చుకునేది...అమ్మ భాష, అదే మాతృభాష అది ఏ భాషైనా కావచ్చు ఉదా : తెలుగు, హిందీ,తమిళం, మరాఠీ, మొదలైనవి ఇది ప్రాంతాన్ని బట్టి మారుతుంది.

పాపాయి / పిల్లవాడు బుడిబుడి నడకలతో అమ్మ, నాన్న, అక్క, తాత, ఇరుగు పొరుగు మొదదలగు వారితో మాట్లాడుతూ నేర్చుకునేది మాతృభాష.

మాతృభాషలో ఇంటి వద్ద 5 సం॥లు మాట్లాడి పాఠశాలలో చేరిన తరువాత అక్కడ బోధన వేరు భాషలో ఉంటే విద్యార్థికి అంతా గందరగోళంగా అనిపిస్తుంది, ఇటువంటి పరిస్థితులో విద్యార్థికి బోధన మాతృభాష కాకుండా వేరే భాష లేదా ఆంగ్ల మాధ్యమము అవసరమా?

- కావున మాతృభాషలో బోధన అనేది ప్రాథమిక స్థాయిలో జరగాలి అని తత్వవేత్తలు, విద్యావేత్తలు, మనోవైజ్ఞాన వేత్తలు వక్కాణిస్తున్నారు.
- గాంధీజి గారు కూడా మాతృ భాషలో ప్రాధమిక స్థాయిలో బోధన జరగాలి. పిల్లలకు అవగాహన సామర్థ్యం మాతృభాషలో ఉండి ఏదైనా నేర్చుకోవడానికి కుతూహలం చూపిస్తారు.
- రాజ్యాంగంలో ఆర్టికల్ 350 ప్రకారం పిల్లలకు ప్రాధమిక స్థాయిలో వారి మాతృభాషలో విద్యా బోధన జరగాలి అని చెబుతుంది.
- మాతృభాషలో బోధనకు ప్రాధాన్యత వల్ల సంస్కృతి నాగరికత సాంప్రదాయాలు , విషయ పరిజ్ఞానం అలవడతాయి.
- ఎన్.పి.ఇ. 1986, ఎన్.సి.ఎఫ్ 2005 ప్రాధమిక దశ అనగా 1 నుండి 5 తరగతులు వరకు బోధన మాతృభాషలో జరగాలి. అని చెబుతున్నాయి.

- విద్యాహుక్కుచట్టం 2009లో ఆర్టికల్ 29(ఎఫ్) ప్రకారం బోధన మాతృభాషలోనే ఉండాలి.

పై అంశాలు దృష్టిలో ఉంచుకుని ప్రాధమిక స్థాయిలో తప్పనిసరిగా మాతృభాష బోధన అమలు చేయాలి. ఆర్థిక సంస్కరణలు , ప్రపంచీకరణ, ప్రవేటీకరణ వలన విద్య వ్యాపారంగా మారింది. విద్యపై పెట్టుబడి పెట్టి ఒక వ్యాపార వస్తువుగా విక్రయం జరుగుతున్నది. ప్రపంచీకరణం నేపధ్యంలో మంచి ఉపాధి అవకాశాలు కావాలంటే చిన్నప్పటి నుంచే ఆంగ్ల మాద్యమంలో విద్యను నేర్చుకోవాల్సిన అవసరము లేదు.

## ప్రంచీకరణ వలన ఏర్పడిన దోరణలు

- ఆంగ్ల మాద్యమంలో చదివి ఆంగ్లంలో పట్టున్న వారి కుమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరిగి ప్రపంచంలో ఎక్కడైన ఉద్యోగ , వ్యాపార అవకాశాలు పెరుగుతాయి.
- తల్లిదండ్రులు దోరణిలో మార్పు వలన ప్లిలలకు ఆంగ్ల భాషలో బోధన అవకాశం కలుగుతుంది.
- ఆంగ్ల మాద్యమ విద్యార్థులతో మాతృభాష మాద్యము (తెలుగు) విద్యార్థులుతో పోటి పడలేకపోతున్నారు.
- ఉన్నత వర్గాల వారు తమ పిల్లలకు మాతీభాషలో బోధన కాకుండా ఆంగ్లమాద్యమంలో బోధనకు ప్రాధన్యత ఇవ్వడం.
- కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దోరణిలో ఆంగ్ల మాద్యములో బోధన చేస్తూ ప్రచారము నిర్వహిస్తున్నారు.

పై అంశాలు వలన మాతృ భాషలో బోధనకు తల్లిదండ్రులు మొగ్గుచూపడం లేదు.తమ పిల్లలను మాతృభాషలో విద్యను కొనసాగించడానికి ఇష్టపడడం లేదు. తమ పిల్లల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్య ఉండాలని కోరుకుంటున్నారు.

## 3.4.0 నూతన ఆర్థిక సంస్కరణలు

1991 నుంచి నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైనవి. నూతన ఆర్థిక సంస్కరణలు ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా దేశములోని ఆర్థిక కలాపాలను వేగవంతం చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో ఉంచుతూ, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశంగా భారత్ గుర్తించబడాలని పాలకులు అమలు జరిపారు.

### 3.4.1 ఆర్థిక సంస్కరణలు అంటే:

వ్యక్తుల సంస్థలు కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రమేయాన్ని తగ్గించి, ఆంక్షలను తొలగించి లైసెన్సు విదానాన్ని సరళం చేసి ప్రైవేటు వ్యక్తులను ఉత్పత్తి రంగంలో ప్రోత్సహించే విదానాన్ని సరళీకృత ఆర్థిక సంస్కరణలు అంటారు. ప్రపంచీకరణ నేపద్యంలో అన్ని దేశాలు ప్రపంచ వాణిజ్యసంస్థ World Trade Organisation (W.T.O.), సుంకాలు, వాణిజ్యాల సాధారణ ఒప్పందం General Agreement on Tarriffs and Trade (G.A.T.T.), అంతర్జాతీయ వాణిజ్య ద్రవ్య నిధి International Monetory Fun (I.M.F) సంస్థలు వివిధ దేశాల మధ్య వర్తక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని విదేశీ పెట్టుబడులు ఆకర్షిస్తూ , ఆహ్వానిస్తూ ఎగుమతులను పెంచుతూ విదేశీ మారక నిల్వలను పెంచడం.

ప్రపంచీకరణ నేపద్యంలో భారతదేశంలో వాణిజ్య లోటు పెరగడం విదేశి మారక నిల్వలు తగ్గిపోవడం వల్ల ఎగుమతులు విదేశీ వాణిజ్యం మందగించడం వలన నూతన ఆర్థిక సంస్కరణలు అమలుపరచడం జరిగింది.

### 1991 భారతదేశం ఆర్థికస్థితిగతులు

మన దేశంలో 1990-91 సం॥లో 106.44 కోట్ల రూపాయల ద్రవ్యలోటు ఏర్పడింది. ఇది సమయంలో విదేశి మారక ద్రవ్యనిల్వలు తగ్గిపోయాయి. ఈ లోటు భర్తీచేయడం కోసం అంర్జాతీయ ద్రవ్యనిధి నుండి భారీ మొత్తంలో అప్పు తీసుకోవడం జరిగింది. విదేశి వాణిజ్యం ముఖ్యంగా క్రూడాయిలు దిగుమతులు కోసం విదేశి మారక నిల్వలు సరిపోకపోవటం వలన అప్పటి ప్రభుత్వం 46 టన్నుల బంగారం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ (Bank of England) కు తనఖా పెట్టింది.

ఇదే సమయంలో దేశంలో ద్రవ్యోల్బణం 12 శాతానికి చేరుకుంది. దీని వలన వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయడం,నిల్వ చేయడానికి ప్రభుత్వంనకు క్లిష్టంగా మారింది.మార్కెట్‌లో దరలు పెరిగినాయి. దీని వలన దిగుమతులు ఎక్కువగా చేసుకోవడం వలన వాణిజ్యలోటు ఏర్పడి విదేశి మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోసాగింది. ఈ పరిస్థితుల్లో వర్తక మరియు వాణిజ్య లోటు ప్రభావము కేంద్ర ప్రభుత్వంపై పడింది. ఈ విధమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా ఆర్థిక సంస్కరణలు చేయాలని నిర్ణయించింది.

### 3.4.3 నూతన ఆర్ధిక సంస్కరణలు

1. పారిశ్రామిక విదానాలను సరళీకృతం చేస్తూ లైసెన్సు విదానాన్ని రద్దు ప్రవేటు దిశగా పరిశ్రమలు స్థాపన మరియు విదేశి పెట్టుబడులకు ఆహ్వానము.
2. పారిశ్రామిక రంగంలో చాల పరిశ్రమలు విదేశి ప్రత్యక్ష పెట్టుబడులను Foriegn Direct Investiment (F.D.I.) లను ఆహ్వానించడం.
3. పలు వస్తువుల ఉత్పత్తి చేసి వాటిని ఎగుమతులకు ప్రోత్సహకాలు ప్రకటించడం (ముడి సరుకులపై పన్ను రద్దు)
4. రూపాయి మారకం రేటును తగ్గించడం.
5. అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) ప్రపంచబ్యాంక్ నుండి ఎక్కువ మొత్తంలో ఋణాలను తీసుకుని ఆర్ధిక రంగాన్ని పునరుత్తేజింపచేయడం.
6. బ్యాకింగ్ రంగం మరియు పన్నుల విధానాన్ని సంస్కరించడం
7. పెట్టుబడులుపై ప్రభుత్వ జోక్యం తగ్గించి మార్కెట్‌ను ఉత్తేజపరచడం.
8. ప్రభుత్వ రంగంలో పరిశ్రమల ఏకచక్రాధిపత్య ధోరణలు తగ్గించడం.
9. ప్రైవేటు రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఈ రంగంలో పరిశ్రమలు స్థాపనకు అవకాశం కల్పించడం.

ఆర్ధిక సంస్కరణలు సరళీకృతం అయిన తరువాత పారిశ్రామిక రంగం ప్రవేటీకరణ దిశగా అడుగులు వేస్తాయి. ఉదా: ప్రభుత్వ రంగ సంస్థలైన హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్ భారత పెట్రోలియం కార్పోరేషన్ దీటుగా దీరుబాయి అంబాని గుజరాత్‌లో అతి పెద్ద పెట్రోకంపెనీ రిలయిన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్.ఐ.ఎల్) స్థాపించారు.

ఆదేవిధంగా ఇనుము, ఉక్కు, పరిశ్రమలు, ఫార్మాసూటికల్ రంగంలో డాక్టర్ రెడ్డి లాబరిటరీలు, దివిస్ సంస్థలు, రాన్‌భాక్సీ, అరబిందో, మైలాన్ వంటి సంస్థలు పరిశ్రమలు స్థాపించి ప్రముఖ బ్రాండ్ల మందులను తయారు చేస్తున్నాయి. ఇన్సూరెన్స్ రంగంలో ప్రవేటు కంపెనీలు ప్రారంభమయినాయి.

కమ్యూనికేషన్ రంగంలో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్‌కు దీటుగా ఎయిర్‌టెల్, ఐడియా, వోడాఫోన్, రిలయన్స్ వంటి సంస్థలు స్థాపించబడినవి.

ఇదేవిధంగా ఆటోమొబైల్, ఎరువులు పుడ్ ప్రాసెసింగ్ మొదలగు సంస్థలు ప్రైవేటు రంగాలలో స్థాపించబడినవి.

ఆర్థిక సంస్కరణలో భాగంగా కొన్ని రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు ఉపసంహరించుకొని ప్రైవేటు పెట్టుబడులు గరిష్టంగా 51 శాతానికి పెంచడం జరిగింది.

సంస్కరణలో భాగంగా నష్టాలతో నడుస్తున్న ఖాయిలా పడ్డ ప్రభుత్వ రంగ సంస్థలను మూసి వేయడం కొన్ని పరిశ్రమలలో అదనంగా ఉన్న సిబ్బందిని వాలంటరీ రిటైర్‌మెంట్ పథకం అమలు చేయడం. ఈ విధంగా కొన్ని పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోయి నిరుద్యోగులుగా తయారైనారు..

## ఆర్థికపరంగా అసమానతలు

### 3.4.5 2016-17 ఆర్థిక సంస్కరణలు

2016 వ సంవత్సరములో ఎన్.డి.ఎ ప్రభుత్వంలో సారధ్యం ఆర్థిక సంస్కరణలు చెపట్టబడినాయి.

1. నల్లధరం వెలికితీత (కాలా -సపేద్ / నలుపు - తెలుపు పథకం)
2. పెద్దనోట్ల రద్దు
3. నగదు రహిత లావాదేవీలు
4. వస్తు సేవల పన్ను బిల్లు

**1. నల్లధనం వెలికి తీత**

మన దేశంలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు, వృత్తి నిపుణులు, ఉద్యోగులు మొదలగు వారు వారి యొక్క ఆదాయమును ఖచ్చితంగా వెల్లడి చేయకుండా కొంత మాత్రమే ఆదాయముగా ప్రకటిస్తున్నారు. దీనికి కారణం మన దేశంలో ప్రత్యక్ష పన్నుల అధిక శాతం వసూలు చేస్తున్నందున, వీరు దొడ్డి దారిన వివిద కంపెనీల్లో పెట్టుబడి పెట్టినట్లు , వ్యాపార లావా దేవీలు నిర్వహిస్తున్నట్లు చూపి మన దేశం నుండి ధనమును దాటిస్తున్నాయి. ఈ అక్రమ పద్ధతిలో దాటించిన ధనమును స్విట్జర్లాండ్,ఫనామా వంటి దేశాలలో గల బ్యాంకులు నందు నిల్వ చేసుకుంటున్నారు.

ఆయా దేశాల ప్రభుత్వాలు, బ్యాంకులు ఇటువంటి డిపాజిట్లకు లెక్కలు అడగకుండా , గోప్యంగా అధిక భద్రతో నిర్వహిస్తున్నాయి. భారత ప్రభుత్వ అంచనాలు ప్రారం ఇటువంటి డిపాజిట్లు సుమారు 2 లక్షల కోట్లు రూపాయలు.

ఇటువంటి వాటి కోసం మరియు దేశంలోని అంతర్గంతంగా వెల్లడి చేయకుండా ఉన్న ధనాన్ని స్వచ్ఛందంగా వెల్లడి చేయడం. ఈ కార్యక్రములో ప్రభుత్వమునకు కొంత శాతం జరిమానా రూపంలో చెల్లించి తమ వద్ద నున్న నగదు, బంగారంను వెల్లడిచేసుకోవచ్చు.

## 2. పెద్ద నోట్ల రద్దు (500,1000 రూపాయలు)

మనదేశంలో అక్రమంగా దాచిన డబ్బు నల్లధనం సుమారుగా 2 లక్షల కోట్లు ఉందని ప్రభుత్వం అంచనా కాలా – సఫేద్ పథకం ద్వారా ఆదాయం వెల్లడి ప్రభుత్వం అనుకున్నంత జరగలేదు. మరియు దొంగ నోట్లు అధిక మొత్తంలో చలామణి జరగడం.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బి.ఐ) ద్వారా 8 నవంబరు 2016 నుండి దేశంలో రూ.500, రూ.1000 పాత కరెన్సీ నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ. 2000, రూ. 500 నోట్లను పెట్టినారు. పాతనోట్లను 31 డిశంబర్ 2016 వరకు మార్చుకొనుటకు అవకాశం కల్పించినారు. ఈ నగదు మార్పిడి మొత్తం 2.5 లక్షల రూపాయలు దాటిన ఎడల పాన్‌కార్డు నెంబరు నమోదు చేయాలి. ఇంత కంటే అధిక మొత్తంలో డిపాజిట్లు చేసినట్లయితే ఆదాయపు పన్ను శాఖకు సరైన ఆధారాలు లెక్కలు చూపించాలి. ఏవైనా దొంగ లెక్కలు ఉన్నట్లయితే ఆ సొమ్మును ప్రధానమంత్రి గ్రామీణ కల్యాణ్ యోజన పథకంలో జమ చేస్తామని ప్రకటించింది.

### 3. నగదు రహిత సేవలు

500, 1000 రూపాయలు నోట్లు రద్దు తరువాత ఏర్పడిన సమస్యలను అది గమనించడానికి కేంద్రప్రభుత్వం ముఖ్యమంత్రులతో ఒక కమిటి నియమించింది. ఈ కమిటికి సూచనలు సలహాలు చేయమని సూచించింది.

నగదు రహిత సేవలు కేంద్రం ఆన్‌లైన్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులుతో పాటు పే.టి.ఎమ్, మొబైల్ బ్యాంకింగ్, పి.ఓ.ఎస్. మెషిన్లు, మొబైల్ అప్లికేషన్ల్ యాప్స్ మొదలగు వాటిని ప్రవేశపెట్టిరి.

**4. వస్తు సేవల పన్ను బిల్లు**

వివిధ రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వము ద్వారా వసూలు చేస్తున్న వివిద రకాలైన పన్నులంటిని ఒకే విధంగా వివిధ శ్లాబ్‌ల ద్వారా వసూలు చేయుటకు ఉద్దేశించినది. దీనిని పార్లమెంట్ ఆమోదంతో, జూలై 2017 నుండి అమలులోకి తెస్తున్నారు.

## 3.4.4 నూతన ఆర్థిక సంస్కరణలు – సరళీకరణం విద్య

సరళీకృత విధానాలు ముఖ్యంగా వ్యాపార దృష్ట్యా మొదలు పెట్టడం జరిగింది. అటు తరువాత ఇది విద్యా వ్యవస్థకు వ్యాపించింది. నిరంతర మార్పులకు సమాజంలో నవ్వుతూ ఉంటుంది. కాలానుగుణంగా చోటుచేసుకున్న మార్పులు వ్యవస్థలు విద్యావిధానాలను కూడా ప్రభావితం చేసి విద్యాపరంగా కొత్త సమస్యలును ముందుంచాయి. విద్యారంగంలో మార్పులు ప్రవేశపెట్టడానికి చేసే యత్నాల్లో విద్యలో సరళికరణం ఒకటి.

ఏదైనా సంస్థను స్థాపించడానికి లైసెన్స్ ఇవ్వడం, కోటా నిబంధనలు తొలగించడం అనే ప్రక్రియనీ సరళీకృత విధానం అంటారు..ఇది 1991న మొదలైనది. అన్ని దిగుమతులపై నిషేదాలను తొలగించడం జరిగింది.

## 3.4.5 ఆర్థిక సంస్కరణలు – విద్యపై ప్రభావం

- ప్రవేటు రంగంలో అనేక విద్యా సంస్థలు స్థాపన
- ఆధునిక భోదనా విధానలు మరియు సాంకేతికత
- ప్రపంచస్థాయి విద్య అందుబాటు
- నూతన రంగాల ఆవిష్కరణ
- నాణ్యమైన విద్య.
- వృత్తి విద్య ,సాంకేతిక విద్య అందుబాటు
- నూతన రంగాల వైపు పరిశోధన
- నైపుణ్యాలు,సాంకేతిక ద్వారా ఆదాయం
- పరిశీలనలకు అవకాశం
- నైపుణ్యాభివృద్ధికి అవకాశం

- సమాచారసేకరణ సులభతరం
- ఇంటర్‌నెట్ సేవలు వినియోగం
- విద్యా సంస్థలు స్థాపించి ఉపాధి కల్పన
- ఇతర దేశాలలో చదువుకోవడానికి బ్యాంకు రుణాలు మంజూరు సులభతరం
- ఆంగ్ల విద్యకు ప్రాధాన్యత
- ప్రభుత్వ వ్యయం తగ్గడం
- ప్రపంచంలో ఎక్కడికైనా పోయి చదవవచ్చు
- నూతన వృత్తి అవకాశాలు పెరిగాయి.
- పారిశ్రామిక రంగానికి అనుగుణంగా విద్య.

### 3.5.0 ప్రభుత్వ విద్య మరియు ప్రైవేటు విద్య

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 45 ప్రకారం 6 సం॥ నుండి 14 సం॥ బాల బాలికలందరికీ ఉచిత నిర్భంద విద్యను అందిస్తుంది. భారత రాజ్యాంగంలో విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చడం జరిగింది. విద్యావిధానంలో మార్పులు చేయాలంటే రాష్ట్రానికి కూడా అధికారాలు కల్పించబడ్డాయి 6 నుంచి 14 సం॥ బాలబాలికలకోసం విద్యాహక్కు చట్టం 2009 చేయబడినది. ఈ చట్టంలో పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల అర్హతలు, ఖాళీలు భర్తీ ,పాఠ్యప్రణాళిక మూల్యాంకనం విధానం పాఠశాలకు సంబంధించి ప్రమాణాలను నియమాలు తెలుపబడ్డాయి.

### 3.5.1 ప్రభుత్వ విద్య


ప్రభుత్వ పాఠశాలలు మండల ,జిల్లాపరిషత్, మున్సిపాలిటి,గిరిజనాభివృద్ధి సంస్థ గురుకుల పాఠశాలలు, కె.జి.బి.విలు ఆధీనంలో ఉన్నవి. ప్రభుత్వంచే ద్రవ్యసహాయం చేయబడిన పాఠశాలలు కూడా ప్రభుత్వ ఆధీనంలో నడుపబడుతున్నాయి. వీటి నిర్వహణకు అయ్యే వ్యవయాన్నంతటిని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తుంది.

వీటి పర్యవేక్షణకు రాష్ట్ర విద్యా శాఖ వివిధ స్థాయిలలో అధికారులను నియమించింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అందిస్తున్న వివిధ పథకాలు

1. మద్యాహ్న భోజనం పథకం
2. ఉచిత బట్టల సరఫరా
3. ఉచిత పాఠ్యపుస్తకాలు

ప్రభుత్వ పాఠశాలలందు ఎటువంటి డొనేషన్లు లేవు. అందరికీ ప్రవేశం ఉచితం. గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి. నందు ఉచిత వసతి, భోజనము,నోటు పుస్తకములు మొదలగునవి ఇవ్వబడుతున్నాయి. సర్వశిక్షాఅభియాన్ ద్వారా 1 నుండి 8 తరగతి విద్యార్థులకు రాష్ట్రీయ మాధ్యమిక మిషన్ ద్వారా 9 నుండి 11,12 (ఇంటర్) తరగతుల వరకు ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణాలు ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు, దివ్యాంగులకు ఉపకరణాలు సహిత విద్యను అందిస్తున్నాయి.

### 3.5.2 ప్రభుత్వ విద్యా సంస్థల వర్గీకరణ




**ప్రైవేటు విద్య :** ప్రభుత్వ పరంగా కాకుండా ప్రభుత్వేతర సంస్థలు, సొసైటీలు, వ్యక్తుల ద్వారా స్థాపించబడి నిర్వహించబడుతున్న పాఠశాలలు. ఇవి ప్రభుత్వ పాఠశాలలకు సమాంతరంగా ప్రభుత్వ ఖర్చు లేకుండా నడుపబడుతున్నాయి. ఇటువంటి పాఠశాలలను ప్రవేటు పాఠశాలలుగా గుర్తించడం జరుగుతున్నది. ఇవి ఎక్కువ శాతం ఆంగ్ల మాధ్యమంలో నడవబడుతున్నాయి.

ప్రైవేటు పాఠశాలలో కాన్సెప్ట్ స్కూల్స్, ఇ–క్లాసులు స్మార్ట్ క్లాసులు , డిజిటల్ తరగతులు , టెక్నో స్కూల్‌లు ఇంటర్‌నేషనల్ స్కూలు మొదలైనవి. వీటిల్లో చాలా పాఠశాలలు ఎయిర్ కండీషనర్ (వాతావరణానుకూల) తరగతి గదులను నిర్వహించి భారీగా ఫీజులు గుంజుతున్నాయి. అయినప్పటికీ తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో చదివించుటకు ఇష్టపడుతున్నారు.

**కారకాలు**

1) ప్రవేటుపాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుపుట వలన రాబోయే కాలంలో తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుందనే భావన

2. ప్రభుత్వ పాఠశాలలంటే చిన్న చూపు కలిగి ఉండడం

3. ప్రైవేటు విద్యలో నాణ్యమైన విద్య తమ పిల్లలకు లభిస్తుందని

4. బస్సు సౌకర్యం కల్పించడం వలన

5. క్రింది తరగతుల నుండి కంప్యూటర్ శిక్షణ

6.ప్రాథమిక స్థాయి నుండి ఐ.ఎ.ఎస్, ఐ.ఐ.టి మొదలగు పోటీ పరీక్షలకు కోచింగు, వేసవిలో కూడా క్లాసులు నడపటం.

7.పిల్లలకు రోజూ వారీ, వారాంతపు పరీక్షల నిర్వహణ

8. పబ్లిక్ పరీక్షలలో మంచి గ్రేడ్‌లు , ఫలితాలు సాదించడం

9. పిల్లలను పాఠశాల టైమింగ్స్ తరువాత కూడా చదివిస్తుండడం.

10.సమాజంలో తమ పిల్లలు ఫలానా పాఠశాలలో చదువుతున్నారనీ (స్టేటస్ కోసం)సమాజంలో అంతస్థు కోసం.

11.పిల్లలను తమ పాఠశాలలో చేర్చడానికి తల్లిదండ్రులకు ప్రలోభపెట్టడం

12. ప్రచారం ఎక్కువగా చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షించడం

13. ప్రభుత్వ ఉపాధ్యాయులే తమ పిల్లలను ప్రవేటు పాఠశాలల్లో చేర్పించడం

పైకారణాల వల్ల తల్లిదండ్రులు ప్రైవేటు విద్యవైపు మొగ్గు చూపడం వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య నానాటికీ తగ్గిపోతుంది. ప్రవేటు పాఠశాలలను తల్లిదండ్రులు బాగా ఆదరించడం వలన ప్రైవేటు విద్య " మూడు పువ్వులు ఆరుకాయలుగా" అనే సామెతలాగా సంవత్సరం సంవత్సరానికీ వీటి సంఖ్య పెరుగుతూ వస్తుంది.

## ప్రభుత్వ విద్య ప్రైవేటీకరణ

పూర్వకాలంలో ప్రభుత్వ ఆధీనంలోనే పాఠశాలలు నడుస్తూ ఉండేవి. అపుడు చదువుకోసం అందరూ ప్రభుత్వ పాఠశాలలో హోదా , అంతస్థులతో తేడా లేకుండా తమ పిల్లలను చదివిస్తూ ఉండేవారు. నాణ్యమైన విద్య పొందేవారు. నేడు ఆ పరిస్థితి కన్పించడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందడంలేదు. పిల్లల్లో సామర్థ్యాలు కొరవడుతున్నాయని అసర్ సర్వే , నేషనల్ ఎసెస్‌మెంట్ సర్వే, బేస్‌లైన్ ఎసెస్‌మెంట్ సర్వే లు సూచిస్తున్నాయి.

విద్యాశాఖలో అనేక సం॥లుగా పర్యవేఖణాధికారులు పోస్టులను అదనపు బాధ్యతలతో నెట్టుకొస్తున్నారు. జిల్లాలో కొంతమంది రెండు లేదా అంత కంటే ఎక్కువ పోస్టులలో కొనసాగడం వలన నేరుగా పర్యవేక్షణ సక్రమంగా చేయలేక పోవడం వలన వ్యవస్థ గాడి తప్పుతుంది.

పర్యవేక్షణ కొరవడడంతో ఉపాధ్యాయులలో అశ్రద్ధ , అలసత్వం ఏర్పడుతున్నాయి. ఇదే భావన తల్లిదండ్రులలో ఏర్పడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు మొగ్గు చూపడం లేదు.

నేడు అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య కనీస స్థాయిలో కూడా ఉండక పోవడం వలన ,పిల్లల నమోదు 1వ తరగతిలో సున్నా స్థాయిలో ఉండడం వలన అనేక పాఠశాలలు మూసివేయడమో లేదా ప్రక్క పాఠశాలలో సర్దుబాటు చేస్తున్నారు. ఈ పరిస్థితి ప్రస్తుతం చాలా ఏళ్ళుగా కొనసాగుతుండడంతో ప్రభుత్వం కూడా ప్రవేటు విద్య వైపు మొగ్గు చూపుతుంది.

## ప్రవేటీకరణ ఆవశ్యకత

ప్రవేటీకరణ వల్ల ఒక సంస్థ లేదా విద్యాసంస్థను వృద్ధి చేయడానికి ప్రభుత్వ నియంత్రణ, వ్యయం విద్య మీద తగ్గించడానికి ఉపయోగపడుతుంది. విద్యపట్ల బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు తగ్గించడానికి అభివృద్ధి చెందిన అభివద్ధి చెందుతున్న చాలా దేశాలు ఆలోచిస్తున్నాయి. వివిధ ప్రైవేటు విద్యా సంస్థలు పోటీగా మొదలుపెట్టినాయి. విద్యావ్యాప్తి కార్యక్రమాలకు విద్యాపరంగా నూతన అంవాల బోధన ప్రాధమికస్థాయిలో కంప్యూటర్ శిక్షణ డిజిటల్ తరగతులు, బౌతికావసరాలు అబివృద్ధి మరియు గుర్తింపు తీసుకురావడం.

## విద్యా ప్రవేటీకరణ లాభాలు

* ప్రైమరీ స్థాయిలో పెట్టుబడులు చాలా తక్కువగా ఉన్నందు వలన బడ్జెట్‌లో ఇదివరకు విద్య కోసం కేటాయించిన ధనాన్ని, ప్రైమరీ విద్యకు మళ్ళించారు
* సిబ్బందిని తగ్గించే వీలు కలుగుతుంది
* విద్యాసంస్థల నియంత్రణ నిర్వహణలో ప్రభుత్వ జోక్యం తగ్గుతుంది.
* విద్యలో ఉన్నత గుణ్మాతకత కలిగించే అవకాశం ఉంది. స్థోమత ఉన్న పిల్లలకు ఖరీదైన నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుంది.
* ప్రైవేటు ఉపాధ్యాయులతో బాధ్యతాయుతంగా పనిచేయించవచ్చు
* వారు సరైన ప్రమాణాలను,ఫలితాలను తెచ్చేవిధంగా ప్రోత్సహించవచ్చు
* వివిధ రంగాల్లో అవసరమైన అత్యున్నత స్థాయి నైపుణ్యాలు ఉన్న మానవ వనురుల లభ్యత పెరుగుతుంది.

* నిర్ణీత సమయంలో ప్రణాళికా బద్ధంగా విద్యాప్రక్రియ సాగుతుంది.ఎలాంటి నిరుపయోగకర ప్రక్రియ జరగదు
* మంచి క్రమశిక్షణ నెలకోల్పవచ్చు
* అవసరమైన కోర్సులపైనే డబ్బును ఖర్చుపెట్టవచ్చు
* అనవసర కోర్సులపై వృదాగా ఖర్చు చెయ్యక్కర్లేదు. ప్రవేటు రంగంలో పోటి వల్ల నాణ్యమైన విద్య  అందుబాటులోకి వస్తుంది.

**విద్య ప్రవేటీకరణ – నష్టాలు**

- విద్య ఒక వ్యాపారంగా మారింది, అందులో ఇచ్చే కోర్సులన్నీ మార్కెట్‌లో వస్తువులాగా తయారయ్యాయి.
- కులం , మతం, జాతికి ప్రాముఖ్యత పెరిగింది.
- పేదవారి నిరక్ష్యరాస్యతా ఇంకా పెరిగింది.
- ప్రైవేటు వ్యక్తుల వ్యాపార రిత్యా వారి సంస్థలను అభివృద్ధి చెందిన పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఎక్కువగా  స్థాపిస్తున్నారు. ఇలా చేయడం వలన వెనుకబడిన ప్రాంతాల్లో మంచి విద్యా వసతులు కరువయ్యాయి.
- మెరిట్‌తో సంబందం లేకుండా డిగ్రీలు ఇవ్వడం జరుగుతుంది
- విద్యార్ధుల్లో స్వార్ధ భావన పెరిగి జాతీయ భావన తగ్గుతోంది.
- స్థోమత లేని విద్యార్ధులుకు గుణాత్మకమైన ఉన్నత విద్యా అవకాశాలు అందుబాటులో ఉండవు
- విద్యార్ధులు, ఉపాధ్యాయులు ప్రవేటు యాజమాన్యం చేతుల్లో కీలుబొమ్మల్లా ఉండి , వారి దయా దాక్షిణ్యాలపై  ఆధారపడి పని చేయవలసి వస్తుంది.
- ప్రవేటీకరణ వల్ల డొనేషన్ రూపంలో లంచగొండితనం నల్లధనం పెరుగుతుంది.
- పరీక్షల్లో ఉత్తీర్ణతా స్ధాయి పెరగాలని వారు తప్పుడు పద్ధతులు కూడా అవలంభిస్తారు.
- పుస్తకాలు , బ్యాగులు, యునిఫారంలు తమ వద్ద కొనమని నిర్భందిస్తారు.

## 3.6.12 సుస్ధరాభివృద్ధి

**సుస్థిరాభివృద్ధి భావన**

పెరుగుదల  అనేది బౌతికపరమైన, ఆర్ధికపరమైన పెంపుదలకు సవబంధించినది అభివృద్ధి అనేది ఒక దేశం యొక్క ఆర్ధికపరమైన సామాజికపరమైన స్వతోముఖమైన పెరుగదలతో ఏర్పడే

గుణాత్మక మార్పుల పెరుగుదల. ఇపుడు అభివృద్ధి అన్న భావన చోటు చేసుకుంది .అభివృద్ధి సాంఘిక న్యాయంతో కూడిన పెరుగుదలని సూచిస్తుంది. కావున భౌతికపరమైన పెరుగుదల సాంఘీకపరమైన అభివృద్ధితో సమ్మిళితమై ఉండాలి.

ఈ అభివృద్ధి వ్యక్తి అభివృద్ధికి దోహదపడే సామాజిక, ఆర్థిక, రాజకీయ , సాంస్కృతిక పరిస్థితులను చేకూరుస్తుంది. సాఫీగా నడిచే రాజకీయ సంస్థలు,పరిపాలనా వ్యవస్థ, సాంఘిక భద్రత,ఉపాధి, ఆరోగ్య సదుపాయాలు,విద్య , సాంఘీక సమానత్వం మొదలగునవి సాంఘీక అభివృద్ధి లక్షణాలు.

అభివృద్ధి అనేది జీవ సంబంధమైన,సాంఘీక,ఆర్థిక పరమైన విధానాల యొక్క అనుసంధానం. ఈ అనుసంధానం సుస్థిరంగా కొనసాగాలి.

బ్రాంట్లాండ్ కమీషన్ 1987వ సం॥లో “బావితరాల వనరుల వినియోగ సమర్థత తరగకుండా మానవాళి అవసరాలను తీర్చి ప్రస్తుత అభివృద్ధినే సుస్థిరాభివృద్ధి” అని నిర్వచించారు. ఈ సుస్థిరాభివృద్ధిని సాధించాలనుకున్న సమాజం వాడుకున్న వనరులను తిరిగి పూర్తి చేస్తుండాలి.పునరుత్పత్తి లేని వనరుల ఉపయోగించి లోటు తిరిగి భర్తీ అయ్యే వనరుల రేటు కంటే తక్కువగా ఉంటే మంచిది. స్థాయిని మించిన వాతావరణ కాలుష్యం ప్రమాదకరం.జనాభాను అదుపు చేయడం,ఆరోగ్య పరిరక్షణ,విద్య ,సాంఘీక సంక్షేమం అభివృద్ధి చెందాలి.

అభివృద్ధి 3 వ్యవస్థలు, 1) పర్యావరణ వ్యవస్థ 2) సామాజిక వ్యవస్థ 3) ఆర్థిక వ్యవస్థ సమాజము పర్యావరణము ఆర్థిక వ్యవస్థల మధ్య సమైక్యంగా ఉంటుంది.

ప్రపంచ జనాభాలో 35శాతం మంది 15 సం॥లోపు వారు 14 శాతం మంది 65 సం॥ పైబడినవారు . మిగిలిన వారు ఉత్పాదక వయస్సు కలవారు.

### భారతదేశ జనాభా 1901 – 2011

| సం॥ | జనాభా మిలియన్లు | దశాబ్ధపు పెరుగుదల | శాతంసరాసరి సం॥కు పెరుగుదల శాతం |
|---|---|---|---|
| 1901 | 238.4 | – | – |
| 1911 | 252.1 | +5.8 | 0.58 |
| 1921 | 251.3 | –0.3 | 0.03 |
| 1931 | 279.0 | +11.0 | 1.04 |

| | | | |
|---|---|---|---|
| 1941 | 318.7 | +14.2 | 1.33 |
| 1951 | 361.1 | +13.3 | 1.35 |
| 1961 | 439.2 | +21.5 | 1.96 |
| 1971 | 548.2 | +24.8 | 2.20 |
| 1981 | 683.3 | +27.7 | 2.22 |
| 1991 | 846.3 | +23.5 | 2.71 |
| 2001 | 1027.0 | +21.3 | 1.73 |
| 2011 | 1210.193 | +17.64 | 1.64 |


### 3.6.13 ఆర్థికపరమైన అంశాలు

సుస్థిరాభివృద్ధి యొక్క అతి ముఖ్యమైన కొలబద్ద ఆర్థికాభివృద్ధి ప్రపంచమంతటికి ఆర్థికాభివృద్ధి జరుగుతున్నది కాని అదే సమయంలో దారిద్ర్యం, సామాజిక అసమానతలు, తారతమ్యాలు కూడా పెరుగుతున్నాయి. పేదరికం మూలంగా సాంఘీక అసమానతలు మరియు సమస్యలు తీవ్రమయినాయి.

**పేదరికానికి కారణాలు :**

- ✶ నిరుద్యోగం
- ✶ పౌష్టికాహారలోపం
- ✶ నిరక్షరాస్యత
- ✶ స్త్రీలకు తక్కువ హోదా
- ✶ పరిసరాలు
- ✶ కాలుష్యానికి గురికావటం
- ✶ సామాజిక మరియు ఆరోగ్య సేవలు సరిగా అందుబాటులో లేక పోవడం
- ✶ సహజ వనరులు తరగిపోయే విధంగా వినియోగించడం
- ✶ పరిసరాల నాణ్యత లోపించడం మొదలగు అంశాలు

### జనాభా పరిసరాలు – వనరుల వీటి మధ్య సంబంధం




పెరుగుతున్న జనాభా కనీస అవసరాలను తీర్చడం అన్నది ఆరోగ్యవంతమైన పరిసరాల మీద ఆధారపడి

ఉంటుంది. ఉన్న వనరుల తరుగుదలకు దారి తీసి సుస్థిరాభివృద్ధికి ఆటంక పరుస్తున్నాయి.

మానవాళికి కావలిసిన సహజ వనరులు భూమి,నీరు,గాలి. వీటిలో భూమి అడవులు ఖనిజాలు వివిధ రకాల వృక్షజాలం.జంతుజాలాలు. వీటినే మానవులు నివాసాలకు, వ్యవసాయానికి మరియు ఇతర అవసరాలకు వినియోగించుకుంటారు.నీరు త్రాగటానికి, ఇతర గృహసంబంధమైన పనులు, వ్యవసాయం, పరిశ్రమలకు వినియోగిస్తున్నారు. నీటి లభ్యత నీటి నిల్వలు అన్నది ఋతుపవనాలు కీలకపాత్ర వహిస్తున్నాయి.

గాలి జీవజాలపు మనుగడకు , వాతావరణం పర్యావరణమునకు ఎంతో ముఖ్యం.

సహజ వనరులను దుబరా చేయకుండా లేదా ఎక్కువగా ఉపయోగించుకోకుండా వినియోగించుకోవలసి ఉన్నది. పరిసరాలలో గుణాత్మక మార్పు రావాలంటే అడవుల పెంపకం,సామాజిక అడవుల పెంపకం ద్వారా కాలుష్య నివారణ, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని రిచార్జి చేసుకోవచ్చు.

**నగరీకరణ**

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం, వర్షాభావ పరిస్థితులు,గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతులు రుణభారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకొంతమంది ఉపాధి అవకాశాలు వెతుక్కుంటు నగరాలకు చేరుకుంటున్నారు. దీని వలన నగరాలలో అధిక జనాభా,కాలుష్యం పెరిగి మురికి వాడలు ఎక్కువ అవుతున్నాయి.


గ్రామీణులు నగరప్రాంతాలకు రావడం, అధిక స్థాయిలో వలసలమూలంగా ప్రపంచమంతా ఆర్థిక రూపాంతరం ఏర్పడింది. వీటి మూలంగా పట్టణాలలో నూతన సవాళ్ళు ఏర్పడుతున్నాయి.( యు.యస్.ఎఫ్.పి.ఎ) వారి సర్వే ప్రకారం 2030 నాటికి 60 శాతం ప్రపంచ జనాభా నగరాలలో నివసిస్తాయి.

నగరీకరణ వలన నీటి సరఫరా ,విద్యుచ్ఛక్తి, ఆహారం, వ్యర్థ పదార్థాలు, రక్షణ, కాలుష్యం మొదలగు వాటికి సంబంధించిన సమస్యలు పెరుగుతున్నవి. నేడు మనదేశములో నగరీకరణ వృద్ధి చెంది అనేక పట్టణాలు మెట్రో పాలిటన్ నగరాలుగా రూపాంతరం చెందుతున్నాయి.

నగరాలలో పారిశ్రామికీకరణ సాంకేతిక విజ్ఞాన వినియోగం, అధికమవుతున్న ఆటోమొబైల్స్ వలన అధికస్థాయిలో కార్బన్ – డై– ఆక్సైడ్ మరియు ఇతర వాయువులు విడుదల అయ్యి వాయు కాలుష్యం పెరిగిపోతుంది.

ఉదా: మన దేశ రాజధాని డిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదస్థాయి మించి ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని సుప్రింకోర్టు డిల్లీ ప్రభుత్వాన్ని హెచ్చరించి తగు చర్యలు తీసుకోమని సూచించింది.

## 3.6.13. మహిళలు – సుస్థిరాభివృద్ధి




జనాభా, పర్యావరణం – అభివృద్ధి అనే అంశాల మధ్య స్త్రీని ఉంచితే సంక్లిష్టమైన సంబంధాన్ని అర్థం చేసుకోవచ్చు.

సమాజంలో స్త్రీ పాత్ర , స్త్రీ ప్రతిపత్తి ఈ త్రిభుజంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది. వంటచెరకు పోగుచేయడం,కలప పశుగ్రాసం తీసుకురావడం, పశువులను మేపడం,పంటను కాపలా కాయడం, నీళ్ళు తేవడం వంటి పనుల ద్వారా స్త్రీ పర్యావరణాన్ని ప్రభావితం చేస్తుంది.సామాజిక,సాంస్కృతిక, విద్యావిషయక ఆరోగ్య సంబందమైన, ఆర్థిక అంశాల ప్రాతిపదిక ద్వారా సమాజ అభివృద్ధిలో ముందంజ వేయుటకు సుగమం అవుతుంది.

ఎక్కడయితే స్త్రీ,పురుషులకు సమాన న్యాయం ఉన్నదో అక్కడ స్త్రీలకు చక్కని అవకాశాలు లభిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో దాదాపు సగభాగం స్త్రీలున్నారు..కుటుంబ బాగోగులకు సమాజం నడిచేందుకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు స్త్రీలే మూలం, అవసరం.

సుస్థిరాభివృద్ధి దశకు చేరుకోవడానికి ప్రభుత్వ పదవులు కీలకపాత్ర వహిస్తుండగా, సంస్థలు వ్యక్తులు దాన్ని సాదించడం కొరకు అదే విధంగా సమానంగా ముఖ్యపాత్ర వహించవలసి ఉ ంటుంది.

సుస్థిరాభివృద్ధికి గ్రామస్థాయిలో పంచాయితీలు,సహకార సంస్థలు, సమాజం కీలకపాత్ర వహించాలి.

## దేశియ జ్ఞాన వ్యవస్థలు

### భారతదేశంలో ప్రాచీన కాలం నుండి ఏర్పడిన ఆచార వ్యవహారాలు

**వేదకాలం :** ప్రాచీన భారతదేశంలో వేదకాలం నుంచి విద్య ప్రధాన లక్ష్యంగా ఉండేది. విద్య వలన సంపన్నతను మోక్షాన్ని కలిగిస్తుంద అనే నమ్మకం ప్రజలలో ఉండేది. విద్య ద్వారా ప్రతివ్యక్తి అభివృద్ధిలోకి వస్తాడు. అనే భావన కలిగి ఉన్నారు. అంటే విద్య బుద్ధిని క్రమబద్ధీకరించి ఉన్నత స్థానాలకు చేరుస్తుంది. మోక్షం కలగడానికి దోహదం చేస్తుంది.అని ప్రజలు విశ్వహిస్తు ఉండేవారు.

**వ్యవస్థ :** సమాజంలోని వ్యక్తులను నాలుగు వర్ణాలుగా విభజించి ఎవరికి నిర్దేశించిన విధులను వారి పరిధిలో నిర్వహించుకుంటూ సహాయసహకారయుతంగా కృషి చేస్తుండేవారు.

**ఆశ్రమధర్మాలు : ప్రతివ్యక్తి తన జీవితకాలాన్ని నాలుగు దశలు**

1.బ్రహ్మచర్యం

2. గృహస్థం

3.వానప్రస్థం

4.సన్యాసంగా విభజించి ఆ దశలో వారియొక్క ధర్మాలను నిర్దేశించి నిర్వర్తించే విధంగా ఉండేది.

**ధర్మార్థ కామ మోక్షాలు :** జీవితంలో అత్యంత ముఖ్యమైన విలువలైన ధర్మార్థ, కామ, మోక్షాల ద్వారా తమ విధులను నిర్వర్తించేవారు. ప్రతిరోజు నిద్ర లేచిన దగ్గరనుంచీ పిల్లలు,పెద్దలు ఎవరు ఏ పని చేయాలో నిర్ణయించుకొని వారి మధ్య సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండి ప్రతివారు క్రమపద్ధతిలో జీవించడం అలవాటు చేసుకొని నియమనిష్టలతో జీవించేవారు.

**కుటుంబ జీవనం :** భారతీయ సంస్కృతిలో జాతి, మతాలకు అతీతంగా కుటుంబ వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంది. కుటుంబానికి యజమాని తండ్రి కుటుంబంలోని అందరి బాధ్యత తండ్రి తీసుకుంటాడు. తల్లి పిల్లల,కుటుంబ భాధ్యతను చూస్తుంది. పిల్లలు తల్లిదండ్రుల,పెద్దల పట్ల గౌరవంగా ఉంటారు. సమిష్టి కుటుంబాలకు ప్రాధాన్యత ఉంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ,అతిధిదేవోభవ అనే విలువలు పాటించేవారు.

**వివాహవ్యవస్థ:** వివాహ వ్యవస్థ ఎంతో పవిత్రమైనది.వివాహం గృహస్థ జీవితంతో ప్రారంభమవుతుంది.

**పండుగలు :** వాతావరణం,ఋతువులననుసరించి పండించే పంటకు పండుగలు జరుపుకోవడం ద్వారా దైవాన్ని పూజించి మానవుడు సంతోషంగా జీవించుచున్నాడు. ఈ పండుగలలో పేదలకు దానము,సహాయం చేస్తారు.

**ప్రకృతిని పూజించడం :** ప్రకృతిలో వృక్షాలు ,జంతువులు,నీరు గాలి, మానవునికి అనేక రకములగా ఉపయోగపడుతున్నాయి. కావున వాటిని పూజించి ప్రకృతి సమతుల్యతను కాపాడేవాడు.

**వాఙ్మయం :** వేదాలు , ఉపనిషత్తులు రామాయణ,మహాభారతం అష్టాదశ పురాణాలు, భగవద్గీత మొ॥ ఇతర గ్రంధాలు మానవుల ధర్మాచరణకు నిర్దేశంగా ఉండేవి.

**వృత్తులు :** గ్రామీణ వ్యవస్థలో కుల వృత్తులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తమకు కావలిసిన పరికరాలు యుద్ధ సామగ్రి మొ॥ చేతితో ప్రజలు చేసేవారు. అందమైన కోటలు , భవనాలను వివిధ వాస్తు రీతులలో నిర్మించుకున్నారు.

**కళలు :** సంగీతం,నాట్యం,శిల్పం,సాహిత్యం, చిత్రకళ వంటి కళలు అభివృద్ధి చెందాయి. రాజులు, ఉన్న త వర్గాలు వారు వీటిని ఆదరించేవారు. రాజాస్థానములందు దేవాలయములో ఇవి

ప్రదర్శింపబడేవి.

**గురుకుల విద్య :** వేద కాంల విద్యావిధానం విలక్షణంగా ఆశ్రమాలలో జరిగేవి. ఆనాడు నియత పాఠశాలలు గాని , నిర్దిష్ట పాఠ్యప్రణాళికలు అంటూ ఏమిలేవు గురుకుల్లాల్లో శిష్యులు బ్రహ్మచర్యం పాటిస్తూ గురువు దగ్గర విద్యను నేర్చుకునే వారు. గృహవాసులకు దూరంగా ఏకాంతంగా విశాల ప్రదేశంలో ఏర్పరచుకున్న గురువు గారి గృహమే పాఠశాల ఇదే శిష్యులతో ఆశ్రమంగా , ఆధ్యాత్మిక భావాలతో , శీల నిర్మాణంతో , శ్రవణం, మననం అనేక దశలలో విద్యను పొందదానికి ఉపయోగపడేది.యజ్ఞయాగాది క్రతులు, కర్మకాండలు కూడా ఎలా చేయాలో నేర్చుకునేవారు.

**పాఠ్యప్రణాళిక :** వేదమంత్రాలు, ఉపనిషత్తులు,పురాణాలు, ఇతిహాసాలు, తత్వశాస్త్రం, ఆయుర్వేదం,గణితం,ఖగోళశాస్త్రం,తర్కశాస్త్రం,న్యాయశాస్త్రం, కళలు, సంగీతం, నాట్యం మొదలయిన అంశాలను బోధించేవారు. వీటితోపాటు సమాజినికి పనికి వచ్చే విద్యను అందించే వారు వేద విద్యలో జ్ఞానం అందరికి విస్తృతంకాలేదు. ఉదా : ఆయుర్వేదం,వాస్తు,కళలు,సంగీతం నాట్యం మొదలైనవి.

వేదకాలంలో గురువు శిష్యులందరికి వేర్వేరు పరీక్షలు నిర్వహించేవారు

ఉదా: మహా భారతదేశంలో ద్రోణుడు కౌరవులకు,పాండవులకు గురువైనప్పటికీ అర్జునునికి విలు –విద్య , దుర్యోదనుని,భీమునికి గదాయుద్ధంలో ప్రావీణ్యం సమకూర్చి ఆయా అంశాలలో పోటీలను నిర్వహించేవారు.

**బౌద్ధకాలం నాటి విద్య :** క్రి.పూ ఆరవ శతాబ్ధం నుండి క్రి.శ. 2వ శతాబ్ధం వరకు బౌద్ద విద్య ఉన్నత దశలో ఉండేది. తరువాత వివిధ కారణాలు వల్ల బౌద్ద విద్యా విధానం అంతరించినది.నేటికి మన విద్యా వ్యవస్థ మీద దాని ప్రభావం కనిపిస్తుంది.

**బౌద్దవిద్య :** బుద్ధుడు దుఖ కారణాన్ని కోరికలో చూశాడు. కోరికకు కారణాన్ని వైయుక్తికస్థాయిలోనే చూసి దానికి అవిద్యగా (ignorance ) పేర్కొన్నాడు. కాబట్టి అవిద్య నుంచి బయటపడగలిగితే కోరికల నుంచి, దుఖం నుండి బయట పడగలుగుతారు అని పరిష్కార మార్గాన్ని అష్టాంగ మార్గం అనే నైతిక ఋజు ప్రవర్తనలో చూశాడు.

**బైద్ధ విద్య లక్షణాలు**

1.బౌద్ధ విద్య శారీరక, మనోవైజ్ఞానిక పరిశుద్ధతకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది.

2. బౌద్ధ విద్య ఆరామాలు (Monasteris) లో సాగింది.

**బౌద్ధ కాలంనాటి విశ్వవిద్యాలయాలు**

బౌద్ధ కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతగాంచిన నలంద, తక్షశీల, విక్రమశిల, ఖండాంతపుర,జగద్దలలాంటి

విద్యా సంస్థలులో వివిధ దేశాల విద్యార్థులు విద్యాభ్యాసం చేసేవారు.వీటితో పాటు ఉన్నత విద్యాకేంద్రాలు,విహారీలు,ఆశ్రమ విశ్వవిద్యాలయాలు ఎన్నో పరిచయమయ్యాయి.

మన రాష్ట్రంలో అమరావతి,సాలిహుండాం బొజ్జన్నకొండ , నాగార్జునకొండ మొదలగు విద్యాకేంద్రాలు ఉండేవి.

**బోధన పద్ధతులు**

1.మౌఖిక పద్ధతి

2.ప్రశ్నోతర పద్ధతి

3.చర్చాపద్ధతి

4.సంభాషణ పద్ధతి

5.తార్కిక పద్ధతి

6.ఆచరణాత్మక పద్ధతి

7.నెలకు రెండుసార్లు ఉపాధ్యాయులు సమావేశాలు జరిగేవి.

ఈ సమావేశాలు ప్రత్యేకంగా అమావాస్య , పౌర్ణమి రోజులలో జరిగేవి.

బౌద్ధ విద్య అందరికి విద్య అన్న సిద్ధాంతం కలది. బౌద్ధకాలంలో వాడుకభాష అయిన 'పాళి-ని బోధన భాషగా చేసింది.దీనితో ప్రజలకు విద్య చేరువైంది.

### 3.6.15 దేశీయ భాషలు నశించుట

వేదకాలం నుండి మనకు రామాయణం,మహాభారతం,పురాణాలు ఎన్నో ప్రాంతీయ భాషలున్నప్పటికి ,సంస్కృతంను గ్రంధాలు వ్రాయడానిక రాజ భాషగా ఉండేది. శ్లోకాలు,వేదాలు మొదలైనవి.సంస్కృతంలోనే కంఠస్థం చేసి ( మననం చేసి) తిరిగి వల్లివేసేవారు.ఇది అంతా పండిత భాషగా ఆనాడు వ్యవహిరించేవారు జనాభాలో ఎక్కువశాతం సంస్కృతంలోనే అభ్యాసనం గావించేవారు. బౌద్ధకాలంలో వాడుక భాషయైన పాళీ భాషను బోధన భాషగా బోధించేవారు క్రి.పూ॥ క్రీ॥శ॥లో చక్రవర్తులు, రాజులు, మరల సంస్కృతంను ఆదరించేవారు.

సామంతరాజులు, చిన్న చిన్న రాజ్యాలను పాలించిన రాజులు మొదలైనవారు వారి యొక్క ప్రాంతీయ భాషలో అనగా వాడుక భాషగా హింది, ద్రవిడ భాషలు ఉండేవి. ఉత్తరాదిన సంస్కృతంనకు దగ్గర సంబంధ బాంధవ్యాలు కలిగిన హిందీ మొదలగు భాషలు వృద్ధి చెందాయి. దక్షిణాదిన ద్రవిడ భాషలు తెలుగు,కన్నడ,మళయాళీ,తమిళం ఆయా రాజుల వద్ద సాహిత్య రచనకు కవులు పండితులు ఉపయోగించేవారు.కాలమాన పరిస్ధితులు ,పాలకులు మరియు ఇష్టమైన భాషలు

వాడుకలో ఉండేవి. శ్రీకృష్ణదేవరాయులవారి ఆస్థానంలో అష్టదిగ్గజలంతో (8 మంది కవులు) తెలుగులో అనేక ప్రబంధాలు, గ్రంథాలు రచించబడ్డాయి. రాయలవారు "దేశభాషలందు తెలుగు లెస్స" అని పలికినారు.

మహామ్మదీయులు దాడుల అనంతరం అరబిక్,ఉర్దూ భాషలు,యురోపియన్ల ద్వారా , డచ్, ఫ్రెంచి,ఆంగ్లం మొ॥ భాషలు క్రైస్తవ మిషనరీల నరాల ద్వారా మన దేశంలోకి ప్రవేశించాయి. అయినప్పటికీ దేశీయ భాషలు మనుగడ సాగిస్తున్నాయి.. బ్రిటీషు వారు ఆంగ్ల భాషను, ఆంగ్ల మీడియంను ప్రవేశపెట్టి తమ పరిపాలనకు కావలిసిన ఉద్యోగులును నియమించుకునేవారు.బ్రిటీష్ కాలంలో జమిందారులు సంస్థానాధిపతులు,రాజులు దేశీయ భాషలోనే పాఠశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి పాటు పడేవారు.

స్వాతంత్రనంతరం రాజ్యాగంలో పేర్కొనబడిన ఆర్టికల్ 45 ప్రకారం అందరికి విద్య అందించబడుతున్నది. ఆర్టికల్ 29 ప్రకారం భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా నివశిస్తూ తనదైనా ఒక ప్రత్యేక భాష, లిపి కల్గిన ప్రతిపౌరుడు వారిని సంరక్షించుకొనే హక్కు కల్గి ఉన్నాయి. దీని ప్రకారం మాతృభాషలో విద్యాభోధన ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో అన్ని రాష్ట్రాలలో జరుగుతున్నది. అంటే 10వ తరగతి వరకు మాతృభాష బోధనా మీడియంగా బోధింపబడుచున్నవి. ఆర్టికల్ 3 ప్రకారం ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో బోధన చేయుటకు రాష్ట్రప్రభుత్వం స్థానిక ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ఆర్టికల్ 351 హిందీ భాషాభివృద్ధికి తోడ్పడుతుంది.త్రిభాషా సూత్రం ప్రకారం విద్యార్థులకు
ప్రథమభాషగా మాతృభాష
ద్వితీయ భాషగా హింది
తృతీయ భాషగా ఆంగ్లం

దేశవ్యాప్తంగా 10 వతరగతి వరకు బోధన జరుగుటకు ప్రభుత్వ స్థానిక ఎయిడెడ్ పాఠశాలలు స్థాపించబడిని. దీనిలో బోధన జరుగుతున్నది.

1991 నూతన ఆర్థిక సంస్కరణలు , మరియు ప్రపంచీకరణ వలన ప్రభుత్వ పాఠశాలలు దీటుగా , సమాంతరంగా ప్రైవేటు పాఠశాలలు స్థాపించబడుతున్నాయి.

ఈ పాఠశాలల యందు ఆంగ్ల మాధ్యంగా భోదన జరుగుతుంది.

ప్రపంచీకరణ ఫలితంగా స్థానికంగా మాతృభాషలో చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా తగ్గిపోతున్నాయి. మాతృభాషలో చదివినవారికి స్థానికంగా ఉద్యోగాలు దొరక్క నిరుద్యోగులుగా "రోజువారీ కూలీలు, కార్మికులుగా తయారు అవుతున్నారని ప్రజలు భావిస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలకు స్థానికంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా

ఉద్యోగాలు ఏ దేశంలోనైనా సంపాదించుటకు ప్రపంచ వ్యాప్త పోటికి వీలుగా తమ పిల్లలకు 1వ తరగతి (ప్రాధమిక స్థాయి) నుండే ఆంగ్ల మాధ్యమంగా ఉన్న పాఠశాలలందు చదివిస్తున్నారు. దీని వలన మాతృభాషలో బోధిస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి. కొన్ని సం॥ మాతృ భాషభోధన పాఠశాలలు మూతపడే దిశగా అడుగులు పడుతున్నాయి. ఆంగ్ల భాష మాధ్యమంపై విద్యార్థులకు తల్లితండ్రులకు మోజు ఎక్కువ అవుతున్నది.

### 3.7.0 విద్య వనరుల అభివృద్ధి

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 6 శతాబ్ధాలు పూర్తి అవుతున్నా ప్రభుత్వం విద్యపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా కాకుండా ఖర్చు క్రింద పరిగణిస్తుంది. 124 దేశాలలో మన ప్రభుత్వం విద్యపై చేసే వ్యయం స్థూల దేశీయ ఉత్పత్తితో పోల్చినప్పుడు 97 వ స్థానంలో ఉందంటే మన పరిస్థితి ఏ విధంగా ఉందో మనం ఆలోచించుకోవాలి.

విద్య,ఆరోగ్యం,ఉపాధి ,ఆదాయం లాంటి భౌతిక అవసరాలు మొదలుకాని రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యం వరకూ మానవ పెరుగుదలను మానవ అభివృద్ధి అని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది.

"సమాజంలోని మనుషులలో నైపుణ్యాలును పెంచే ప్రక్రియ మానవ వననరులు అభివృద్ధి"

ఒకేదేశ అభివృద్ధికి భౌతిక మూలధనంతో పాటు మానవ వనరుల అభివృద్ధి కూడా అవసరం. రాజకీయ,ఆర్థికాభివృద్ధికి కావలిసిన విద్య,సామర్థ్యం అనుభవంతో కూడుకున్న మానవులను మానవ వనరుల అభివృద్ధి అని అంటారు.

వీరు మానవ అభివృద్ధికి ఉత్పాదన వనరులుగా ఉపయోగపడుతుంటారు.

మానవ వనరుల అభివృద్ధికి షుల్ట్జ్ ప్రతిపాదించిన 5 అంశాలు

1) ఆరోగ్య సదుపాయాలు, సేవలపై వ్యయం పెంచడం ( ప్రజల ఆయుర్ధాయం,సామర్థ్యం,శక్తి , ఉత్సాహం పెరుగుతాయి.)

2) సంస్థలు, ఉద్యోగస్థులకు పాత పద్ధతిలో అప్రంటీస్ శిక్షణ కల్పించడం.

3) ప్రాధమిక, ద్వితీయ, ఉన్నతస్థాయిలో విద్యను నిర్వహించడం

4) సంస్థలు నిర్వహించని వయోజన విద్య, విస్తరణ విద్యా కార్యకలాపాలను వ్యవసాయ రంగంలో ఏర్పాటు చేయడం

5) వలస వచ్చిన వ్యక్తులు , కుటంబాలు మారుతున్న ఉద్యోగ అవకాశాలకు సర్దుబాటు చేయడం.

### 3.7.0 మానవ వనరులు అంటే ఏమిటి?

అసలు మానవ వనరులు అంటే ఏమిటి? మనిషిని మానవ వనరులుగా ఎందుకు, ఎప్పుడు పరిగణిస్తాం?దీనికి సమాధానంగా పీటర్‌డ్రక్కర్ భావన ప్రకారం "వ్యక్తి వ్యక్తిగా వనరు కాదు.శిక్షణ పొంది ఉత్పాదనలో పాల్గొనే శక్తి సాధించినపుడే అతడు వనరుగా మారతాడు. మానవులను వనరుగా నియత విద్య ,అనియత విద్య ఉపాధి పూర్వక విద్య , ఉపాధిలో శిక్షణ ,పోషకాహార స్థాయి పెంపుదల, ఆరోగ్య అభివృద్ధి, విరామం,విశ్రాంతి పొంపొందించడం ద్వారా మార్చవచ్చు.

ఫ్లెచర్ ప్రకారం "మనలోని శక్తిని పూర్తిగా బయటపరచడం,అభివృద్ధి సాధించడం మానవుడు సానపెట్టని రత్నం లాంటివాడు విలువైన రత్నంగా చేయడానికి ఎంతో విద్య , శిక్షణ కావాలి.

జ్ఞానాన్ని,నైపుణ్యాలు,వైఖరులు కలిగిన మనుషులను రూపొందించే ప్రక్రియే విద్య.విద్య ద్వారానే మానవ వనరులను రూపొందించడం జరుగుతుంది.

మానవ వనరులు అంటే విద్యను శిక్షణ పొందిన జ్ఞాన నైపుణ్యాలతో ఉత్పాదకుడైన మనిషి"

### 3.7.2 మానవ వనరుల అభివృద్ధి సూచికలు

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 2015 వ సం॥ గణాంకాల ప్రకారం మానవ అభివృద్ధి నివేదిక . మానవ అభివృద్ధి సూచికల ఆదారంగా వివిధ దేశాల మానవ అభివృద్ధి స్థాయిలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| ర్యాంకు | దేశం పేరు | 2015 స్కోరు | గత సం॥ కంటె మార్పు |
|---|---|---|---|
| 1. | నార్వే | 0.944 | 0.002 |
| 2. | ఆస్ట్రేలియా | 0.935 | 0.002 |
| 3. | స్విట్జర్లాండ్ | 0.930 | 0.002 |
| 4. | డెన్మార్క్ | 0.923 | – |
| 5. | నెదర్లాండ్ | 0.922 | 0.002 |
| 6. | జర్మనీ | 0.916 | 0.001 |
| 7. | ఐర్లాండ్ | 0.916 | 0.004 |
| 8. | అమెరికా | 0.915 | 0.002 |
| 130. | ఇండియా | 0.609 | |

మానవవనరుల అభివృద్ధి సూచి గణాంకాలు ముఖ్యంగా క్రింది అంశాలపై ఆధారపడి ఉంటాయి.అవి

1.జీవన ప్రమాణం 2.అక్షరాస్యత 3.తలసరి ఆదాయం

దీని ప్రకారం ఆరోగ్యం విద్యకు ఎంత ప్రాధాన్యత కలదో అర్థం చేసుకోవచ్చు. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధిక నిరక్షరాస్యత , జీవన ప్రమాణం తలసరి ఆదాయం తక్కువ వలన మనం మొత్తం 188 దేశాలలో 130 వ స్థానాన్ని ఆక్రమించాం.ఇది గత సంవత్సరం 135 కంటే మెరుగైనది.

**మానవ వనరుల అభివృద్ధికి కీలకాంశములు**

ఆర్థికాభివృద్ధికి , మానవ వనరుల అభివృద్ధికీ సూటిగా సంబంధం ఉంది ఆధునీకరణ సాధిస్తున్నా దేశాలన్నీ మానవ వనరుల అభివృద్ధి సాధించటానికి కీలకాంశాలు మానవ వనరులను ఏ స్థాయి నుంచి అభివృద్ధి చేయాలి? అనే దాని మీద ఆధారపడి ఉంటాయి. అన్నింటినిలోకి మానవ వనరుల అభివృద్ధిని సాధించడానికి విద్య ప్రదానమైనది.

ఐక్యరాజ్యసమితి మానవ అభివృద్ధి కార్యక్రమం UNDP కింద తెలిపిన అంశాలను మానవ వనరుల అభివృద్ధికి కీలకమైన అంశాలుగా పేర్కొంది.అవి

– వయోజనుల అక్షరాస్యత
– వార్షిక సరాసరి జనాభా వృద్ధి రేటు
– అడవుల విస్తీర్ణం
– పాఠశాలలు ,కళాశాలలో చేరిన విద్యార్థుల సంఖ్య
– ఆరోగ్య పరిరక్షణ
– తలసరి ఆదాయం
– సైన్సు, ఇంజనీరింగ్ విద్యలో పట్టభద్రుల సంఖ్య
– ఆర్థిక,సామాజిక సమానత్వం
– సామాజిక సమైక్యత
– లింగ వివక్ష
– నవీకరణలు,సంకేతికతల అభివృద్ధి
–పర్యావరణ పరిరక్షణ
– విదేశి పెట్టుబడులు
– ఉత్పత్తి, సేవారంగ అభివృద్ధి
– వృత్తి నిపుణుల లభ్యత
– ప్రకృతి వనరుల సద్వినియోగం
– సమతుల్య అభివృద్ధి (Sustainable development)
– శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సంఖ్య

– విద్యపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చు

– శాసనసభలో స్త్రీ – పురుష నిష్పత్తి


– శిశు మరణాల సంఖ్య తక్కువగా ఉండడం

– వ్యక్తుల సరాసరి జీవితకాలం (Life Expectancy) పైన తెలిపిన అంశాలతో పాటు ఐక్యరాజ్యసమితి ఇంకా ఎన్నో ఇతర అంశాలను మానవ వనరుల అభివృద్ధికి కీలకమైన అంశాలుగా పేర్కొంది. సామాజిక,ఆర్థిక రంగాలలో పరిశోధనల ఫలితంగా ఈ కీలక అంశాల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈ అంశాలలో విద్య చాలా కీలకమైన అంశమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రతి వ్యక్తీ విద్యావంతుడైతేనే ఇతర అంశాలలో మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయం మనందరికీ తెలుసు.

## మానవ వనరుల అభివృద్ధిలో విద్యపాత్ర

దేశ అభివృద్ధిని స్థూల జాతీయోత్పత్తుల దృష్ట్యా చూసే విధానానికి బదులు సమగ్ర ప్రాతిపదికన గణించడానికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రయం వర్గీకరణలు చేసింది. దేశాల అభివృద్ధి రేటును గణించడానికి అవలంభిస్తున్న సమగ్ర విధానంలో స్థూల జాతీయోత్పత్తుతో పాటు విద్య, వైద్యం,పోషకాహార విలువలు, సగటు జీవితకాలం, స్త్రీ, పురుష వివక్షలాంటి 48 అంశాలలో సాదించిన ప్రగతిని పరిగణలోనికి తీసుకుంటుంది. ఇలా పరిగణించిన తరువాత ప్రతి దేశానికి అభివృద్ధి రేటును నిర్ధారిస్తుంది.

ప్రపంచ దేశాలలో భారతదేశం మానవ అభివృద్ధిపరంగా ఇంకా 130 వ స్థానంలో ఉ ండటానికి ప్రధాన కారణం మానవ వనరులలో అభివృద్ధి పరచే సమగ్ర విదానాన్ని అవలంభించాలి. అందులో ప్రధానమయినది విద్య కాబట్టి మానవ వనరుల అభివృద్ధిలో విద్య తన వంతు పాత్రను పోషించాలంటే విద్యలో సంస్కరణలు తప్పనిసరి.



ప్రభుత్వ విద్య – పాఠశాల వ్యవస్థ
రాష్ట్ర ప్రభుత్వము
రాష్ట్ర గవర్నరు
ముఖ్యమంత్రి
రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి
ప్రధాన కార్యదర్శి
పాఠశాల విద్యా కమీషనర్
ప్రభుత్వ స్థాయి
పాఠశాల విద్యా కమీషనర్
రాష్ట్రపథక సంచాలకులు సర్వశిక్షాభియాన్
రాష్ట్ర వనరుల కేంద్రం
డైరెక్టరు వయోజన విద్యాశాఖ
రాష్ట్ర వనరుల కేంద్రం
రాష్ట్ర స్థాయి
అదనపు సంచాలకులు
డైరెక్టర్ ఎస్.సి.ఇ.ఆర్.టి
డైరెక్టర్ లైబ్రరీలు
డైరెక్టర్ ఎస్.ఐ.యి.టి.
మోడల్ పాఠశాలలు
డైరెక్టర్ ఆర్.ఎం.ఎస్.ఎ
డైరెక్టర్ పాఠ్యపుస్తకములు
ప్రభుత్వ పరీక్షల కమీషనర్
జిల్లా స్థాయి
ప్రాంతీయ విద్యా సంచాలకులు
జిల్లా విద్యాశాఖాధికారి
ప్రిన్సిపాల్ జిల్లా విద్యశిక్షణ సంస్థ
ఉప విద్యాశాఖాధికారి,పరిషత్ విద్యాధికారి
మండలస్థాయి
ప్రధానోపాధ్యాయులు ఉన్నత పాఠశాలలు (స్కూల్ కాంప్లెక్స్)
మండల విద్యాశాఖాధికారి మండల రిసోర్స్ సెంటర్
ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలు
సహ ఉపాధ్యాయులు
ప్రధానోపాధ్యాయులు ప్రాథమికోన్నత పాఠశాల
సహ ఉపాధ్యాయులు

# 4 స్వతంత్ర్య భారతదేశంలో విద్యా విధానాలు - కార్యక్రమాలు

**ఉపోద్ఘాతం :**

స్వతంత్ర్యానంతరం మన జాతీయ నాయకుల ముందున్న పెనుసవాలు అందరికీ విద్యను కల్పించడం. యావత్ భారతదేశ ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చుట కొరకు ఒక బృహత్ ప్రణాళికను మనము ఏర్పరచుకున్నాము. భారతజాతి ఎన్నో రకాలై ఒడిదుడుకులను విద్యారంగంలో చూసింది. వేదకాలం నుంచి స్వాతంత్ర్యం సిద్ధించేనాటికి మన భారతదేశ విద్యా విధానంలో వచ్చిన మార్పులను మనం మొదటి అధ్యాయంలో చర్చించుకున్నాము. ఆ తరువాత విద్యారంగంలో వచ్చిన తదనంతర పరిస్థితులను ఈ అధ్యాయంలో చర్చిద్దాము. ముందుగా 1947 నాటికి భారత సమాజంలో ఉన్న పరిస్థితులను ఒకసారి చూద్దాము.

- దేశంలో జాతీయ విద్యా విధానం లేదు.
- స్త్రీ విద్యకు అవకాశాలు లేవు.
- సెకండరీ, ఉన్నత విద్యలలో ఆంగ్ల భాషలో బోధన ఉండేది.
- దిగువ తరగతి వర్గ ప్రజలు విద్యకు దూరముగా ఉంచబడ్డారు.
- ఏ విధమైన ఆశయాలు, లక్ష్యాలు లేకుండా విద్యారంగం ఉన్నది.
- విద్యారంగానికి ఒక ప్రణాళిక అంటూ ఏదీ లేదు.
- సుమారుగా 32% మంది ప్రజలు పేదరిక రేఖ దిగువన ఉన్నారు.
- సామాజిక అవసరాలకు అనుగుణంగా పాఠశాలలు / కళాశాలలు లేవు. కేవలం సర్టిఫికేట్

ఇచ్చే కోర్సులుగా తయారయ్యాయి.

- 1947 నాటికి మన భారతదేశ అక్షరాశ్యత రేటు 15% లోపు.
- ఇతర రంగాల అభివృద్ధి లేకపోవడం వల్ల ఎక్కువ శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగం పైన ఆధారపడి ఉన్నారు.
- స్త్రీ, పురుషులలో సాంఘిక, ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు ఉన్నాయి.
- మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలు, ప్రజల జీవన విధానంపై ప్రతికూల ప్రభావము చూపే స్థాయిలో ఉన్నాయి.

పై పరిస్థితుల అందుబాటులో ఉన్న పరిమిత వనరులతో నిరక్షరాస్యులైన వయోజనులకు మరియు పాఠశాల వెళ్ళుటకు వీలున్న పిల్లలకు విద్య కల్పించడం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ఒక పెద్ద సమస్యగా ఆనాటి పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించుటకు, ప్రజల ఆశయాలు, లక్ష్యాల సాధనకు భారత రాజ్యాంగం రూపొందించుకున్నాము. జాతి పరిణామానికి విద్యావిధానం ఒక సాధనంగా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో మన రాజ్యాంగాన్ని మూడు ముఖ్య సూత్రాల ప్రాతిపదికపై రూపొందించుకున్నాము.

అవి :

1. ప్రజాస్వామ్యం ఒక ప్రభుత్వంగా కాక ఒక జీవనవిధానంగా రూపొందించడం.
2. సమసమాజ నిర్మాణము.
3. ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన పునాదులపై పారిశ్రామికీకరణ.

ఈ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని మన రాజ్యాంగ సూత్రాలు విద్యావిధానాన్ని నిర్దేశిస్తున్నాయి. సాంఘిక, రాజకీయ సాంస్కృతిక ప్రగతి సాధన అనేది కేవలం అందరికీ విద్యను అందించచగలిగినప్పుడే సాధ్యమవుతుందని రాజ్యాంగ నిర్మాతలు విశ్వసించారు. అదే సమయంలో 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అన్నిదేశాలు విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం మొదలుపెట్టాయి. ఫలితంగా మన దేశంలో కూడా విద్యను కల్పించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యంగా భావించాయి. 1950వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రణాళికా సంఘాన్ని నియమించి వివిధ రంగాలలో అభివృద్ధికి మానవ జీవిత వికాసానికి ఒక బ్లూ ప్రింట్ తయారు చేయవలసిందిగా కోరింది ఫలితంగా మనదేశములో పంచవర్ష ప్రణాళికలను రూపొందించుకొని అమలుపరచు కొంటున్నాము. మన పంచవర్ష ప్రణాళికల ముఖ్యలక్ష్యాలు

- అందరికీ విద్య అందించడం.

- నిరక్షరాశ్యత నిర్మూలన.
- శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని కల్పించడం.
- గుణాత్మక విద్యను విద్యార్థులకు కల్పించడం.

ఈ పై లక్ష్యాల సాధనకు అవసరమైన సూచనలు చేయుటకు భారత ప్రభుత్వం ఎన్నో కమీషన్లను నియమించింది. వాటి గురించి చర్చిద్దాం.

### I. విశ్వవిద్యాలయాల విద్యా కమీషన్ – 1948

ఈ కమిటీకి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షత వహించడం చేత దీనిని డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ కమిటీగా పిలుస్తారు. ఈ కమీషన్ నియమించుటలో ముఖ్య ఉద్దేశ్యము విశ్వవిద్యాలయాలను మెరుగుపరచి ఉన్నత లక్ష్యాలను సాధించడం. ఈ కమీషన్ చేసిన ముఖ్య సూచనలు

- పాఠశాల విద్యా కాలపరిమితి కనీసం 12 సంవత్సరాలు ఉండాలి.
- డిగ్రీ కోర్సులు సంవత్సరానికి 180 రోజులు చొప్పున మూడు సంవత్సరాలు పనిచేయాలి.
- విశ్వవిద్యాలయాలలో పనిచేసేవారికి ఉపకార వేతనం ఇవ్వాలి.
- విశ్వవిద్యాలయాలలో కార్యక్రమాలను సమన్వయ పరచి సమాన విద్యా ప్రమాణాలను సాధించడానికి ఒక శాశ్వతమైన సంఘాన్ని నెలకొల్పాలి.
- మత, నైతిక జీవనానికి సంబంధించిన బోధన ఉండాలి.
- విశ్వవిద్యాలయాలలో సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యా విభాగాలను పునర్ వ్యవస్థీకరించాలి.
- అధ్యాపకుల వేతనాలను పెంచాలి.
- వ్యవసాయ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
- యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్‌ను ఏర్పాటు చేయాలి.

ఈ కమిటీ చేసిన సూచనలతో 1953 నుంచి అధ్యాపకుల వేతనాలు మెరుగుపడ్డాయి. పాఠ్యాంశాల పునర్నిర్మాణము, పరీక్షా విధానాలలో సంస్కరణలు, నూతన విశ్వవిద్యాలయాల స్థాపన మొదలైనవి కల్పించబడ్డాయి. అదే విధంగా 1956లో ఏర్పాటు చేయబడిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కృషి చేస్తుంది. అలాగే జాతీయస్థాయిలో అనేక జాతీయ పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. విజ్ఞాన శాస్త్ర అన్వేషణలో శాస్త్రజ్ఞులను సాంకేతిక నిపుణులను తయారు చేయుటకు జాతీయ సాంకేతిక విద్యాసంస్థలను (IIT) లను మద్రాస్, ఖరగ్‌పూర్,

కలకత్తా, కాన్పూర్‌లలో స్థాపించారు.

## II. మాధ్యమిక విద్యాకమీషన్ (సెకండరీ విద్యాకమీషన్–1952)

మాధ్యమిక స్థాయిలో విద్య తీసుకురావలసిన సంస్కరణులపై అధ్యయనం చేసి తగు తీసుకురావలసిన సంస్కరణలపై అధ్యయనం చేసి తగు సూచనలు చేయుటకు కేంద్ర విద్యా సలహా బోర్డు (CBSE) 1952లో డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతన మాధ్యమిక విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేసింది. సామాజికంగా వచ్చే మార్పుల కనుగుణంగా విద్యావిధానం ఉండేందుకు తగు సూచనలు చేయడమే ఈ కమిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యం.

**ఈ కమిటీ సూచనలు :**

- విద్యా తరగతులు ప్రాథమిక (1–5 తరగతులు) 5 సంవత్సరాలు
- సెకండరీ విద్య (6, 7, 8 తరగతులు) మూడు సంవత్సరాలు.
- హైయర్ సెకండరీ విద్య (9, 10, 11, 12 తరగతులు) 4 సంవత్సరాలు.
- డిగ్రీ స్థాయి మూడు సంవత్సరాలు ఉండాలి.
- పాఠశాల విద్య 12 సంవత్సరాలు, ఉన్నత విద్య మూడు సం॥లు ఉండాలి.
- హైయర్ సెకండరీ స్థాయి వరకు మాతృభాషలో బోధన జరగాలి.
- బహుళార్థసాధక మాధ్యమికోన్నత పాఠశాల (Multi Purpose Higher Secondary Schools) లను ప్రారంభించాలి. ఈ పాఠశాలల్లో మాన శాస్త్రాలు, కళలు, చిత్రలేఖనం, సాంకేతిక కోర్సులు, విజ్ఞాన శాస్త్రాలు, వాణిజ్య వ్యవహారిక కోర్సులు, వ్యవసాయ విజ్ఞానం, లలిత కళలు, గృహ విజ్ఞానం మొదలైనవి ఉంటాయి.
- ఉన్నత స్థాయి కమిటీ ద్వారా పాఠ్యగ్రంథాల నిర్ణయం జరగాలి.
- పరీక్షా విధానంలో ఆత్మాశ్రయ (Subjectivity) ని తగ్గించి వస్త్వాశ్రయత (Objectivity) ను అధికం చేయగల పద్ధతులను ప్రవేశపెట్టగలిగాలి.
- వ్యక్తిత్వ వికాసానికి దోహదమివ్వగల సహపాఠ్య ప్రణాళికా కార్యక్రమాలను పాఠశాలలు నిర్వహించాలి.
- వైవిధ్యంగల పాఠ్య ప్రణాళికలు (diversified courses) ను ప్రవేశపెట్టాలి.
- ద్విభాషా సూత్రాన్ని (Two language formula) ను అమలు పరచాలి.

ఈ కమీషన్ సూచన మేరకు దేశవ్యాప్తంగా మూడువందల యాభై మాధ్యమికోన్నత పాఠశాలలు ప్రారంభమయ్యాయి. ఇందులో పనిచేసే ఉపాధ్యాయులకు, పర్యవేక్షణాధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి కేంద్ర మార్గ నిర్దేశిక సంస్థ (CentralBureao of Guidance) ఏర్పడింది. పరీక్షా విధానంలో మార్పుకు కేంద్ర మూల్యాంకన విభాగం (Central Evaluation bureao) ఏర్పడింది అలాగే ఉపాధ్యాయులకు పృత్యంతర శిక్షణ (Inservice Training) కల్పించుటకు జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (NCERT) ఏర్పాటు చేయబడింది పైన చెప్పిన రెండు సంస్థలు ప్రస్తుతం NCERT లో అంతర్భాగమై పనిచేస్తున్నాయి.

మొదలియార్ కమిటీ సూచన మేరకు రెండవ ప్రణాళికా కాలంలో ఏర్పడిన బహుళార్థసాధక మాధ్యమిక పాఠశాలలు మూడవ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి రద్దయ్యాయి చాలా రాష్ట్రాలు ఎంపిక చేయబడిన పాఠశాలలోనే అమలుపరచడం, కొన్ని రాష్ట్రాలు ఈ పద్ధతి అమలుకు నిరాకరించడం వలన గందరగోళానికి దారితీసాయి.

పరిణిత చెందుతున్న ప్రజాస్వామ్య సమాజంలో సృజనాత్మకంగా పాల్గొనగల వ్యక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దుట మాధ్యమిక పాఠశాలల లక్ష్యం.

– మాధ్యమిక విద్యాకమీషన్ 1952–53

### III. ప్రాతిపదిక విద్య – సమీక్ష (Basic Education - A Review)

బడుగు దేశాలలో విద్యాలయాలు స్వయం పోషకాలు కాక తప్పదు – గాంధీ.

ఆంగ్లేయుల పాలన ప్రారంభంలో మన ప్రాచీన విద్యావిధానం అంతరించి దాని స్థానంలో ఇంగ్లీషు విద్యా విధానాన్ని తీసుకొచ్చారు. ఈ ప్రాశ్చాత్య విద్యావిధానం మన దేశప్రజల సాంఘిక, ఆర్థిక పరిణామానికి ఉపయోగపడలేదు. ఇందుకు కారణం.

1. ఇది మన నాగరికత నుంచి రూపొందించబడలేదు.
2. ఆర్థికంగా ఉన్నతస్థాయిలో ఉన్నవారికి మాత్రమే సహాయపడింది.
3. స్వదేశీయులను అనాగరికులుగా భావించే విధంగా రూపొందించబడటం.
4. ప్రాశ్చాత్య విద్యానిర్వహణ అధిక వ్యయంతో కూడి ఉండటం.

ఇంగ్లీషు విద్యావిధానానికి ప్రత్యామ్నాయంగా ఎంతోమంది ప్రయత్నాలు చేశారు. 1937లో గాంధీ రూపొందించిన వార్ధా విద్యా ప్రణాళిక (ప్రాతిపదిక విద్య) బ్రిటీషువారి కాలంలో రూపొందించిన మొట్టమొదటి స్వదేశీ విద్యగా పేర్కొనవచ్చు. ప్రాథమిక విద్యలో ప్రాతిపదిక విద్య ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నది బ్రిటీషు విద్యా విధానం ఏ విధంగానూ భారతీయ సాంఘిక, ఆర్థిక

విధానాలకు సరిపోదని, ప్రత్యామ్నాయ విధానం మన సమాజ అవసరాలకు కావాలని 1937లో వార్ధా విద్యావేత్త సమక్షంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యాసదస్సులో వార్ధావిద్యా ప్రణాళికను గాంధీ రూపొందించారు. ఈ విద్యా ప్రణాళిక అమలుకు కావలసిన నియమాలు రూపొందించుటకు డా॥ జాకీర్ హుస్సేన్ అధ్యక్షత ఒక కమిటీని నియమించారు. ఈ విద్యా ప్రణాళికనే 'నయాతాలిమ్' (నూతన విద్యావిధానం)గా అటు పిమ్మట జాతి వికాసానికి, వ్యక్తి వికాసానికి దేశ సంపదకు, జాతి మనుగడకు ఈ విద్య పునాదిగా కావడంతో దీనినే ప్రాతిపదిక విద్య (Basic Education)గా చెప్పబడుతుంది.

గాంధీ విద్యాతత్వానికి దర్పణం ఆయన రూపొందించిన ప్రాతిపదిక విద్యవిధానం. విద్యార్థి తన విద్యావ్యాసంగాన్ని పూర్తి చేసుకొని తరువాత అతడు తన జీవితాన్ని తాను నడుపుకునే శక్తిని ప్రాతిపదిక విద్య కల్పిస్తుంది. అనగా ప్రాతిపదిక విద్య విద్యార్థికి ఏదో ఒక వృత్తికి సంబంధించిన శిక్షణను అందిస్తుంది.

**గాంధీ ప్రాతిపదిక విద్య ముఖ్య లక్షణాలు:**

1. స్వయం పోషకత్వం:– విద్య అనేది విద్యార్థి బతుకు తెరువు కోసం విద్యార్థి తన కాళ్ళమీద తాను నిలబడగలగాలి. ఆర్థిక పరమైన వెసులుబాటు విద్యద్వారా అందాలని తద్వారానే ఆర్థిక ప్రగతి సాధ్యమని గాంధీ విశాస్వం

2. సాంస్కృతిక లక్ష్యం :– విద్య యొక్క మరియొక ప్రకార్యం సంస్కృతి పరిరక్షణ సంస్కృతిని విస్మరించిన వ్యక్తి సమాజానికి పెద్ద శాపం అవుతాడు. విద్యార్థులకు మంచి ప్రవర్తన. అలవాట్లు, భావాలు నేర్పేటట్టు విద్యావిధానం లక్ష్యాలుగా ఉండాలి.

3. శీలనిర్మాణం:– ప్రతి విద్యార్థి తనలోని శారీరక, మానసిక శక్తులను తన చుట్టూ ఉన్నవారికి అంగీకారమయ్యేలా తనకు తాను తయారు కావాలి. నైపుణ్యాలు, అలవాట్లు, ప్రవర్తన వైఖరులు ఉండటమే కాకుండా నైతిక, ఆధ్యాత్మిక అంశాలు కూడా కలిగి ఉండటమే శీలం.

4. సర్వతోముఖాభివృద్ధి:– విద్యార్థులలో మేధాపరమైన ఆత్మపరమైన, శారీరక శక్తులను వెలికితీసేలా విద్య ఉండాలి. అనగా HEAD, HAND, HEART లకు పని కల్పించేలా విద్యావిధానం రూపొందించుకోవాలి.

5. పౌరసత్వ శిక్షణ:– విద్యార్థులు తమ సమస్యలతో పాటు హక్కులను, బాధ్యతలను తెలుసుకోగలగాలి ప్రజాస్వామ్య భారతావనికి కావలసిన పౌరులు, విద్యా ప్రక్రియ ద్వారా తయారు చేయబడాలి సమాజహితం కోసం పనిచేసేలా విద్యార్థులను యతారు చేయగలదిగా విద్య రూపొందించబడాలి.

6. బోధన మాతృభాషలో జరగాలి.

7. పాఠ్య ప్రణాళిక రూపకల్పన పరిసరాలకు అనుగుణంగా రూపొందించబడాలి.

**ప్రాతిపదిక విద్య – పాఠ్య ప్రణాళిక**

గాంధీ రూపొందించిన ప్రాతిపదిక విద్య పాఠ్యప్రణాళికలో క్రింది అంశాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

1. నూలు వడకడం. 2. వడ్రంగి

3. వ్యవసాయం 4. చేపల పెంపకం

5. తోటలు పెంపకం 6.తోలు వస్తువుల తయారీ

7. కుండలు తయారీ 8. ఆడపిల్లల ఇంటి పనులు

9. మాతృభాషా బోధన 10. గణితం

11. భూగోళ శాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రాల అధ్యయనం

12. చిత్రలేఖనం, సంగీతం

13. భౌతిక, రసాయనిక, జంతు, మొక్కల శాస్త్రాలు

**ప్రాతిపదిక విద్య – అనుకూలతలు**

1. పేదదేశమైన మనదేశానికి ఈ విద్యా విధానం ఎంతో అవసరం ప్రభుత్వంపై ఎలాంటి ఖర్చు లేకుండా విద్యార్థులు తమ కాళ్ళపై తాము నిలబడేలా ఈ విద్యావిధానం వీలు కల్పిస్తుంది.
2. ఈ విద్యా విధానం ద్వారా ఆర్థిక ఉత్పాదికతను పెంచవచ్చు.
3. కుల మరియు స్థాయి వర్గీకరణలను తొలగిస్తుంది.
4. విద్యార్థి చేయడం ద్వారా నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.
5. ప్రాథమిక స్థాయిలో మాతృభాషను బోధనా భాషగా ఇది గుర్తిస్తుంది.
6. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు వీలు కల్పిస్తుంది.

**ప్రాతిపదిక విద్య – ప్రతికూలతలు**

1. ఇది పాఠశాలను ఒక చిన్న పారిశ్రామిక కేంద్రంగా మార్చి వేస్తుంది. విద్యార్థుల ఉత్పాదనలపై సంస్థ ఆధారపడి ఉండటం వల్ల విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం దెబ్బతింటుంది.

2. ప్రాతిపదిక విద్య ద్వారా శాస్త్రీయ విజ్ఞానంను ఏ రకంగానూ పెంచుటకు వీలుపడదు. ఫలితంగా అభివృద్ధి కుంటు పడుతుంది.

3. గ్రామీణ వాతావరణానికి ఇది ఉపయోగపడవచ్చు కానీ పట్టణీకరణ జరిగిన ప్రాంతాలలో ఈ విద్యావిధానంను ప్రజలు అంగీకరించలేదు. ఇందుకు కారణం పట్టణ సమాజ అవసరాలను ఇది తీర్చలేక పోవడమే.

ప్రాతిపదిక విద్య మాధ్యమిక విద్యలో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందనుటలో సందేహం లేదు. అయితే దీని అమలు తీరు తృప్తికరంగా ఉండటం లేదు. కొఠారి కమీషన్ 1964–66 ఈ విద్యావిధానాన్ని పూర్తిగా సమర్థించింది. అందులోని ఎన్నో ముఖ్యాంశాలను తన నివేదికలో పొందుపరచటమే. ఇందుకు నిదర్శనం. అంతేకాకుండా The UNESCO కమీషన్ on Education తన నివేదిక "Learning to Be" నందు కూడా ప్రాతిపదిక విద్యను సమర్థించింది ప్రాతిపదిక విద్యలో ముఖ్య అంశాలన్నీ కూడా ప్రస్తుత మన భారతదేశ పరిస్థితులకు ఎంతో అవసరం వాటిని మన ఆధునిక విద్యావిధానంలో మార్గదర్శకాలుగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమును పద్ధతులను జోడించి అమలు పరచుకోవాలి.

## IV. భారతీయ విద్యా కమీషన్ (కొఠారి కమిషన్ 1964–66)

మనదేశంలో నెలకొన్న విద్యావస్థను అమూలాగ్రం పరిశీలించి, సంస్కరించి ఒక జాతీయ విద్యా విధానం రూపొందించుటకు 1964లో డా॥ డి.ఎస్. కొఠారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగంలో నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అవసరమైన మార్పులు తీసుకురావడానికి అన్ని రంగాలలో సమగ్రమైన సూచనలు చేయడం ఈ కమిటీ ముఖ్య లక్ష్యం. 1966 జూన్ 29న ఈ కమిటీ తన నివేదికను అప్పటి కేంద్ర విద్యాశాఖా మంత్రి శ్రీ ఎం.సి. చాగ్లాకు సమర్పించింది. ఈ నివేదికను మూడు విభాగాలుగా తయారు చేసింది. మొదటి విభాగంలోని ఒకటవ అధ్యాయం నుంచి ఆరవ అధ్యాయం వరకు విద్య పునర్నిమాణం ప్రక్రియకు సంబంధించిన సాధారణ అంశాలు, రెండవ విభాగంలోని ఏడు నుంచి పదిహేడవ అధ్యాయం వరకు ప్రాథమిక, విద్య, సెకండరీ విద్య, బోధనప్రక్రియ, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయుల భౌతిక సౌకర్యాలు మరియు మూల్యాంకనం మొదలగు అంశాలు చర్చించారు. మూడవ విభాగంలోని 18, 19వ అధ్యాయాల్లో విద్యాప్రణాళిక నిర్వహణల గురించి పేర్కొన్నారు.

### కొఠారి కమీషన్ నివేదిక – ముఖ్యాంశాలు:

ఈ కమీషన్ తన నివేదికలో మొదటి వాక్యం ఈ రకంగా ప్రారంభమవుతుంది. "భారతదేశం గమ్యం తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది" భారతదేశ గమ్యానికి విద్య యొక్క ప్రాధాన్యత

ఎంతుందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. విద్య దేశ ప్రజల జీవన అవసరాలకు, ఆశయాలకు సంబంధించి ఉండాలని ఈ నివేదికలో ప్రస్తావించారు.

కొఠారి కమీషన్ – విద్య పునఃనిర్మాణ ప్రక్రియకు సంబంధించి చేసిన సూచనలు :–

1. విద్య లక్ష్యాలు ప్రజల ఆశయాలకు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండాలి. విద్య వ్యక్తి యొక్క సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలి.
2. ఇరుగు పొరుగు బడి భావన (Neighbour hood school) అమలు పరచాలి పేద పిల్లలకు అందుబాటులో పాఠశాలలను ఏర్పాటు చేయాలి.
3. పాఠశాలలో ప్రవేశం సరళతరం చేయాలి.
4. 10 సంవత్సరాలు పాఠశాల విద్యలో 7 లేదా 8 సంవత్సరాల ప్రాథమిక విద్య, రెండు లేదా మూడు సంవత్సరాలు లోయర్ సెకండరీ విద్య ఉండాలి.
5. ప్రాథమిక స్థాయిలో మొదటిదశ 5 సం॥లు వరకు రెండవదశ 2 నుంచి 3 సం॥ల వరకు ఉండాలి.
6. పూర్తికాలం బడిని ఉపయోగించుకోలేదని బాలబాలికలను అనియత విద్యాకేంద్రాలు ఏర్పాటు చేయాలి.
7. అనియత విద్యావిధానంలో కోర్సు పూర్తిచేసిన వారు ప్రాథమిక స్థాయిలో ఏ తగరతిలోనైనా చేరవచ్చు.
8. ప్రాథమిక స్థాయిలో ట్యూషన్ ఫీజు విధించరాదు.
9. హైయర్ సెకండరీ విద్య 2 సం॥లు ఉండాలని సూచించింది.
10. ప్రతి యూనివర్శిటి కోర్సును కాలేజీ పరిధి నుంచి తప్పించి పాఠశాలకు బదిలీ చేయాలని పేర్కొంది.

    సంక్షిప్తంగా 10+2+3 పద్ధతిని ఈ కమీషన్ సూచించింది.

11. నిలుపుదల, స్తబ్దతలను అరికట్టాలని మొదటి తరగతిలో ప్రవేశం పొందినవారిలో 80% మంది పిల్లలు 10వ తరగతి వరకు కొనసాగేలా చర్యలు ఉండాలని సూచనలు చేసింది.

కొఠారి కమీషన్ – పాఠ్యపుస్తకాలు, బోధనా ప్రక్రియ – మూల్యాంకనంపై చేసిన సిఫార్సులు.

1. విద్యార్థులు పరిసరాలను అవగాహన చేసుకొనే విధంగా పాఠ్య ప్రణాళికాంశాలు ఉండాలి.

2. 1, 2 తరగతులలో ఎక్కువ మౌఖికమే ఉండాలి. వ్రాతపని ఉండరాదు 5వ తరగతి వరకు మాతృభాష ప్రాథమికోన్నత స్థాయినుంచి హిందీ, ఇంగ్లీషు, భాషలను బోధించాలి. అయితే రెండు భాషలను ఒకే సంవత్సరములో ప్రారంభించరాదు.

3. పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపరచి విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉండాలి.

4. షెడ్యూల్డు కులాలు / తెగల జాతి పిల్లలు విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. వారికి అర్థమయ్యే భాషలో బోధన జరగాలి. ఉపాధ్యాయులుగా ఎస్.సి./ఎస్.టి. వారినే నియమించవలెను.

5. School Complex లను ఏర్పాటు చేసి ప్రతి పాఠశాల సంస్థాగత ప్రణాళిక అమలు చేసుకోవాలి.

6. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను ముద్రించి సరఫరా చేయాలి.

7. ఉపాధ్యాయులకు సామర్థ్యమును పెంచుటకు వృత్యంతర శిక్షణను ఏర్పాటు చేయాలి. ప్రాథమిక విద్యపై పరిశోధనలు జరగాలి. మేధావులను ఉపాధ్యాయ వృత్తికి ఆకర్షించే విధంగా ఉపాధ్యాయుల జీతభత్యములను పెంచాలి.

8. ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు 230 పనిదినాలు పనిచేయాలని ప్రతిసంస్థకు ఒక ప్రాక్టీసు టీచింగ్ పాఠశాల. హాస్టల్ లైబ్రరీ సౌకర్యాలు ఉండాలని సూచించింది.

### V. జాతీయ విద్యా విధానం (National Policy on Eduction) – 1986

స్వాతంత్ర్యానంతరము 20 సం॥ల తరువాత మొట్టమొదటిసారిగా భారత ప్రభుత్వము జాతీయ విద్యా కమీషన్ (1964–66) సమర్పించిన సిఫార్సుల ఆధారంగా 1968లో ఒక జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించింది. ఆ తరువాత దేశములో ముఖ్యంగా విద్యారంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనే విధంగా మరియొక కొత్త జాతీయ విధానం అవసరం ఏర్పడింది.

"విద్యారంగంలో సవాళ్ళు భవిష్యత్ యోచన" పేరిట ఒక డ్రాఫ్టు విద్యా ముసాయిదాను తయారు చేసి దేశవ్యాప్తంగా చర్చింపచేసి ఒక ఆచరణాత్మకమైన జాతీయ విద్యా విధానాన్ని 1986 ఏప్రిల్ 20న పార్లమెంటు ఆమోదంతో ప్రకటించారు. 1990లో ఆచార్య రామ్మూర్తి కమిటీని 1986 జాతీయ విద్యా విధానాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాల్సిందిగా కోరగా ఆ కమిటీ సిఫార్సులలో మరికొద్ది మార్పులతో 1986 జాతీయ విద్యావిధానంను 1992 నుంచి అన్ని రాష్ట్రా ప్రభుత్వాల అంగీకారంతో ఆచరణ కార్యక్రమం (POA) ను రూపొందించారు.

**1986 జాతీయ విద్యావిధానం ముఖ్యాంశాలు:**

**సాధారణాంశాలు**

1. ఒక నిర్ధిష్ట స్థాయి వరకు కుల, మత, ప్రాంత లింగభేదం లేకుండా అందరికీ ఒకే ప్రామాణికమైన అందుబాటులోనికి తీసుకొని రావాలి.

2. షెడ్యూల్ కులాలు, తెగలు బాలికలు, మైనారిటీలు బాలికలు అంగవైఖల్యం ఉన్న వారందరికీ ఏ విధమైన వ్యత్యాసాలు లేకుండా సమానమైన విద్యావకాశాలు సౌకర్యాలు పొందేలా చర్యలు చేపట్టడం.

3. శిశు సంక్షేమ విద్యకు (ECCE) కు అవకాశాలు కల్పించడం.

4. జీవితాంత విద్యను నిరంతరం విద్యా ప్రక్రియలో కొనసాగించేలా చర్యలు చేపట్టడం.

II. **జాతీయ విద్యా కార్యక్రమం అమలు చేయటం**

1. 1986 జాతీయ విద్యావిధానం ప్రకారం దేశం అంతా ఒకే తరహా విద్యావిధానం ఉండాలి. ఒక ప్రాంతంలోని విద్యార్థులు మరియొక ప్రాంతలోకి వెళ్ళి చదువుకొనుటకు వీలుగా ఉండాలి. ఈ విద్యావిధానంలో 10+2+3 ఉండాలని నిర్దేశించారు. 10 సం॥ల ప్రాథమిక / సెకండరీ విద్య 2 సం॥లు హైయర్ సెకండరీ విద్య 3 సం॥లు డిగ్రీ విద్య ఉండాలని సూచించారు.

2. జాతీయ విద్యా కరికులమ్ చట్రం (NCF) రూపకల్పన :

a. ప్రాథమిక స్థాయిలో మాతృభాష లేదా ప్రాంతీయ భాషలో బోధన

b. గణితం

c. పరిసరాల విజ్ఞానం

d. పని అనుభవం

e. కళావిద్య

f. ఆరోగ్య వ్యాయామ విద్య

మాధ్యమిక స్థాయిలో

a. మూడు భాషలు (ప్రాంతీయ / జాతీయ / ఆంగ్ల)

b. గణితం

c. విజ్ఞాన శాస్త్రం.

పాఠశాల పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో 10 ప్రధానాంశాలు దృష్టిలో ఉంచుకొని

రూపొందించాలని పేర్కొంది.

అవి :

1. భారతదేశ పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో 10 ప్రధానాంశాలు దృష్టిలో ఉంచుకొని రూపొందించడాలని పేర్కొంది.
2. మన రాజ్యాంగ నిబంధనలు
3. జాతీయ సమైక్యతా భావాన్ని సంరక్షించడానికి అవసరమయ్యే అంశాలు.
4. భారతీయ సాంస్కృతిక వారసత్వం.
5. సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం.
6. లింగ సమానత్వం
7. పరిసరాల పరిరక్షణ
8. సామాజిక అడ్డంకులను తొలగించడం.
9. చిన్న కుటుంబ భావన
10. శాస్త్రీయ దృక్పథాన్ని కల్పించడం.

**3. సమానత్వ సాధన విద్య** (Education for Equality)

సమాన అవకాశాలు పొందలేని వర్గాలను గుర్తించి వారికి విద్యలో సమానావకాశాలు కల్పించాలి. స్త్రీలు, అనుసూచిత కులములు (SC), అనుసూచిత జాతులు ఇతర వెనుకబడిన ప్రాంతాలు / కులాలు, అల్పసంఖ్యాక వర్గాలు. CWSN మొదలగువారికి విద్యావకాశాలు అందరికీ సమానంగా కల్పించాలి.

4. సార్వత్రిక ప్రాథమిక విద్య (UEE) 14 సం॥లలోపు బాలబాలికలు అందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించాలి. ఈ లక్ష్యాన్ని 1995 వరకు సాధించాలి బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి. బడి మానివేయకుండా విద్యను కొనసాగించేలా చూడాలి. నిర్దేశించిన సామర్థ్యాలను విద్యార్థులందరూ సాధించాలి.

5. పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పన

Operation Black Board కార్యక్రమంను అమలుచేసే విధంగా అన్ని కాలాలకు సరిపడే బోధన, బోధనాభ్యసన ప్రక్రియలకు సరిపడే ఒక కిట్, ఏకోపాధ్యాయ పాఠశాలలో రెండో ఉపాధ్యాయుడి

నియామకం చేపట్టాలని 1986 జాతీయ విద్యావిధానం సూచించింది. అలాగే ప్రతిపాఠశాలలో లైబ్రరి పుస్తకాలు, సైన్సు పరికరాలు, మ్యాపులు, చార్టులు మొదలైన వాటిని ప్రతిపాఠశాలకు అందచేయాలి.

6. ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ ఇవ్వడానికి ప్రతిజిల్లా కేంద్రాలలో ఉపాధ్యాయ శిక్షణ సంస్థలన స్థాపించాలి.

7. విద్యా ప్రక్రియలో సామర్థ్యాధార బోధన జరగాలి ఇందుకు వీలుగా ప్రాథమిక స్థాయిలో కనీస అభ్యసన సామర్థ్యాలు నిర్దేశించుకోవాలి. విద్యావిధానంలో ప్రతిదశకు ప్రాథమిక / ప్రాథమికోన్నత / ఉన్నత దశలకు కనీస అభ్యసన ప్రమాణాలు నిర్ణయించవలెను.

8. విద్యార్థి కేంద్రీకృత బోధన జరగాలి. బట్టీ విధానానికి స్వస్తి పలకాలి.

9. నవోదయ విద్యాలయాల స్థాపన జరగాలి.

10. సెకండరీ స్థాయిలో వృత్తివిద్యకు ప్రోత్సాహం కల్పించాలి.

11. జాతీయ ఆదాయంలో 6% నిధులను విద్యకు కేటాయించాలి.

ఇంకా జాతీయ విద్యావిధానం 1986 విద్యార్థి కేంద్రీకృతంగా బోధన జరగాలని వారి వ్యక్తిత్వాన్ని, అవసరాలను, వైఖరులను, శక్తులను దృష్టిలో ఉంచుకుని బోధన ఉండాలని, విద్యార్థులు స్వయంగా విజ్ఞానాన్ని గ్రహించేందుకు ఉపాధ్యాయుడు సహాయకుడిగా వ్యవహరించాలని పేర్కొంది. “ఆధారపడం” అనే అలవాటు నుంచి విద్యార్థులు స్వయంకృషితో నేర్చుకునే విధంగా ప్రేరేపించాలి. విలువల పునరుద్ధరణకు విద్య బలమైన సాధనమని పేర్కొంటూ నిజాయితీ, సత్యము ధైర్యము సహనము, దయ మొదలైన శాశ్వత విలువలను బోధించడం ద్వారానే సమాజంలో మతమౌఢ్యం, మూఢనమ్మకాలు అశాంతి తగ్గించుటకు వీలు ఏర్పడుతుందని ఈ విద్యావిధానం పేర్కొంది.

జాతీయ విద్యావిధానం ఆచరణ కార్యక్రమం 1992 (POA)

సెకండరీ 1986 జాతీయ విద్యా విధానం ఆచరణకు CBSE (కేంద్ర విద్యా సలహా మండలి)

ఒక ఆచరణ కార్యక్రమాన్ని కొన్ని సరవణలతో రూపొందించారు. పార్లమెంటు ఆమోదంతో 1992 నుంచి దీనిని అమలు పరుస్తున్నారు. అవి.

1. రాజ్యాంగలోని 72వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించి తద్వారా పంచాయితీరాజ్ సంస్థలద్వారా విద్యాకార్యక్రమాలు నిర్వహణ చేపట్టడం.
2. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

3. జిల్లా స్థాయిలో ఒక ముఖ్య కార్యనిర్వహణాధికారిని నియమించడం ద్వారా అనియత, వయోజన విద్యాకార్యక్రమాల రూపకల్పన అమలు బాధ్యతలను ఇవ్వటం.

4. జాతీయ ఆదాయంలో విద్యకు 6% కేటాయింపు.

5. గ్రామస్థాయిలలో గ్రామవిద్యా కమిటీలను ఏర్పాటు చేసి సూక్ష్మ ప్రణాళిక రూపకల్పన అమలు బాధ్యతను అప్పగించడం.

6. స్వచ్ఛంద సేవాసంస్థలను గుర్తించి విద్య పాలసీల అమలులో భాగస్వాములను చేయడం.

7. నూతన అక్షరాస్యుల తిరిగి నిరక్షరాస్యులుగా మారకుండా ఉండుటకు అక్షరాస్యతానంతర కేంద్రాలను ఏర్పాటు చేయవలెను.

8. పాఠశాల విద్యలో జనాభా విద్య, వ్యాయామ విద్య కంప్యూటర్ లిటరసి కోర్సులను ప్రవేశపెట్టవలెను.

9. ప్రాథమిక విద్యాభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జమ్ము–కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో ప్రాథమిక విద్యకు చేయూతనివ్వటానికి “నల్లబల్ల ప్రక్రియ” (OBB) అనే పథకాన్ని ప్రవేశపెట్టారు.

ఈ పథకం ద్వారా

1. ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయుల నియమామకం.

2. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిన.

3. పాఠశాల స్థాయిలో సూక్ష్మప్రణాళిక తయారు ఆమలులో ప్రజలను భాగస్వామ్యం చేయడం.

4. గణిత / సైన్సు బోధనకు కావలసిన పరికరాల సరఫరా.

5. లైబ్రరీ పుస్తకాలు, చార్టులు, మ్యాపుల సరఫరా

మొదలైనవి పాఠశాలకు కల్పించడం ద్వారా సార్వత్రిక విద్యను సాధించాలని ఆచరణాత్మక కార్యక్రమంలో పేర్కొంది.

### IV. యశ్‌పాల్ కమిటీ – 2003

విద్యార్థులపై అధిక పాఠ్యాంశాల బరువు మరియు “గుణాత్మకతలేని అభ్యసనం” సమస్య పరిష్కారానికి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి కొరకు ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ ఏర్పాటు ముఖ్యలక్షణం ‘విద్యార్థులపై అధిక భారంగా ఉన్న పుస్తకాలను తగ్గించడం, వారిలో గుణాత్మక విద్యను పెంపొందించుటకు సూచనలు చేయడం. అలాగే జీవితాంత స్వయం అభ్యసనకు

కావలసిన నైపుణ్యాలను వారికి కల్పించేలా సలహాలు ఇవ్వడం. స్వాతంత్ర్యానంతరం మనదేశంలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గుర్తించినప్పటికీ పిల్లల మనోవికాసం మూర్తిమత్వం గురించి, సరియైన అవగాహనలేదు. ప్రాథమిక స్థాయిలో చదువు వయస్సు మించిన భారంగా అశాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం. వాటిపై విమర్శలు వెల్లువెత్తడంతో 1992లో కేంద్రప్రభుత్వం శిశు విద్యపై ప్రొ. యశ్‌పాల్ అధ్యక్షతన ఒక కమిటిని నియమించింది. ఈ కమిటిని యశ్‌పాల్ కమిటి అని స్కూల్ బ్యాగ్ కమిటి అని అంటారు.

**యశ్‌పాల్ కమిటి ముఖ్య సిఫార్సులు :**

- పూర్వ ప్రాథమిక, ప్రాథమిక పాఠశాలల్లో సంచీలను (School Bags) ను నిషేధించాలి. పుస్తకాల సంఖ్యను తగ్గించాలి పుస్తకాలు పాఠశాలలే సరఫరా చేసి పాఠశాలల్లోనే భద్రపరచాలి. పిల్లలు ఇంటికి బడికి మోసుకుని వెళ్ళకూడదు.
- పూర్వ ప్రాథమిక పాఠశాలలోను, ప్రాథమిక పాఠశాలలోనూ ఇంటిపనిని నిషేధించవలెను.
- శిశువిద్యాలయాలలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు, ఇంటర్వ్యూలు నిషేధించవలెను.
- ప్రభుత్వం అసవరమైన నిబంధనలను రూపొందించి పూర్వ ప్రాథమిక విద్య పనితీరును క్రమబద్ధం చేయాలి ఈ సంస్థలలో సరైన సిబ్బంది పరికరాలు ఆనందదాయకమైన ఆరోగ్యకరమైన వాతావరణం ఉండే విధంగా చూడవలెను. ఇందుకు అవసరమైతే శాసనాలు చేయవలెను.
- పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చదవడం, వ్రాయడం కంటే శిశువు శారీరక, మానసిక, వికాసాలకు ప్రాధాన్యతనీయవలెను.

## VIII. NCF – 2005 (జాతీయ విద్యా ప్రణాళికా చట్రం – 2005)

భారతదేశం ఎన్నో సంక్లిష్ట సాంస్కృతిక వైవిధ్యాలకు నిలయం. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజాసంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రపంచానికే స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాము. ఇందుకు అనుగుణంగా 1986లో జాతీయ విద్యా విధానాన్ని ప్రకటించుకున్నాము. దేశంలోని బాలబాలికలందరికీ విద్యనందించే బృహత్తర కార్యక్రమాన్ని అమలు పరచుకున్నాము. గడచిన ఆరు దశాబ్దాలుగా అందరికీ విద్యను అందించుటకు ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు పరచుకున్నాము. అయినప్పటికీ ఇంకా ఎన్నో సమస్యలు, సవాళ్ళు ఎదురువుతూనే ఉన్నాయి. బాలకార్మికత, బడి బయట పిల్లలుండటం, నాణ్యతా లోపం, జవాబుదారీతనం లోపించడం, యాంత్రికమైన బోధనాభ్యసన ప్రక్రియలు, అధిక సమాచార భారంతో బరువెక్కిన పాఠ్యపుస్తకాలు, ఒత్తిడి ఆందోళన మార్కులు, ర్యాంకులకు పరిమితమవుతున్న మూల్యాంకన విధానాలు. అంటగంటుతున్న విలువలు, మౌలిక, వసతుల కొరత మనముందున్న పెనుసవాళ్లుగా

గమనించవచ్చును. సమాజంతో సంబంధంలేని సామాజిక బాధ్యతలేని వ్యక్తులను రూపొందించేదిగా విద్యావ్యవస్థ మారిపోయింది. ఈ నేపథ్యంలో విద్యాప్రణాళికలు, బోధనా వ్యూహాలు, మూల్యాంకన పద్ధతులలో ప్రక్షాళన అవసరమని భావించి వాటిని అధిగమించడానికి తగు సూచనలు చేయవలసినదిగా NCERT ని భారత ప్రభుత్వం ఆదేశించింది. జాతీయ స్థాయిలో జాతీయ విద్యా ప్రణాళిక చట్టం – 2005ను భారరహిత అభ్యసనం అనే నివేదిక ఆధారంగా NCERT రూపొందించింది. అలాగే జాతీయ విద్యా విధానం 1986 మరియు కార్యాచరణ ప్రణాళిక 1992లలో పేర్కొన్న అంశాలను ఆధునికీకరించి NCF 2005ను రూపొందించడం జరిగింది. మనకు కావలసిన భవిష్యత్ విద్య అవసరాలు. విద్యాలక్ష్యాలు అభ్యసన ప్రక్రియ, జా&ఒన స్వభావం, మానవాభివృద్ధి, సామాజిక వాతావరణం వంటి అంశాలను NCF సృశిస్తూ రూపొందించబడింది.

**జాతీయ విద్యా ప్రణాళిక – 2005 నిర్దేశించిన సూత్రాలు:**

1. పాఠశాల వెలుపల జీవితానికి జ్ఞానాన్ని అనుసంధానం చేయటం.
2. అభ్యసనంలో కంఠత పట్టే పద్ధతులను తొలగించడం.
3. పాఠ్యపుస్తక కేంద్రంగా కాకుండా విద్యార్థి కేంద్రంగా పిల్లల సమగ్ర వికాసానికి పాఠ్య ప్రణాళికను పరిపుష్టం చేయడం.
4. తరగతి జీవితంలో సమన్వయ పరచి సరళతగల పరీక్షా విధానాన్ని అనుసరించడం.
5. దేశ ప్రజాస్వామిక నియమాలకు లోబడి పిల్లల ఆసక్తులు అభిరుచులును అభివృద్ధి పరచడం.

నిర్దేశించుకున్న జాతీయ విద్యా ప్రణాళికా చట్రం–2005 సూత్రాలను ఆచరణ సాధ్యం చేయడం ద్వారా తెలిసినదాని నుండి తెలియని దానికి (known to unknown), మూర్తం నుండి అమూర్తానికి (concrete to obstract), స్థానికత నుండి ప్రపంచవైపు (Local to Global) విద్యార్థులను ఆలోచింపచేసే విధంగా తయారు చేయవచ్చు. అందుకొరకు పాఠశాల విద్యలో విమర్శనాత్మక బోధనాశాస్త్ర (Critical Pedgogy) భావనలను రంగరించాలి. ఉపాధ్యాయ విద్యలో కూడా విమర్శనాత్మక బోధన అంతర్భాగం కావాలి. అదే విధంగా విమర్శనాత్మక బోధన అంతర్భాగం కావాలి. అదే విధంగా రూపొందించుకున్న పాఠ్య ప్రణాళికలు బాలబాలికల్లో పర్యావరణ స్పృహను దాని పరిరక్షణను పెంచే విధంగా ఉండాలి.

**NCF – 2005 – అభ్యసనం:**

NCF 2005 అభ్యసనం అర్థవంతంగా ఉండాలని పేర్కొంది. చుట్టూ ఉన్న పరిసరాలలో, ప్రకృతిలో, వస్తువులతో మాట్లాడే భాష ద్వారా, కార్యక్రమాల ద్వారా జరిపే ప్రతిచర్యల ద్వారా విద్యార్థులలో అభ్యసనం జరుగుతుంది. ప్రశ్నలు వేయడం, చర్చించడం, ఇతర విద్యార్థులతో కృత్యాల

నిర్వహణ. అభిప్రాయాల వ్యక్తీకరణ ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం ద్వారా విద్యార్థులలో జ్ఞాన నిర్మాణం జరుగుతుందని NCF 2005 పేర్కొంది ఇంకా

1. బోధనాభ్యసన ప్రక్రియలో పిల్లల్ని జ్ఞానగ్రహీతులుగా భావించరాదని
2. పిల్లలు తమకు విలువనిచ్చే వాతావరణంలోనే నేర్చుకోగల్గుతారని
3. విషయాన్ని అర్థం చేసుకోగలగడం అమూర్త ప్రత్యామ్నాయాల ద్వారా ఆలోచింపబగలగడం, తెలుసుకున్న దానిని మనసులో ప్రతిఫలించుకోవడం అభ్యసన ప్రక్రియలో ముఖ్యాంశాలు.
4. విద్యార్థులలో అభ్యసనం అనేది పాఠశాల లోపల మరియు వెలుపల జరుగుతుంది. ఉపాధ్యాయుడు దానిని గుర్తించగలిగినపుడే అభ్యసనం వేగవంతం అవుతుందని NCF – 2005 పేర్కొంది.
5. సామాజిక అంశాలు తరగతి గదిలో ప్రతిబింబించేలా చర్చలు జరపడం ద్వారా విద్యార్థులలో నూతన ఆలోచనలు, నైపుణ్యాలు, అన్వేషణాశక్తులు అభివృద్ధి చెందుతాయి. అభ్యసనం అనేది జ్ఞాన నిర్మాణ ప్రక్రియ అని అది ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తుందని NCF – 2005 గుర్తించింది.

### NCF – 2005 – బోధనాభ్యసన ప్రక్రియ

జాతీయ ప్రణాళికా చట్రం – 2005 బోధనాభ్యసన ప్రక్రియలు ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి కలబోతగా ఉండాలని పేర్కొంది. ఉపాధ్యాయుడు పిల్లల్లో ఆలోచనా విధానాన్ని పెంపొందించే ప్రక్రియలను అనుసరించాలి. ఉపాధ్యాయుడు తన బోధనా వ్యూహాలను విమర్శనాత్మకంగా, సామాజిక, నైతిక, ఆర్థిక అంశాలను విద్యార్థులు పరిశీలించే విధంగా రచించుకోవాలి. అభ్యసన ద్వారా విద్యార్థికి స్వీయ అవగాహన, స్వీయ క్రమశిక్షణ, అలవరుస్తూ ఉపాధ్యాయుడు ఒక మార్గదర్శిగా, సౌలభ్యకర్తగా, వనరులను కల్పించేవాడుగా ఉండాలి. అలాగే నేర్చుకునే ప్రతిఅంశం పూర్వజ్ఞానంపై ఆధారపడి అభ్యసనం అర్థవంతంగా శాశ్వతంగా ఉంటుందని NCF – 2005 పేర్కొంది.

### NCF 2005 ఉపాధ్యాయుని బాధ్యతలు:

ఉపాధ్యాయుడు పిల్లలు కార్యకలాపాలకు మార్గదర్శకుడిగా ఉండాలని వారికి విస్తృతమైన అనుభవాలను కల్పించాలని వారికి అవసరమైన సహాయం అందిస్తూ విద్యార్థులలో జ్ఞాననిర్మాణానికి సహకరించాలని NCF 2005 భావించింది.

**ఉపాధ్యాయుడు:**

1. అభ్యసనంలో ఎదురయ్యే ఆటంకాలను తొలగించాలి.

2. పిల్లల అభిప్రాయాలను గౌరవించాలి.

3. వ్యక్తిగత గుర్తింపును పొందడానికి వీలు కల్పించాలి.

4. విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేయాలి. ఇతరులతో కలిసి పనిచేసే అలవాటును పెంపొందించాలి.

5. వారికి ప్రత్యక్ష అనుభవాలను కల్పిస్తూ మరింత లోతుగా ఆలోచించే విధంగా అవకాశాలు ఇవ్వాలి.

6. విషయాంశాలను వర్గీకరించడం, విశ్లేషించడం, ఊహించడం, నిర్ధారణకు రావడం లాంటి నిర్మాణాత్మక ప్రక్రియల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనేటట్లుగా చేయాలి.

**NCF 2005 – సామాజిక శాస్త్రం (సాంఘికాంశాలు)**

సాంఘిక శాస్త్రం విద్యాప్రణాళిక జాతీయత, జాతీయ సమైక్యత అంశాలను పెంపొందించేవిగా ఉండాలి. స్థానికాంశాలు ప్రతిబింబించే విధంగా విద్యాప్రణాళిక రూపొందించాలి. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా తయారయ్యేటట్లు భౌగోళిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలు విద్యా ప్రణాళికలలో ఉండాలని అందుకు వీరిగా చర్చలు కొనసాగాలని వారి దృక్పథాన్ని ప్రభావితం చేసేదిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని బోధన ఉండాలని NCF – 2005 పేర్కొంది.

మూల్యాంకనం యొక్క ప్రధానోద్దేశం “ఉపాధ్యాయుడు బోధనా ప్రక్రియను మెరుగుపరచుకోవడం” విద్యార్థి ఏమి సాధించాడు అనేది తెలుసుకొని వచ్చిన ఫలితాలను సమీక్షించుకొని తన బోధనా ప్రక్రియను సరిచేసుకోవాలి. పిల్లల సమక్షంలోనే సరిచేయడం, గ్రేడింగ్ ఇవ్వడం వలన వారు తమ తప్పొప్పులను తెలుసుకుంటారు. పిల్లల అభ్యసనం నిరంతరం మూల్యాంకనం జరగాలని అది సమగ్రమైనదిగా ఉండాలని అలాగే మూల్యాంకనానికి విశ్వసనీయత ఉండాలని పిల్ల అభ్యసనంను మెరుపరచేదిగా ఉండాలని NCF 2005 నొక్కి చెబుతుంది. అలాగే మూల్యాంకనం నియత పద్ధతిలో ఉండరాదని, పిల్లలను పరీక్షిస్తున్నారనే స్పృహ ఉండరాదని పేర్కొంది.

**NCF 2005 – పాఠశాల:**

పిల్లల సమగ్ర అభివృద్ధికి పాఠశాల లక్ష్యంగా ఉండాలి. కేవలం విజ్ఞానాన్ని అందించే కార్ఖానాలుగా కాకుండా సహజీవన అంశాన్ని పెంపొందించేదిగా ప్రగతిశీల కేంద్రాలుగా పాఠశాల ఉండాల.ఇ తరగతిగదులు పిల్లలు వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసేదిగా రూపొందించడం.

పిల్లలకు ఏది కావాలో దానికి సంబంధించిన ఒక దార్శనికతను NCF – 2005 మనముందు ఉంచింది. పాఠశాల పద్ధతులు, సంస్కృతి, టీచర్లు, తరగతిలో చేసే ఆచరణలు, విద్యార్థులు, స్కూలు

బయట నేర్చుకునేందుకు గల అవకాశాలు వివిధ అభ్యసన వనరులు, సమాజాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభావితం చేసేవిధంగా బోధన అభ్యసన ప్రక్రియలో ఒక సమతుల్యతను పాటించేలా NCF 2005 రూపొందించబడింది. సంపూర్ణ జీవితానికి అవసరమయ్యే పునాదిని వేయడానికి విద్య తోడ్పడాలని విద్యార్థులలో వ్యక్తిత్వం, సత్ప్రవర్తన శారీరక దారుఢ్యం సృజనాత్మకత వివర్శనాత్మకతలను పెంపొందించేదిగా విద్య ఉండాలని ఆ దిశగా మన లక్ష్యాలను నిర్దేశించే విజన్ డాక్యుమెంట్ జాతీయ విద్య ప్రణాళిక చట్రం 2005.

## ఆర్.టి.ఇ – 2009 – బాలల అభివృద్ధి (RTE - 2009 - Child Development)

'అభివృద్ధి' చెందడం అనేది పిల్లల హక్కు. బాలల హక్కుల్లో జీవించే హక్కు, సంరక్షించబడే హక్కు, భాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కు అనే ప్రధానమైన హక్కులు ఉన్నాయి. ప్రపంచంలోని బాలలందరికీ ఇవి వర్తిస్తాయి. బాలలందరూ అభివృద్ధి చెందడానికి ఆయా దేశాలు అంతర్జాతీయ వేదికలపై తగిన చర్యలు చేపడతాయని కూడాచెప్పాయి.

పిల్లలందరూ జీవించడానికి అవసరమైన పోషకాహారం, తాగునీరు, ఆరోగ్యకరమైన, పరిశు భ్రమైన పరిసరాలు / వాతావరణం కలిగి ఉండడం. భద్రత, ప్రేమపూర్వకమైన స్వేచ్ఛా వాతావరణం కలిగి ఉండడం, పిల్లల అభివృద్ధికి తోడ్పడడే పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలన్నింటిలో పాల్గొనడం వంటివి పిల్లల హక్కులు. ఇవన్నీ సక్రమంగా జరిగినప్పుడే పిల్లలందరూ అభివృద్ధిని సాధించగల్గుతారు. బాలల హక్కుల్లో నాలుగు కూడా ఒకదాన్ని ఇంకొకటి ప్రభావితం చేస్తుంది. అందుకే బాలల సర్వతోముఖాభివృద్ధిని బాలల హక్కుల కోణంలో అర్థం చేసుకోవాల్సిన అవసరముంది.

బాలలందరూ సర్వతోముఖాభివృద్ధి సాధించడం అనేది మన దేశంలో నిర్బంధ ఉచిత విద్యాహక్కు – చట్టం – 2009 ద్వారా చట్టబద్ధమైనది. ఈ.ఆర్.టి.ఇ – 2009 సెక్షన్ (29) సబ్ సెక్షన్ (2)లో బాలలందరూ విద్య ద్వారా సర్వతోముఖాభివృద్ధి సాదించేలా విద్యా ప్రణాళికలు, పాఠ్య ప్రణాళికలు, పాఠ్యపుస్తకాలు, మూల్యాంకన విధానాలు ఉండాలని పేర్కొంది.

బాలల సర్వతోముఖాభివృద్ధి కోసం విద్యా విషయక అధీకృత సంస్థ (Academic Authority) కింది అంశాల పై దృష్టిపెట్టి విద్యా ప్రణాళికలు, పాఠ్య ప్రణాళికలు మూల్యాంకన విధానాలు ఉండాలని RTE – 2009 సూచించింది. అవి:

- రాజ్యాంగంలో పొందుపర్చిన విలువలు ఉదా : సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామ్యవాదం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం మొ॥వి.
- బాలల సర్వతోముఖాభివృద్ధి

- బాలల జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు, వైఖరులు.
- బాలల పూర్తి సామర్థ్యం మేరకు శారీరక, మానసిక శక్తుల అభివృద్ధి.

పాఠశాల అనేది బాలల సమగ్ర ఎదుగుదలకు ఏర్పాటు చేసిన కేంద్రం. పిల్లల్లో ఏదో ఒక సామర్థ్యాన్ని అభివృద్ధిపర్చడం ద్వారా గాని లేదా కొన్ని విషయాలకే పరిమితమై వాటిని సాధించడం వల్ల గాని విద్య యొక్క లక్ష్యం నెరవేరదు. బాలల ఇష్టాలు, ఆసక్తులు వారిని అభివృద్ధిపరిచే రంగాలను గుర్తించి, వాటిలో పాల్గొనేలా చేయడం, అందుకు అవసరమైన కార్యకలాపాలను పాఠశాలల్లో నిర్వహించినపుడే బాల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది.

"బాల్యం" పిల్లల ఎదుగుదలకు తోడ్పడే దశ. ఈ సమయంలో పిల్లల బాల్యాన్ని హరించే విధంగా పాఠశాల సర్వతోముఖాభివృద్ధి జరగడానికి అవసరమైన అన్ని రంగాల్లో కార్యక్రమాలు నిర్వహించబడాలి. ఇందుకోసం కింది రంగాలపై దృష్టి పెట్టాలి. అవి RTE – 2009 నిర్దేశిస్తున్నది.

బాలల సర్వతోముఖాభివృద్ధి రంగాలు

- శారీరక అభివృద్ధి, మేధోపరమైన అభివృద్ధి
- సాంఘిక అభివృద్ధి
- నైతిక విలువల అభివృద్ధి
- సౌందర్యాత్మక స్పృహ.

**నేపథ్యం (Context)**

భారతదేశం సువిశాలమైన దేశం. కోట్లాది మంది ప్రజలున్న దేశం విభిన్న మతాలు, కులాలు, వర్గాలతో భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన దేశం. ఉత్కృష్టమైన సంస్కృతి, సంప్రదాయాలతో విరాజిల్లుతోన్న దేశం. ఒకప్పుడు అనగా అతి ప్రాచీన కాలంలోనే నలంద, తక్షశిల వంటి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన విశ్వవిద్యాలయాలతో ప్రపంచానికి జ్ఞానభిక్షను పెట్టిన దేశం మనది. అయితే ఆ తదనంతర కాలంలో మనదేశంలోని విద్యా పరిస్థితిని, ప్రజల అభివృద్ధిని విశ్లేషిస్తే గత వైభవాల్ని కోల్పోయినట్లుగా గుర్తించవచ్చు స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాల కాలం దాటినా ఇప్పటికి 100% అక్షరాస్యత అందని ద్రాక్షగానే ఉంది. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ నిర్మాతలు దూరదృష్టితో దేశ భవిష్యత్తు విద్యారంగంపైనే ఆధారపడి ఉంటుందని విశ్వసించి పిల్లలందరు విద్యను పొందాలని, ఆదేశిక సూత్రాలలో పొందుపర్చారు. ఆ తరువాత మన దేశంలో అక్షరాస్యత కార్యక్రమాలు విరివిగా నిర్వహించడం వల్ల అక్షరాస్యతలో అభివృద్ధి గమనించవచ్చు. అయినప్పటికీ కూడా పాఠశాలలకు వెళ్లాల్సిన బడి ఈడు పిల్లలు బళ్లలో చేరడం, చేరిన వారు కొనసాగడం. వారందరూ

అర్థవంతంగా నేర్చుకోవడం, నేర్చుకున్నదాన్ని వినియోగించడం, ఆనందంగా, అర్థవంతంగా నేర్చుకోడానికి అనువైన ప్రోత్సాకరమైన, స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కొరవడింది. ఒక దశలో విద్యను పూర్తి చేసిన పిల్లలు ఏమి సాధించాలి? అనే అంశం పట్ల స్పష్టత కొరవడింది. విద్య వ్యాపారాత్మకమై ఉన్నవారికి ఒక రకంగా లేనివారికి మరోరకంగా విద్య లభిస్తుండడం ఆందోళనకు గురిచేస్తున్నది. ఆర్థిక సమాచారంతో బరువెక్కిన పాఠ్య పుస్తకాలు, ఒత్తిడి, ఆందోళనలకు గురిచేసే పరీక్ష విధానాలు, పాఠశాలను సమాజం నుండి వేరు చేసే వైఖరులు / పనితీరు పిల్లలకు లేదా సమాజానికి జవాబుదారీతనం వహించే లక్షణం కొరవడడం వంటి అంశాలు వ్యవస్థను అపహాస్యం పాల్జేస్తున్నది.

ఈ నేపథ్యంలో విద్యా వ్యవస్థలోని అపసవ్య, అశాస్త్రీయ విధానాలను చాలా సునిశితంగా విమర్శిస్తూ రావలసిన మార్పుచేర్పుల గురించి ప్రొఫెసర్ యశ్‌పాల్ గారు 2003 సంవత్సరంలో 'భారంలేని విద్య' అనే నివేదికను భారత ప్రభుత్వానికి సమర్పించారు. వీటి ఆధారంగా ఎన్.సి.ఇ.ఆర్.టి. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం–2005 ను రూపొందించింది. 1986 సంవత్సరం తరవాత మనదేశంలో చోటుచేసుకున్న మంచి కార్యక్రమాలు, వాటి ఫలితాలు (OBB, APPEP, DPEP, SSA) మొదలగు కార్యక్రమాలు అధికారపూర్వకంగా ఒక నివేదిక రూపంలో జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005 ద్వారా వ్యక్తమైనవి అర్థరహితమైన బట్టీ విధానాలకు స్వస్తిపలికి అర్థవంతంగా నేర్చుకోవాలని, నేర్చుకోవడం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, పిల్లలు తాము నేర్చుకున్న అంశాలు / జ్ఞానాన్ని దైనందిన జీవితంలో వినియోగించాలని సమాచారం. జ్ఞానం ఒక్కటి కావని, జ్ఞానమనేది పిల్లల అనుభవాల ఆధారంగా ఆలోచన, విశ్లేషణల ద్వారా ఉత్పన్నమవుతుందని, ఒత్తిడికి గురిచేసే పరీక్షల విధానాలు. సంస్కరించబడాలని ఎన్.సి.ఎఫ్ – 200 పేర్కొన్నది. వీటిని సాకారం చేయడానికి విద్యావ్యవస్థలో మౌలికమైన మార్పులు చేర్పులు చోటుచేసుకోవాలని, సమాజ భాగస్వామ్యంతో పాఠశాల విద్య అభివృద్ధిని సాధించాలని తెలిపింది.

పాఠ్యపుస్తకాలు ఆలోచనాత్మకంగా, పిల్లల అనుభవాల ఆధారంగా అర్థవంతంగా నేర్చుకోడానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించింది. బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లల భాగస్వామ్యాన్ని పెంచేలా జ్ఞాన నిర్మాణానికి తోడ్పడేలా ఉండాలని తెలిపింది. ఎన్.సి.ఎఫ్–2005 సూచించిన పలు అంశాలతో పాటు సమాజంలో కొంతమంది పిల్లలు బాల కార్మికులుగా ఉండడం వారి ప్రవేశానికి పాఠశాలల నియమనిబంధనలు అడ్డంకిగా నిలవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రాథమిక హక్కుగా మారిన 'విద్య'ను పిల్లలందరూ పొందడానికి ఉద్దేశించి మన దేశంలో 2009 ఆగస్టు మాసంలో భారత పార్లమెంట్‌లో చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం 26 ఆగస్టు 2009 భారత రాష్ట్రపతిచే ఆమోదం పొందింది. భారత ప్రభుత్వం ఈ చట్టాన్ని 'ఉచిత, నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం – 2009 Right to Education Act -2009 అని పేర్కొని 27 ఆగస్టు, 2009 రోజున

గెజిట్ ద్వారా విడుదల చేసింది. ఆర్.టి.ఇ-2009.

ఆర్.టి.ఇ-2009 చట్టం ఏప్రిల్ 1, 2010 నాటితో అమలులోకి వచ్చింది. భారతదేశ చరిత్రలో ఒక చట్టం ఆ దేశ ప్రధానమంత్రి జాతినుద్దేశించి ఇచ్చిన ఉపన్యాసం ద్వారా అమలులోకి వచ్చింది. ప్రధానమంత్రి తన సందేశం ఇస్తూ ఈ దేశపు బాలలందరూ అంటే జాతి, మత, కులాలకు అతీతంగా బడిలో చేరి నాణ్యమైన విద్యను పొందడానికి ఈ చట్టం ద్వారా ప్రాథమిక హక్కు కల్పించబడింది. నాణ్యమైన విద్య ద్వారా ఒక బాధ్యతాయుతమైన మంచి పౌరులుగా ఎదగడానికి కావల్సిన జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు, విలువలు నాణ్యమైన విద్య ద్వారా వారికి అందించబడతాయి.

ఈ ఘట్టం చారిత్రాత్మకమైనది 'విద్య'ను ప్రాథమిక హక్కుగా పరిగణించి చట్టాలు చేసిన దేశాల జాబితాలో మన దేశం కూడా చేరింది. ప్రధానంగా ఈ చట్టం వల్ల బడిఈడు కలిగిన పిల్లలు (9-14 సం॥ల వయసు) నాణ్యమైన విద్యను పొందే హక్కును సంపాదించుకున్నారు. నాణ్యమైన విద్యను పిల్లలందరూ పొందడానికి అవసరమైన పాఠశాలల ఏర్పాటు, ప్రభుత్వాల బాధ్యతలు, బడి బాధ్యతలు, ఉపాధ్యాయుల బాధ్యతలు, బడికి ఉండాల్సిన నియమాలు, ప్రామాణికాల గురించి ఈ చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. దీంట్లో ప్రధానంగా రెండురకాలైన అంశాలు గమనించవచ్చు. మొదటిది పరిమాణాత్మకమైన, పరిపాలనాపరమైన, అమలుకు చెందిన అంశాలు రెండవది నాణ్యమైన విద్యకు సంబంధించిన అవగాహన, విద్యా ప్రణాళికలకు సంబంధించిన అంశాలు. చట్టం అమలు జరగడం అంటే ఇందుకు అవసరమైన అన్ని అంవాలు ఆచరణలోకి రావడం అని అర్థం. అనగా పిల్లలందరూ బడిలో చేరడం, వారందరూ కొనసాగి నాణ్యమైన విద్యను పొందడానికి అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టడం ద్వారా ఫలితాలు సాధించాల్సి ఉంటుంది.

**చట్టంలోని అధ్యాయాలు, వాటి వివరాలు (Section in the Act and its Details)**

ఆర్.టి.ఇ-2009 చట్టంలోని అధ్యాయాలు, సెక్షన్లు గురించి తెలుసుకుందాం.

- ఈ చట్టంలో 7 అధ్యాయాలు, 38 సెక్షన్లు ఒక షెడ్యూల్ ఉంది.
- ప్రారంభంలో ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో ఎప్పుడు ప్రవేశపెట్టారు. రాష్ట్రపతిచే ఆమోదం పొందిన తేది, అమలు పరిధి వివరాలు ఉన్నాయి.
- అధ్యాయం 1 చట్టం పేరు. పరిధి, అమలు, వివిధ పదాలకు సంబంధించిన అర్థాలు, నిర్వచనాలు ఉన్నాయి. ఉదాహరణకు బడి, పిల్లలు, ప్రాథమిక విద్య, ఎంపిక విధానం వంటి పదజాలాలకు వివరణలు ఉన్నాయి. ఈ వివరాలను 1 నుండి 3 సెక్షన్ల ద్వారా తెలిపారు.
- అధ్యాయం 2లో ఉచిత విద్యకు బాలల హక్కు, బడిలో ప్రవేశం బదిలీ ధ్రువీకరణ పత్రం

మొదలగు అంశాల గురించి 4, 5 సెక్షన్ల ద్వారా తెలిపారు.

- అధ్యాయం 3 లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం, తల్లిదండ్రుల బాధ్యతల గురించి పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటు గురించిన వివరాలు 6 నుండి 11 సెక్షన్ల ద్వారా తెలిపారు.

- అధ్యాయంలో బడులు, ఉపాధ్యాయుల బాధ్యతలకు సంబంధించిన వివరాలను సెక్షన్ 12 నుండి 28 వరకు, పొందు పర్చారు. ప్రధానంగా పిల్లలను బడిలో చేర్చినప్పుడు ఎంపిక విధానానికి గురిచేయరాదని ఎలాంటి క్యాపిటేషన్ రుసుము వసూలు చేయరాదని తెలిపారు. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా పిల్లలను బడిలో చేర్చుకోవాలని, ఒకే తరగతిలో పిల్లలను మళ్ళీ కొనసాగించడం లేదా పాఠశాల నుండి తొలగించడం చేయరాదని, పిల్లలను శారీరకంగా గాని, మానసికంగా గాని వేధించడం, శిక్షించడం చేయరాదని వంటి అంశాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. బళ్ళను ఏర్పాటు చేయడం, అవి పాటించాల్సిన ప్రామాణికాలు, నియమాల గురించి, ఉపాధ్యాయుల నియామకం, వారి విధులు – బాధ్యతలు మొదలగు అంశాల గురించి కూడా వివరించారు.

- అధ్యాయంలో నాణ్యమైన విద్యకు సంబంధించిన విద్యా ప్రణాళికలు. పాఠ్య ప్రణాళికలు, మూల్యాంకన విధానాల మొదలగు వాటి గురించి సవివరంగా సెక్షన్ 29, 30ల ద్వారా తెలిపారు. వీటిలో ప్రధానంగా విద్యా ప్రణాళికలను రూపొందించేటప్పుడు, మూల్యాంకన విధానాలను నిర్ధారించేటపుడు పిల్లల సమగ్ర అభివృద్ధిని, రాజ్యాంగ విలువలను తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకోవాలని చట్టంలో పేర్కొన్నారు. వీటితో పాటు బోధనాభ్యసన ప్రక్రియలు, మూల్యాంకన విధానాలు, బోధన మాధ్యమం, అభ్యసన వాతావరణం వంటి అంశాల గురించి కూడా తెలిపారు.

- అధ్యాంలో బాలల హక్కుల సంరక్షణ, పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయిలో సలహా సంఘం ఏర్పాటు గురించి సెక్షన్ 31 నుండి 340 ద్వారా వివరించారు.

- అధ్యాయం 7 లో చట్టం అమలు గురించి ఆదేశాలు జారీచేసే అధికారాలు, ప్రాసిక్యూషన్, చేపట్టాల్సిన చర్యలు, నియమ నిబంధనలు రూపొందించడం గురించిన వివరాలను సెక్షన్ 35 నుండి 38 ల ద్వారా వివరించారు.

- చట్టం చివర అనుబంధంలో పేర్కొన్న, షెడ్యూల్‌లో బడికి సంబంధించిన ప్రామాణికాలు, నియమాల గురించి సెక్షన్ 19, 25లను దృష్టిలో పెట్టుకొని వివరాలను పొందుపర్చారు. వీటిలో పిల్లల సంఖ్యను బట్టీ ఉండాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాల భవనం, గదులు,

వసతి సౌకర్యాలు, సామగ్రి, విద్యా సంవత్సరంలో పాఠశాల పనిదినాలు, బోధనాగంటల సంఖ్య, ఉపాధ్యాయులు వారానికి పనిచేయాల్సిన పనిగంటల సంఖ్య మొదలగు వాటి వివరాలను చేర్చారు.

**అధ్యాయం - 1**

- చట్టం ప్రకారం బాలలు అనగా 6-14 సం॥ బాలబాలికలు.
- ఎలిమెంటరీ విద్య అంటే 1 నుండి 8వ తరగతి వరకు.
- సంబంధిత ప్రభుత్వం అనగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం.
- బడి అంటే ఎలిమెంటరీ విద్యనందజేయడానికి గుర్తింపు పొందినవి నాలుగు రకాలు

  1. సంబంధిత ప్రభుత్వ లేదా స్థానిక ప్రభుత్వం నియంత్రణలోని బడులు

  2. ప్రభుత్వం ద్వారా కొంత గాని, పూర్తిగా గాని (Aided School) సహాయం పొందుతున్న బడులు.

  3. ప్రత్యేక వర్గీకరణకు చెందిన బడులు, అనగా, రెసిడెన్షియల్ స్కూల్స్, సైనిక్ స్కూల్స్, నవోదయ బడులు.

  4. సంబంధిత ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహాయం పొందని బడులు.

**అధ్యాయం - 2**

- 6-14 సం॥ రాలు వయస్సు బాలబాలికలు ఎలిమెంటరీ విద్యను పూర్తిచేసే వరకు ఉచిత, నిర్బంధవిద్యను పొందే హక్కు కల్గి ఉంటారు.
- 6 సం॥ రాలు నిండిన పిల్లలను వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చుకోవాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో ప్రవేశం పొందిన బాలలు తోటి వారితో సమానంగా ఉండడానికి ప్రత్యేక శిక్షణను పొందే హక్కు కల్గి ఉంటారు. ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలలో చేరడానికి పిల్లలు వచ్చినప్పుడు బదిలీ ధృవీకరణ పత్రం రేకపోవడం ఆలస్యం కావడం కారణంగా చూపి ప్రవేశం నిరాకరించడానికి వీలులేదు.
- తమ బడి నుండి పిల్లలు వేరొక పాఠశాలలో చేరడానికి వెళ్లినప్పుడు బడి ప్రధానోపాధ్యాయుడు లేదా ఇంచార్జు బదిలీ ధృవీకరణ పత్రం వెంటనే ఇవ్వాలి.

**అధ్యాయం - 3**

- చట్టం అమలులోకి వచ్చిన 3 సం॥రాల లోపు పిల్లల పరిసర ప్రాంత పరిధిలో సంబంధిత / స్థానిక ప్రభుత్వం బడిని స్థాపించాలి.
- కేంద్ర ప్రభుత్వం జాతీయ పాఠ్యప్రణాళికను తయారు చేయడం టీచర్ల శిక్షణనకు ప్రామాణికాలు రూపొందించి అమలు పర్చడం, రాష్ట్ర ప్రభుత్వాలకు సాంకేతిక మద్దతు, వనరులను అందజేసే బాధ్యతను కలిగి ఉంటుంది.
- సంబంధిత ప్రభుత్వంగా నిర్బంధ విద్యకు చెందిన కింది అంశాల బాధ్యత నిర్వర్తించాలి.
    - 6-14 సం॥రాల పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో చేరడం, బడికి హాజరు కావడం, ఎలిమెంటరీ విద్యను పూర్తి చేయడం.
    - పాఠశాల స్థాపన, పాఠశాల భవనం, వాటి సిబ్బంది, బోధనా పరికరాలు మొదలగు మౌళిక సదుపాయాలు కల్పించాలి.
    - నియమాలు, ప్రామాణికాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించడం.
    - పాఠ్య ప్రణాళికలు రూపొందించడం, టీచర్లకు శిక్షణా సౌకర్యం కల్పించడం.
- స్థానిక ప్రభుత్వాలు కూడా బడి అందుబాటులో ఉండేలా చూసి 14 సం॥రాల పిల్లలందరూ బడిలో చేరేలా, ఎలిమెంటరీ విద్యను పూర్తి చేసేలా పర్యవేక్షించాలి.
- తమ పరిధిలోని బడుల పనితీరును పర్యవేక్షించాలి. విద్యా క్యాలండరు రూపొందించాలి. 14 సం॥రాల లోపు పిల్లల రికార్డులను నిర్వహించే బాధ్యత తీసుకోవాలి.
- ప్రతి తల్లి, తండ్రి లేదా సంరక్షకుడు తమ పిల్లలను పరిధిలో గల బడిలో చేర్చే బాధ్యతను కలిగి ఉంటారు.
- 3 సం॥రాలు నిండిన పిల్లలను ప్రాథమిక విద్యకు సంసిద్ధులను చేయుటకు పూర్వ పాఠశాల విద్యను ప్రభుత్వం అందించాలి.

**అధ్యాయం - 4**

- గుర్తింపు పొందిన పాఠశాలలు బలహీన వర్గాలు, ప్రతికూల పరిస్థితులకు చెందిన బలాలలకు 1వ తరగతిలో విద్యార్థులు సంఖ్యలో 28% మంది పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పించి ఎలిమెంటరీ విద్య పూర్తి చేసేవరకు ఉచిత విద్యను అందించాలి. ఇందుకు అయ్యే ఖర్చును తమ ప్రభుత్వాల నుండి పొందవచ్చును.
- పిల్లలను బడిలో చేర్చుకోవడానికి ఎలాంటి క్యాపిటీషన్ రుసుము, ఎంపిక పరీక్ష నిర్వహించరాదు.

- ఒక వేళ క్యాపిటేషన్ రుసుము వసూలు చేస్తే దానికి 10 రెట్ల జరిమానా విధిస్తారు.
- అట్లే ఎంపిక విధానం నిర్వహిస్తే మొదటిసారి 25 వేల రూపాయలు, ఆ తరువాత ప్రతి ఎంపికకు 50 వేల రూ॥ చొప్పున జరిమానా విధిస్తారు.
- పిల్లలు బడిలో చేరడానికి ఎప్పుడు వచ్చినా తిరస్కరించకూడదు.
- బడిలో ప్రవేశం పొందిన పిల్లలు ఎలిమెంటరీ విద్య పూర్తి అయ్యేవరకు తరగతిలో కూడా (Repeat) నిలిపి వేయరాదు. బడిలో నుండి తొలగించరాదు.
- బాలలను మానసికంగా శిక్షించడం, శారీరకంగా వేధించడం నిషేధం.
- చట్టంలో సూచించిన విధంగా గుర్తింపు ధృవీకరణ పొందకుండా బడిని ప్రారంభించకూడదు.
- నియమాలు ప్రామాణికాల ప్రకారం లేనట్లయితే గుర్తింపు రద్దు చేస్తారు.
- గుర్తింపు ధృవీకరణ లేకున్నా, గుర్తింపు రద్దైన తరువాత బడి నడిపినట్లయితే లక్ష రూపాయల జరిమాన విధిస్తారు.
- ప్రతి పాఠశాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, బడిలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులతో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలో 3/4వ వంతు పిల్లల తల్లిదండ్రులు 50% మహిళలు ఉంటారు.
- పాఠశాల యాజమాన్య సంఘం బడి పనితీరును క్షమించడం, బడి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడం, నిధుల వినియోగం పర్యవేక్షణ చేస్తుంది.
- ఉపాధ్యాయులుగా కేంద్ర ప్రభుత్వ నిర్ధారించిన కనీస అర్హత ఉన్నవారు మాత్రమే నియమించబడడానికి అర్హులు.
- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి. నిర్ధారిత సమయంలోపల పాఠశాలను పూర్తి చేయాలి. పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేసి దాని కనుగుణంగా అదనపు బోధనను నిర్వహించాలి.
- తల్లిదండ్రులు, సంరక్షకులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి పిల్లల హాజరు, వారి ప్రగతి గురించి తెలియజేయాలి.
- షెడ్యూల్‌లో చూపిన విధంగా పిల్లలు, ఉపాధ్యాయుల నిష్పత్తి ఉండాలి.
- బడిలోని మొత్తం ఉపాధ్యాయుల సంఖ్యలో 10% మించి ఖాళీలు ఉంచడానికి వీలు లేదు.
- జనాభా గణన, ప్రకృతి వైపరీత్య సహాయ విధులు, ఎన్నికలు మినహా విద్యేతర పనులకు ఉ

పాధ్యాయులను పంపకూడదు.

- ఏ ఉపాధ్యాయులు కూడా ప్రైవేటు బోధనా పనులను చేపట్టకూడదు.

**అధ్యాయం - 5**

- అధీకృత అకడమిక్ సంస్థ పాఠ్య ప్రణాళికను మూల్యాంకకు, విధానాలకు కింది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.
  - రాజ్యాంగ విలువలు
  - పిల్లల సర్వతోముఖాభివృద్ధి
  - పిల్లల జ్ఞానం, సామర్థ్యాలు, నైపుణ్యాలు
  - మానసిక శారీరక శక్తుల అభివృద్ధి.
- బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలను కేంద్రంగా చేసుకొని వారికి అనువైన విధానాల్లో నేర్చుకోవడానికి వీలుగా - పాల్గొనడం, పరిశోధన, కనుగొనడం వంటి పనులతో కూడి ఉండాలి.
- బోధనా మాధ్యమం ఆచరణకు సాధ్యమయినంత వరకు మాతృభాషలో ఉండాలి.
- పిల్లలకు, తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే అవకాశం ఉండాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తి అయ్యే సరికి పిల్లలు ఎలాంటి చార్టు పరీక్షకు హాజరు కారాదు. ఐతే పిల్లలు జ్ఞానాన్ని అర్థం చేసుకొన్న విధానం, వానిని అన్వయించే విధానంపై నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయాలి.

**అధ్యాయం - 6**

- బాలల హక్కుల సంరక్షణ కోసం జాతీయ, రాష్ట్ర స్థాయిలో బాలలో హక్కుల సంరక్షణా కమీషన్ ఏర్పాటు చేస్తారు. ఈ కమీషన్లు వారికి వచ్చి ఫిర్యాదుల పై విచారణ జరిపి చర్యలు తీసుకొంటారు.
- అట్లే జాతీయ, రాష్ట్ర సలహా సంఘాల్ని ఏర్పాటు చేస్తారు. ఇవి చట్టంలోని అంశాల సమర్థవంతంగా నిర్వహించడానికి సలహాలు ఇస్తుంది.

**అధ్యాయం - 7**

- చట్టంలోని అంశాలను అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసే

అవకాశం ఉంది. అట్లే రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వానికి, బడి యాజమాన్య సంఘానికి ఆదేశాలు జారీ చేస్తుంది.

- చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి నియమాన్ని, ప్రకటనను రూపొందించిన వెంటనే రాష్ట్ర సభల ముందు ఉంచాలి.

## షెడ్యూల్

| | |
|---|---|
| ఉపాధ్యాయుల సంఖ్య : | 1 నుండి 5 తరగతి వరకు పిల్లల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు<br>- 61–90 పిల్లల వరకు ముగ్గురు ఉపాధ్యాయులు<br>- 91–120 పిల్లల వరకు నలుగురు ఉపాధ్యాయులు<br>- 121–200 పిల్లల వరకు ఐదుగురు ఉపాధ్యాయులు<br>- 150 దాటితే ఒక ప్రధానోపాధ్యాయుడి నియమించుకోవాలి.<br><br>6 నుండి 8వ తరగతి వరకు తరగతికి ఒక టీచర్ మరియు సైన్స్, లెక్కలు సోషల్, భాషలకు ఒక్కొక్క టీచర్ బోధన ఉంటుంది. 100 మంది పిల్లలు దాటితే పూర్తికాలము ప్రధానోపాధ్యాయుడు ఉంటారు.<br><br>చిత్రకళ, ఆరోగ్య, వ్యాయామం, వృత్తి విద్య కోసం పార్ట్ టైం బోధకులు ఉంటారు. |
| భవనం, సౌకర్యాలు | ప్రతి టీచర్‌కు ఒక తరగతి గది కార్యాలయం ఉంటుంది. ఆడపిల్లలకు మగపిల్లలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, ఆటస్థలం ప్రహరి మొదలగునవి ఉండాలి. |
| గ్రంథాలయం | ప్రతి పాఠశాలకు దిన పత్రికలు, కథల పుస్తకాలు, రిఫెరెన్స్ పుస్తకాలతో గ్రంథాలయం ఉండాలి. |
| పనిదినాలు / బోధనా సమయం | 1–5 తరగతి వరకు 200 పనిదినాలు.<br>- 8వ తరగతి వరకు 220 పని దినాలు ఉండాలి.<br>టీచర్‌కు వారానికి కనీసం 48 గంటలు బోధనా సమయం ఉండాలి. |

ముగింపు:- 'ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టాన్ని (2009) అనుసరించి మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రణాళికా చట్టం - 2011 నూతన పాఠ్యపుస్తకాలను నిర్దేశించుకున్న విద్యప్రమాణాలతో రూపొందించుకున్నాయి. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు సాధన పుస్తకాలను శిశు కేంద్రీకృతంగా కృత్యధార పద్ధతిలో బోధించేందుకు వీలుగా రూపొందించు కున్నాము. ఈ చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయటం ద్వారా పిల్లలను ఉద్దేశించిన బోధనా సమయం నూటికి నూరు శాతం సద్వినియోగం చేయటం జరగాలి. అందుకు అనుగుణంగా ఉపాధ్యా తయారీ ఉండాలి. తరగతి గదులు సానుకూల అభ్యాసనంతో స్నేహపూరిత ఆహ్లాదకర వాతావరణాన్ని కూడ ఉండాలి. వార్షిక ప్రణాళిక బద్ధంగా ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పిల్లలందరికీ గుణాత్మక విద్యను అందరించే దిశగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలి. "నాణ్యమైన విద్యను పొందటం విద్యార్థుల హక్కు అయితే అందించటం ఉపాధ్యాయుల బాధ్యత"

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాప్రణాళికా పరిధి పత్రం - 2011
## (APSCF - 2001) కీలక సూత్రాలు

**ఉపోద్ఘాతం:**

చదువుకోవడం అనేది ఒకప్పుడు గౌరవప్రదమైన కార్యక్రమం మాత్రమే. కానీ ప్రస్తుతం అది ఒక ప్రాథమిక హక్కు కూడా. ఎలిమెంటరీ స్థాయివరకు బడిఈడు పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడం "ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 (RTE -2009) ప్రకారం ప్రాథమిక హక్కుగా మారింది. విభిన్న సంస్కృతులు, భాషావైవిధ్యత కల్గిన మన దేశంలో అందరికీ విద్యను అందించడం గురించి భారత రాజ్యాంగం స్పష్టంగా పేర్కొంది. గత ఆరు దశాబ్దాలుగా అందరికీ విద్యను అందించడానికి మనదేశంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు జరిగాయి, జరగుతున్నాయి కూడా! అయినప్పటికీ ఇంకను సవాళ్ళు తెరముందుకు వస్తూనే ఉన్నాయి. బాలకార్మికత; బడిబయట పిల్లలుండడం; నాణ్యతాలోపం; జవాబుదారీతనం లోపించడం; యాంత్రికమైన బోధనాభ్యసన ప్రక్రియలు, ప్రమాణాలు పేరుతో అధిక సమాచార భారంతో బరువెక్కిన పాఠ్యపుస్తకాలు; ఒత్తిడి, ఆందోళన, మార్కులు, ర్యాంకులకు పరిమితమౌతున్న రోజురోజుకు వ్యాపార ధోరణి పెరుగుతూ క్రమేణా ఉన్నవారు ఒక రకమైన చదువులు, లేనివారు ఇంకోరకమైన చదువులు పొందుతున్న విద్యావాతావరణం, మౌలిక వసతుల కొరత మొదలగు సవాళ్ళను మనం గమనించవచ్చు. మన రాష్ట్రంలోని పరిస్థితి కూడా అందుకు విభిన్నంగా ఏమీ లేదు. వీటికితోడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుముఖం పట్టడం, సమాచారాన్ని జ్ఞాపకముంచుకోవడాన్నే జ్ఞానంగా భావించడం,

గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలు, బాలికలు మొదలగు వర్గాలు ఇతర వర్గాలతో సమానంగా విద్య పొందలేక పోవడమనే అదనపు సమస్యలు కూడా ఉన్నాయి.

ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో జాతీయ స్థాయిలో జాతీయ విద్యాప్రణాళిక చట్రం – 2005 (NCF.– 2005) ను "భారరహిత అభ్యసనం" (Learning without burden) అనే నివేదిక ఆధారంగా రూపొందించింది. పిల్లల చదువులు బట్టీ విధానాలకు పరిమితం కాకుండా, అర్థవంతంగా మారాలని, నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించాలని, నేర్చుకోవడమనేది పాఠ్యపుస్తకాలకే పరిమితం కారాదని, ఆందోళన, పోటీతత్వం అధిగమించేలా పరీక్షల విధానాలను సంస్కరించాలని జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2005 సూచించింది.

జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005

దేశ విద్యావ్యవస్థ ఆధునీకరణకు ఒక సాధనం జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005

ఎన్.సి.ఎస్. – 2005 నిర్దేశించిన సూత్రాలు

- బడి బయట జీవనానికి జ్ఞానాన్ని అనుసంధానం చేయడం.
- బట్టీ పద్ధతుల నుండి అభ్యసనాన్ని దూరం చేయడం.
- పాఠ్యపుస్తక కేంద్రంగా కాకుండా పిల్లతో సమగ్ర వికాసానికి పాఠ్యప్రణాళికను పరిపుష్టం చేయడం.
- పరీక్షలను మరింత సరళంచేసి తరగతి గది జీవనానికి అనుసంధానం చేయడం.
- దేశ ప్రజాస్వామిక నియమాలకు లోబడి పిల్లల ఆసక్తులు, అభిరుచులను అభివృద్ధి పరచడం.

ఈ అంశాలతోపాటు పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడాన్ని చట్టబద్ధం చేస్తూ ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 (Right to Free and Compulsory Education Act - 2009) అమలులోకి వచ్చింది. పాఠశాల విద్యలో కీలకమైన వ్యక్తుల ప్రణాళిక చట్రం 2010ని (Act –2010) అమలులోకి వచ్చింది. పాఠశాల విద్యలో కీలకమైన వ్యక్తుల ప్రణాళిక చట్రం 2010 ని (NCFTE –2010) జాతీయ ఉపాధ్యాయ విద్యా సంస్థ (NCTE) రూపొందించింది.

భారంలేని విద్య నివేదిక, జాతీయ విద్యాప్రణాళిక చట్రం (NCF–2005) విద్యాహక్కు చట్టం (RTE–2009), జాతీయ ఉపాధ్యాయ విద్యా ప్రణాళిక చట్రం (NCFTE) – 2010 ప్రతిపాదనలు, మార్గదర్శకాలను పరిశీలించిన నప్పుడు మన రాష్ట్రంలోని పాఠశాల విద్యలో సంస్కరణలు చేపట్టడం అత్యవసరమని భావించారు. ఇందుకోసం మన రాష్ట్రంలోకూడా రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం

– 2001 (State Curriculum Frame Work - 2011) ను రూపొందించడానికి జాతీయస్థాయి విషయ నిపుణులు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, విశ్వవిద్యాలయ స్టీరింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అట్లే వివిధ సబ్జక్టులు, సహపాఠ్యాంశాలకు చెందిన 18 అంశాలలో ప్రస్తుత పరిస్థితి విశ్లేషించి, ప్రతిపాదనలతో ఆధారపత్రాలను రూపొందించడానికి ఒక్కొక్క అంశానికి ఒక ఫోకస్‌గ్రూపును కూడా నియమించింది.

**వాటి వివరాలు**

1.1 విద్యా విషయక ఆధార పత్రాలు (Position Papers on Subject areas)

1.2 భాష – భాషాభోధన – ఆధారపత్రం (Position paper on English Teaching)

1.3 విజ్ఞానశాస్త్ర విద్య – ఆధారపత్రం (Position paper on Science Education)

1.4 గణిత విద్య – ఆధారపత్రం (Position paper on Mathematics Education)

1.5 సాంఘిక శాస్త్ర విద్య – ఆధారపత్రం (Position paper on Social Scinece Education)

1.6 పరిసరాలు – అభ్యసనం – ఆధారపత్రం (Position paper on Habitat & Learning)

1.7 కళా విద్య – ఆధారపత్రం (Position paper on Art Education)

2. వ్యవస్థాపక సంస్కరణలు ((Position paper on Systemic Reforms) :

2.1 విద్యా లక్ష్యాలు – ఆధారపత్రం (Position paper on Aims of Education)

2.2 వ్యవస్థాపర సంస్కరణలు – ఆధారపత్రం (Position paper on systemic Reforms)

2.3 ఉపాధ్యాయ విద్య – ఉపాధ్యాయ వృత్తిపర అభివృద్ధి – ఆధారపత్రం (Position paper on Teacher Eduction & Teacher Professional Development.

2.4 అభ్యసనం కొరకు మూల్యాంకనం – ఆధారపత్రం (Position paper on Assessment of Learning)

2.5 విద్యా సాంకేతికత – ఆధారపత్రం (Position paper on Education Technology)

2.6 విద్యా ప్రణాళిక – పాఠ్యపుస్తకాలు – ఆధారపత్రం (Position paper on Curriculum & Text Books).

3. రాష్ట్ర సంబంధిత ముఖ్యమైన అంశాలు (Position paper on State Concerns

3.1 విభిన్న వర్గాల విద్య (ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ – బాలికలు – సమ్మిళిత విద్య) – ఆధారపత్రం (Position paper on Education for Diversities - S.C., S.T.,

Minority, Girls, inclusive)

3.2 ఆరోగ్య – వ్యాయామ విద్య – ఆధారపత్రం (Position paper on Health & Physical Education)

3.3 బాల్యారంభ విద్య – ఆధారపత్రం (Position paper on Early Childhood Education)

3.4 పని మరియు విద్య – ఆధారపత్రం (Position paper on Work & Education

3.5 నైతికత – విలువలు – మానవ హక్కులు – ఆధారపత్రం (Position paper on Ethics, Values & Humn Rights)

రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం – 2011ని మరియు 18 ఆధారపత్రాలను రూపొందించడానికి ఈ కింది నివేదికలను పరిణగనలోకి తీసుకున్నారు. అవి:

- రాజ్యాంగ నిబంధనలు భారత రాజ్యాంగ ప్రవేశిక మరియు 73, 74 రాజ్యాంగ సవరణలు (Constitutional Amendment)
- జాతీయ విద్యా ప్రణాళిక చట్టం 2008 (NCF - 2003)
- 'భారరహిత అభ్యసనం' నివేదికలు (GOI - Report on Learning without burden).
- ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్రం 2009 (RTE - 2009)
- ఉపాధ్యావిద్య – జాతీయ విద్యా ప్రణాళిక పరిధి పత్రం 2010 (NCFTE - 2010)
- జాతీయ విజ్ఞాన్ కమీషన్ ప్రతిపాదనలు (National Knowledge Commission Recommendation)

పై నివేదికలకు చెందిన ప్రతిపాదనల ఆధారంగా రాష్ట్ర విద్యాప్రణాళిక చట్రం 2011 (APBCF-2011) కింది సూత్రాలను ప్రతిపాదించింది. వీటి ఆధారంగానే వివిధ సబ్జక్టులు, సహపాఠ్య అంశాలకు చెందిన ఆధారపత్రాలను. సిలబస్‌ను, విద్యా ప్రమాణాలు రూపొందించారు. అట్లే పాఠ్యపుస్తకాలను ఆధునీకరించి, మూల్యాంకనం మరియు పరీక్షల్లో సంస్కరణలు చేపడతారు. ఈ క్రమంలో APSCF - 2011 ప్రతిపాదించిన రాష్ట్ర దృక్పథాన్ని (Perspectives of the State) మరియు APSCF - 2011 కీలక సూత్రాలను (key Principles) ను పరిశీలిద్దాం.

**మన రాష్ట్ర దృక్పథం (Respective of the State)**:

- విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం పిల్లలందరినీ బాధ్యతాయుతమైన, హేతుబద్ధమైన, పౌరులుగా (Responsible & Rational Citizens) తయారుచేయడం. విద్యా లక్ష్యాలు దీనిపై ప్రధానంగా దృష్టి సారించడం. అట్లే పిల్లలు తమ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రశంసిస్తూ,

సామాజిక మార్పుకు దోహదపడే వ్యక్తులుగా పిల్లలను తీర్చిదిద్దడం.

- విద్యాప్రణాళిక రూపకల్పనలో పిల్లలయొక్క అవసరాలు, కోరికలు కేంద్రబిందువులుగా ఉండడం.

- పిల్లలు నేర్చుకోవడంలో ఒక జ్ఞానాత్మక క్రమం (Cognitive sequence in learning) ఉంటుంది. విద్యా ప్రణాళికను ఈ క్రమం మరియు పిల్లల మానసికస్థాయిల ఆధారంగా రూపొందించడం ఫలితాలకంటే కూడా వాటిని పొందే ప్రక్రియలను పరిపుష్టి చేయడానికి అధిక ప్రాధాన్యత నివ్వడం. దీనివల్ల పిల్లలు కేవలం సమాచారాన్ని జ్ఞాపకముంచుకోవడం కంటే వాటిని అర్థవంతంగా పొందడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలను పొందుతారు.

- జ్ఞానమనేది (knowledge) సమగ్రమైంది. దీన్ని వివిధ సబ్జక్టుల పేరుతో విడదీసి ముక్కలు ముక్కలుగా అందించడమనేది కృత్రిమమైంది. జ్ఞానమనేది జ్ఞానాత్మక సామర్థ్యాలతో (cognitive abilites) కూడినదనేది నిర్వివాదాంశం. ఒకే అంశాన్ని వివిధ లక్ష్యాల సాధనకోసం అనగా భాషా సామర్థ్యాల సాధనలో, గణిత సామర్థ్యాల సాధనలో, సామాజిక స్పృహను పెంపొందించడానికి, తార్కిక ఆలోచనలను వృద్ధిపరచడానికి, విశ్లేషణ మరియు నిర్ధారణలుచేయడానికి వినియోగించవచ్చు.

- విద్యా ప్రణాళికతో పాటు, విద్యాపరిపాలన, పాఠశాలకు చెందిన అన్ని కార్యకలాపాలలో వికేంద్రీకరణను (Decentralisation) అమలుచేయడం.

**APSCF - 2011 మౌలిక సూత్రాలు (Key Principles):**

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా ప్రధానంగా దృష్టి పెట్టడం

- పిల్లల భాష మరియు సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం, వాటిని అభ్యసనంలో వినియోగించడం.

- జ్ఞానాన్ని బడిబయటి జీవితంలో అనుసంధానం చేయడం.

- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం. వాటికి బదులుగా పరస్పర ప్రతిచర్యలు (Interactions), ప్రాజెక్టుపనులు, అన్వేషణలు (Exploration) ప్రయోగాలు, విశ్లేషణలు వంటి పద్ధతుల ద్వారా పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడం.

- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (Continues Comprehensive Evaluation) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించి, బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం చేయడం.

పిల్లలు ఎంత నేర్చుకున్నారని తెలుసుకోవడానికి మూల్యాంకనం చేయడానికి బదులు పిల్లలు నేర్చుకోడానికి దోహదపడేలా మూల్యాంకన విధానాలను సంస్కరించడం (Assessment of Learning)

- పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితం చేస్తూ అర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుగా సామాజిక నిర్మాణాత్మక (Social constructivism), విధానాలను తలనాత్మక / విమర&శనాత్మక (critical pedagagy) బోధనా విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడం.
- పిల్లల సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తగరతి గదిలో ప్రాధాన్యత కల్పించడం.

రాష్ట్ర దృక్పథం మరియు కీలక సూత్రాల ఆధారంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం 2011ను రూపొందించారు. ఇది కింది అంశాలలో మార్పులను చేర్పులను ప్రతిపాదించింది.

## పాఠ్య పుస్తకాలు

ఇప్పటివరకు రూపొందిన పాఠ్యపుస్తకాలు సుమారు 10 సంవత్సరాలకొకసారి మార్పులు చేర్పులకులోనైనవి. ఐతే మౌలికమైన మార్పులు నామమాత్రంగానే చోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. అట్లే పాఠ్యపుస్తకాల రూపకల్పనకు ఆధారమైన విద్యా ప్రణాళిక చట్రం లేదా సబ్జక్టులవారీగా ఆధారపత్రాలుగానీ గతంలో రూపొందించలేదు. దీనివల్ల పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలు మారినవేగాని, విషయం అమరికలో, అభ్యాసాలలో వైవిధ్యత చోటుచేసుకోలేదు. అట్లే పాఠశాల విద్యకు చెందిన సబ్జెక్టుల ద్వారా ఆశించే లక్ష్యాలు లేదా సబ్జక్టుల స్వభావం, పిల్లల స్వభావం వంటివి పాఠ్యపుస్తకాల రూపకల్పనలో పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. అట్లే పాఠ్యపుస్తకాలు ప్రమాణాలు పేరుతో అధిక సమాచారంతో నిండి బరువెక్కాయి. గణితం, విజ్ఞానశాస్త్రం వంటి సబ్జెక్టులలో పై తరగతులలోని అంశాలు కింది తరగతులలో చేరాయి. ఇది మానసికంగా కూడా పిల్లలకు భారమైంది. ఐతే రాష్ట్రంలో అమలు జరిగిన APPEP, DPEP వంటి కార్యక్రమాల్లో మార్పులు చోటుచేసుకున్నా, ఇది NCF - 2005, RTE - 2009, APSCF - 2011, ప్రకారం మరింత సమగ్రంగా మారాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం – 2011 వీటిని అధిగమించి అర్థవంతమైన పాఠ్యపుస్తకాలను రూపొందించడానికి కింది ప్రతిపాదనలు చేసింది.

- భాష, గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం, వంటి సబ్జెక్టులలో పాఠ్యపుస్తకాలు రూపొందించబడానికి సబ్జక్టువారీగా ఆధారపత్రాలు ఉండాలి
- పాఠ్యపుస్తకాలు పిల్లల్ని ఆలోచింపచేసేలా, పిల్లలు తమకున్న సహజమైన శక్తి సామర్థ్యాలు

వినియోగించి నేర్చుకోడానికి దోహదపడాలి.

- పిల్లలు జ్ఞానాన్ని నిర్మించుకోడానికి పాఠ్యపుస్తకాలు తోడ్పడాలి. ఆ జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించడానికి అవకాశం ఉండాలి.
- పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, అదనపు అభ్యసనం కోసం సంప్రదింపు గ్రంథాలు, మ్యాగజైన్లు, పత్రికలు, సామాగ్రి, సమాజ సభ్యులతో పరస్పర ప్రతిచర్యలు జరిగేలా పాఠ్యపుస్తకాలు అవకాశం కల్పించాలి.
- పాఠ్యపుస్తకాలలోని భాష సరళంగా మారాలి. నేర్చుకోడానికి భాష ఒక అవరోధంగా ఉండరాదు. బహుభాషత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. (Multilinguality)
- పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు లింగ వివక్షకు తావివ్వరాదు పిల్లల ఆత్మవిశ్వాసం పెంచేలా, ఆలోచింపజేసేలా, మానవహక్కుల పట్ల స్పృహ పెంచేవిగా ఉండాలి. ఇందుకోసం ఆలోచనా నైపుణ్యాలు అనగా ప్రతిస్పందించడం (Critical thinking), సృజనాత్మకంగా ఆలోచించడం (creative thinking) భావప్రసార నైపుణ్యాలు (communication skills) వంటివి పెంపొందించాలి.
- స్థానిక కళలు, సంస్కృతి, ఉత్పాదక కార్యకలాపాలు, స్థానిక అంశాలు మొదలగునవి పాఠ్యంశాలుగా ఉండాలి.
- ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన విద్యాప్రమాణాలు (Academic Standards ) ఆశించిన అభ్యసన ఫలితాలు (Expected learning outcomes) సాధించడానికి వీలుగా అభ్యాసాలు ఉండాలి.
- కృత్యాలు, ప్రాజెక్టు పనులు, అన్వేషణలు, ప్రయోగాలు, బహువిధాలైన సమాధానాలు వచ్చే ప్రశ్నలు (Open ended questions), క్రీడలు, పజిల్స్ మొదలగు వాటి రూపంలో ఆలోచింపజేసే అభ్యాసాలు ఉండాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా నేర్చుకునేలా, జట్టు పనుల్లో పాల్గొనేలా, పూర్తిగరతి ద్వారా నేర్చుకునేలా అభ్యాసాలు ఉండాలి (Individual, group, whole class activities)
- పిల్లలు సహపాఠ్యాంశాలైన మానవతావిలువలు, నైతికత, కళలు, ఆరోగ్యం, పని మొదలగు అంశాలను కూడా గ్రహించడానికి వీలుగా పాఠ్యపుస్తకాలలోనే పాఠ్యాంశాలు మరియు అభ్యాసాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు కింది తరగతులకు చెందిన కనీస సామర్థ్యాల పునశ్చరణకు అవకాశం కల్పిస్తూనే,

తరగతి సామర్థ్యాలు సాధించడానికి మరియు పై తరగతులకు చెందిన అంశాలకు అనుసంధానించేలా ఉండాలి.

- పాఠ్యపుస్తకాలు ఆకర్షణీయంగా, అందంగా ఉండాలి. నాణ్యమైన పేపరు, ముద్రణ, చిత్రాలతో కూడి ఉండాలి.

**బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Processes)**

బట్టీ పట్టడం, వల్లెవేయడం, పుస్తకాలలోని, గైడ్లు, ప్రశ్నల బ్యాంకులలోని అంశాలను ఎత్తిరాయడం, లేదా యాంత్రికంగా చదవడం వంటి యాంత్రికమైన విధానాలకు బదులు బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలు అర్థవంతంగా నేర్చుకోడానికి దోహదపడాలి. ఇందుకోసం APSCI - 2011 కింది ప్రతిపాదనలు చేసింది.

- పరస్పర ప్రతిచర్యలు (Interactions), స్వీయవ్యక్తీకరణ (Self Expression), ప్రశ్నించడం (Questioning) వంటివి బోధనాభ్యసన ప్రక్రియలలో కీలకం కావాలి.
- ప్రయోగాలు, అన్వేషణలు, కృత్యాలు, ప్రాజెక్టుపనులు, క్రీడలు మొదలగునవి బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం కావాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలంటే ఉపాధ్యాయులు వివరించడం లేదా చదివి విన్పించడం కాదు. ఉపాధ్యాయులు పిల్లలు నేర్చుకోడాన్ని ప్రేరేపించేలా, పాల్గొనేలా చేయాలి. అవసరమగు సామాగ్రిని ఉపయోగించాలి. అందుబాటులో ఉంచాలి. అభ్యసన వాతవరణాన్ని కల్పించాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా, తోటివారితో, ఉపాధ్యాయుల ద్వారా, సామాగ్రి ద్వారా అభ్యసించేలా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ఉండాలి. పిల్లల అభ్యసన సమయం పూర్తిగా సద్వినియోగం కావాలి.
- పిల్లలందరు తమ ఇంటిభాషలో నేర్చుకోవడానికి అనువైన ఏర్పాట్లు / వాతావరణం ఉండాలి. ఉపాధ్యాయులు పిల్లల భాషనం వినియోగించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ పిల్లల అనుభవాలు, పూర్వజ్ఞానం ఆధారంగా ప్రారంభం కావాలి.
- స్థానిక కళలు, ఉత్పాదక అంశాలు, శ్రమజీవుల అనుభవాలను బోధనాభ్యసన ప్రక్రియల్లో వనరులుగా ఉపయోగించాలి.

**మూల్యాంకనం – పరీక్షలు:**

పిల్లల్ని అంచనా వేయడానికి ఇప్పటివరకు కేవలం పరీక్షల పైనే ఆధారపడుతున్నాం. పరీక్షలు

కూడా పిల్లల్ని అంచనా వేయడానికి బదులుగా పిల్లల్ని దోషులుగా చూపడానికి, న్యూనతకు గురయ్యేలా చేయడానికి, ఒత్తిడి, ఆందోళనను పెంచడానికి తోడ్పడుతున్నాయి. ఒక రకంగా పరీక్షలే విద్యావ్యవస్థను శాసిస్తున్నాయని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం – 2011 కింది ప్రతిపాదనలను చేసింది.

- మూల్యాంకనం మరియు పరీక్షలు పిల్లల్ని కేవలం అంచనావేయడానికి పరిమితం కాకుండా, పిల్లలు నేర్చుకోడానికి దోహదపడాలి. (Assement for learning)
- RTE - 2009 సూచించిన విధంగా మూల్యాంకనాన్ని, నిరంతరం సమగ్రంగా నిర్వహించడం (continuous & comprehensive Evaluation - CCE)
- పిల్లలను అంచనావేయడానికి కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ప్రాజెక్టు పనులు, అసైన్‌మెంట్లు, పోర్టుఫోలియోలు, సెమినార్లు, ప్రదర్శనలు, అనెక్‌డొట్స్, పరిశీలనలు వంటి వాటిని కూడా వినియోగించడం. ఈ అంశాలకు సంవత్సరాంత పరీక్షలలో తగు భారత్వాన్ని కేటాయించడం.
- ఇందుకోసం మూల్యాంకనాన్ని బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం చేయడం.
- పరీక్షలలోని ప్రశ్నల స్వభావాన్ని మార్చడం. బట్టీని ప్రేరేపించే ప్రశ్నలు, పాఠ్యపుస్తక సమాచారానికే పరిమితమయ్యే ప్రవ్నల స్థానంలో పిల్లలు సొంతంగా ఆలోచించి రాయడానికి, తమ అనుభవాలను వ్యక్తపరచడానికి, బహువిధాలైన సమాధానాలు రావడానికి (open Ended Questions), నిత్యజీవితంలో అన్వయించడానికి (Application Oriented) వీలుగా ఆలోచింపచేసే ప్రశ్నలు ఉండడం.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని ఏమేరకు వినియోగించగలరో అంచనా వేయడానికి మూల్యాంకనం తోడ్పడడం.
- పిల్లలు తమను తామ స్వీయ మూల్యాంకనం చేసుకోవడం, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రగతిని స్వయంగా పరీక్షించుకోడానికి వీలుగా పారదర్శక, బహిరంగ మూల్యాంకన విధానాలను అమలుపర్చడం.
- బోర్డు పరీక్షల్లో కూడా పాఠశాలలో నిర్వహించిన నిరంతర, సమగ్ర మూల్యాంకన అంశాలకు తగిన భారత్వాన్ని కేటాయించడం.
- బోర్డు పరీక్షల జవాబుపత్రాలను కోరినప్పుడు తల్లిదండ్రులకు అందజేయడం. పునర్మూల్యాంకనం చేయడం.

- సహపాఠ్య అంశాలైన వైఖరులు, విలువలు, పని, ఆరోగ్యం, ఆటలు మొదలుగువాటిని కూడా మూల్యాంకనం చేయడం.

**వ్యవస్థాపరమైన సంస్కరణలు (Systemic Reforms):**

రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం 2011ను అమలు పరచడానికి పైన తెల్పిన అంశాలలోని మార్పు చేర్పులతోపాటు కింద తెల్పిన వ్యవస్థాపరమైన సంస్కరణలను కూడా ప్రతిపాదించింది.

- పరిపాలన మరియు పాఠశాల నిర్వహణలో వికేంద్రీకరణ కోసం పంచాయితీరాజ్ సంస్థలను భాగస్వాములను చేయడం.
- పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడి అధీనంలో పనిచేసేలా ECE కేంద్రాలను ఏర్పాటు చేయడం పిల్లల సంరక్షణ, ఆరోగ్య బాధ్యతలను ICDS శాఖ, విద్యాబాధ్యతలు విద్యాశాఖవారు స్వీకరించడం.
- RTE 2009 సూచించిన విధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడం.
- అట్లే పిల్లల తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పరచి, పాఠశాల నిర్వహణలో వారిని భాగస్వాములను చేయడం.
- ప్రణాళిక, నిర్వహణ, మానిటింగ్, నిధుల వినియోగం మొదలగు అన్ని అంశాలతో వికేంద్రీకరణ విధానాలను అమలుపర్చడం.
- ఉపాధ్యాయ విద్యతోపాటు, ఉపాధ్యాయ సహాయ, సహకార వ్యవస్థలను బలోపేతం చేయడం.
- పాఠశాల విద్యకు చెందిన వివిధ సంస్థలు (School, School complex, Mandal Resource centre, DIET, SCERT) మరియు వ్యక్తులకు పనితీరు సూచికలు (Performance Indicators) రూపొందించి అమలు జరపడం ద్వారా జవాబుదారీతనం పెంచడం.
- ఉపాధ్యాయ విద్యాప్రణాళిక చట్రాన్ని రూపొందించి అమలుపర్చడం, ఉపాధ్యాయ విద్యలో సంస్కరణలు చేపట్టడం.
- పిల్లల్లో మానవత విలువలు, ఉన్నత వైఖరులను పెంపొందించడానికి తరగతివారీగా పిల్లలకోసం ప్రత్యేక వాచకాలను రూపొందించడం.
- పాఠశాలల్లో మౌలిక వసతులతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవడం.

**ముగింపు:**

సమాజం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ఆ సమాజం విద్యారంగంలో సంపూర్ణ అభివృద్ధిని సాధించాలి. ఇందుకు పునాది పాఠశాలవిద్య. పాఠశాల విద్యను సంస్కరించి, పిల్లలను సామాజాభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా, హేతుబద్ధమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన నైపుణ్యాలు, విలువలు, వైఖరులు పెంపొందించడానికి రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం 2011 దిశానిర్దేశం చేస్తుంది. ఇందుకోసం రూపొందించిన ఆధారపత్రాలద్వారా ఆయా సబ్జెక్టులు మరియు అంశాలలో ప్రతిపాదనలు చేశారు. వీటిని అమలు పరచడానికి వ్యవస్థాపర సంస్కరణలను చేపడతారు. ఇందుకోసం అన్నివర్గాల ప్రజలు, విద్యావేత్త ఉపాధ్యాయ సంగాలు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాలు మొదలగు వారి నుండి సలహాలు సూచనలు స్వీకరించి అవసరమైన మార్పులు చేర్పులు చేయపడతారు. తద్వారా రాష్ట్రం విద్యారంగంలో అభివృద్ధిని సాధించి, అగ్రగ్రామిగా నిలపడానికి ప్రయత్నం చేద్దాం.

## సర్వశిక్షా అభియాన్ (Sarva Shiksha Abhiya - SSA)

మన దేశంలో జిల్లా విద్యాపథకా (DPEP) లకు కొనసాగింపుగా 2003 నుంచి "సర్వశిక్షా అభియాన్" అనే సార్వత్రిక ప్రాథమిక విద్యాపథకం ప్రారంభమైంది. సంతృప్తిదాయకం, నాణ్యతగల సార్వజనీన ప్రాథమిక విద్యను 2010 నాటికి దేశవ్యాప్తంగా అందించాలనే ధ్యేంతో ప్రారంభమైన ఈ సర్వశిక్షా అభియాన్ 6–14 సం॥ వయోపరిమితిలో ఉన్న బాలబాలికలందర్ని పాఠశాలలో చేర్చే లక్ష్యం కలది. రాజ్యాంగంలోని 43వ అధికరణంలో పొందుపరిచిన ధ్యేయసాధనకు అనువైన ఈ పథకంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములు. తొమ్మిదో పంచవర్ష ప్రణాళికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 85:15 శాతాలు, పదో ప్రణాళికా కాలంలో 75:25 శాతం ఆ తరువాత 50:30 శాతం నిధులు కేటాయించి ఈ కార్యక్రమం నిర్వహణకునడుం కట్టాయి.

ఈ కార్యక్రమం ప్రధాన లక్షణాలు కిందివిధంగా ఉన్నాయి.

- సార్వత్రిక ఎలిమెంటరీ విద్య అమలుకు స్పష్టమైన కాలపరిమితి విధించుట.
- గుణాత్మకమైన ప్రాతిపదిక విద్యను అందించుట.
- అందరికి సమన్యాయాన్ని అందించుట.
- స్థానిక సంస్థలు, పాఠశాల విద్యాకమిటీలు, పట్టణ గ్రామీణ మురికివాడలస్థాయి కమిటీలు, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సంఘాలు, మాతృసంఘాలు, గిరిజన సంఘాలు మొలైన గ్రామస్థాయి సంస్థల సహకారంతో ఎలిమెంటరీ పాఠశాలలను నిర్వహించడం.

- రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణమైన ఎలిమెంటరీ విద్యాకార్యక్రమాలను కేంద్రప్రభుత్వం వారి సాయంతో ప్రారంభించడం.

ఈ కార్యక్రమం లక్ష్యాలు కిందివిధంగా ఉన్నాయి

- అందరు బాలబాలికలను విద్యాహామి పథకంలో భాగంగా పాఠశాలల్లో లేదా ప్రత్యామ్నాయ పాఠశాలల్లో చేర్పించడం.
- అందరూ బాలిబాలికలు 2007 సం॥ నాటికి ప్రాథమిక విద్యను పూర్తిచేయడం.
- 2010 నాటికి అందరు విద్యార్థులు ఎనిమిది సంవత్సరాల ఎలిమెంటరీ విద్యను పూర్తిచేయడం.
- నాణ్యత గల జీవితానికి ఉపయుక్తమైన విద్యనందించడం.
- కుల, మత, వర్గాలలో గల అంతరాలను తొలగించి అందరు బాలబాలికలు పాఠవాల విద్యాభ్యాసం పూర్తిచేసేట్లు చూచుట.
- 2010 నాటికి పాఠశాలల్లో సార్వత్రిక నిలుపుదల సాధించడం.

ఈ కార్యక్రమం ఉపాధ్యాయులుగా సాధికరతను పెంపొందించుటకు పరిశోధనలను, మూల్యాంకాన్ని ప్రోత్సహించింది. నాణ్యతగల విద్యాబోధనకు అవసరమైన సౌకర్యాలను ఉపాధ్యాయులకు సమకూర్చింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బోధన నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేసింది. ఈ పథకాన్ని మన రాష్ట్రంలో ప్రస్తుతం "రాజీవ్ విద్యామిషన్" (Rajiv Vidya Mission) అను పేరుతో వ్యవహరిస్తున్నారు.

## రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA)

14-18 సం॥ల వయస్సుగల పిల్లలందరికీ అందుబాటు, విద్యావసరాలు, ఆర్థికభారం లేకుండా మరియు గుణాత్మక విద్యను అందించడమే మాధ్యమిక విద్య లక్ష్యము. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే క్రింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.

- 5 కి.మీ. దూరంలోపల సెకండరీ పాఠశాలలు, 7-10 కి.మీ. పరిధిలోపల హయ్యర్ సెకండరీ (ఇంటర్మీడియట్ వరకు) పాఠశాలలు నెలకొల్పాలి.
- 2007 సం॥ నాటికి సెకండరీ విద్యతో 100% నమోదు సాధించడం మరియు 2020 నాటికి 100% నిలకడను సాధించడం.
- సమాజంలోని బలహీనవర్గాలకు సెకండరీ విద్యలో ఆర్థిక సహకారాన్ని అందించడం. SC, ST, OBC, EBM [Educationally Backward Minorities] బాలికలు, దివ్యాంగులు

(CWSN) మొ॥ వర్గాలవారికి మరియు గ్రామీణ ప్రాంతాలోని అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేయడం.

**లక్ష్యాలు**

1. ప్రభుత్వ, స్థానిక, ఎయిడెడ్, ఇతర అన్నిరకాల సెకండరీ పాఠశాలలో కావలసిన భౌతికవసతులు, సిబ్బందిని సమకూర్చి ఆర్థిక సహకారాన్ని అందించడం.
2. నిబంధనల కనుగుణంగా అందరికీ సెకండరీ విద్యను అందుబాటులోకి తీసుకురావడం. ప్రధానంగా 5 కీ.మీ.ల. లోపల సెకండరీ పాఠశాలలు, 1-10 కి.మీ. పరిధిలో హైయర్ సెకండరీ పాఠశాలలు, అవసరమైన చోట ఆశ్రమ పాఠశాలలు, పర్వతప్రాంతాలు ఇతర అవాంతరాలు ఉన్న ప్రాంతాలలో నూతన సెకండరీ పాఠశాలలు ఏర్పాటుచేయడం.
3. లింగ, సాంఘిక, ఆర్థిక, అంగవైకల్యం మొ॥ అవాంతరాల కారణంగా ఏ పిల్లవాడు కూడా సెకండరీ విద్య పూర్తి చేయకుండా ఉండకుండా చూడడం.
4. సెకండరీ విద్యలో గుణాత్మకవిద్య సాధనలో భాగంగా సామాజిక, సాంస్కృతిక జ్ఞానాన్ని అందించడం.
5. సెకండరీ విద్యలో మంచి గుణాత్మకత పిల్లలందరికీ అందేలా చూడటం.
6. పై లక్ష్యాలన్నింటినీ సాధించే క్రమంలో ఉమ్మడి పాఠశాల విధానాన్ని రూపొందించుకొని ముందుకు పోవడం.

కార్యక్రమాలు

- ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు నిర్వహించడం.
- పాఠశాలలకు నిధులు కేటాయించడం.
- సైన్స్ లాబొరేటరీ, కంప్యూటర్ రూంల ఏర్పాటు.
- త్రాగునీటి వసతి కల్పించుట.
- మేజర్ రిపేర్లు చేయించుట.
- అదనపు తరగతిగదులు నిర్మించుట.
- క్రొత్త సెకెండరీ పాఠశాలల ఏర్పాటు.
- పాఠశాలలకు కనీస మౌళికవసతులు కల్పించుట.

- మారుమూల ప్రాంతాల ఉపాధ్యాయులకు నివాసవసతి కల్పించుట.
- ఉపాధ్యా విద్యార్థి నిష్పత్తి 1:30 మించకుండా చూడటం.

కాబట్టి నూతన పాఠ్యపుస్తకాలను అర్థం చేసుకొని ఆశించిన రీతిలో ప్రణాళికాబద్ధంగా బోధించడం ద్వారా పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించవచ్చు.

**గుణాత్మక ఉపాధ్యావిద్య సాధనకు కృషి చేస్తున్న సంస్థలు, వ్యవస్థలు**

**(Organisations and Institutions for Promoting Quality in Teacher Education)**

ఉపాధ్యాయ విద్యలో గుణాత్మకతను పెంపొందించి విద్యాప్రక్రియను సమర్థవంతం చేయడానికి మనదేశంలో పలు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయి ప్రభుత్వ సంస్థలు కృషి చేస్తున్నాయి. వాటిలో

- జాతీయ ఉపాధ్యా విద్యామండలి (National Council for Teacher Education Technology - CIET)
- ఇంగ్లీషు, విదేశీభాషల కేంద్ర సంస్థ (Central Institute of English and Foreign Langauges - EFLU)
- రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి (State Coucil of Educational Research and Training - SCERT)
- రాష్ట్ర సాంకేతిక విద్యాసంస్థ (State Institute of Educational Technology - SIET)
- రాష్ట్ర వనరుల కేంద్రం (State Resrouce Centre - SRC)
- ప్రాంతీయ విద్యాసంస్థలు (District Institutes of Education and Traing - DIET)
- మండల వనరుల కేంద్ర (Mandal Buounce Centres - MBC)

ఈ సంస్థలు, వీటి కార్యకలాపాల గురించి కొంత తెలుసుకుందాం.

**జాతీయ ఉపాధ్యా విద్యామండలి (NCTE)**

మన దేశంలో ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన విధాన ఆనిర్ణయాలు తీసుకొనే అత్యున్నత సంస్థ ఇది జాతీయ స్థాయిలో (1993)లో చట్టబద్ధ సంస్థగా ఏర్పడిన ఈ సంస్థ కార్యకలాపాలు కింది విధంగా ఉన్నాయి.

- పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, ఎలిమెంటరీ, సెకండరీ స్థాయిల్లో, వృత్తి పూర్వ, వృత్యంతర

శిక్షణ, దూరవిద్యను అందించి వాటిలో గుణాత్మకతను పెంపొందించుటకు వ్యూహాలను రూపొందించడం.

- ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన పరిశోధనలు, నిర్వహించి ఆ ఫలితాలను కరదీపికలుగా ఉపాధ్యాయలోకానికి అందించడం.
- ఉపాధ్యా విద్యకు సంబంధించిన సర్వేలు, కార్యగోష్ఠులు, సెమినార్లు, జాతీయ స్థాయిలోనూ, క్షేత్రస్థాయిలో నిర్వహించి ఉపాధ్యాయ విద్యానాణ్యతకు తోడ్పడటం.
- ఉపాధ్యాయుల సమర్థతను,నిబద్ధతను, పెంపొందించడానికి కృషి చేయడం.
- ఉపాధ్యాయ విద్యలో ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్నధోరణులను పరిశీలించి మన దేశానికి అనుగుణమైన ధోరణులను ప్రచారం చేయడం.

**జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (NCERT)**

1961లో న్యూఢిల్లీ కేంద్రంగా కేంద్రప్రభుత్వం స్థాపించిన ఈ సంస్థ పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని విధాన నిర్ణయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఈ సంస్థ కార్యకలాపాలు కింది విధంగా ఉన్నాయి.

- పాఠశాల విద్య, ఉపాధ్యాయ విద్యలో పరిశోధనలు, నిర్వహించడం, ప్రోత్సహించడం.
- వివిధ అంశాలపై ప్రత్యేక అధ్యయనాలు నిర్వహించి ఫలితాలను ప్రచురించడం.
- పాఠశాల స్థాయి పాఠ్యగ్రంథాలను, పఠనీయ గ్రంథాలను (Reference Books) ను తయారు చేయడం.
- రాష్ట్ర ప్రభుత్వాల విషయ ప్రణాళికల నిర్మాణానికి సూచనలివ్వడం– సమీక్షించడం.
- పరీక్షల సంస్కరణలకు తోడ్పడటం.
- బోధనాభ్యసన సామాగ్రి పరికరాలు, నమూనలు సిద్ధం చేయడం.
- జాతీయ స్థాయిలో శాస్త్రవిజ్ఞాన ప్రతిబాపాటన పరీక్షలను (NTSE) నిర్వహించి, చేసిన విద్యార్థులకు ఉపకారవేతనాలివ్వడం.
- కేంద్రా విద్యాంత్రితత్వ శాఖకు విద్యావిషయక సలహాదారుగా ఉండి విధాన నిర్ణయాలలో పాలుపంచుకొనడం.

**కేంద్రీయ విద్యా సాంకేతిక సంస్థ (CIET)**

ఈ సంస్థను 1982లో ప్రారంభించారు. కేంద్రీయ దృశ్య శ్రవణ విద్యావికాస 'సంస్థ' అని కూడా అంటారు. ఈ సంస్థ ఉపాధ్యాయుల సాధికారతను పెంపొందించడానికి కింద కార్యక్రమాలు చేపడుతోంది.

- వీడియో, ఆడియో కార్యక్రమాలు,ఫిల్ములు, చార్టులు, స్లైడులు రూపొందించి పాఠశాలకు, సంస్థలకు సరఫరాచేయడం.
- గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం 'టెలస్కూల్' కార్యక్రమాలను నిర్వహించడం.
- ఉపాధ్యాయులకు వెలలేని, వెలతక్కువ బోధనోపకరణాల తయారీలో శిక్షణ ఇవ్వడం.

**ఆంగ్ల మరియు విదేశీభాషల విశ్వవిద్యాలయం (EFLU)**

ఈ సంస్థ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తోంది. విశ్వవిద్యాలయం హోదా పొందిన ఈ సంస్థ ఆంగ్లభాష బోధనలో పాటు ఇతర విదేశీ భాషలకు సంబంధించిన పలు కార్యక్రమాలు రూపొందిచి ఉపాధ్యాయులకు అందిస్తోంది. ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలో భాగంగా స్వల్పకాలి, దీర్ఘకాలిక కోర్సులను రూపొందించి వాటిని ముఖాముఖిగానూ, దూరవిద్య ద్వారా అందిస్తోంది. ఆంగ్లభాషా వాచకాల రచన, కూర్పు, సమీక్ష మొదలైనవి ఈ సంస్థ నిర్వహణలో ప్రధాన కార్యక్రమాలు దీనిని ఇప్పుడు English and Foreign Langauges University - EFLU అని వ్యవహరిస్తున్నారు.

**రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ సంస్థ (SCERT)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖకు అనుబంధంగా NCERT నమూనాలో పనిచేస్తున్న ఈ సంస్థ మనరాష్ట్రంలో పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని విధాలైన కార్యక్రమాల రూపకల్పనకు పాటుపడుతోంది. SCERT కు అడిషనల్ డైరెక్టరు హోదా కలిగిన అధికారి డైరెక్టరుగా ఉంటారు. విషయ ప్రణాళికలను కూర్చుట పాఠ్యాపుస్తకాలు రాయించుటతో పాటు ఉపాధ్యాయులకు పలు స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించుటకు విధివిధానాలను ఖరారు చేస్తోంది. బోధనలో ఆధునిక ధోరణులను పరిశోధించి, వాటి ఫలితాలను ఉపాధ్యాయులకు అందించి పాఠశాల విద్యతో నాణ్యతను పెంపొందించడం. ఈ సంస్థ ప్రధాన విధుల్లో ఒకటి. ఇది రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖకు విద్యావిషయక సలహాదారుగా పనిచేస్తోంది.

**విధులు**

1. SCERT ఉపాధ్యాయులకు వృత్తిపూర్వక, వృతాంతర శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
2. ఇది పాఠ్యప్రణాళికపై పరిశోధనలు జరిపి పాఠ్యప్రణాళికలు రూపొందించడం, అభివృద్ధి

పరచడం చేస్తుంది.

3. మనోవిజ్ఞానశాస్త్రంలో పరిశోధనలు చేసి, విద్యార్థులకు మార్గదర్శకపు సేవలు కలుగజేస్తుంది.
4. బోధనా పద్ధతులలో ఆధునిక ధోరణులు ప్రవేశపెడుతుంది.
5. పాఠ్యపుస్తకాలను వ్రాయిస్తుంది.
6. ఉపాధ్యాయ కరపత్రాలను తయారు చేయిస్తుంది.
7. విద్యావిధానంలో నూతనపోకడలు, భావనలు పెంపొందిస్తుంది.
8. విద్యావిషయక సెమినార్లు నిర్వహిస్తుంది.
9. విడియో, వీడియో పద్ధతులలో మాదిరి పాఠాలను రూపొందిస్తుంది.
10. వివిధ విద్యా సంస్థలమధ్య సమన్వయమును సాధిస్తుంది.

**రాష్ట్ర విద్యాసాంకేతిక సంస్థ (SIET)**

మన రాష్ట్రంలో 1985లో స్థాపించిన ఈ సంస్థను 'రాష్ట్ర దృశ్యశ్రవణ విద్యా వికాసకేంద్రం' అని కూడా అంటారు. దీని స్థాపనకు CIET స్థాపన ఆదర్శం. ఈ కేంద్రం బాలబాలికల కోసం పలు కార్యక్రమాలు రూపొందించి (ఆడియో, సిడిల రూపంలో) 'టెలిస్కూల్' అను పేరుతో దూరదర్శన్ ద్వారా ప్రసారం చేస్తోంది. ఈ టెలిస్కూల్ కార్యక్రమాలు పాఠ్యాంశాలకు, సహపాఠ్యాంశాలకు వేరువేరుగా రూపొందించారు. ఉపాధ్యాయుల కోసం కూడా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి వారి సాధికారతకు ఈ కేంద్రం తోడ్పడుతుంది. జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి సంస్థగా సహకారంతో ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో బోధనాభ్యసన కృత్యాలల్లో ఆవిర్భవిస్తున్న ఆధునిక ధోరణులను పరిచయం చేయడం, విద్యానాణ్యతకు పాటుపడటం లక్ష్యాలుగా ఈ సంస్థ కృషి చేస్తుంది.

**రాష్ట్ర వనరుల కేంద్రం (SRC)**

ప్రాథమిక సార్వత్రిక విద్యలో భాగంగా వయోజన విద్యావ్యాప్తికి హైదరాబాద్‌ల ఆంధ్ర మహిళా సభా ప్రాంగంణంలో స్థాపించిన ఈ సంస్థ సంపూర్ణ అక్షరాస్యతా సాధన దిశలో పలు కార్యక్రమాలను చేపడుతోంది. వయోజన విద్యకు సంబంధించిన వాచకాల రచన, క్షేత్ర క్రమాలను చేపడుతోంది. వయోజన విద్యకు సంబంధించిన వాచకాల రచన, క్షేత్ర సిబ్బందికి మార్గదర్శకాలు ఉన్న కరపొత్తాల (Hand Books) ముద్రణతో పాటు సిబ్బందికి, నిపుణులకు ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. అక్షరాస్యతావ్యాప్తికి సభలు, సమావేశాలు నిర్వహించడం, ఊరేగింపులు చేయడం ఈ సంస్థ కార్యకలాపాల్లో భాగం. ప్రత్యేకంగా స్త్రీల అక్షరస్యతాభివృద్ధికి ఈ సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిది.

**ప్రాంతీయ విద్యాసంస్థలు (RIE)**

దేశంలోని ఐదు ప్రాంతీయ విద్యాసంస్థల్లో దక్షిణ భారతదేశ అవసరాలకోసం మైసూర్ కేంద్రంగా NCERT ఏర్పాటు సంస్థ ఇది. ఈ సంస్థ BEd., MEd., కోర్సులు నిర్వహించుటతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా వృత్యంతర శిక్షణాతరగతులు, పునశ్చరణ తరగతులు కూడా నిర్వహిస్తోంది. విద్యారంగంలో పరిశోధనలు నిర్వహించి బోధనాభ్యసన ప్రక్రియ నాణ్యతకు కృషిచేస్తూ ఉపాధ్యా లోకానికి మార్గదర్శనం చేస్తోంది.

**జిల్లా విద్యాశిక్షణ సంస్థ (DIET)**

NCERT, SCERT నమూనాలో జిల్లాస్థాయిలో ఎలిమెంటరీ విద్యాభివృద్ధికి 1986 నాటి జాతీయ విద్యవిద్యానాన్ని అనుసరించి ఏర్పాటు చేసిన సంస్థ ఇది. 1989–90 విద్యా సం॥రము నుండి మన రాష్ట్రంలో ప్రారంభించబడి అమలులోకి వచ్చినది. ప్రాథమికదశలో బోధించు ఉపాధ్యాయులకు వృత్తి పూర్వక శిక్షణ అందజేయటం జరుగుతుంది. ఈ సంస్థలో పనిచేయు ఉపన్యాసకులు, పాఠశాల సముదాయ స్థాయిలో, మండల స్థాయిలో జరుగు ఉపాధ్యాయ శిక్షణలు జరుగు సందర్భంలో అకడమిక్ విషయాలలో సలహాలు, సూచనలు అందజేసి, ప్రాథమిక విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది డైట్ 7 శాఖల సమ్మేళనము అవి 1. PSTE, 2. IFIC, 3. DRV, 4 CMDE, 5. PEM, 6. ET, 7. W.I,

**DIET విధులు**

1. వృత్తి పూర్వక వృత్యంతర శిక్షణాకోర్సులను నిర్వహించను.
2. మనోవిజ్ఞాన శాస్త్రంలో పరిశోధనలు చేసి, విద్యార్థులకు మార్గదర్శకపు సేవలు కలగుజేస్తుంది.
3. పాఠ్యప్రణాళికలను రూపొందించడంలో అభివృద్ధి పరచడంలో SCERT కి మరియు NCERT కి సూచనలను అందజేస్తుంది.
4. నూతన బోధనోపకరణాలను రూపొందిస్తుంది.
5. విద్యాసర్వేలను నిర్వహించడంలో ఉన్నత సంస్థలకు సహకార మందించడం.
6. విద్యాసంబంధమైన న్యూస్‌లెటర్లు, పత్రికలను ప్రచురిస్తుంది.
7. విద్యావిషయక అంశాలపైన సమగ్ర మూల్యాంకనముచేసి విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేస్తుంది.
8. ప్రాథమిక పాఠశాలలకు, సంబంధిత టీచర్ సెంటర్లను పర్యవేక్షించి వాడి అభివృద్ధికి కృషి చేస్తుంది.

9. జిల్లా విద్యాశాఖాధికారికి అకడమిక్ సపోర్ట్‌ను అందిస్తుంది.

10. జిల్లాలో అందరికీ ప్రాథమిక విద్యని (U.E.E) సాధించుటకు కీలకపాత్ర వహిస్తుంది.

11. విద్యాప్రణాళికలను రూపొందించటంలో అమలు జరపటంలో మార్గదర్శక సేవలందిస్తుంది.

12. విద్యకు నోచుకొని పిల్లలకు, వెనుకబడిన పిల్లలకు, మేధావులకు విద్యనందించడంలో తోడ్పడుతుంది.

13. S.S.A. సక్రమ అమలుకు, విద్యాపరంగాను, శిక్షణాపరంగాను, పరిశోధనలు రూపొందించి అమలు జరుపుట.

14. నిరంతర సమగ్ర మూల్యాంకణ పద్ధతులు అమలు జరిపి దానిపై శిక్షణా కార్యక్రమములు నిర్వహించుట.

**సాంస్కృతిక వనరులు శిక్షణ కేంద్రం (CCRT)**

ఇది జాతీయస్థాయి సంస్థ. దేశవ్యాప్తంగా మన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న ఈ సంస్థ మన సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయడానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కోర్సులలో చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, నృత్యం మొదలైన లలిత కళలు, వివిధ కళారూపాలకు సంబంధించిన మౌలిక వసతులను తెలియజెప్పి, వీనితో పాటు తోలుబొమ్మలు, ముసుగుల తయారీ, వెలలోని వస్తువులలో పలు బోధనోపకరాలను తయారు చేయటలో శిక్షణ ఇస్తారు. భావితరాలకు మన సంస్కృతి, వారతస్వ సంపదను పదిలపరచి అందించడానికి నిరంతర కృషి చేస్తున్న ఈ సంస్థ ఉపాధ్యాయుల సాధికారికతను ఎంతగానో తోడ్పడుతుంది. ఇచ్చట శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు CCRT వారు Kit ని అందజేసిన దానిని పాఠశాలలో ఉపయోగించవలసనిదిగా తెలిజేస్తారు.

**ముగింపు**

మన దేశంలో విద్యవస్థను పటిష్ఠపరచి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపేందుకు అనేకరకాల వ్యవస్థీకృత సంస్థలు సమున్నత కృషి చేస్తున్నాయి. వీటన్నిటి కృషి ఫలితంగానే మనదేశం విద్యవ్యవస్థ నూతన పోకడలు అవలంబిస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగుతుంది.

**ఐ.సి.టి. (ఇన్‌ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్స్ టెక్నాలజీ)**

విశ్వం, విశ్వజ్ఞానం నేను మీ చేతిలో ఉన్న సెల్‌ఫోనులో ఒదిగి పోతొందంటే, టెక్నాలజీ వినియోగం అవశ్యకత ఎంతగా ఉందో మనకు అర్థమౌతోంది. ఒకప్పుడు ఒక ఎడారి గురించి, పర్వతాల గురించి, లోయల గురించి చెప్పాలంటే తరగతి గదిలో ఉపాధ్యాయుడికి చాలా క్లిష్టమైనవనే,

వివరణాత్మక వర్ణన ద్వారా, విశ్లేషిస్తూ, చిత్రాలను వేసి చూపవలసి వచ్చేది.

అయినా కూడా విద్యార్థికి అసంశ్లిష్ట భావన అంతా సంశయాత్మకమే కానీ నేడు పిల్లవాడి చిన్న బుర్రకి, మీ సెల్‌ఫోన్‌లో అగ్నిపర్వతం ఎలా పెల్లుబుకుతుందో, మంచుకరిగి ఎలా ప్రవహిస్తోందో, జలవిద్యుత్ కేంద్రాలు, అనకట్టలు, దట్టమైన అడవుల్లో జంతుజాలం, జీవన విధానం, విశ్వం, ఖగోళాభావన మొదలైన అనేక అంశాలు అర్థవంతంగా వీడియో ద్వారా చూపగలరు. తరగతి గదిలో ప్రత్యక్షంగా చూసిన అనుభూతించలేని అంశం నేడు ఏదీ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంతటి ప్రయోజనమున్న టెక్నాలజీని తరగతిలో కేవలం 25% మంది మాత్రమే ఉపయోగించడం శోచనీయం. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకోగలిగితే పిల్లవాడు సమగ్ర అభివృద్ధి చెందుతాడు.

పాఠశాల విద్య అనంతరం ఉద్యోగాన్వేషణలో పిల్లవాడికి చక్కటి అవకాశాన్ని అందించడానికి మన పాఠశాలలే నాంది కావాలి. అందుకు ఉపాధ్యాయుడు టెక్నాలజీని సద్వినియోగం చేయడంలో యుండాలి.

యువ ఉపాధ్యాయులు ఈ టెక్నాలజీని సక్రమంగా తరగతి గదిలో ఉపయోగించుకోగల్గితే, పాఠశాలలన్నీ, అద్భుత ప్రయోగశాలలు విజ్ఞానగదులు అవుతాయనడంఓల సందేహం లేదు.

ఐ.సి.టి. విద్యారంగానికి ఆరోగ్యరంగానికి, లైబ్రరీల నిర్వహణకు ఇలా అనేక రంగాలలో వినియోగ పడుతుంది.

వివిధ వెబ్‌సైట్స్ మనకు విద్యకు సంబంధించిన అనేక అంశాలను అందిస్తున్నాయి.

arvind gupta toys.com

small science homibada website

cpatasala

maths foruns

science forums

website ని ఎలా ఉపయోగించుకోవాలి?

ఇంటర్నెట్‌లో ఏదైనా ఒక విషయానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడం ఎలా?

Goggle on chrome, Mofilia fire fox etc., వంటి search engines లో కావలసిన అంశం యొక్క title ని type చేసి search button click చేస్తే ఆ title కి సంబంధించిన చాలా విషయాలు (subtitles) వస్తాయి. మనం మనకి కావలసిన అంశాన్ని double click చేస్తే అందులో ఉన్న అంశాలన్నీ display అవుతాయి. For example language games in English అది type చేసి

search button click చేస్తే మనకి కావలసిన అంశాల Information తెలుసుకోవచ్చు.

**నల్లబల్ల పథకం**

Operation Black Board అను పేరుతో దేశ వ్యాప్తంగా బహుళ ప్రచారం పొందిన ఈ కార్యక్రమం వనరుల పరంగా ఉపాధ్యాయుల సాధికారతను పెంపొందించింది. జాతీయ విద్యా విధానం (1980) పెంపొందించింది. జాతీయ విద్యా విధానం (1986) సిఫార్సుల మేరకు 1987 నుంచి అమలైన ఈ పథకంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, అదనపు ఉపాధ్యాయుల నియామకం, బోధన అభ్యసన సామాగ్రి సరఫరా అనేవి ప్రాధాన్యత పొందాయి. ప్రతి పాఠశాలలో తరగతుల సంఖ్యకు అనుగుణంగా అదనపు గదుల నిర్మాణానికి ప్రత్యేక నిధులు అందుబాటులోకి వచ్చాయి. అంతవరకు పాఠశాల భవనంలేని పాఠశాలలకు కూడా రెండు గదులతో కూడిన నిర్మాణాలు చేపట్టబడ్డాయి. వీటితోపాటు పాఠశాలల్లోని తరగతుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా ఉపాధ్యాయుల నియామకాలు జరిగాయి. అంతవరకు ఒకరిద్దరు ఉన్న ఉపాధ్యాయులకు తోడుగా మరికొందరు ప్రత్యేక ఉపాధ్యాయులు రావడం వల్ల బోధనలో నాణ్యత పెరిగింది. దీనితోపాటు బోధన అభ్యసన కృత్యాల సమర్థ నిర్వహణకు తోడ్పడే బోధన అభ్యసన సామాగ్రి అన్ని పాఠశాలలకు సరఫరా చేశారు. ఈ పథకంలో సరఫరా చేసిన సామాగ్రి జాబితా కింది విధంగా ఉంది.

- పాఠ్యపుస్తకాలు
- అధ్యాపక దర్శకులు
- పటాలు, చిత్రాలు
- సైన్స్, కిట్
- కుర్చీలు, బల్లలు, నల్లబల్లలు
- గ్లోబు
- ఆటల సామాగ్రి
- గణితం కిట్
- నిఘంటువులు
- కథల పుస్తకాలు
- రెఫరెన్సు పుస్తకాలు
- సంగీత వాయిద్యాలు
- మంచినీటి పాత్రలు

– కథా చిత్రాలు

– టూల్ కిట్ మొదలైనవి

ఈ వస్తు సామాగ్రిని విద్యార్థుల వయస్సు, తరగతి స్థాయిలకు అనుగుణంగా ఉపయోగించాలని సూచనలు ఇచ్చారు.

ఈ నల్లబల్ల పథకం ద్వారా మన దేశంలో సార్వత్రిక, ప్రాథమిక విద్య అమలుకు అధిక ప్రాముఖ్యత లభించింది. ప్రాథమిక విద్యాక్షేత్రం అటు పరిమాణత్మకంగానూ (Quantitative), గుణాత్మకంగానూ (Qualitative) రూపొందడానికి తోడ్పడిన ఈ పథకం మన రాజ్యాంగం 43వ అధికరణంలోని సార్వత్రిక నిర్బంధ ప్రాథమికవిద్య అను భావనకు ఊతమిచ్చింది. అయితే ఆర్థికభారం దృష్ట్యా ఈ పథకాన్ని 1987–88లో ప్రారంభించి మూడు దశల్లో అంటే 1988–89, 1989–90 సంవత్సరాల్లో (మూడేళ్ళ కాలంలో) దేశవ్యాప్తంగా అమలుచేస్తారు. ఈ పథకంలో భాగంగా సుమారు 80,000 మంది ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో, 85 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో నియమించబడ్డారు. సుమారు రెండు లక్షల అదనపు తగరతి గదులను నిర్మించారు. ఈ పథకం ఆ తర్వాత 2002–03, నాటికి జిల్లా ప్రాథమిక విద్యాపథకం, సర్వశిక్షా అభియాన్‌లో ఆవిర్భాగమైంది.

ఈ పథకం వల్ల మన రాష్ట్రంలో సుమారు 2500 తరగతి గదులు నిర్మించారు. 20,000 మంది ఉపాధ్యాయులు నియమితులయ్యారు. పాఠశాలలు అన్నిటికీ బోధన సామగ్రి సరఫరా జరిగింది. మొదటగా ప్రాథమిక పాఠశాలలకీ పరిమితమైన ఈ పథకం ఆ తరువాత ఉన్నత ప్రాథమిక తరగతులకు కూడా విస్తరింప చేశారు. దాని ద్వారా పలు పాఠశాలల్లో కనీసం ఐదుగురు ఉపాధ్యాయులు వారిలో ఒక మహిళా ఉపాధ్యాయిని నియామకానికి వీలు ఏర్పడింది. బాలబాలికల కోసం పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మాణానికి నిధులు లభించాయి. ఇలా దశలవారీగా అమలైన ఈ పథకం ఉపాధ్యాయులకు వృత్తిపరమైన నిర్వహణ సానుకూలతను కల్గించి వారి సాధికారతను పెంపొందించింది అనుటలో అతిశయోక్తి లేదు.

## కనీస అభ్యసన ప్రమాణాలు
## Minimum Levels of Learning

జాతీయ విద్యావిధానం 1986 విద్యను సేవగా కాక వర్తమానానికి భవిష్యత్‌కి పెట్టుబడిగా పరిగణించింది. ఇది ఒక సమగ్రమైన జాతీయ దృక్పథంతో రూపొందించబడింది. సమాన విద్యావకాశాల కల్పన, సామాన్య విద్యా నిర్మాణత, దేశవ్యాప్తంగా ఒకే పాఠ్యప్రణాళికా స్వరూపం, విద్యారంగంలో వివిధ స్థాయిలలో సాధించవలసిన కనీస అభ్యసన ప్రమాణాలను, మొదలగు

మౌలిక సూత్రాల ఆధారంగా 1986 జాతీయ విద్యావిధానం రూపొందించారు. 1986 జాతీయ విద్యావిధానం అనుసరించి ప్రాథమిక విద్యను పూర్తిచేయు విద్యార్థులందరు విధిగా సముపార్జించుటకు కావలసిన కనీస అభ్యసన స్థాయిలను నిర్ణయించుటకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ 1990 సం॥లో ప్రొ. హెచ్.ఆర్. ధవే అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

కనీస అభ్యసనం నిర్వచనం:- విద్యార్థి యొక్క అంత్యప్రవర్తన గమనింపబడే ఆశించిన అభ్యసన ఫలితం. ప్రతి విద్యార్థి ఒక తరగతి పూర్తి చేసేనాటికి పొందవలసిన / ఆశించిన అభ్యసన ఫలితాలను కనీస అభ్యసన సామర్థ్యాలు అంటారు.

కనీస అభ్యసన ప్రమాణాలు :- ఒక దేశ విద్యావిధానం ఆ దేశంలోని అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా ఉండాలి. వివిధ ప్రాంతాలలో వేరువేరుగా ఉంటే అది జాతీయ విద్యావిధానం అనిపించుకోదు. విద్యాప్రమాణాలలో తారతమ్యాలు ఉంటే విద్యార్థులకు మరియు పాఠినిచ్చే సంస్థలకు అనేక సమస్యలు ఎదురువుతాయి. ఫలితంగా వివిధ ప్రాంతాల మధ్య విభేదాల ఏర్పడవచ్చు. ఉన్నత ప్రమాణాలు వేరువేరుగా ఉండవచ్చు కాని కనీస అభ్యసన ప్రమాణాలలో తారతమ్యాలు ఉండరాదు. అందువల్ల 1986 జాతీయ విద్యావిధానం దేశవ్యాప్తంగా సాధించవలసిన కనీస అభ్యసన స్థాయిలు (ప్రమాణాలు) నిర్ణయించాలని సూచించింది. విద్యారంగలో ప్రతిదశకు ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక దశకు కనీస అభ్యసన ప్రమాణాలు నిర్ణయించవలెను. పాఠ్యపుస్తకాలు, బోధనోపకరణాలు, కరదీపికలు, తయారు చేసేటప్పుడు బోధనా పద్ధతులను ఎంచుకొనేటప్పుడు, మూల్యాంకనా విధానాన్ని రూపొందించేటప్పుడు తప్పనిసరిగా ఈ కనీస అభ్యసన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకోవాలి.

కనీస అభ్యసన సామర్థ్యాలు ఆవశ్యకత:

1. కనీస అభ్యసన సామర్థ్యాలు కచ్చితంగా నిర్దేశించడం వలన లక్ష్య సాధన మార్గం చూపబడటమే కాక జవాబుదారీతనం బాధ్యత కూడా కల్పించబడుతుంది.
2. కనీస అభ్యసన సామర్థ్యాలు పాఠశాలల అభివృద్ధికి తగిన కార్యక్రమాలు రూపొందించుకునే శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడతాయి.
3. కరికులమ్‌లో ఉన్న అధికభారాన్ని తగ్గించి విద్యార్థుల అవసరాలకునగుణంగా పొందేటట్లు చేయడానికి వీలవుతుంది.

**Rishi Volley ఋషివ్యాలి**

**Rishi Valley for Education Resources (RIVER)**

ఈ వ్యూహాన్ని బహుళ తరగతి మరియు బహుళస్థాయి (MGML) బోధనలో Rishivalley

Institute for Education Resources వారు (RIVER) రూపొందించారు. వీరు ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతిలో ఎదురయ్యే కరికులమ్ ఉపాధ్యాయుల శిక్షణ బోధనాభ్యసన సామగ్రి క్లిష్ట పరిస్థితుల్లో గుణాత్మక విద్యసాధన స్థానిక పరిస్థితులను అనుసంధానం చేయడం మొదలగు సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యూహాన్ని అభివృద్ధి పరచారు.

వీరు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలోని అంశాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తిరిగి రూపకల్పన చేశారు. వీరు రూపొందించిన కృత్యాలలో 5 సోపానాలు ఉంటాయి అవి

1. పరిచయం (Introduction)
2. పునర్బలనం (Reinforcement)
3. మూల్యాంకనం (Evaluation)
4. ప్రత్యామ్నాయం (Remidial Teaching)
5. సుసంపన్నం చేయడం (Enrichment)

మొదట ఉపాధ్యాయుడు పాఠ్యాంశాన్ని పరిచయం చేస్తాడు. మిగిలిన సోపానాలు జట్టు నాయకుడు సహకారంతో మరియు వ్యక్తిగతంగా అభ్యసనం కొనసాగుతుంది.

RIVER రూపొందించిన School In Box అనే బోధనాభ్యసన సామగ్రి కిట్ బహుళ తరగతి బోధనలో ఒక వినూత్న ప్రయోగంగా పలుప్రశంసలు పొందింది.

## ABL

పాఠశాలల్లో 'గుణాత్మక విద్య' సాధనకై ప్రభుత్వాలు వివిధ స్థాయిలలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. బోధనాభ్యసన ప్రక్రియ మార్పులపై అనేక శిక్షణలు ఉపాధ్యాయులచే అందించడం జరిగింది. వీటితోపాటు పాఠశాలల్లో బహుళ తరగతి బోధన, బహుళస్థాయి పరిస్థితులు కూడా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఏకకాలంలో ఒకటికంటే ఎక్కువ తరగతులు బోధించాలన్నా అలాగే ఒకే తరగతిలో వివిధస్థాయి పిల్లలకు వారి స్థాయిలను బట్టి వేర్వేరు కృత్యాలను నిర్వహించడం బోధించడం జరగాలన్నాసరైన ప్రణాళిక అవసరం. ప్రధానంగా ఒకే ఉపాధ్యాయుడు ఒకటి కంటే ఎక్కువ తరగతులను ఒకే సమయంలో బోధిస్తున్నప్పుడు బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొనడం ప్రణాళికాబద్ధంగా బోధించలేకపోవడం యాంత్రికంగా ఏదోఒకటి రాసుకోమని లేదా చదువుకోమని చెప్పడం జరుగుతుంది. ఆర్థిక వనరుల లేమి వల్ల మన రాష్ట్రంతో పాటు అనేక ఇతర రాష్ట్రాలలో కూడా బహుళ తరగతి / బహుళ స్థాయి బోధన అమలులో ఉంది. రాష్ట్రాల వారిగా ప్రభుత్వాలు అమలుపరుస్తున్న బహుళ తరగతి కార్యక్రమాలు

1. కృత్యాధార అభ్యసన – Acivity Based Learning (ABL) (తమిళనాడు రాష్ట్రం)

2. కృత్యాధార అభ్యసన – Acitivity BasedLearning (ABL) మధ్యప్రదేశ్

3. కృత్య పాఠశాలలు – Activity Schools (లాధూర్, మధ్యప్రదేశ్)

4. బిద్యా జ్యోతి (Bidya Jyothi) – అస్సాం

5. సమీకృత అభ్యసన కార్యక్రమం (Integrated Learning Improvement Programme) పశ్చిమ బెంగాల్

6. కుంజాపురి విధానం (Kunjapuri Approoch) ఉత్తరాఖండ్

7. నలికిలి (Nali Kali) కర్నాటక

8. స్నేహబాల (Andhra Pradesh)

స్వచ్ఛంద సంస్థలు అమలు పరుస్తున్న కార్యక్రమాలు

1. రివర్ ఋషివ్యాలి – ఆంధ్రప్రదేశ్

2. దిగంతర్ విధానం – జైపూర్ రాజస్థాన్

3. జోద్ శిక్షా సమితి – జైపూర్ రాజస్థాన్

కృత్యాధార అభ్యసన Activity Based Learning (ABL) తమిళనాడు రాష్ట్రం

Activity Based Learning కు ఆధారం ఋషివ్యాలీ పాఠశాల విధానం. ఈ విధానంలో సబ్జెక్టులతో పాటు కథలు, చిత్రలేఖనం వంట వాటికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ఈ పద్ధతిలో పాఠ్యపుస్తకంలోని సామర్థ్యాలను కృత్యాలుగా, భాగాలుగా యూనిట్స్‌గా విభజిస్తారు. ప్రతి యూనిట్‌ను 'మైలురాయి'గా పిలుస్తారు. ఏ విద్యార్థికి కూడా మొదటిమైలురాయి పూర్తి చేయనిదే తరువాతి మైలు రాయికి వెళ్లడానికి వీలులేదు. ఇందుకోసం కృత్యాలతో కూడిన కార్డులను రూపొందించారు. వీటిని బోధనాభ్యసన ప్రక్రియలో వినియోగిస్తారు.

పిల్లలకు నేర్పితే మనం చెప్పిందే నేర్చుకుంటారు. నేర్చుకోవడాన్ని అలవాటు చేస్తే అన్ని నేర్చుకుంటారు.

ABL అవసరం ఎందుకు?

1. సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ కొరకు

2. పిల్లల అభ్యసన స్థాయి మెరుగుదలకు

3. బోధనా సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేయుట కొరకు

4. విషయాల వారి సామర్థ్యాల సాధనకు

5. బోధనాభ్యసన సామగ్రిని అవసరాలకనుగుణంగా  సమర్థవంతంగా వినియోగించుటకు

ABL లో బహుళతరగతి బోధనలో ఉపాధ్యాయుడికి సహాయకారిగా ఉండటానికి సామగ్రిని రూపొందించారు. ఈ సామగ్రి ఆధారంగా పిల్లలు వ్యక్తిగతంగా, జట్లవారీగా కృత్యాలలో పాల్గొంటూ అభ్యసిస్తారు. అవసరమైనపుడు ఉపాధ్యాయుడి సహకారంతో నేర్చుకుంటారు. వ్యక్తిగత, జట్టు కృత్యాల సమయంలో స్థాయి ఎక్కువ ఉన్న తోటి పిల్లల సహాయం తీసుకుంటారు. కొలంబియా, శ్రీలంక, పెరు వంటి దేశాలలో కూడా బహుళ తరగతి బోధనలో సుమారుగా ఇలాంటి పద్ధతిని అవలంబిస్తున్నారు.

పిల్లలను ఆలోచింపచేస్తూ వ్యక్తిగత, జట్టు పనుల్లో పాల్గొనేలా చేయడం, మాట్లాడించడం, ప్రశ్నింపచేసుకోవడం చర్చించడం వంటివి కీలక వ్యూహాలుగా బహుళ తరగతి బోధనలో వ్యూహాలుగా ఉండాలి. అప్పుడే గుణాత్మక విద్యసాధ్యమవుతుంది.

### CLIP (Children Langauge Development Programme)

ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలంతా చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియ చేయగలగాలనే లక్ష్యంతో 2005-06 విద్య సంవత్సరములో పిల్ల అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో అమలు పరచారు.

CLIP లక్ష్యాలు

1. పిల్లలందరూ చదవగలగాలి, రాయగల్గాలి.
2. కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారం చేయగలిగాలి.
3. ఉపాధ్యాడుతో పాటు విద్యాశాఖలోని అధిక వృత్తులంతా బాధ్యత వహించి కార్యక్రమ అమలులో భాగస్వాములు కావాలి.

CLIP కార్యక్రమంలో అమలు పరచిన విధానాలు

- తరగతి వారిగా బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగించటం
- పిల్లల స్థాయిని బట్టి A, B గ్రూపులుగా విభజించటం.
- ప్రధానోపాధ్యాయుడు ప్రతిశనివారం సమీక్షా సమావేశాల నిర్వహణ.
- తల్లిదండ్రులతో ప్రతినెల 3వ తేదిన సమావేశం ఏర్పాటు చేసి పిల్లల ప్రగతి, పిల్లల గైర్హాజరు

ఆశించే సహకారం గురించి చర్చించటం.

- ప్రారంభంలో పిల్లల స్థాయి పరిశీలన, మానవాలి పిల్లల ప్రగతి నమోదు అంత్యపరీక్ష నిర్వహణ ఫలితాల విశ్లేషణ.
- మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయివరకు మానిటరింగ్ బృందాల ఏర్పాటు.
- పిల్లల స్థాయి ఆధారంగా పాఠశాలల గ్రేడులను A B C D లు వర్గీకరణ.
- A, B గ్రూపూ పిల్లలను వేర్వేరు వ్యూహాలను అమలుపర్చడం
- పుస్తక పఠనం కొరకు ప్రత్యేకంగా ఒక పిరియడ్ కేటాయింపు.
- గ్రంథాలయ పుస్తకాలను సమకూర్చుకోవటం
- విద్యావాలంటీర్ల నియామకం
- పఠనోత్సవాలు, భాషోత్సవాలు, వార్షికోత్సవాలు నిర్వహణ.

**ముగింపు :**

CLIP కార్యక్రమం అమలు ద్వారా ప్రాథమిక పాఠశాలల 62% పిల్లలు చదవటం రాయటం చతుర్విధ ప్రక్రియలు చేయగలిగారు. ఉపాధ్యాయులలో జవాబుదారీతనం పెంచగలిగాము. అలాగే ప్రతిపాఠశాల ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషిచేసాయి. పాఠశాలల్లో పిల్లల ప్రగతిని ప్రదర్శించుటకు నిర్వహించిన పఠోనోత్సవాలు, భాషోత్సవాలు, వార్షికోత్సవాలు, రెగ్యలర్ కార్యక్రమాలుగా రూపుద్దికున్నాయి. ఈ సత్ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక ప్రాథమికాన్ని ఆ పాఠశాలల్లో మరియు ఉన్నత పాఠశాలల్లోని 6, 7 తరగతులకు పిల్లల అభ్యసన అభివృద్ధి కార్యక్రమ (CLIP) నిర్వహించాలని 'సర్వశిక్షా అభియాన్' ఆంధ్రప్రదేశ్ నిర్ణయించింది.

## పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమం

## CLIP

రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాఉడి మనసుకు హత్తుకొని సంచలన విజయాలను అందించిన కార్యక్రమంగా 2005–06లో నిర్వహించిన CLIP కార్యక్రమం అందరి మనసుల్లో నిలిచిపోయింది.

ప్రతి ఉపాధ్యాయునికి తన బాధ్యతను గుర్తుచేసి ప్రతి ఒక్కరిలో బాగా పనిచేయాలనే తపన, ప్రేరణను ఇచ్చిన కార్యక్రమం పిల్లల భాషాభివృద్ధి కార్యక్రమం.

ఈ స్ఫూర్తిని పునాదిగా తీసుకొని 2005–06 సంవత్సరంలో మిగిలిన 32% B గ్రూపు

పిల్లలను అభివృద్ధి పర్చుటకు మరియు అన్ని సబ్జెక్టులను దృష్టిలో ఉంచుకొని 1 నుండి 7 తరగతుల వరకు ప్రతి సబ్జెక్టులో రెండు కీలక సామర్థ్యాలను ఎంపిక చేసుకొని సాధింప జేయుటకు పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని [Children's Learning Acceteration Programme for Sustainability (CLIP)] 2006-07 విద్యా సంవత్సరంలో చేపట్టడం జరిగింది.

2006 నవంబరు మాసాంతం వరకు పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమం మొదటిదశ అనగా పిల్లల - భాషాభివృద్ధి కార్యక్రమ సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని కొనసాగించాం.

2000 డిసెంబర్ నుండి పది సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకొని రెండవదశను అమలుపర్చాలని నిర్ణయించుకున్నాం. OP స్థాయిలో కూడా సబ్జెక్టుకు రెండు చొప్పున 12 సామర్థ్యాల సాధనకోసం 2006-07 విద్యా సంవత్సరం వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.

ఈ కార్యక్రమాన్ని కూడా ఉపాధ్యాయులు Need Based Programme గా గుర్తించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా విజయం సాధించాలనే దీక్ష, తపనతో పనిచేయడం నిజంగా అభినందనీయం. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో అమలు జరపడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని రాష్ట్రస్థాయి పరిశీలక బృందాలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పరిశీలించారు.

CLIP అమలు విధానం

బలాలు

- ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా ఎంతో ఉత్సాహంతో, ప్రేరణతో తరగతి గదిలో బోధన చేయడం.
- పిల్లల మాసవారి ప్రగతిని నమోదు
- బడి బయట పాఠశాల గ్రేడును ప్రదర్శన నివేదికలు తయారీ.
- ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయి గురించి నిరంతరం బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహణ.
- 1, 2 తరగతుల పిల్లలు అభినయ గేయాలు అమలు.
- మండల బృందాలు, DRG సభ్యులు, డైట్ అధ్యాపకులు, జిల్లాస్థాయి అధికారులు మానిటరింగ్‌లో పాల్గొనడం.
- ఉపాధ్యాఉలు డైరీలు నిర్వహణ
- READ DIET ITDA PMRC Tribal డిపార్ట్‌మెంట్ వారు, సర్వశిక్షాభియాన్ అకాడమిక్ గ్రూపు కలిసి సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం.

- TLM మరియు వర్ణమాల, గుణింత, ద్విత్వ, సంయుక్తాక్షరాల చార్టుల ఆధారంగా బోధన.
- స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో CLIPS అమలు సామర్థ్యాధారిత కృత్యాలపై చర్చ, సమీక్షలు.
- పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం. చేయడం.
- SPD గారి రేడియో సందేశాలు, టెలికాన్ఫరెన్స్‌లు ద్వారా ఉపాధ్యాయులకు మంచి ప్రేరణను కల్పించడం. కార్యక్రమం పట్ల అవగాహనను మరింత పెంచడంతో ఇవి దోహదపడుతున్నాయి.
- 'B' గ్రూపు పిల్లలకు ప్రత్యేకంగా 30 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపరచిన పాఠశాలల్లో అమలు.
- చాలా సాహిత్యంవల్ల పిల్లల్లో స్వీయరచన సామర్థ్యం పెంపొందడమే కాక పిల్లలకు పఠనం అనేది ఒక అలవాటుగా మారింది.
- READ కార్యక్రమం అమలు.

ఈ కార్యక్రమాన్ని ఒక NEED Based Programme గా భావిస్తూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుండడం అభినందనీయం.

## Children Literature (బాల సాహిత్యం)

ప్రపంచంలో ఏ భాషను తీసుకున్న అవి నియమనిబంధనలు, పరిమితులు ఎప్పటికప్పుడు మార్పులను స్వీకరిస్తూ సంక్లిషతను సంతరించకుంది. మాట్లాడటం ఎంత అలవోకగా నేర్చుకున్నామో అంతే అలవోకగా చదవటం నేర్చుకోలేమా? చదవటంలో పిల్లలు ఎందుకంత వెనుక బడ్డారు? లోపం ఎక్కుడుంది? పిల్లల్లోన లేక ఉపాధ్యాయులలోనా? లేక అవలంబించే పద్ధతులలోనా? ఏది ఏమైనప్పటికి పిల్లలకు చదివించటం నేర్పడంలో ఉపాధ్యాయులుగా మనం వెనుకబడ్డమన్నది కోటర వాస్తవం.

చదవటం అంటే? భావాన్ని గ్రహించటం. రాతరూపంలో ఉన్న ఏ అంశాన్నయినా చదివి అర్థం చేసుకోవటమే అసలైన చదవటం. పిల్లలు విషయావగాహనకు, జ్ఞాననిర్మాణానికి ఆనందించటానికి స్వ...... పాఠకుడిగా ఎదగటానికి చదవాలి.

చవటం అంటే కేవలం పాఠ్యపుస్తకాన్ని మాత్రమే చదవటం కాదు. అదనపు పఠన సామాగ్రిని దేనినైన (కథలు, కవితలు, వార్తలు చిత్రాలు) చదివి అర్థం చేసుకోవటం, తిరిగి వ్యక్తీకరించటం.

**తరగతి గ్రంథాలయం – బాలసాహిత్య రూపకల్పన**

పిల్లలు చదవటాన్ని ఒక ఆనందదాయక కార్యక్రమంగా భావించేందుకు బాలసాహిత్యాన్ని

రూపొందించారు. కార్యక్రమమే LEP 2009 విద్య సంవత్సరం నుంచి LEP ను మన రాష్ట్రంలో అమలు పరచుకున్నవారు. నూతన మూల్యాంకన విధానాల ద్వారా ఎంపిక చేసుకున్న సామర్థ్యాలను మూల్యాంకనం చేయటం ఫలితాల విద్యార్థుల ప్రగతిని గ్రౌడింగ్ చేయడం, యూనిట్ టెర్మినల్ పరీక్షల నిర్వహణ LEPలోని ముఖ్యాంశాలు.

పరిసరాల విజ్ఞానం – LEP లో నిర్ధారించుకున్న సామర్థ్యం

1. విషయావగాహన
2. నైపుణ్యాలు – ప్రయోగనైపుణ్యం
3. సమాచార సేకరణ విశ్లేషణ వర్గీకరణ
4. బొమ్మలు గీసి భాగాలు గుర్తించటం – పటనైపుణ్యాలు ఈ సామర్థ్యాలలో పిల్లలు సాధించిన ప్రగతి ఆధారంగా గ్రౌడింగ్ ఇవ్వటం జరుగుతుంది.

## తరగతి గది గ్రంథాలయం

బాగా మాట్లాడాలన్నా, బాగా రాయాలన్నా, సరైన పదజాలాన్ని సందర్భోచితంగా వినియోగించాలన్నా మంచి పాఠకులుగా ఎదగాల్సిన అవసరం ఉంది. ప్రాథమిక దశలో పఠనంలోని ఆనందాన్ని, అనుభూతులను పిల్లలచేత ఆస్వాదింప చేయగల్గితే, ఆ పిల్లలంతా స్వతంత్ర పాఠకులుగా ఎదురుగుతారు. స్వతంత్ర పాఠకులుగా ఎదిగిన పిల్లలు విజ్ఞాన ప్రపంచంలోని విజ్ఞానాన్ని స్వయంగా ఆర్జించగల్గుతారు. పిల్లలకు పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించి పఠన నైపుణ్యాలను పెంపొందించేలా పాఠశాలలు తర్ఫీదునివ్వాలి. ఆ బాధ్యతలను ఉపాధ్యాయులు విధిగా స్వీకరించాలి. స్వయం పాఠకులుగా ఎదిగిన పిల్లలు స్వయం అధ్యయనం ద్వారా విషయ జ్ఞాన పరిధిని విస్తృత పర్చుకుంటారు. ఇందుకోసం పుస్తక ప్రపంచం పిల్లలకు అందుబాటులో ఉండాలి. అందుకే తరగతి గది గ్రంథాలయాన్ని నిర్వహించాలని నిర్ణయించడమైనది.

**2. తరగతి గది గ్రంథాలయం ఎందుకు? (ఆవశ్యకత)**

- తరగతి గది గ్రంథాలయము ఒక విజ్ఞాన భాండాగారం
- Library is the temple of learning & power house of the knowledge.
- తరగతి గది గ్రంథాలయం ద్వారా విద్యార్థులను మంచి చదువరులుగా తయారు చేయవచ్చు.
- విజ్ఞానాన్ని స్వయంగా ఆర్జించే పిల్లలతో మేధోమధనం జరుగుతుంది.
- పిల్లలు వివిధ విషయాలు చదవడం (పఠనం) ద్వారా మేధాశక్తి పెంపొందిఉతుంది.

- పిల్లలకు పుస్తక పఠనం ద్వారా ఆసక్తిని అభిరుచిని పెంపొందింప చేయడం ద్వారా మేధస్సు పెరుగుతుంది.
- పిల్లలు విజ్ఞానాన్ని స్వయంగా ఆర్జించగలిగామనే ఆనందాన్ని పొందుతారు.
- పిల్లల్లో పఠనాసక్తి, ఊహాశక్తి, నూతన పదజాలాభివృద్ధి, సృజనాత్మకత వంటి నైపుణ్యాలను పెంపొందించడానికి తరగతిగది గ్రంథాలయంగా ఉపయోగపడుతుంది.

**తరగతి గది గ్రంథాలయము అంటే ఏమిటి?**

- పిల్లల అభిరుచికి తగినట్లుగా కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు, గేయాలు, సమాచార సాహిత్యానికి తరగతి గదిలో పిల్లలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రదేశమే తరగతి గది గ్రంథాలయం.

**అమలు పరిచే విధానం**

- గతంలో సేకరించిన బాలసాహిత్యాన్ని తరగతి గదిలో స్థాయిల వారీగా వేరు చేసుకొని ఉపయోగించాలి.
- ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతికి సరిపోయే పఠన సామగ్రిని వివిధ వార్తాపత్రికలు / వార పత్రికల నుండి సేకరించి లైబ్రరీలో భద్రపరిచి వాటిని పిల్లలు ఉపయోగించుకొనేలా చూడాలి.
- ప్రాథమికోన్నత స్థాయిలో పిల్లలు పఠనసామగ్రిని సేకరించే విధంగా ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం చేయాలి.
- తరగతి గది గ్రంథాలయం నిర్వహణను పిల్లలే స్వయంగా చేపేట్టాలి.
- తరగతి వారిగా స్టాక్, ఇష్యూ రిజిష్టర్‌ను నిర్వహించాలి.
- ప్రతిరోజు రీడింగ్ పీరియడ్‌లో పిల్లలచే పఠన కార్యక్రమం నిర్వహించాలి.
- ఉపాధ్యాయులు పిల్లల కోసం కొన్ని కథలను చదివి వినిపించాలి.
- గ్రంథాలయ పుస్తకాలలో చందమామ, బాలమిత్ర, కథల పుస్తకాలు, బాలసాహిత్యం, వార్తాపత్రికలు, సేకరించిన కథల పుస్తకాలు, చదువు విజ్ఞానం మొదలుగునవి. ఉంచి చదివేటట్లు చేయాలి.
- చదివిన కథను అవగాహన చేసుకుని ఆ కథకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు చెప్పేలా, స్వంత మాటల్లో చదివిన అంశం గురించి చెప్పేలా, రాయించేలా, చదివిన అంశం గురించి చిత్రాలు గీయించేలా పఠనానంతర కృత్యాలు నిర్వహించాలి.

- తరగతి ఉపాధ్యాయుడు పిల్లలు గ్రంథాలయ పుస్తకాలను చదివేలా ప్రేరేపించి పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించాలి. నిర్వహణ బాధ్యత తరగతిలోని పిల్లలకే అప్పగించాలి.
- పాఠశాలలో ఉన్న కథా పుస్తకాలను లేదా గ్రంథాలయ పుస్తకాలను తరగతి స్థాయికి తగ్గట్లు గ్రేడింగ్ చేసి తరగతి వారీగా పుస్తకాలను సిద్ధపరచి తరగతి గదిలో ఉంచాలి.
- పాఠశాలకు ఒకటి లేదా రెండు గదులున్నా, తరగతి వారిగా 5 తరగతులకు విడివిడిగా గ్రంథాలయాలు ఏర్పరచాలి.
- అన్ని పాఠశాలల్లో ఒక్కొక్క తరగతి గదిలో తరగతి గ్రంథాలయాన్ని ఏర్పరచడంజరిగినప్పటికీ ఏ తరగతి వారైనా, ఏ పుస్తకమైనా తీసుకొనవచ్చును.
- పిల్లలతో చదివించే ముందు చదివించాల్సిన పుస్తకాలను గురించి కొంత చర్చ నిర్వహించాలి.

# పిల్లల డైరీ

**పిల్లల డైరీ – ఆవశ్యకత**

పిల్లలు తమ ఆలోచనలను ఇష్టాయిష్టాలను ఒక క్రమపద్ధతిలో వ్యక్తీకరించగల్గాలి. ఆలోచలను క్రమబద్ధీకరించడంలో భాష అద్భుతమైన పాత్రను పోషిస్తుంది. దీనికి లేఖన నైపుణ్యం బాగా తోడ్పడుతుంది. పిల్లలో సహజంగా ప్రతిస్పందించే గుణం ఉంటుంది. వారు ఆనందం పొందినప్పుడు, అనుభూతులకు లోనైనప్పుడు ప్రతిస్పందించేలా, ఆ ప్రతిస్పందనలకు అక్షరరూపం దాల్చేలా పాఠశాలలు పిల్లలకు శిక్షణ ఇవ్వాలి. ఇందుకు దోహదపడేదే పిల్లల డైరీ. పిల్లలో డైరీ రాసే అలవాటును పెంపొందించడం భాషపరంగా సాధించాల్సిన సామర్థ్యం కూడా! అందుకే నాలుగవ తరగతిలో రంగన్న డైరీ అనే పాఠాన్ని కూడా ఈ ఉద్దేశంతోనే పొందుపర్చారు.

**అమలు పరిచే విధానం**

1. అన్ని పాఠశాలల్లో 3వ తరగతి మరియు ఆపై తరగతుల పిల్లలతో డైరీ రాయించాలి.
2. పిల్లలు పాఠశాలలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలగురించి స్వంత ఆలోచనలతో రాసేలా ప్రోత్సహించాలి.
3. రాసేటప్పుడు కొన్ని తప్పులు కూడా దొర్లుతుంటాయి అయిన రాసేలా ఉండాలి.
4. ప్రతి రోజు సాయంకాలం పాఠశాల ముగింపు సమయానికి ముందు 10 నిముషాలు పిల్లలచే రాయించాలి.
5. పాఠశాలలో జరిగే రోజువారీ కార్యక్రమాలపై పిల్లలు స్వేచ్ఛగా సొంత మాటల్లో తమ

అభిప్రాయాలను రాసేలా ప్రోత్సహించాలి.

6. పిల్లలు ఒక నోట్ బుక్‌లో డైరీ రాయాలి / నోట్ బుక్ సరఫరా చేయాలి.

7. వారానికి ఒకసారి బాగా రాసిన విద్యార్థిచే ప్రార్థనానంతరం తరగతి గదిలో చదివి వినిపించాలి.

8. పిల్లలకిచ్చే ప్రాజెక్ట్ పనులను, వాటిలో పాల్గొన్న తీరు, నేర్చుకున్న విషయాలు మొదలగు వాటిని రాయమనవచ్చు.

9. తాము రాస్తున్న డైరీని పిల్లలు తమ తల్లిదండ్రులకు చూపాలి నెలకొకసారి డైరీలో తల్లి/తండ్రి/ సంరక్షకునిచే సంతకం చేసి విద్యార్థులు తీసుకుని రావాలి.

10. తరగతి ఉపాధ్యాయుడు పిల్లలు రాసే డైరీలను మొదట్లో పరిశీలించి తగిన సూచనలను, సలహాలు అందించాలి తర్వాత స్వతంత్రంగా రాసేలా ప్రోత్సహించాలి.

11. పిల్లల ఆలోచనలు, అభిప్రాయాలను ఉపాధ్యాయులు గౌరవించాలి. బాగా రాసిన పిల్లలను అభినందించాలి. అయితే వారితో ఇతర పిల్లలను పోల్చడం, కించపర్చడం, దండించడంచేయరాదు.

## 8. గోడ పత్రిక

కార్యక్రమాల్లో పాల్గొనడం, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం పిల్లల హక్కు తమ ఆలోచలను, అనుభూతులను అభిప్రాయాలను, స్పందనలను, ప్రతి స్పందనలను వెలిబుచ్చే అవకాశం, వాతావరణం కల్పించడం పాఠశాలల కనీస బాధ్యత వాటిని ఆచరణలోకి తెచ్చే ఒక మంచి అవకాశం, వేదిక 'గోరుపత్రిక' పిల్లలకు స్వేచ్ఛగా తమ భావాలను అభివ్యక్తీకరించే అవకాశం దేని వల్ల లభిస్తుంది. అందుకే ఈ సం॥ నుండి అన్ని పాఠశాలల్లో గోడపత్రికను నిర్వహించాలి నిర్ణయించడమైనది.

**ఆవశ్యకత**

1. పిల్లలు తమ సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించుటకు.

2. గోడ పత్రిక ద్వారా విద్యార్థులు తమకు నచ్చిన, వచ్చిన కవితలు, గేయాలు, సూక్తులు, వార్తలు, కార్టూన్లు, వ్యాసాలు, జోక్స్, బొమ్మలు, తెలిసిన సుమాచారం మొదలుగునవి ప్రదర్శించడానికి.

3. తమకు ఇష్టంకాని, తమ ఇష్టమైన అంశాలను నేరుగా చెప్పలేనప్పుడు ప్రత్యామ్నాయ, విధానంగా, వనరులు గోడపత్రికను ఉపయోగించుకొనుటకు.

4. పిల్లలు ఆలోచనలను, వైఖరులను, ఇష్టాయిష్టాలను అధ్యయనం చేయడానికి.

5. పిల్లలకు విషయ సేకరణ, విషయావగాహన కల్గించడానికి సృజనాత్మకంగా ఎదగడానికి.

6. పిల్లలకు బడి పట్ల ఆసక్తి కల్గించడానికి

**బాధ్యత**

- తరగతి వారీగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు ఆ తరగతిలోని పిల్లలచే గోడపత్రిక నిర్వహణ బాధ్యతకు అవసరమగు సమాచారాన్ని ప్రదర్శించే విధంగా వారికి అవగాహన కల్పించాలి.
- ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా ఉంటూ, పిల్లలను ప్రోత్సహించడం ద్వారా పిల్లలనే గోడపత్రికను నిర్వహించేలా తగిన సహాయ సహకారాలు అందించాలి.
- గోడపత్రిక నిర్వహణకు కమిటీని ఏర్పరచాలి.

**నిర్వహణ విధానం**

- అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గోడ పత్రికను నిర్వహించాలి. దీనిని గ్రంథాలయ వారోత్సవాలలో భ్యాగంగా ఒక రోజు దేనిని ఆవిష్కరించాలి.
- గోడ పత్రికను ప్రారంభించిన రోజు నుండి సంవత్సరం పొడవుగా నిర్వహించాలి.
- ప్రతిరోజు ఉదయం ఉపాధ్యాయుడు / విద్యార్థులు తాము తెచ్చిన, ఆసక్తి రేకెత్తించే సమాచారానకి, బొమ్మలను, పజిల్స్‌ను పాఠశాలలో అందరికి కల్పించేటట్లు గోడపత్రికపై ప్రదర్శించాలి. తీరిక సమయాల్లో పిల్లలు వాటిని పరిశీలించేలా చేయాలి.
- విద్యార్థులు టీచర్స్ తాము స్వయంగా రాసిన కథలు, గేయాలు, బొమ్మలు, చిత్రాలు ఇతర సమాచారం, వస్తువులు (Postal stamps etc.,) ప్రదర్శించాలి. ప్రదర్శనకు వీలుగా విద్యార్థులకు అందుబాటులో రెండు చార్టులను ఉంచాలి.
- గోడ పత్రికలోని మంచి అంశాలను జాగ్రత్తగా భద్రపరచి వివిధ ప్రదర్శనలకు, పోటీలకు పంపాలి.
- సందర్శకులు, పర్యవేక్షకుల సూచనలను, అభిప్రాయాలను ఒక రిజిష్టర్‌లో నమోదో చేయించాలి.
- నిర్వహణ కోసం పిల్లలచే కమిటీని ఏర్పరచాలి.
- ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో ఉపాధ్యాయులతో జరిపే సమీక్షా సమావేశంలో గోడపత్రిక నిర్వహణ గురించి కూడా చర్చించాలి.
- అట్లే తల్లిదండ్రులతో నెలకొక మారు నిర్వహించే సమావేశంలో గోడపత్రికలోని పిల్లల

ప్రదర్శనాంశాలను ప్రదర్శించాలి. తల్లిదండ్రులను పరిశీలించమనాలి.

- సంవత్సరాంతంలో గోడ పత్రికలో ప్రదర్శించిన మంచి వాటిని (ఆయా అంశాల వారీగా) ఎంపిక చేసి బైండింగ్ చేయించాలి. ఈ బైండింగ్ పుస్తకాన్ని లైబ్రరీలో భద్రపరిచి రీడింగ్ మెటీరియల్‌గా పిల్లల అందుబాటులో ఉంచాలి.

## బోధనా భవనం – నిర్మాణాత్మక వాదం

## Constructions

పాఠశాల ప్రధాన కర్తవ్యం విద్యార్థులకు ఉన్న అంతర్గత శక్తులను పెంపొందించటం. అందుకొరకు నిర్వహించదుతున్న బోధనాభ్యాసన ప్రక్రియలు కేవలం సమాచారాన్ని అందించేదిగా మాత్రమే పరిమితం కాకుండా విద్యార్థులు ఆయా అంశాలలో పొందిన సమాచారాన్ని విశ్లేషించుకొని వినియోగించుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవటం పిల్లలు స్వేచ్ఛగా తమంతతాముగా, సహచరుల, మరియు ఉపాధ్యాయుల సహకారంతో వివిధరకాల ఆలోచనలు చేయగల్గటమే నిర్మాణాత్మక వాదం.

జ్ఞాననిర్మాణం క్రింది సందర్భాలలో చోటు చేసుకుంటుంది.

1. పూర్వభవానల నిర్మాణం: విద్యార్థుల పూర్వజ్ఞానాన్ని పరిశీలించి అందుకు అనువైన పరిస్థితులను తరగతిగదిలో కల్పించిన తరువాతనే అభ్యసనా కార్యక్రమం నిర్వహించటం ద్వారా .

2. పూర్వభావనతో, పాఠ్యాంశ భవనలను అనుసంధానం చేయాలి.

బోధించే అంశాలకు సంబంధించి వాటి పూర్వభావనాలను పాఠ్యంశ భావనలతో అనుసంధానం చేయటం ద్వారా.

3. భాగస్వామ్య అభ్యసనం (clasorative Learning) పిల్లలు స్వభావరిత్యా తమతోటివారితో ఉండటం ద్వారా వారి అనుమానాలను సమస్యలను తోటివారితో చర్చించడం ద్వారా.

4. బహుళ ప్రతిస్పందనలు ద్వారా పిల్లలు తమలోకలిగిన ఆలోచనలను బహిర్గత పర్చగలగటం.

5. విద్యార్థులలో తపన కలిగించడం (Urge creation)

6. పోల్చటం, వర్గీకరించడం, విశ్లేషణ, సంశ్లేషణ, పునఃరుక్తి చేయడం, జ్ఞాపకం ఉంచుకోవడం, నిర్ధారించడం, వ్యక్తపరచడం, గుర్తించడం, సాధారణీకరించడం, ఊహించడం, కల్పనా శక్తి వంటి అంతర్గత సామర్థ్యాలను పిల్లలు వినియోగించుకునేలా పరిస్థితులను కల్పించడం ద్వారా.

7. పిల్లలకు ఆలోచించుటకు తగిన వాతావరణాన్ని, ప్రోత్సహాన్ని కల్పించడంద్వారా జ్ఞాన నిర్మాణ జరుగుతుంది.

విద్యార్థులలో జ్ఞాన నిర్మాణం కల్పించుటకు క్రింది చర్యలను ఉపాధ్యాయులు విద్యార్థులలో ప్రోత్సాహించాలి అవి

Engage – నిమగ్నం చేయడం

Explore – అన్వేషించడం, పరిశోధించడం

Explan – వివరించడం

Elebrorate – విశదీకరించడం

Evaluate – మూల్యాకనం చేయడం

Conclusion – ముగింపు

అభ్యాసనం నిర్మాణాత్మకంగా ఉన్నప్పుడు ఆ బోధనా ప్రక్రియ సఫలీకృతమవుతుంది. విద్యార్థులకు ఆయా పాఠ్యంశాలలో నిర్మాణాత్మక విధానాన్ని అనుసరించి బోధించినట్లయితే వారు పొందిన జ్ఞానం నిజజీవితంలో వినియోగించబడుతుంది. అప్పుడే విద్యాలక్ష్యాలు నెరవేర్చబడతాయి.

## Children Literature – బాల సాహిత్యం

బాల సాహిత్యం ఆవశ్యకత

- పిల్లలో పుస్తక పఠనం మరియు అభిరుచుని కలుగజేసి వారిని స్వతంత్ర పాఠకులుగా తయారుచేయుటకు.
- వారుదారళంగా చదువేటట్లు చేయడం కొరకు.
- చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను బాగా అభివృద్ధి పరచటము
- జ్ఞాన సముపార్జనకు మరియు వ్యక్తిత్వ వికాసానికి
- సమయం సద్వినియోగం చేయించుటకు
- తమ స్వంత భావాలను స్పష్టంగా వ్యక్తీకరించటానికి
- స్వీయ రచన నైపుణ్యం వృద్ధి చెందటానికి
- సృజనాత్మకతను బహిర్గత పర్చటానికి

బాలసాహిత్యం ఉపయోగ పడుతుంది.

బాలసాహిత్యంలో పిల్లల రచనలకు ఎక్కువ ప్రాధాన్యతను కల్పించటం ద్వారా పై విధమైన

ప్రయోజనాలను ఎక్కువగా పొందవచ్చు.

**బాలసాహిత్యం**

పిల్లలలో పఠనంపై ఆసక్తిని కలుగజేసి వారిని దరాళంగా చదవడం మరియు రాయించేలా చేయటంలో మరియు వారిలో సృజనాత్మకతను బహిర్గత మొనర్చుటకు స్వీయరచనను పెంపొందించి వారి భావోద్వేగాలను స్వీయ ఆలోచనలను, అనుభూతలను పరస్పరం పంచుకోవటను ఉపకరించేలా బాలసాహిత్యం పిల్లలకోసం రూపొందించిన ఏ సాహిత్య రూపమైన అనగా గేయాలు, కథనాలు, సంభాషణలు, నాటికలు, సమాచర అంశాలు మొదలగునవన్నీ బాలసాహిత్యమే. వీటిని పిల్లలు తమే స్వయంగా రాసినవైనా గాని లేదా పెద్దలు పిల్లల కోసం రాసినవైనా గాని అయి ఉండవచ్చు.

## ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా కార్యక్రమం (APPEP) (అపెప్)

ఆంధ్రప్రదేశ్ APPEP కార్యక్రమాన్ని మొదటిదశలో 1984–87 సం॥రాలలో రెండవ దశను 1989–95 సం॥రాలలో అమలుచేసారు. ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (ODA) భారత ప్రభుత్వం – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉమ్మడిగా ఒక అంగీకారంతో ఈ ప్రాథమిక విద్యా కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు పరచడం జరిగింది. ఈ సభకు మనరాష్ట్రంలోని మొత్తం ప్రాథమిక పాఠశాలలను అందులోని మొత్తం ఉపాధ్యాయులకు వర్తింపజేసారు.

**ఈ పథకం ముఖ్యలక్ష్యాలు**

i. మానవ వనరుల అభివృద్ధి ద్వారా ప్రాథమిక విద్యలు గుణాత్మకతను అభివృద్ధి పరచడం.

ii. అభివృద్ధి పరచిన డిజైన్‌తో తరగతి గదుల నిర్మాణం.

iii. ఉపాధ్యాయ కేంద్రాల (ఇ- ఆ ల ద & ఆ ఇ ధాయొఇఆత) ఏర్పాటు, భవన నిర్మాణం.

iv. సార్వత్రిక నమోదు, సార్వత్రిక నిలుపుదల సాధించడం ద్వారా ప్రాథమిక విద్యను సార్వజనీకరణం గావించడం.

ఈ కార్యక్రమం అమలు ద్వారా, తరగతి గది నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావడం జరిగింది. ప్రధానంగా విద్యార్థి కేంద్రీకృత, కృత్యాధార బోధనాభ్యసన ప్రక్రియ అమలు చేయడం జరిగింది. ప్రాథమిక తరగుతలలో బోధనను గుణాత్మకంగా అభివృద్ధి పరచడానికి, కింది ఆరు అపెప్ సూత్రాల ననుసరించి కృత్యాధారంగా ఉపాధ్యాయులకు శిక్షగా ఇవ్వడం జరిగింది అవి:

1. అభ్యసన కృత్యాలు కల్పించడం

2. అనుభవం ద్వారా అభ్యసనం

3. వ్యక్తిగత, జట్టు, మొత్తం తరగతి పనిని అభివృద్ధి పరచడం.

4. వైయక్తిక భేదాలకు అవకాశం కల్పించడం.

5. స్థానిక పరిసరాలను వినియోగించడం.

6. పిల్లల పనిని ప్రదర్శించడం ద్వారా ఆకర్షణీయమైన తరగతి గదిని రూపుదిద్దడం.

ఉపాధ్యాయులకు ఇచ్చిన శిక్షణా తరగతులలో అపెప్ ఆరు సూత్రాల అమలు ద్వారా నాలుగు బోధన సబ్జెక్టులకు సంబంధంగా అనుసరించవలసిన బోధన పద్ధతులు, వినియోగించాల్సిన బోధనాభ్యసన సామాగ్రి, ఆచరణీయమైన, మూల్యాంకనా విధానాలపై కృత్యాధార పద్ధతిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మానిటరింగ్ అధికారులు నియమించబడ్డారు.

**ఉపాధ్యాయులకు లభించిన సాధికారత**

1. అదనపు తరగతి గదులు నిర్మాణం వల్ల ఉపాధ్యాయులకు తరగతి గది నిర్వహణలో కొంత వసతి ఏర్పడింది.

2. ఉపాధ్యాయ కేంద్రాల నిర్మాణం వల్ల, ఉపాధ్యాయ కేంద్ర సమావేశాల వల్ల పరస్పరం చర్చించుకొని, ప్రణాళికలు తయారు చేసుకోవడం వల్ల ఉపాధ్యాయులలో వృత్తి సామర్థ్యం పెరిగిందనవచ్చు.

3. మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా వృత్యంతర ఉపాధ్యాయ శిక్షణలో కృతాధార, శిశు కేంద్రీకృత విద్యాబోధనపై అవగాహన కలిగి, ఉపాధ్యాయులు తరగతిలో ఆచరించడం జరిగింది.

4. దైనందిన బోధనాభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయులకు అవసరమైన కనీస వస్తు, సామాగ్రి కొనుగోలుకోసం ప్రతి పాఠశాలకు, ప్రతి ఉపాధ్యాయుడికి నిధులిచ్చి, సదు వస్తు, సామాగ్రి అందుబాటులో ఉంచడం జరిగింది.

**జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (DPEP)**

ప్రాథమిక విద్య మరింత ప్రోత్సహించే విషయంలో కొన్ని విదేశీ సంస్థల సహకారంతో మన రాష్ట్రంలో 1996-97 విద్యా సంవత్సరం నుంచి జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం

# 5. సమ్మిళిత, ప్రజాస్వామిక భారతీయ సమాజ దృష్టికోణం

**ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసును ఏర్పరిచేదే విద్య – అరిస్టాటిల్**

**ఈ అధ్యాయాంలోని ముఖ్యాంశాలు**

1. విద్య ప్రజాస్వామీకరణం
2.రైతుల,దళిత, స్త్రీవాద ఉద్యమాలు – విద్య మీద వాటి ప్రభావం
3. దివ్యాంగులు, అట్టడగు వర్గాల, సామాజికంగా వెనుకబడిన పిల్లల విద్య
4. సమ్మిళిత , ప్రజాస్వామిక భారతీయ సమాజాన్ని నిర్మించడంలో రాజ్యము,పాటశాల మరియు ఉపాధ్యాయుల పాత్ర

**పరిచయం :** ఒక సమాజ అభివృద్ధి ఆ సమాజంలో వ్యక్తుల అభివృద్ధిలతో ముడిపడి ఉంటుంది. వ్యక్తి అభివృద్ధి తాను అభ్యసించిన విద్య ,నైపుణ్యాలు,విలువలు , నమ్మకాలు, అలవాట్లుపై ఆధారపడి ఉంటుంది. విద్యలేని వాడు వింత పశువు అన్న నానుడి మనకు తెలిసిందే. విద్య అనేది తరగతి గదిలో తేడా తరగతి బయట జరగవచ్చు.

భారతదేశం ప్రజాస్వామ్య దేశం. దేశంలో సుమారు 12 కోట్ల మంది వివిధ కులాలు, మతాలు,వర్గాలు,భాషలు ఆర్ధిక సమాజిక వర్గాలకు చెందినవారు. ఈ రోజు అసవరాలకు సరిపడా సమాజానికి ఉపయోగపడే భావి భారత పౌరులను రూపొందించే ప్రదేశం పాఠశాల.

**లక్ష్యాలు**

1. విద్య ప్రజాస్వామీకరణం గురించి అవగాహన చేసుకుంటారు
2. రైతు,దళిత,స్త్రీవాద ఉద్యమాల గురించి తెలుసుకుంటారు. విద్యపై వాటి ప్రభావం గురించి చర్చిస్తారు.
3. దివ్యాంగులు, అట్టడగు వర్గాలు,సామాజికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు విద్యను ఎంతవరకు పొందగలుగుతున్నారో పరిశీలిస్తారు.
4. సమ్మిళిత ప్రజాస్వామిక భారతీయ సమాజాన్ని నిర్మంచవలసిన అవసరాన్ని తెలుసుకుంటారు.
5. పై విధమైన సమాజ నిర్మాణంలో ప్రభుత్వం పాఠశాల మరియు ఉపాధ్యాయుల పాత్రను అవగాహన చేసుకుంటారు.

**5.1 భారతదేశంలో విద్య ప్రజాస్వామీకరణం**

భారత రాజ్యాంగం దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. వీటిలో ప్రధానమైనది విద్య . మనుషులు ఒకరినొకరు అర్థం చేసుకోవడాన్ని, కలిసిమెలసి జీవించడాన్ని విద్య నేర్పుతుంది. విద్య ప్రజాస్వామీకరణం అనే భావన . పౌరులు విద్యావంతులై తమ కాళ్ళ మీద తాము నిలబడి జీవిస్తూ ఇతరులు జీవించడానికి దోహదం చేస్తుంది. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్ని అనుభవించడానికి, భాద్యతల్ని నిర్వర్తించడానికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుంది.

భారతదేశానికి సార్వసత్తాక విద్య ఎందుకు? భారతదేశంలో ప్రాచీన కాలం నుండి విద్య యొక్క స్వరూపం ఏ విధంగా ఉంది? దేశంలో ప్రజాస్వామ్యం ఏవిధంగా దోహదపడుతుంది? విద్యాభివృద్ధి ప్రజాస్వామ్య అవసరతను ఏ విధంగా పరిపుష్టిం చేస్తుంది? స్వతంత్రం వచ్చిన తరువాత వివిధ విద్యా కమీషన్లు విద్య ప్రజాస్వామికకరణానికి ఏవిధమైన సూచనలు చేశాయి. ప్రభుత్వాలు ఆదిశగా ఏ చర్యలు తీసుకున్నాయి. అవి ఎంతవరకు ఫలితాలిచ్చాయి? పై అంశాలను చర్చించండి.

విద్య నిర్వచనాలను కొన్నింటిని పరిశీలిద్దాం.

1.శీలనిర్మాణమే విద్య – స్వామిదయానంద సరస్వతి

2.మనిషిని సంపూర్ణ జీవనానికి ఆయత్తం చేయడమే విద్య – స్పెన్సర్

ప్రతి వ్యక్తి తనకు అవసరమైన విద్యను పొందగలగాలి. ఇది ప్రతి ప్రజాస్వామ్య దేశానికి తప్పనిసరి. భారతదేశంలో విద్య ప్రజాస్వామీకరణం అనేది సమాజ అవసరాలు, ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉంది.

జె.జె. రూసో తన 'ఎమిలి' అనే గ్రంథంలో ఆదర్శ మానవునిలో మానవ స్వేచ్ఛకు సంబంధించిన విలువలు ఏవిధంగా జొప్పించవచ్చునో తన అభిప్రాయాలను తెలియజేశాడు.

సోక్రటీస్ అనే ప్రఖ్యాత తత్వవేత్త ప్రశ్నించడం అనేది విద్యకు ప్రాతిపదికగా పేర్కొన్నారు.ప్రశ్నించడం అనేది ప్రజాస్వామ్యం బలపడడానికి ఎంతగానో అవసరం.

భారతదేశంలో విద్యకు ప్రజల అక్షరాస్యతతో మరియు ప్రజల స్వేచ్ఛతో ప్రత్యక్ష సంబంధం ఉంది. విద్య ప్రజాస్వామీకరణానికి అవసరమైన మూడు ముఖ్యమైన అంశాలు 1. రాజకీయ వ్యవస్థ – పరిపాలన 2. సంపద మరియు పేదరికం 3.పురుష స్త్రీ సంబంధాలు రాజకీయ వ్యవష్థ – పరిపాలన ,ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి. పారదర్శకత ఉండాలి. సుపరిపాలన, అవినీతి లేని అధికార వ్యవస్థ , సామాన్య ప్రజల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయి. సంపద మరియు పేదరికం అనేది పౌరుడు తనకు కావలిసన విద్యను పొందడానికి ఏ మాత్రం ఆటంకం కాకూడదు. ధనికులు, పేదల మధ్య వ్యత్యాసం గణణీయంగా తగ్గాలి. పేదలకు విద్యలో సమాన అవకాశాలు కల్పించాలి. అందుకు ప్రభుత్వం రిజర్వేషన్లు,ఆర్ధికపరమైన ఫీజు రాయితీలు కల్పించాలి.

పురుష – స్త్రీ సంబందాలు జనాభాలో సగభాగం స్త్రీలు , పురుషులతో సమానంగా విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. స్త్రీ సాధికారతకు ప్రభుత్వం కృషిచేయాలి. ఇంటిలో స్త్రీ విద్యావంతురాలు కావడం వలన ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. పురుషులు స్త్రీల మధ్య ఏ విధమైన విచక్షణ ఉండకూడదు. వేతనాలలో, నిర్ణయాలు తీసుకోవడంలో స్త్రీలకు పురుషులతో సమానమైన ప్రాతినిధ్యం కల్పించబడాలి.

బ్రిటీష్ పరిపాలనకు ముందు ప్రజలు తమ తమ అవసరాల మేరకు కులవిద్యలను అభ్యసించేవారు. ఉదాహరణకు చేనేత కమ్మరి, కుమ్మరి మొ॥ ఒక వైపు ఉఉన్నత విద్యాసంస్థలు ఉన్నప్పటికీ ప్రజల కులవృత్తులకి సంబంధించిన విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. దాని వలన ప్రజలకు కుటుంబపరంగా సంక్రమించిన ఏదో ఒక విద్యలో ప్రావీణ్యం ఉండేది. బ్రిటీష్ పాలనలో భారతీయ విద్యావ్యవస్థ చిన్నాభిన్నం చేయబడింది. ప్రజలందరూ ఆంగ్లంపై ఆధారపడాల్సిన అవసరం వచ్చినది. దాని వలన విద్యకు ఉపాధి మధ్య అంతరాయం ఏర్పడింది.

భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ అనేక విద్యాప్రణాళికలు

అమలు చేయబడుతున్నప్పటికీ నేటికీ గణనీయ సంఖ్యలో బాలలు విద్యకు దూరంగానే ఉన్నారు. 95 శాతం వరకు పాఠశాలల్లో ' ఎన్‌రోల్‌మెంట్' జరుగుతున్నది.కానీ అనేకమంది బాలబాలికలు చదువును మధ్యలో ఆపివేసి డ్రాప్‌అవుట్‌లుగా మిగులుతున్నారు. ప్రజలు పూర్తిగా విద్యావంతులు కాకపోవడం వల్ల ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు సరైన ఫలితాలను ఇవ్వడం లేదు. తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనం అవుతోంది, భారతదేశంలో ప్రభుత్వాలు ప్రజల ద్వారా ఎంపికకాబడతాయి, మంచి విద్యను పొందిన పౌరులు మాత్రమే సరైన ప్రభుత్వాన్ని ఎంపిక చేస్కోగలుగుతారు.

భారతదేశ భౌగోలిక రూపాన్ని పరిశీలించండి ప్రజల్లో వైవిధ్యాన్ని గమనించిండి.వివిధ కులాలు,వర్గాలు,భాషలు, ప్రాంతాల ప్రజలు ప్రజాస్వామ్య వ్యవస్థను కలిపి ఉంచుతున్నాయి. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంత బలంగా ఉంటే దేశాభివృద్ధి అంత గణణీయంగా ఉంటుంది. అందుకు విద్య ఎంతగానో ఉ పయోగపడుతుంది.

విద్యను ప్రజాస్వామీకరణంలో ఇమిడి ఉన్న అంశాలు

1. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకురావడం
2. ప్రజాస్వామ్య విలవలను విద్యలో అంతర్భాగం చేయడం
3. ఆర్థిక , సామాజిక, భౌగోళిక విషయాలు ప్రజలు విద్యను పొందడానికి అవరోధం కాకుండా చూడడం.
4. విద్య వలన సమాజంలో వచ్చే సామాజిక మార్పుని ఆమోదించడం
5. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సాంస్కృతిక వైవిధ్యాన్ని అభినందించడం.

భారతదేశంలోని సుమారు 75 శాతం ప్రజలకు ప్రాతినిధ్యం వహించే షెడ్యూలు కులాలు, షెడ్యూల్ తెగలు, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు , భాషా మైనారిటీలు,దివ్యాంగులు, సంచార తెగలు, ఎయిడ్స్ మొదలైన రోగాల బారిన పడినవారి పిల్లలు వీధి బాలలు మొదలైన వారందరికీ విద్యను అందుబాటులోకి తీసుకునిరావాలి. అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క ఫలాలు వారికి అందుతాయి. సమాన విద్యావకాశాలను , ఉపాధి అవకాశాలనుఉ పొందడం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యాన్ని విలువలను వారు కాపాడుతారు. విద్య ఉమ్మడి జాబితాలోని అంశం . విద్యకు సంబంధించిన సమాన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ మీదా ఉన్నది. పాఠ్యాంశాల్లో రాజ్యాంగ విలువలకు ప్రాదాన్యత కల్పించాలి. దేశంలోని వివిధ ప్రాంతాల, మతాల సామాజిక వర్గాల ప్రజలను అవగాహన చేసుకోవడం, బహుళత్వాన్ని చేర్చబడాలి.

దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన విద్యావకాశాలు కల్పించబడాలి. ఆర్థిక వెనుకబాటుతనం అనేది. ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఆటంటకం కాకూడదు. డిల్లీకు చెందిన ప్రజలకు ఎటువంటి విద్యాకాశాలు అందుబాటులో ఉంటాయో,నాగాలాండ్ వంటి రాష్ట్రాల ప్రజలకు కూడా అందుబాటులో ఉ ండాలి.

విద్య సామాజిక మార్పుకి దారితీస్తుంది. పూర్వం రాజులు మాత్రమే పరిపాలించేవారు. కానీ భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కుని ప్రసాదించింది. ఈ రోజున వెనుకబడిన కులాలకు చెందిన వ్యక్తి శ్రీ నరేంద్రమోది దేశ ప్రధానమంత్రిగా ఉండడం, దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారు రాష్ట్రమంతులుగా, ఉపరాష్ట్రమంత్రులుగా ఉండడం అనేది రాజ్యాంగం ద్వారా వచ్చిన సామాజిక మార్పు వల్ల మాత్రమే సాధ్యమైంది. ఈ సామాజిక

మార్పు వల్ల అణగారిన వర్గాల ప్రజలు సాంఘీక న్యాయాన్ని , హెూదాను పొందగలుగుతారు.
దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక రీతులు ఒకేలా ఉండవు. ఈ భిన్నత్వాన్ని ప్రజలు అభినందించేలా విద్యావిధానం ఉండాలి.విద్య ద్వారా ప్రజలు తమ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను తెలుసుకోవడం, అనుభవించడం చేస్తారు. ఈ హక్కులకు భంగం ఏర్పడితే ప్రభుత్వాన్ని లేదా న్యాస్థానాలను ఆశ్రయిస్తారు. ఉదా. సమాచార హక్కు చట్టం , బాలల ఉచిత విద్యాహక్కు చట్టం మొదలైనవి.

విద్య ప్రజాస్వామీకరణానికి వివిశ విద్యా కమీషన్లు విలువైన సూచనలు చేయడం జరిగింది. జాతీయ విద్యావిధానం,1986 తన నివేదికలో

1. అంతరాలను తొలగించి , విద్యావకాశాలను అందరికీ సమానంగా అందేలా చూడడం
2. స్త్రీ సాధికారత
3. షెడ్యూలు కులాల విద్య, ఉపాధ్యాయులుగా ఆ కులాలవారిని నియమించడం వంటి అంశాలను సూచించింది.

భారతీయ విద్యా కమీషన్ (1964 –66) తన నివేదికలో

1. విద్యావకాశాలలో సమానత్వం
2. వెనుకబడిన జాతుల విద్యార్థులకు విద్య
3. స్త్రీ విద్య గురించి ప్రముఖంగా చర్చించింది.

**5.3 దివ్యాంగులు అట్టడుగు వర్గాలు సామాజిక వెనుకబాటు తనానికి లోనైన వారికి విద్య**

రాకేష్ 5వ తరగతి విద్యార్థి, చదువులు సాదారణ స్థాయి కంటే పైస్థాయి విద్యార్థి. అతనికి చిన్నతనంలోనే పోలియో రావడం వల్ల రెండు వళ్ళు సరిగా పనిచేయని స్థితి అతని తరగతి గది రెండవ అంతస్తులో ఉంది. మెట్లు ఉక్కడం వల్ల చాలా అలసటకు గురయ్యేవాడు. తరచు పాఠశాలకు గైర్హాజరవ్వడం మొదలుపెట్టాడు. కొద్ది నెలలకే డ్రాపౌట్ అయ్యాడు.

సుజాత 7వ తరగతి చుదువులోంది. చెవిపోతుతనం ఉంది. కానీ ఉపాధ్యాయులకు తెలియదు. అటెండెన్స్ నంబరు ప్రకారం సీటు కేటాయించారు. ఆ అమ్మాయి స్థానం చివరి బెంచీలో వచ్చింది. ఉపాధ్యాయుఉలు చెప్పే పాఠం సరిగ్గా వినిపించేది కాదు. దాని వల్ల ఇచ్చిన పని చేయలేకపోయేది. ఉపాధ్యాయుల నిందకు గురయ్యేది. క్రమంగా పాటశాలకు రావడం మానేసింది.

పై రెండు సంఘటనలను పరిశీలించండి. ఏమి గమనించారు. రాకేష్,సుజాతల విషయంలో ఏమి చేస్తే బాగుండేదని మీరనుకుంటున్నారు.

దివ్యాంగులకు విద్య : బిన్నత్వమా , అసమానత్వము విద్యల మధ్యనున్న సంబంధాన్ని పరిశీలించండి. ఏదో ఒక విధమైన శారీరక, మానసిక వైకల్యం వల్ల అసమానతలన్నది పొందుతున్న వారు దివ్యాంగులు.పోలియో వంటి రోగుల వల్ల గాని, ప్రమాదాల వల్ల గానీ, ఏర్పడ్డ వైకల్యంంతో ఉండే వీరికి విద్యలో సమాన అవకాశాలు కల్పించవలసియున్నది. ఉదాహరణకు కంటిచూపు లేనివారు, వినికిడి శక్తి సరిగా లేని వారు, చెవిటివారు, మూగవారు, మానసిక వైకల్యంతో బాధపడేవారు ఈ విధమైన వర్గాల పిల్లలకు కూడా విద్యతో సమాన అవకాశాలు కల్పించవలసియున్నది.

దివ్యాంగుల బాలల కోసం ప్రత్యేకమైన సౌకర్యాలు అవసరమౌతాయి.

1.భౌతిక వసతుల కల్పన

ఉదాహరణకు తరగతి గదుల్లోకి ర్యాంప్ సౌకర్యం కల్పించడం

2.మూడు చక్రాల కుర్చీలు, వినికిడి పరికరాలు, కళ్ళజోళ్ళు వంటి చూపుకు సంబంధించిన ఉపకరణాలు సరఫరా చేయడం.

3. మాములు ఉపాధ్యాయులతో పాటు అదనంగా అయా విషయాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించడం.

సర్వశిక్షాభియాన్ ఏర్పడిన తరువాత దివ్యాంగ బాలలకు కల్పించబడిన సౌకర్యాలను గురించి చర్చించండి.

చర్చ :దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పాఠశాలలే కాకుండా సమ్మిళిత విద్య ఎందుకు అవసరమో చర్చించండి.

సమ్మిలిత విద్య ద్వారా దివ్యాంగ బాలలు ఏ విధమైన ప్రయోజనాలను పొందుతారు.

1. అందరు విద్యార్థులతో కలిపి చదువుకోవడం వల్ల అందరితో పాడు సమానంగా విద్యలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

2.జీవితాన్ని ధైర్యం, ఆత్మవిశ్వాసంతో గడిపే అవకాశం ఉంటుంది.

3.ఎటువంటి ఆత్మన్యూనత భావన ఏర్పడదు.

4. అందరిలో మిత్రత్వం ఏర్పడుతుంది.

5. నైపుణ్యాలు పెరుగుతాయి.

6. వ్యక్తులలోని భిన్నత్వాన్ని అభినందించడం, ఆమోదించడం జరుగుతుంది.

5.3.2 అట్టడుగు వర్గాలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల ప్లిలలకు విద్య

రాజ్యాంగం ప్రసాదించిన సౌకర్యాలు అట్టడుగు వర్గాల ప్రజలకు , ఆ వర్గాల ప్రజలు దేశ ప్రగతికి తమ వంతు పాత్రను నిర్వహించగలుగుతారు. సాంఘిక న్యాయాన్ని పొందగలుగుతారు.

అట్టడుగు వర్గాలుగా పరిగణింపబడే వారిలో కొన్ని వర్గాల ప్రజలను తెల్పండి

1. దళితులు

2. అడవుల్లో , కొండల్లో నివశించే గిరిజనులు

3. జీవనం గడపడం కోసం తరచు నివాసాన్ని మార్చుకునే సంచార జాతులు ప్రజలు

4. కొన్ని వర్గాల స్త్రీలు

5. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన ఇతర వెనుకబడిన వర్గాలు

6. ఇతర భాషా పరమైన మైనారీటిలు

7. నగరీకరణ ప్రభావం వలన వలస పోయిన కార్మికులు

అట్టడుగు వర్గాల ౹రపజలు సామాన్యంగా సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని కలిసి, రాజకీయ సాంస్కృతిక రంగాలలో అవకాశాలు లేని వారై ఉంటారు. నమూనా నుండి తగిన గుర్తింపు లభించదు. తద్వారా వారు అభివృద్ధి విద్యలో పరిమిత అవకాశాలను మాత్రమే పొందుతారు.

భారతీయ విద్యా కమీషన్ 1964–66 తన నివేదికలో సమాన విద్యావకాశాలలు గురించి నొక్కి చెప్పింది. విద్య యొక్క మ్యుమైన లక్ష్యాలతలో అట్టడుగు వర్గాల ప్రజలు విద్యను సాధనంగా చేసుకుని తమను తాము అభివృద్ధి చేసుకోని తమను తాము అభివృద్ధి చేసుకోవడం.

1986,1992 లలో విద్యపై ఏర్పడిన సంఘాలు వీలైనంతవరకు త్వరగా ఈ వర్గాల ప్రజలకు విద్యకు చేరువచేసి ఆ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేందుకు అవకాశాలను ఏర్పరుచుకోవాలని కోరుతూ జరిగినది.

అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకోవడం జరిగినది.

1. 14 సంవత్సరాల లోపు బాలలకు ఉచిత విద్యావకాశాలు పిల్లలను పాఠశాలలకు పంపే పేద కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించడం.
2. చదువుకునే పిల్లలకు స్కాలర్‌షిప్ మంజూరు
3. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు మొదలైనవి.
4. మధ్యాహ్న భోజన పథకం
5. వసతి గృహాల్లో ప్రవేశం కల్పించడం
6. కొండ ప్రాంతాల్లో , మారుమూల ప్రాంల్లో పాటశాలలు ఏర్పాటు
7. గిరిజన బాషలో పాఠ్యపుస్తకాల తయారీ
8. గిరిజన ప్రాంతాల పాఠశాల్లో ఉపాద్యాయులుగా గిరిజన యువకులకే అవకాశం.
9. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులు నియామకం
10. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీలు ఏర్పాటు చేసి పిల్లలకు పాటశాలకు సిద్ధం చేయడం
11. రెసిడెన్షియల్ పాఠశాలలు , ఆశ్రమ పాటశాలలు ఏర్పాటు
12. ఇంజనీరింగ్, వైద్య మొదలైన ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలు కల&ఇపంచడం
13. బాలల విద్యాహక్కు చట్టం ద్వారా ప్రవైటు / కార్పోరేషన్ పాఠశాలల్లో కూడా అణగారిన వర్గాల ప్రజలకు ప్రవేశాలు కల్పించడం
14. పాటశాలల్లో నాణ్యతను పెంచడానికి చర్యలు తీసుకోవడం.

1. మీ గ్రామం / పట్టణం లోని మురికి వాడలోని పిల్లల పాఠశాలలో ఎంత శాతం ఎన్‌రోల్ అయ్యారు. వారిలో ప్రాథమిక స్థాయిలో ఎంత శాతం డ్రాప్‌అవుట్ అయ్యారు. పరిశీలించండి.
2. అట్టడుగు వర్గాల పిల్లలకు సమాన విద్యావకాశాలు కల్పించడానికి మరే విధమైన చర్యలు తీసుకోవచ్చు సూచించండి.
3. అట్టడుగు వర్గాల ప్రజల్లో విద్య ఎడల సానుకూల ధృక్పదం ఏర్పడడానికి ఏ విధమైన గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించవచ్చో తెల్పండి.

**బాలికల విద్య**

'యత్రనార్యస్తు పూజ్యతే రమంతే ల్త్రదేవతా – భారతీయ ఆర్యోక్తి

పరిచయం : దేశ జనాభాలో సగం మంది స్త్రీలు భారతీయ సంస్కృతిలో స్త్రీ లేని ఇంటిలో ఏ విధమైన శు భకార్యాలు సామాన్యంగా జరుగవు. వేద కాలంలో స్త్రీలు  వేదాలు సయితం అధ్యయపనం చేసినట్లు చరిత్ర చెబుతుంది. అయితే మొఘలుల దండయాత్ర నుండి భారతదేశ చరిత్రను పరివీలిస్తే స్త్రీ విద్య తగ్గినట్లు స్త్రీలు వంటింటికి పరిమితమైనట్లు తెలుస్తుంది.

స్వతంత్రం వచ్చిన తరువాత రోజురోజుకీ స్త్రీ విద్యావకాశాలు మెరుగు పడుతున్నాయి. అయినప్పటికీ స్త్రీలపై ఏదో విధంగా విచక్షణ వివక్షత కొనసాగుతూనే ఉంది.

రామయ్యకు ఇద్దరు పిల్లలు రాజు, దీప 10 వ తరగతి 93.5 శాతం మార్కులతో పాసైనది. కానీ  దీప ను ఇంటర్‌లో చేర్చలేదు. ఇంటికే పరిమితం చేశారు. రాజు 10 వ తరగతి లో 51 శాతం మార్కులతో పాసయ్యాడు అతన్ని పట్టణంలోని కార్పోరేట్ కళాశాలలో ఇంటర్‌లో చేర్చడం జరిగింది. రామయ్య చెప్పేకారణం అమ్మాయికి ఎక్కువ చదువు అవసరం లేదు. ఎలాగూ కొద్ది రోజుల్లో పెళ్ళి చేసేస్తా.

సుబ్బారావు గారికి ఇద్దరు నిల్లలు రవి, దేవి ఇద్దరూ కవల పిల్లలు ఇంటర్ మంచి మార్కులతో పాసైయ్యారు. రవిని ఇంజనీరింగ్‌లో మంచి కాలేజిలో చేర్పించారు. దేవిని దగ్గరలో  డి.ఎడ్ కాలేజిలో చేర్చింపించారు. ఆయన చెప్పి కారణం ఆడపిల్లల్ని చదువుల పేరుతో ఉద్యోగాల పేరుతో దూర ప్రాంతాలకు పంపడం అవసరం.

పై రెండు సంఘటనలను పరిశీలిస్తే తలిలదండ్రులు ఆలోచనా సరళి ఆడపిల్లల పట్ల ఏ విధంగా ఉందో తెలుస్తోంది.

ఆడ పిల్లల పట్ల వివక్ష ఏఏ విషయాల్లో కనబడుతుందో చర్చించండి

సినిమాలలో ఆడపిల్లల స్త్రీల గౌరవాన్ని ఇనుమడింపచేసేలా ఉంటుందో చర్చించండి.

స్త్రీలకు పురుషులతో సమాన అవకాశాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే కాకుండా సమాజం కూడా ఉంది. స్త్రీలకు పురుషులతో సమాన విద్యావకాశాలను కల్పించవలసిన అవసరం ఉంది, ఎందుకంటే

1.సమాన విద్యావకాశాలు పొందడం అనేది రాజ్యాంగం కల్పించిర హక్కు

2.స్త్రీ చచదువుకోవడం వల్ల కుటుంబంలోని పిల్లలు చదువు పట్ల ప్రేరేపించబడతారు.

3. స్త్రీలు చదువుకోవడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకును పొందుతారు

4. స్త్రీ సాధికారతకు అవకాశం ఏర్పడుతుంది.

5. స్త్రీ పట్ల వివక్షత తగ్గుతుంది

6. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

7. స్త్రీలపై జరిగే హింస తగ్గుతుంది.

8. సంస్కృతి, సంప్రదాయాలు మతం పేరుతో జరిగే అన్యాయాలపై పొరాడతారు

ఉదా : బాల్య వివాహాలు, మూడు సార్లు తలాక్ చెప్పడం ద్వారా విడాకులు ఇచ్చేయడం మొ॥వి

9. పురుషుల వల్ల ప్రేరేపిమైన భ్రూణహాల్స్‌లు మొ॥వి ఆపగలుగుతారు.

10. కుటుంబంలోను, సంఘాలలోనూ సమాన హక్కులను పొందగలగుతారు.

11. ఆడ పిల్లల చదువు అనేది ఒక తెలివైన పెట్టుబడి అది మన జాతీయధ్యేయాన్ని అనేకరెట్లు పెంచుతుంది.

12. ఆడ పిల్లల చదువు వల్ల శిశు మరణాలు , తల్లుల మరణాలు తగ్గుతాయి.

13. పిల్లలు మంచి ఆరోగ్యాన్ని, ఉన్నత విద్య ను పొందగల్గుతారు.

14. హెచ్.ఐ.వి., మలేరియా ఇతర వ్యాధులు తగ్గుతాయి

15. రాజకీయ రంగాలలో న్యాయకత్వాన్ని పొందుతారు.

16. వాతావరణ మార్పులు , ప్రకీతి ఉపద్రవాల వల్ల కుటుంబాలకు ఏర్పడే ముప్పును తగ్గిస్తారు.

**బాలికల చదువును ఏ అంశాలు ప్రభావితం చేస్తున్నాయి.**

1. కుటుంబ నేపథ్యం , కొన్ని కుటుంబాలలో తమ సంస్కృతి,సంప్రదాయాల పేరుతో ఆడ పిల్లలను చదువుకొనివ్వడం లేదు.

2. బాలికల చదువు పట్ల కుటుంబ దీష్టికోణం

3.పాఠశాలల్లో బాలికల కొరకు ప్రత్యేకమైన మరుగుదొడ్లు,విశ్రాంతి గదులు మొదలైనవి లేకపోవడం.

4. పాఠశాలలో స్త్రీ ఉపాద్యాయులు లేకపోతే కూడా ఆడ ఇల్లల్ని పాఠశాలల్లో జేరచడానికి తల్లిదండ్రులు ఇష్టపడకపోవడం.

5.పాఠశాలలు బాలికల మిత్రులుగా ఉండకపోవడం

6.బాలికల ఆరోగ్య అవసరాల మీద కూడా పాఠశాల దృష్టి పెట్టాలి.

7. పాఠశాలలు నివాస ప్రాంతాలకు దగ్గర్లో ఏర్పాటు చేయడం

8. కౌమార దశలలోని బాలికలకు ఆరోగ్యం

9. ఆడపిల్లల అవసరాలకు తగ్గట్టు పాఠశాల సమయాలను నిర్ణయించడం

10. పాఠశాలలో బాలికల క్లబ్స్ మరియు గైడెన్స్ సెంటర్లను ఏర్పాటుచేయడం

11. బాలికల భద్రత పాఠశాలలు, కళాశాలల్లో బాలికలకు మేధావులు పెరగడం.

**బాలికా విద్య పెరగడానికి ప్రభుత్వం తీసుకునే / తీసుకోవలిసిన చర్యలు**

**1.**పాఠశాలల్లో 100 బాలికలు నమోదు అయ్యేలా కనీసం 10 తరగతి వరకు వారు ఆ పాఠశాల కొనసాగించేలా చూడాలి.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల్లో , కళాశాలల్లో ప్రవేశానికి , ఉద్యోగ నియామకాలుకు 33 శాతం రిజర్వేషన్ కల్పించింది. అవి మరింత సమర్ధవంతంగా అమలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలి.

3. ప్రభుత్వం పాఠశాలల్లో బాలికలకు 10 వ తరగతి వరకు ఉచిత పాఠ్యపుస్తకాల నిస్తుంది. వేరే గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే ఆడ పిల్లలకు సైకిళ్ళను ఉచితంగా అందిస్తుంది. ఈ సౌకర్యాన్ని కలాశాల విద్యార్ధులకు కూడా పొడిగించాలి.

4. వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే బాలికలకు పరీక్ష ఫీజు లేకుండా చర్యలు తీసుకోవాలి.

5. పాఠశాలల్లో,కళాశాలల్లో బాలికలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలి. ఉదా: టాయ్లెట్లు, విశ్రాంతి

తీసుకునే గదులు

6.కనీసం 90 శాతం హాజరు ఉండే బాలికలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి.

ప్రాజెక్టుపని

మీ ఆవాసంలో 10 మంది చదువుకున్న గృహిణులు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని 10 మంది నిరక్షరాస్యులైన స్త్రీలు ఉన్న కుటుంబాల ఆర్థిక వ్యవస్థ, ఇతర రకాల అభివృద్ధిని పోల్చండి.ఒక రిపోర్టు తయారు చేయండి,